

పరిశోధన

(సారస్వత ద్విమాస పత్రిక)

జయ : హేమంతం

ఆంధ్రనాటకపితామహ సంస్మరణ సంచిక

5

ఒక రూపాయి

డిసెంబరు-జనవరి 1955

అనుక్రమణిక

సంపుటి 1.
సంచిక 5.

సంపాదకుడు :
తిరుమల
రామచంద్ర

సంయుక్త
సంపాదకుడు :
తిమ్మావజ్ఝల
కోదండరామయ్య



మనవి మాటలు

శ్రీ ఆంధ్రనాటక పితామహా!

అభివాదనములు : ఆనాడు వాల్మీకికి కలిగిన శోకమే శ్లోకమై, ఆదికావ్య మైనట్లు "ఆంధ్రభాష నాటకమున కెత్తినది కాదు" అన్న ప్రవాదం నీ గుండెల్లో ఖిల్లమై నాటి నాటకమై రూపు దాల్చింది.

"ఒక భాషనుండి మఱియొకభాషను వ్రాయుచోఁ గల పారతంత్ర్యములకుఁ, బదపదార్థనిర్బంధములకు నెల్ల నోర్చినయానాటకములే యానందజనకములై యుండ నూతనపథమునఁ గల్పించినస్వతంత్రనాటకము లానందజనకము లేల కావు?" అని నీ మనస్సులో చెలరేగిన ప్రశ్న నీ మేధాహృదయాల మూసల్లో పడి, విచిత్రరూపాలతో చిత్రనళీయంగా పరిణమించి, నీకే కాదు, ఆంధ్రజాతికే తొలినాటకంగా తల యెత్తింది. నాటినుంచి నీ జీవిత మంతా ప్రాచ్యపాశ్చాత్యరీతుల పరిమళాలు, కొత్తపాతల మేలికలయికలు గుబాళించేనాటకాలు గుస్తరించి తెలుగు తల్లి ఒడి నింపినావు.

నాటకరచన ఒక ... శ్రేయులుగా భావించే ... వ్రాసిరా అని నూతనముగా జరుపఁ ...

పడిస నొక్క కార్యమును కాఁజాలదు'' అన్న వజ్రసంకల్పంతో నాటకములను స్వయంగా ప్రదర్శించినావు ; రంగులు పూసుకొని నాటకరంగానికి రంగులు దిద్దినావు.

నీవు తమిళనాటకరచనకును పితామహప్రాయుడివి. నీ చిరకారినాటకం నేటి తమిళనాటకరచనకు బాటలు తీర్చింది.

నీకు కొంచెం ముందుగా పుట్టి నీతోనే పెరుగుతున్న జాతీయోద్యమప్రాభవం నీపై ప్రసరించక తప్పదు కదా? నీవు కాంగ్రెస్ మహాసభలలో పాల్గొన్నావు; సంఘదుస్థితికి - మహిళల దుర్దశకు దురపిల్లినావు ; పేదలపాట్లకు ఆరాటపడినావు. నీ నాటకాలలో అభ్యుదయభావాల ఆణిముత్యాలు వేనకువేలు. గాంధీజీకి తర్వాత తోచిన 'ఉప్పుసత్యాగ్రహం' నీ మనసులో అభిజ్ఞానమణిమంత నాటకరచనాకాలం లోనే మెరిసింది. ఉప్పుపై పన్ను ఖండించినావు ; విదేశవస్త్రాల దిగుమతి వల దన్నావు. ఇది నీ క్రాంతదర్శిత్వం !

ఓ మహాకవీ! నీ నాటకాలలో చూడడానికే కాదు; చదివి ఆనందించడానికీ చాలినంత సామగ్రి ఉంది. "సమయస్ఫూర్తితో నిసర్గమధుర మైనసంభాషణలు, ప్రబంధధోరణిలో పరవళ్లు తొక్కేపద్యాలు, కర్నాటకఫక్కీలో సాగేగేయాలు'' నీనాటకాలకు అమూల్యాలంకారాలు.

నీవు వెజ్జువుకూడ ; నీ "చేయివాసి'' మంచిది సుమా ! ఆనాడు నీవు నాట కాలకు వేసినవిత్తనం నేడు మర్రిమానై ఊడలు బారి యెంతగా విస్తరిల్లిందో !

నీకుమారుడు శ్రీ వేణుగోపాలాచార్యు లన్నట్లు నీవు ''మరికొంతకాలం జీవించి వుంటే నీవు, శ్రీరాఘవ సంగీతాభినయాల మేలికలయికతో ఆకాలంలోనే - ఆంధ్రనాటకకళ శైశవావస్థలోనే - అత్యుత్తమనాటకకళారీతి అవతరింపజేసే వారు." ఆ నోము తెలుగుజాతి నోచుకోలేదు.

''కలఁడు గదా గదాగ్రజవికస్వరభక్తియుతుండు శికోకా
జ్జ్వలకులకృష్ణమార్యకవిపౌత్రుఁడు కృష్ణసుధీంద్రపుత్రుఁ డ
త్యలఘువిధాననాటకచయారచనానిపుణప్రథాప్రభా
వలలితరామకృష్ణకవివర్యుఁ డుదారకవిత్వధుర్యుఁడై.''

(సావిత్రీచిత్రాశ్వము)

నాటకపితామహుని జీవితసంగ్రహం

శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులుగారు 1853లో (పరీధావి సంవత్సర కార్తికశుద్ధ ఏకాదశినాడు) అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా ధర్మపురి అగ్రహారంలో పేద కుటుంబంలో జన్మించినారు. ఆచార్యులుగారి తండ్రి బళ్లారిలోని వార్డ్లా కాలేజిలో ఆంధ్ర పండితులుగా ఉండేవారు. ఆచార్యులుగారు ఆంధ్రసంస్కృతకర్ణాటకాలు తండ్రివద్దనే అభ్యసించినారు. ఇంగ్లీషులో ఎఫ్. ఏ. పరీక్షలో నుత్తీర్ణులైనారు. చిన్నతనముననే అష్టావధాన శతావధానాలు జరిపి మహామహోపాధ్యాయ శ్రీ కొక్కొండ వెంకటరత్నం పంతులుగారి మన్ననలు పొందినారు.

జీవనంకోసం ఆదవాని తాలూకాకచేరీలో కొన్నాళ్లు గుమాస్తాగా పని చేసినారు. కాని అక్కడ జీవిక సరిగా గడవలేదు. కొన్నాళ్ళకు అటనుంచి తిరిగి వచ్చి బళ్లారి కంటోన్మెంటు మేజస్ట్రేటుకోర్టులో ప్రైవేటు వకీలుగా పని చేయ సాగినారు. తర్వాత వీరు ఫస్ట్‌గ్రేడు ప్లీడరు పరీక్షలో ఉత్తీర్ణులై ప్రభుత్వ న్యాయవాదిగా వాసి కెక్కినారు. అంతటితో దరిద్ర పిశాచి వీరిని వదలినది.

ఇరవయ్యో ఏటనే వీరు స్వతంత్రనాటక రచనకు పూనుకొన్నారు. 1886లో స్వతంత్ర నాటకం తెలుగులో వెలయించినారు. ఇది చిత్రనళీయం. ఇదే తొలి తెలుగు నాటకం కూడ.

వీరు మహామేధావి. ఆయుర్వేదంలో వీరు సిద్ధహస్తులు. వీరియింటి పేరు 'వైద్యం' వారన్న ఇంక ఆయుర్వేదపరిచితిని గురించి చెప్ప నక్కర లేదు. నాడీపరీక్షలో వీరు జీవకులు. జ్యోతిశ్శాస్త్రంలోను వీరిది కూలంకష పాండిత్యం. చదరంగపాటలో మహా చతురులు.

వీరు నాటకరచయితలు మాత్రమే కారు, నటులు కూడ. కనుకనే 'సరసవినోదినీసభ' అనే నాటకసంఘం నెలకొల్పి తాము రచించిన నాటకాలను చెన్నపురిలోను, ప్రదర్శించేవారు. ఈ సంఘస్థాపననాడు 'మహామహోపాధ్యాయ' కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు దానిని ప్రశంసిస్తూ పద్యాలు ఆశువుగా నుడివినారు. దశరథ, బాహుక, రాజరాజనరేంద్రాది పాత్రలను నిపుణంగా నటించేవారు.

వీరు మొదట నాటకరచన సాగించినది కన్నడ భాషలో. ఆ రెండు నాటకాలు – 1. ఉపేంద్రవిజయం లేక వామనచరిత్ర 2. స్వప్నానిరుద్ధనాటకం లేక ఉషాపరిణయం. తెనుగులో 28 నాటకాలు రచించినారు. వాటిలో అచ్చయిననాటకాలివి. 1 చిత్రనళీయం, 2 పాదుకాపట్టాభిషేకం, 3 ప్రహ్లాద, 4 సావిత్రీ చిత్రాశ్వం, 5 మోహినీ రుక్మాంగద, 6 విషాద సారంగధర, 7 బృహన్నల, 8 ప్రమీలార్జునీయం, 9 పాంచాలీ స్వయంవరం, 10 చిరకారి, 11 ముక్తావళి, 12 రోషనారా శివాజి, 13 వరూధినీ నాటకం, 14 అభిజ్ఞాన మణిమంతం. అచ్చు కానివి: 1 ఉషాపరిణయం, 2 సుశీలా జయపాలీయం, 3 అజామిళ, 4 యుధిష్ఠిరయౌవరాజ్యం, 5 సీతా స్వయంవరం, 6 ఘోషయాత్ర, 7 మదనవిలాసం, 8 ఉన్మదరాహు ప్రేక్షణికం, 9 రాజ్యాభిషేకం, 10 సుగ్రీవ పట్టాభిషేకం, 11 విభీషణ పట్టాభిషేకం, 12 హరిశ్చంద్ర, 13 గిరిజాకల్యాణం, 14 ఉదాసకల్యాణం. ఇంగ్లీషు: హరిశ్చంద్ర.

1910వ సంవత్సరంలో గద్వాల మహారాజా వీరిని "ఆంధ్రనాటకపితామహ" బిరుదుతో గౌరవించినారు. పురప్రముఖులు వీరికి రత్నఖచితకిరీటం బహూకరించినారు.

వీరు 1912లో నవంబర్ 30వ తేదీన మృత్యువువాత పడినారు. ఆలూరులో కోర్టుపని కోసం వెళ్లి, కోర్టులోనే కాలు జారి మరణించినారు. 'హా రామచంద్రా' అంటూ ప్రాణాలు వదలినారట! వీరి మరణానికి ఆంధ్రకర్ణాటక దేశాలలో విలపించనివారు లేరు.

"కలఁడు గాదె కౌశికగోత్రకృష్ణ, మార్యపౌత్రుండు కృష్ణార్యునగ్రసుతుఁడు
ఆంధ్రగీర్వాణకర్ణాటకా ... (దగు రామకృష్ణసుకవి."

...నళీయ నాటకం

మనిషి-మనస్సు :

నా గురుదేవుడు

శ్రీ సంబంధముదలియారుగారు

[తమిళనాటకపితామహులు శ్రీ సంబంధ ముదలియారు గారు "శ్రీ ధర్మవరం రామ కృష్ణమాచార్యుల పరిచయభాగ్యం నాకు లభించక పోయిఉంటే నేను ఏ ఐ.సి. ఎస్.నో అయి, అధికారం, ఆజ్ఞ అని అంగలార్చుతూ అనామకంగా ఉండేవాణ్ని. వారి పరిచయం నా జీవితాన్ని సార్థకం చేసింది. రెండు సంవత్సరాల క్రితం నాకు ఎనభై సంవత్సరాలు నిండినపుడు నా మిత్రులు, అభిమానులు ఒక సమావేశం జరిపారు. దానిలో నేను కోరినవి మూడే— నాకు జన్మ వద్దు. ఒకవేళ జన్మ కలిగిందా, అదే తలిదండ్రులు, అదే నాటక సమాజం, అదే మిత్రబృందం లభించనీ. ఈ దృఢసంకల్పాన్ని కలిగించినవారు ఆచార్యులు గారు" అని అన్నారు. ఆంధ్రనాటకపితామహుని సంస్మరణోత్సవంలో శ్రీ ముదలియారు గారి వ్యాసరాజం సంపాదించి పాఠకులకు సమర్పిస్తున్నందుకు 'పరిశోధన' గర్విస్తున్నది. — సంపాదకులు.]

రెండుతరాలనాటి మాట. 1890 వ సంవత్సరం జూన్ నెల కడపటివరకు తమిళ నాటకాలంటే, తమిళనటులంటే నాకు చాల జుగుప్స ఉండినది. ఆ సంవత్సరం జూన్ నెలలో ఒకరాత్రి ఈ జుగుప్స, నేనే తమిళ నాటకాలను రచించి నటించవలెననే ఆశ, అభిలాషగా పరిణమించింది. ఈ పరిణామానికి నా మనసులో నారులు పోసినవారు శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులుగారు.

జూన్ నెలలో ఒకరోజు. వారిని నేను దూరంనుంచి దర్శించినాను. కాని వారితో సంభాషించేభాగ్యం నాకు కలుగలేదు. అయినా నాటకకళకు నా మనస్సును త్రిప్పిన నటాచార్యులు వారే. ఆనాడు మొదలు నేటి వరకు ఈ కళలో వారినే గురుదేవునిగా భావించినాను. మరొకదారి తొక్కవలసిన నాలో ఈ ఆశ్చర్యకర మైనమార్పు ఎట్లు వచ్చిందో ఆంధ్రసోదరులకు తెలుపడం నాకర్తవ్యం.

ఆదే జూన్ నెల రాత్రి. బళ్ళారినుంచి వచ్చిన శ్రీ రామకృష్ణమాచార్యులవారి సరస వినోదినీసభపక్షాన చెన్నపురి విక్టోరియా పబ్లిక్ హాలులో ఒకనాటకం ప్రదర్శించ బడింది. ఆనాడు మధ్యాహ్నం 11-0 గంట లకు మా తండ్రిగారి మిత్రులొకరు సుమారు 40 సంవత్సరాలు వయస్సుగల ఒక పెద్ద మనిషితోపాటు మా ఇంటికి వచ్చినారు. మేడమీద మా తండ్రిగారి ఆఫీసుగది. ఆ పెద్ద మనుష్యులిద్దరూ సరాసరి మేడమీదికి వెళ్ళి నారు. వారు మేడమీదికి వెళ్లుతున్నప్పుడు నేను కింద నున్నాను. వచ్చిన కొత్తపెద్ద మనిషిని చూచినపుడు నాకు వేడుకగా ఉంది. కాయవంటి శరీరం, సరిగటోపి, చప్పిదవడలు- ఈ వేషం, ఆకారం నాకు కొంత వింత కలిగించినమాట నిజం. ఈ వింతలోనే నేను ఉండగా మా తండ్రిగారు నన్ను మేడమీదికి పిలిచి వారి పరిచయం చేయించారు—బళ్ళారి స్వస్థలం, న్యాయవాదవృత్తి, తెలుగు నటకులు- ఇంకా ఏమో ఏమో! పరిచయం, పరస్పర నమస్కారం తర్వాత 'నీవూ నాటకానికి వస్తావా ?'' 'అని ప్రశ్నించినారు మా తండ్రిగారు. అప్పటికే ఆయన ముసలివాడుగా కనిపించడం, చప్పిదవడలు, వీరి నాటకాల వేషాలలాంటి సరిగటోపి—ఇవంతా మనస్సులో నాటుకు పోయిననాకు "ఈయన ఏమిటి ? నాటకంలో వేషం వేయడమేమిటి ?'' అని అనుమానం కలిగింది. కాని తండ్రిగారి మాట మీరలేక తల ఊపినాను.

నేను ఆ నాటిరాత్రి విక్టోరియా పబ్లిక్ హాలుకు చేరేవేళకే హాలు కిటకిట లాడుతూ ఉంది. అంత జనం చూచి నాకు కొంత ఆశ్చర్యం కలిగింది. 9-0 గంటలకు మొదటి తెర ఎత్తినదిమొదలు నాటకం ముగిసేవరకు— నాలుగైదు గంటలసేపు నా రెండు కన్నులు రంగస్థలం తప్ప మరొకటి చూడలేదు.

ఆ నా ...కం చిరకారి నాటకం. నన్ను ...ఱంలో నేడు పరీక్ష చేసినా

ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణుడు కాగలను. అంత గాఢంగా ఆ నాటకం నా హృదయంలో, మనస్సులో, మేధలో హత్తుకు పోయింది. కృష్ణమాచార్యులుగారు రాజుపాత్ర ధరించినారు. చాల బాగా నటించారు. గోపాలాచార్యులు గారు మోహినివేషం వేసినారు. బి. మాధవరావుగారు విదూషక వేషం. చిరకారి నాటకం భారతకథ ఆధారంగా రచించబడింది. నాటకంలోని అన్నిరంగాలూ ఆ నాడే నాకు కంఠపాఠమై పోయినవి. అంతవరకు నేను చెన్నపురిలో తమిళ తెరుక్కూత్తు చూచినవాణ్ణి. ఆ తెరుక్కూత్తులలో (వీధి నాటకాలలో) ఆభాసపు వేషాలతో, ముఖాలకు మాత్రం హరిదళం పులుముకుని దుమికి దుమికి ఆడేనటుల వింతపోకడలకు వెగటు పుట్టిననాలో ఆరాత్రి చక్కని రంగస్థలంపైన, సరైన, సహజమైన వేషాలతో, మంచి సంగీతంతో విద్యావంతులు నటించడం చూచి నా లుగుగంటలలో నే పరకాయప్రవేశం జరిగినంతగా మార్పు కలిగింది. ఆ రాత్రి నేను ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత నిద్ర పోయానో, లేదో నేటికీ సందేహమే. నేను కూడా ఇటువంటి నాటకం వ్రాసి, స్వయం నటించాలనే ఆశ పుట్టింది.

ఇది జరిగింది శనివారం. ఆ నాటినుంచే కృష్ణమాచార్యులుగారికి నేను ఏకలవ్యశిష్యుణ్ణయాను. మర్నాడు తమిళంలో ఇలాంటి నాటకాలున్న వేమో నని పరిశీలించినాను. అప్పటికి తమిళంలో ఉన్న నాటకాలు రెండే — హరిశ్చంద్ర, డంబాచారివిలాసం. రెండింటినీ శ్రద్ధగా చదివినాను. కాని యెంత మాత్రమూ తృప్తి కలుగ లేదు. నేను వెనుక దినం చూచిన చిరకారిస్థాయికి కాదుగదా — ఆ పరిసరాలకు కూడా రాదగిన స్థలంలో లేవు. మర్నాడు — అప్పుడే నేను చదువు ముగించిన ప్రెసిడెన్సీ కాలేజీకి వెళ్లి, నా సహపాఠులైన రామారాయనింగారిని, పార్థసారథిరాయనింగారిని కలుసుకుని చిరకారి నాటకాన్ని ఇంగ్లీషులో అనువదించి యిమ్మని కోరినాను. ఇంగ్లీషునుంచి తమిళంలోకి తర్వాత అనువదించుకొందామని నా ఊహ. వారిద్దరూ శనివారంనాడు నాటకానికి వచ్చినవారే. వారిద్దరూ వారంపాటు పరిశ్రమించి దానిని మక్కికి మ[illegible]గ్లీషు [illegible]గా చేసి ఇచ్చినారు.

నేటికీ నా వద్ద పదిలంగా ఉన్నది. నా జీవిత గమనాన్నే మార్గాంతరానికి తిప్పిన ఆ నోటు బుక్కును చూచినప్పుడంతా నా ఒళ్లు పొంగి పోతుంది. కృష్ణమాచార్యులుగారి అనుమతితో దానిని తమిళంలోకి తర్జుమా చేయాలని యోచనలో ఉండేవాణ్ణి.

ఇంతలో మరొకఘటన జరిగింది. నా వలె చిరకారి నాటకాన్ని చూచిన నామిత్రులు నలుగురైదుగురు బళ్ళారిసభవంటిది మద్రాసులోను నెలకొల్పాలని నాతో ఆలోచన జరిపినారు. నాకు అంతకన్నా కావలసింది యేముంది? 1891 జూలై 1వ తేదీన సుగుణవిలాససభ స్థాపించినాను. బళ్ళారిసభ పేరు సరసవినోదినీ సభ కదా! దాని పుటాక్షరాలు ఇంగ్లీషులో ఎస్. వి. ఎస్. అలాటి పుటాక్షరాలే ఉండవలెననే దృష్టితో సుగుణవిలాసభ-ఎస్. వి. ఎస్.— అని నామకరణం చేసినాను. అంత వైరిభక్తి మా కా బళ్ళారి నాటకసభపైన! సుగుణవిలాససభలో నేను 63 సంవత్సరాలకు పైగా నాటకాలు వ్రాసి ప్రదర్శించినాను. దీనికి దోవ చూపినవారు కృష్ణమాచార్యులుగారు. కాబట్టే వారిని నేను గురువుగా భావించినానని ఆరంభంలో చెప్పినాను.

ఆటుతర్వాత ఆచార్యులుగారు రెండవసారి చెన్నపట్నం వచ్చినప్పుడు నాకు వారితో బాగా పరిచయమైంది. పిదప వారు ఎప్పుడు నాటకం వేసినా మా ఇంటికి — ముఖ్యంగా నా వద్దకు వచ్చేవారు. నేనైనా వారి దర్శనానికి వెళ్లేవాణ్ణి. అలాటి స్నేహం కలిగింది. క్రమంగా వారు చెన్నపురికి వచ్చినపుడు వి. వి. సుబ్బరామయ్య శెట్టిగారి ఇంట్లో దిగేవారు. అక్కడ వారిని పెక్కుసార్లు దర్శించినాను. అప్పటికే వారి వయస్సు నా వయస్సుకన్నా రెండింతలు. నన్ను స్నేహితునిగా భావించి సమానంగా చూచి గౌరవించేవారు వారు. అంతటిది వారి పెద్దమనసు.

చెన్నపట్నంలో వారి నాటకాలన్నీ చూచినాను. వానిలో ఆచార్యులుగారి నటన నాకు సంతృప్తికరంగా ఉన్న నాటకాలు మూడే పాదుకాపట్టాభిషేకం, సారంగధర, చిరకారి. వారు పాదుకలో దశరథుడుగా నటించినది నేనింకా మరువలేదు. వయసుకు తగినపాత్ర [illegible]రి పైరు కావడానికి ముందు వారు చంద్ర

వేసలో ఒక పాత్ర ధరించినారు. అది చిన్న వయసుపాత్ర. "ఎందుకండీ ఆ పాత్ర అభినయించినారు?" అని నేను తర్వాత ప్రశ్నించగా "మిత్రుల నిర్బంధంవల్ల" అని వారు సమాధాన మిచ్చినారు. ఎంతో విచారం ప్రకటించినారు. కృష్ణమాచార్యులవారి అభినయంతోపాటు వాచికం అత్యద్భుతం. తమిళు డైనవారు కూడా అర్థ మయ్యేంత స్పష్టంగా ఆ ఉచ్చారణ ఉండేది. ఆ గంభీరపద్యాలు కూడా వారు విరిచి చదవడంలో అర్థ మయ్యేవి. ఈ విషయంలో తమిళనటులకు-వారు కోపం చేసుకున్నా సరే, సలహా ఇవ్వదలచినాను. వారు ఆంధ్రనటులవలె స్పష్టోచ్చారణ, స్పష్ట వాచికం నేర్చుకోవాలి; నన్ను తిట్టి ప్రయోజనం లేదు.

ఆచార్యులవారి గుణాతిశయంగురించి ఎంతైనా వ్రాయవచ్చు. అసూయ అనేది మానవస్వభావం. ఇది పండితులలో అధికం. ఒకపండితుడు మరొకపండితుని ఓర్వడు. ఆచార్యులవారితో నేను పదారు పదేడు సంవత్సరాలు కలిసి ఉన్నాను. ఈర్ష్య కొంచమన్నా నా కంట పడలేదు. వారు వ్రాసిననాటకాలలో సారంగధర ఒకటి. నేను కూడ సారంగధర వ్రాసినాను. అప్పటికి నా వయస్సు 22 సంవత్సరాలు. నా కంటే ఆయనవయస్సు రెట్టింపు. ఒకసారి సుగుణవిలాససభవారు నా సారంగధరను ప్రదర్శించినారు. అప్పుడు ఆచార్యులుగారిని ఆహ్వానించినాను. వారు నాటకం సాంతం చూచినారు. నా నాటకంపై మీ అభిప్రాయం ఏమిటని అడిగినాను. "రేపు సుబ్బరామయ్యశెట్టిగారింట్లో చెప్తాను" అన్నారు. మర్నాడు నేను వారిని శెట్టిగారింట్లో కలుసుకున్నాను. వారు అప్పుడు తమ సారంగధరనాటకం చదివి వినిపించినారు. "ఇది చారిత్రక నాటకం. మార్పులు చేయడం తప్పు" అన్నారు. "నేను ఎందుకు మార్చినానో కారణం చెబుతాను. తర్వాత మీరు సెలవియ్యండి" అన్నాను. "వేదవ్యాసుని శకుంతలకథను కాళిదాసు మార్చుతాడు. షేక్స్పియర్ కొన్ని చరిత్రకథలు తారుమారు చేసినాడు. నేను చిన్నవాణ్ణయినప్పటికీ మార్చినాను. మార్చడానికి కారణం ఇది. చిత్రాంగిని వ్యభిచారిణిగా నిరూపించడం ఉచితం కాదనుకున్నాను.

రాజు ఆమెను కుమారునికోసం తన నగరుకు తెచ్చినట్టు, తర్వాత తానే వివాహ మాడ దలచగా తనకు వ్రత మొకటి ఉందని ఆమె ఆరునెలలు గడువు కోరినట్టు మార్చినాను. భటులు సారంగధరుని చంపడానికి తీసుకొని పోయేటప్పుడు చిత్రాంగి మన్నన కోరుతుంది. నీపైన నేరం మోపితే నీకే ఇచ్చి పెండ్లిచేస్తారని, జరిగిందేదో జరిగిపోయింది లే-ఇక ఎందుకు అని రాజు భావిస్తా డని ఇలా చేసినాను-అని చిత్రాంగి అంటుంది. సారంగధరుడు మనసార మన్నిస్తాడు."

వారు అంతా విన్నారు. "మీ మార్పు ఒప్పినాను. మార్చినతర్వాత మీరు చేసిన ముగింపు చాల శ్లాఘనీయ మైనది. ఒప్పినాను" అన్నారు సంతోషంతో. ఇటువంటిఉదారగుణం లోకంలో అరుదు. ఇంత వ్రాసినా వారు అసూయ బొత్తిగా లేదని అనలేను. సన్యసించినతర్వాత పోయింది లెండి. ఆచార్యులవారి మాటలను ఇప్పుడు తలచుకున్నా ఒళ్లు పులకిస్తుంది

ఈ సందర్భంలో మరొకసంగతి చెప్పవలసి ఉంది. సరసవినోదినీసభలో చీలికలు కలిగినప్పుడు, బళ్లారి తెలుగు, నెల్లూరు తెలుగు అనే వాదం బయలుదేరినప్పుడు ఆచార్యులుగారు నోరు విప్పలేదు. ఇంతటి సహనం, నిర్మమత్వం పొగడవలసినగుణాలు.

అసూయ అంటే మరొకసంగతి చెప్పవలసి ఉన్నది. అప్పటి 'శశిరేఖ' పత్రిక సంపాదకులు శ్రీ శేషాచార్యులుగారు నాకు 2వ క్లాసులో గురువులు. నా సారంగధర ఏమీ బాగ లేదని విమర్శిస్తూ కొలంనర తమపత్రికలో వ్రాసినారు. నేను గురువులు కదా అని వారిసన్నిధికి వెళ్ళి నా మార్పులను వివరిస్తూ నా వాదం నిరూపించడానికి ప్రయత్నించినాను. కాని వారు ఒప్పలేదు. అరకొర మనసుతో తల పంకించినారు. దీనినిబట్టి కృష్ణమాచార్యుల వారి సహృదయత, సమకాలికరచయితలను ఆదరించేగుణం ఎంతవో పాఠకులే అంచనా వేసుకోవచ్చు.

వారు సహృదయసులభులు. నాటకాల విషయంలో ఏ సంగతి యెప్పుడడిగినాసలహా ... కరసత, సులభత ఎంతటివంటే-... ము నాటకంలో జంజా

ఆచార్యుల ఆదర్శజీవితము

శ్రీ కప్పగల్లు సంజీవమూర్తిరావుగారు.

[శ్రీ రావుగారు బళ్ళారికవిప్రముఖులు. వీరితండ్రిగారు, పినతండ్రిగారు సరసవినోదినీ సభ సభ్యులుగా ఉన్నవారు. రామకృష్ణమాచార్యులకు నటనలోను, న్యాయవాదవృత్తిలోను సహకారులుగా ఉన్న శ్రీ దొడ్డి గోవిందరావుగారు మున్నగు పెద్దలనుంచి శ్రీ సంజీవమూర్తిరావుగారు అమూల్యవిషయాలను సంగ్రహించి ఈవ్యాసరూపంలో పాఠకులకు అందించినారు.

శ్రీ రామకృష్ణమాచార్యులు పాదుకా పట్టాభిషేక నాటకంలో దశరథపాత్ర ధరిస్తే శ్రీ గోవిందరావుగారు భరతపాత్ర ధరించే వారట. 74 సంవత్సరాల ఆ వృద్ధనటునినుండి వ్యాసం సంపాదించ దలచినాము కాని, మా దురదృష్టవశాత్తు వారిని నెలకిందటనే మృత్యువు పొట్టబెట్టుకున్నందుకు చింతిస్తున్నాము.

—సంపాదకులు.]

ఆచార్యులవారి ఆకారము సౌమ్యగంభీరము. వారు అంత పొడుగరియు కారు; పొట్టియు కారు. సన్నని కాయమాటు శరీరము; ఎప్పుడును తొణికిసలాడే చురుకుదనం, అల్లే మాటలతీరు. నడకయు అట్టిదే. వారి ముఖమును గాంచిన వారిని తోడనే ముఖ్యముగ ఆకర్షించుచుండినవి వారి విశాలనేత్రములు. ఎవ్వరికి గాని అంత పెద్ద కన్నులుండుట అరుదు. అలసతకును వారికిని కడు దూరము. వారు మితాహారులు, వారి నిద్ర ఏనుగు నిద్ర. వేకువజామున నే లేచుట, స్నానసంధ్యాదులు తీర్చుకొనుట వారి తప్పని నిత్యవిధులు. వారు సదాచారసంపన్నులు. నిష్ఠాపరులు. ఆ కాల్యవిధులైనపిదప కోర్టు వ్యవహారములు చూచుకొనుట, భుజించి కోర్టునకు పోయి, అందు తమపనిని ముగించుకొని, ఇంటికి తిరిగి వచ్చి, అల్పాహారమును గైకొని, కొంచెము విశ్రాంతి తీసికొనుట, సాయంకాల మగునప్పటికి నాటకశాలకు వెడలి, అచ్చటి పనులు చూచుకొని రాత్రి 8-9 గంటల

(6 వ పుట తరువాయి)

పాడినారే, ఇప్పుడు పాడండి'' అనగానే క్షణంలో గొంతు సవరించుకుని యెంతో ఉత్సాహంతో పాటకు పూనుకొనేటంతటివి. వయసులో, యోగ్యతలో, సంపాదనలో అంత పెద్దవాడు అంత సులభంగా ఉండడం నేను నా జీవితంలో మరెక్కడా చూడలేదు.

వారిని నేను గురువుగా భావించడం వ్యర్థంగా పోలేదు. నాకు వారిచ్చిన ఉపదేశాలు అమూల్యమైనవి. వారిని కడపటిసారిగా చూచినప్పుడు విన్న సలహాలు నా ఆదర్శాన్ని స్థిరపరచినవి. ఆనాడు నేను వారిని విక్టోరియా పబ్లిక్ హాలునుంచి నాబండిలో ఇంటికి పిలుచుకు వచ్చినాను. అప్పుడు వారు నాతో అన్న మాటలు నేటికీ స్పష్టంగా అక్షరక్షరమూ జ్ఞాపకం ఉంది. ''ఇదుగో సంబంధం! మీరు గొప్ప నాటకకర్త కావాలంటే హైకోర్టు వకీలుపని వదులుకోవాలి. గొప్పవకీలే కావాలంటే నాటకాలపని కట్టిపెట్టాలి.'

1928లో నేను స్మాల్ కాజ్ కోర్టు జడ్జి పదవినుంచి విరమించినప్పుడు నా స్నేహితులందరూ ''మరల వకీలువృత్తి చేయండి'' అని కోరినారు. కొందరు నిర్బంధించినారు. కాని కృష్ణమాచార్యులుగారి మాటప్రకారం ఆనాడు మొదలు నేడువరకు నా జీవిత మంతా తమిళ నాటకరచనకు, ప్రదర్శనకు అంకితం చేసినాను. ఉద్యోగంనుంచి విరమించినతర్వాతనే 45, 46 నాటకాలు వ్రాసినాను. ఇదంతా ఆచార్యులుగారి చలవే. ఇంతవరకు 97 నాటకాలు రచించినాను.

తర్వాత మేము వారికి మా సుగుణవిలాస సభలో గౌరవసభ్యత్వ మిచ్చి మమ్మల్ని, మా సభను గౌరవించుకున్నాము, వారు గతించిన వెనుక వారి చిత్రపటాన్ని సుగుణవిలాససభలో ఆవిష్కరించినాము.

వారి దివ్యమధురస్మృతికి నా నమస్సులు.

కిల్లు చేరుకొనుట-ఇవి సాధారణముగా వారి నిత్యకృత్యములు.

ఆచార్యులవారి ఆదర్శ ప్రవర్తనములలో ప్రత్యేకముగా పేర్కొనదగినది వారి పరసతీ పరాఙ్ముఖత. ఎంత చనవు గలిగి వారితో వర్తించుచున్నవారును ముఖ్యముగా వారి యందు ఈ గుణమునుగూర్చి యెంతయు ప్రశంసించుచుండిరి. ఎట్టివారు గాని ఆచార్యుల వారు ఆ మార్గమున నడచుచు కాలు జారిన చోటున వ్రేలిడి చూపలేరు. అట్టిచో టొక్కటి యుండిన గదా ? అంతే కాక మార్గమున నడచువారినిగురించి యితరు లేమేని చెప్పగా వినుటకును వారు చెవి యొగ్గరు. అందుచే వారిసమక్షమున ఎంత సన్నిహితు లైనను అశ్లీల ముల పలుక సాహసించుచుండ లేరు. వారి కొన్ని నాటకములలో విటీవిటులగూర్చి సంభాషణ లున్నవి. అవి యంత స్వాభావికముగ ఆచార్యుల వా రెట్లు వ్రాయగలిగిరో యని పలువు రాశ్చర్య పడుచుండిరి. కాని కవుల యూహలకు

ప్రశంసించి ఆనందింపనివారు అరుదు. ఆంగ్ల భాష నెఱుగనివారు వారి వాదవిధానము సొగసు ననుభవింప నభిలషించి కోర్టువారి అను మతితో ఆచార్యులవారిని ఆంధ్రమున వాదించు నట్లు చేసి విని సంతసించుచుండిరి. ఈ యెల్ల నైపుణ్యము కొంతకుకొంత వారినాటకముల లో కొన్నిట ప్రతిబింబించి యుండుట చూడ వచ్చును.

నాటకకళకు రచన, అభినయము అనునవి రెండు ప్రధానపక్షాలుగదా ! ఈరెంట ను ఆచార్యులవారు సిద్ధహస్తులు. కొందరు నాటకకర్తలు అభినయింప లేరు. అభినేతలు నాటకముల రచింపలేరు. కాని ఆచార్యుల వారు రెంటిని సలుప గలిగినారు. అభినయకళ ముందుగ వీరిని వరించినది. కావున వారు తొలుత ఇంగ్లీషు నాటకములలో ముఖ్యపాత్రల ధరించి అభినయించుచుండిరి. అవల నాటక రచనయం దుత్సాహము పొడమినది. అప్పటికి [illegible] నాటక

[illegible] ప్రద

[illegible] మును

హెచ్చు భాగము పంచుకొనినవి-[illegible]ర్టును, నాట కమును. ప్రారంభమున కొద్దిగా నున్న కోర్టు వ్యవహారములు రాను రాను పెరుగుచు పోయెను. తుదకు ఆనాటి అభియోగములకు సంబంధించిన కాగితములను ఆ నాడు చూచుకొనునంతటి అవకాశము కూడా వారికి దొరకుచుండ లేదు. కావున వారు తమ గుఱ్ఱపుబండిలో కూర్చుండి కోర్టునకు పోవుచునే నాటి అభియోగములకు సంబంధించిన కాగితములను చదువుకొనుచు పోవుచుండెడివారు. అంతలోనే విషయముల చక్కగ ఆకళించుకొని, జయప్రదముగ అభి యోగముల నడపుచుండిరి. అంత నిశితబుద్ధియు జ్ఞాపకశక్తియు వారికి సహజములై యుండెడివి. ఎదురుకక్షులవారి సాక్షులను ప్రశ్నించుచు సాగి సాగి, వారి నోటినుండియే తమ కనుకూలముగా వారితో పలికించు చాతుర్యము ఆచార్యులవారి కుండినది. ప్రతిపక్షమువారి బలాబలముల నిరూపించి, వారి బలముల ఖండించి లోపము లెత్తి చూపుచును, తమపక్షమున గలబలముల నెత్తి చూపి, లోపముల నతినిపుణతతో కప్పి పుచ్చుటయు వారి ప్రత్యేకప్రజ్ఞ.

వారి [illegible] సక్కి.

నాటకములు రచించుటకుపూనుకొనిరి. తొలుత నొకటి రెండు కన్నడనాటకములను, ప్రహ సనములను వ్రాసి ఆపై ఆంధ్రమున నాటకములు వ్రాయ దొడగిరి. మొట్టమొదటిదిగ చిత్ర నళీయము రచియించిరి. అవల విషాదసారంగ ధరము, పాదుకాపట్టాభిషేకము, బృహన్నల నాటకము మున్నగునవి వ్రాసిరి. ఈ నాటక ములను ప్రదర్శించుట కొక అమెచ్యూర్ నాటక సంఘమును స్థాపించిరి. అద్దానికి "సరసవినోదినీ సభ" యను పేరుంచిరి. ఆ పేరున ఒక చిత్ర మున్నదని ఆచార్యులవా రనుచుండిరి. అదేమన, ఆ పేరులోని మొదటి మూడక్షరములలో ఒక్కొక్కటిని క్రమముగ తీసివేసి చదివినను, రసవినోదిని, సవినోదిని, వినోదిని-అని యేర్పడి సభపేరు చక్కని అర్థముతో నట్లే నిలిచి యుండు ననుచుండిరి. ఈ సభను స్థాపించుటలో ప్రదర్శనాదిమహోద్దేశములతో పాటు, అందు మూలమున వచ్చినద్రవ్యమున కొంతభాగము పేదవిద్యార్థులకు సహాయము చేయుటయు గూ[illegible]క్కై యుండెను. ఆ విద్యార్థు[illegible]

[illegible]ను పాల్గొనుచుండిరి. ఆ

[illegible]క్కి రాగలిగి

పదవులను సంపాదించుకొన్నవారు పెక్కురు గలరు. అప్పటికాలమున ఆ సభలో స్త్రీ పాత్రములను పురుషులే వహించుచుండిరి. ఈ నాటి నాగరికసంస్కృతి ఆనాటి కింకను దూరముననే యుండెనుగదా? ఆచార్యులవారు తమ నాటకములలో తొలుత తామే ప్రధాన నాయకపాత్రముల స్వీకరించుచుండిరి. రాను రాను తామును తమతోగూడ పాత్రలను ధరించుచున్నవారును వయసు గడచుటచే క్రమ క్రమముగ వేషము వేయుట మానుకొనుచు వచ్చిరి. ఆచార్యులవారు మాత్రము ఎప్పుడో పౌరుల ప్రత్యేకప్రార్థనముచే పాత్రధారణ చేయుచుండిరి.

ఆచార్యులవారి తరువాతి నాటకరచనా విధానమునందొక ప్రత్యేకమార్గ మేర్పడుట గమనింపదగినది. తాము మొట్టమొదట వ్రాసిన నాటకములలో పాత్రలు ధరించుచుండిన నటకుల ప్రత్యేకయోగ్యతలును, ప్రతిభలును గణించి, అవల వారివారికి దగినపాత్రముల సృజించి నాటకములు వ్రాయుచు, ఆయాపాత్రధారులచే ఆ నాటకము లాడించుచుండిరి. ఈ నాటక ములు వ్రాయుటలో నింకొకవిశేషము. ఒక నాటకమునకు ప్రణాళిక నేర్పఱచుకొని ఒక మంచిలేకరిని వేకువజామున తమ యింటికి రా నియమించి, తాము పచారు చేయుచు ఆశువుగా సంభాషణల చెప్పుచుండగా, ఆ వ్రాయసకాడు వ్రాయుచుండువాడు. అది యంతయు అప్పటికి వచనరూపము. నాటకము వ్రాయుట ముగిసినపిదప, తా మొక్కసారి చూచి ఆవశ్యకమేని అందందు ఒకటి రెండు సవరణలు గావించి తమకు వలసినచోట పద్య ములను పాటలను చేర్చి, అపై సభ్యు లందఱిని సమావేశపఱచి ఆ నాటకమును చదివి వినిపించి, వారిలో నెవరైన తెలిసినవారు ఏవైన సలహా లిచ్చినయెడల అవి తమకు నచ్చెనేని వాని స్వీకరించుచుండిరి. తమదే సిద్ధాంత మను మొండిపట్టు వారికి లేదు. అవల నటులకు పాత్రల పంచిపెట్టి వారివారి యోగ్యతాను సారముగ పద్యములను పాటలను మఱి రచించి యిచ్చుచుండిరి.

ఇంకొకవిశేషము. వివి [illegible] ధారులను తామే ప్రత్యేకముగ తరిక్షి-
[illegible]దుచే ఆశ [illegible]త్రగార

ఆచార్యులవారి భావానుగుణముగ తమ పాత్రల నిర్వహింపఁగలుగుచుండిరి. ఒకసారి ఆచార్యుల వారికి తమ పాదుకాపట్టాభిషేకములోని మంథరపాత్రను గైకొన్నయాతని తయారు చేయుటకు మూడు నెలలు పట్టినది. అట్లే ఇంకొకసారి తమ ముక్తావళీనాటకములోని నాయికాపాత్రను గైకొనునాతనికి ఒక దీర్ఘ మగుగద్యభాగమును మాత్రము నేర్పుటకు రెండునెలలు తీసికొనిరి. చెప్పవచ్చిన దేమన, ఆచార్యులవారు తమ నాటకపాత్రముల అభిన యించువారి విషయమున అంతటిశ్రద్ధ వహించు చుండిరి. ఒక్కొక్కసారి ఒక్కటే పాత్రను అభినయింపఁజేయుటకు నటకులలో నిద్దఱికి ముగ్గురికి పోటీలు పెట్టుటయు జరుగుచుండెను. అందుచేతనే కాబోలు ఆ కాలమున వారి నాటకప్రదర్శనములకు వచ్చినంత కీర్తియు, లభించినంత ధనమును పెక్కు నాటకసంఘ ములకు రాకుండె ననవచ్చును.

ఇంకొకమాట. రసములలో నెల్ల ఆచార్యుల వారికి కరుణమే యెక్కువ నచ్చిన దనవచ్చును. దానిని నిరూపించుటలో వివిధసన్నివేశముల యందు వివిధరీతుల వారు దానిని చక్కగ నిర్వ హించి యున్నారనవచ్చును. అందులో పాదుకాపట్టాభిషేకమున ఆ రసము ఉత్కృ ష్టముగ నిరూపింపబడిన దనవచ్చును. ఆ నాటక మును చెన్నపురిలో నొకసారి ప్రదర్శించినపుడు, అందులోని కరుణరసము అత్యున్నతస్థానము నందుకొని యున్న దని తెలుపుటకు కరపత్రము లలో "ఈ నాటకము చూచిన కన్నీట తడియని కన్నే యుండదు. (No eye do kept dry)" అని ప్రకటించి యుండిరట. ఈ నాటకములో తామే దశరథపాత్రను గైకొనువారు. అందు తమకు ప్రత్యేకముగ నచ్చిన మోహన, కేదార, కమాజు రాగములలో రసానుగుణముగ పద్య ములు చెప్పుచు కరుణయే మూర్తీభవించునట్లు అభినయించుచుండువారు; ప్రేక్షకుల ప్రశంస లకు పాత్రు లగుచుండువారు.

ఇదంతయు నిట్లు ఆనందకరముగ చాల కాలము జరిగిపోయెను. కాని యెట్టివారికైనను అట్లే ఒకేవిధముగ ఎన్నాళ్ళు జరుగగలదు? ఆచార్యులవారు మాత్రము ఆ విధికి వెలితియా? ఆనందమునకు భంగము కలుగు నొక [illegible]ఘము ఘటిలె. వారు తమ [illegible]

ప్రాణముగ భావించుచుండిరి సరసవినోదినీ సభను. ఈ సభాసభ్యులలో నెవరో కొందఱి అనుచితప్రవర్తనమువలన వారిలో చీలిక యేర్పడెను. సభ రెండు పాయలు కావలసి వచ్చెను. అట్లే యయ్యెను. దీనిచే ఆచార్యుల వారి హృదయమే రెండు తునుకలైనట్లు తోచెను. తొంటి సరసవినోదినీసభ యొక జట్టుగను, దానినుండి చీలిపోయినవారు ఇంకొక జట్టుగను నేర్పడిరి. ఆచార్యులవారు రెండవ జట్టులో చేరవలసి వచ్చెను. అదినుండియు తమ కత్యంతాప్తు లగువారిలో పెక్కురు తొంటిజట్టులోనే నిలిచిపోయిరి. ఇది వారి కింకను హృదయభేదకమై యుండెను. అది గాక ఆ తొంటి సభయే చక్కగ నాటకముల ప్రదర్శించుచు, బహుజనాదరపాత్రమై విలసిల్లుచుండెను. ఈ రెండుభాగములను మఱల నొక్కటిగా చేర్ప పురప్రముఖు లెందఱో ప్రయత్నించిరి కాని వారి యత్నము ఫలోన్ముఖము కాలేదు. ఇదియు ఆచార్యులవారిపాలి కొక పెద్ద అధియై వేధించుచుండెను. ఇట్లు దినములు నెలలు గడచిపోవుచుండెను.

అది 1912 వ సంవత్సరము నవంబరు 30 వ తేది. ఆ నాడు తొంటి సరసవినోదినీ సభవారు ఒక నాటకమును ప్రదర్శించుచుండిరి. ప్రదర్శన మతివిజృంభణముగా సాగిపోవుచుండెను. నాటకశాల ప్రేక్షకజనసమూహముచే క్రిక్కిఱియుచుండెను. కాని నాటకమధ్యమున నున్నటులుండి యొక పిడుగువంటివార్త నాటకశాల కందెను. ప్రదర్శనము నిలిపివేయబడెను. ఆ సభాధ్యక్షుడు ప్రేక్షకజనసమూహమునకు "ఒక అభియోగము నిమిత్తము ఆలూరున కరిగి యుండిన ఆచార్యులవారు ఆనాటి సాయంకాలమున సబ్ మేజిస్ట్రేటు కోర్టు ఆవరణములో పడి అకస్మాత్తుగ పరమపదించి" రని తెలిపెను. అప్పుడా ప్రేక్షకుల మనోభావ మెట్లుండెనో, ఏమే మనుకొనుచు వారు నాటకశాలను వీడిరో-వ్రాయ యత్నించుటకంటె ఊహింప విడుచుటయే సమంజసము. మఱునాడు ఆచార్యులవారి భౌతికశరీరము బళ్ళారికి తేబడెను. ఆ సాయంకాల మతివైభవముతో నొకప్రక్కను, దుఃఖాశ్రుల దోగుచు ఒకప్రక్కను పౌరులు దానికి అంత్యక్రియాకలాపముల జరిపిరి.

ఇంకొకవిశేషము. ఆచార్యులవారు ఆలూరునకు అభియోగము నడపబోయి యుండినది ఒక సబ్ మేజస్ట్రేటునొద్ద. అప్పుడచటి సబ్ మేజస్ట్రేటుగా నుండినవారు శ్రీ పడసాల శ్రీరాములనువారు. వీరు సరసవినోదినీ సభ్యులుగా నుండి ఆచార్యులతోపాటు వారి పాదుకాపట్టాభిషేక నాటకమున రామునిపాత్రను ధరించుచుండిరి; ఆచార్యులవారు దశరథుడుగను శ్రీరాములవారు రాముడుగను అభినయించుచుండిరి. ఆ శ్రీరాములవారు తమ కోర్టుఆవరణమున ఆచార్యులవారు పడిపోయినది చూచి, ఉబికి వచ్చుశోకముతో, అత్యంతభయభక్తులతో వారికి సకలోపచారముల స్వయముగ సలిపిరి. కాని ప్రయోజనము లేకపోయెను. చెప్పవచ్చిన దేమన, తన కుమారుడగు రాముడు ఒద్ద లేనపుడా దశరథునకు మరణము సంభవింపగా, ఈ దశరథునకు శ్రీరాములు ఒద్ద నున్నపుడు మరణము సంభవించెను. ఏ మనవచ్చును? ఇది చిత్రాతిచిత్రసంఘటనములలో నొక్కటి గదా? ఇట్టి విషయము లింకను నెన్నియో గలవు.

కృష్ణభూపతి

క. అప్రదు దక్షిప్రదుఁడను
గుప్రదుఁడును నీకు సరియె కువలయమంద
న్నుప్రద క
పోత్తమ!

సంఘసంస్కర్త: జాతీయవాది

శ్రీ ధర్మవరం వేణుగోపాలాచార్యులుగారు.

---*---

[శ్రీ వేణుగోపాలాచార్యులుగారు నాటక పితామహుని నాల్గవకుమారులు; బళ్లారిలో న్యాయవాదిప్రముఖులు; తెలుగువారికి పట్టుగొమ్మ. పసిపిల్లలంటే ప్రాణమైనతమ తండ్రిగారి వాత్సల్యామృతంతో వాసితమైన హృదయంనుంచి పొంగిపొరలే తమ చిన్ననాటి ముచ్చటలను, తమ తండ్రిగారి మహనీయతకు మణిముకురాలైనసంఘటనలను ఈ వ్యాసంలో వర్ణించినారు—సంపాదకులు.]

నా తండ్రిగారి జీవితంలోని కొన్ని ఘట్టాలు ఇప్పటికీ నా మనస్సునుంచి మరుగై పోవడం లేదు. వారు పరమపదించేటప్పటికి నా వయస్సు పన్నెండేండ్లు. అయినప్పటికీ వారి సంగతులు కొన్ని నా స్మృతిపథంలో శాశ్వతంగా ఉండిపోయినవి.

పిల్లలంటే వారికి ప్రాణం. పిల్లలతో వారు ఎప్పుడూ సంతోషంతో, ఉత్సాహంతో ముచ్చట్లాడేవారు. నాకు ఇంకా ఎనిమిది తొమ్మిదేండ్లు నిండలేదేమో! వారు నన్ను, నాతోడి పిల్లలను తెల్లవారుజామున నాలుగున్నర గంటలకే లేపి అమరం సంత చెప్పేవారు. అంత తెల్లవారే లేవడం మాకు కష్టంగానే ఉండేది. కాని అరగంట, ముప్పావుగంట గడచిన తర్వాత వారు అమరం సంత చెప్పుతూ దేవతల పేర్లు వచ్చినప్పుడెల్లా ఆ కథలు చెబుతూ వుంటే-నిద్రమత్తు మంచు తెరలవలె విడిపోయి సంతోషంతో చెవులు అప్పగించి వింటూ, అమరశ్లోకాలు వల్లిస్తూ ఉండేవారం.

డబ్బంటే వారికి లెక్కే లేదు. వారు నాటకాలకోసం డబ్బును మంచినీళ్లవలె వెచ్చించినప్పుడు ఒకసారి మా అమ్మ ఏడవడం, సాపాటు కూడా మానివేయడం నాకు బాగా జ్ఞాపకం. మా ఇల్లు ఎప్పుడూ పెండ్లియింటివలె ఉండేది. పెట్టుపోతలంటే మా తండ్రిగారికి పండుగ. ...చ్చేవారు, పోయేవారు. ఇద్దరు వంటవా...న్నట్టు నాకు గుర్తు. ఒక డేమో అతిథుల ...ంటవార్పులకు. మరొక డేమో ... గారు పొరుగూళ్లకు పోయినప్పుడు వెంట ఉండడానికి. అప్పుడు మాయింటిలో దిగినవారిలో బాలసరస్వతి శ్రీబుక్కపట్టణం అణ్ణయాచార్యులవారు, శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు నాకు బాగా జ్ఞాపకమున్నారు.

అప్పట్లో ఒక్కసారి మా నాయనగారు ఆంధ్రపరిషత్తు జరిపారు. ఆంధ్రదేశంలోని కవులందరూ ఆ పరిషత్తుకు విచ్చేసినారు. వారందరికీ మరొక బంగాళాలో విడిది ఏర్పాటు చేయబడింది. వారికి కావలసిన వన్నీ సరఫరా చేయడానికి నేను వలంటీరును.

సంఘసంస్కర్త:

అప్పుడు శ్రీ వైష్ణవసంఘంలో ఒక తుపాను లేచింది. అమృతవల్లి అనే ఒకామె రోగిష్ఠిభర్త మరణించిన తర్వాత స్త్రీ శిశువును ప్రసవించింది. అప్పటి దుర్మార్గులు కొందరు ఆమెశీలాన్ని శంకించి పరకాలమఠం శ్రీవారి (స్వాములవారి) సన్నిధిలో ఆక్షేపించినారు. శ్రీవారు ఆమెను, ఆమె బంధువులను బహిష్కరిస్తూ శ్రీముఖం పంపినారు. ఆమీదట మా నాయనగారు ఆమె నిర్దోషురాలని, జనించినశిశువు న్యాయసమ్మతమైనదేనని సహేతుకంగా వాదించి నిరూపించినారు. దానికి శ్రీవారు ఆగ్రహించడం నాకు బాగా జ్ఞాపకం. మా నాయనగారి యీ సంఘసంస్కరణసౌరభం నాటకాలలోను అక్కడక్కడ ఘుమఘుమ లాడుతూనే ఉన్నది. 1'ప్రమీల' నాటకంలో వారు స్త్రీల హక్కులకోసం గట్టిగా వాదించినారు. 'సుతుల గాంచుటకంటె సతులకు నింకొక్క, పని లేద నెదుమహా ప్రభువులార!'' అని వారు పురుషులపై ఒక్క విసరు విసరినారు. ''పాంచాలి'' నాటకంలో వారు రజస్వలానంతరవివాహాలు అత్యవసరమని ఒకపాత్రతో అనిపించినారు.

జాతీయవాది

మా నాయనగారు సంపూర్ణంగా జాతీయవా... వారు 1907 లో సూరత్‌లో జరిగిన

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మహాసభలో పాల్గొన్నారు. లోకమాన్య బాలగంగాధర తిలక్ శ్రోతల నందరినీ మంత్రముగ్ధులను చేసి స్వరాజ్యసాధనకోసం శక్తివంతమైనకార్యక్రమాన్ని రూపొందించడం ఆ కాంగ్రెస్ మహాసభలోనే అనుకుంటాను. సూరత్ నుంచి వచ్చినతర్వాత మా నాయనగారు బళ్లారిలో "పీపుల్సు అసోసియేషన్" (ప్రజాసంఘం) అనేసంఘం స్థాపించడం, వారే అధ్యక్షత వహించి స్వరాజ్యవాంఛను సమర్థిస్తూ తీర్మానాలు చేయడం నాకు నిన్న మొన్న జరిగిన సంగతివలె జ్ఞాపకం ఉంది. ఈ జాతీయ భావాలు ఆయననాటకాలలో ప్రతిఫలించినవి. [1]పాంచాలీస్వయంవర నాటకంలో ద్రుపదుడు విదేశీగుడ్డల పోటీకి తట్టుకోలేక తమ మగ్గాలను మూల బడవేసినసాలెల దుస్థితికి దుఃఖిస్తాడు. విదేశీవస్త్రాలపై పన్ను విధించవలెనని, భారతీయవస్త్రాలనే భారతీయులు కొనవలెనని శాసనం చేయవలసిందిగా మంత్రి ఆలోచన చెప్పుతాడు. [2]అభిజ్ఞానమణిమంత నాటకంలో ఉప్పుపన్ను ప్రసక్తి తెచ్చి దానిని తొలగించాలని వాదం చేయబడింది. అంటే ఇది గాంధీజీ దక్షిణాఫ్రికానుంచి భారతదేశానికి తిరిగి రాక పూర్వమే. మాతండ్రిగారి అన్ని నాటకాలలోను ఈవిధంగా జాతీయభావాలు, సంఘసంస్కరణవాంఛ అక్కడక్కడ పొటమరిస్తూనే ఉన్నవి.

వారికి పురుషులు ఎక్కువ, స్త్రీలు తక్కువ అనేభావం ఏకోశంలోనూ ఉండేది కాదు. కుమారులను, కుమార్తెలను ఒకేరీతిగా చూడడం నాకు బాగా తెలుసు. నా చిన్నతనంలో శ్రీ నడిగి వీరభద్రప్ప అనే వణిక్పుంగవుడు ఉండేవాడు. మేమందరం మా తండ్రిగారితో పాటు ఆయన తవ్వించిన పెద్ద దిగుడుబావికి ఈతకోసం వెళ్లేవారం. మా అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు వారు సమానస్వాతంత్ర్య మిచ్చేవారు. తిండీ తీర్థంకూడా సమానంగానే ఉండేవి. సనాతనాచారాలు కరుడుగట్టిన ఆ దినాలలో వారు బ్రాహ్మణేతరమిత్రులతో సహపంక్తిలో కాఫీ, ఫలహారం ఆరగించేవారు.

మా తండ్రిగారు నాటకం ప్రదర్శించినప్పుడెల్ల మా ఇంటికి బళ్ళారి, కర్నూలు, అనంతపురం జిల్లాలనుంచి వారి కక్షిదార్లు, మిత్రులు తండోపతండాలుగా వచ్చేవారు. మా తండ్రిగారు వారికి వడ్డన చేయడంకూడ నాకు బాగా జ్ఞాపక ముంది.

వారు నాటకాల రిహార్సలు జరిగేనాటకరంగానికి నన్ను తరచు పిలుచుకొని వెళ్లేవారు. అక్కడ తోడినటులతో వారు జరిపిన సరససంభాషణలు, నవ్వులాటలు, వినోదకాలక్షేపాలు ఇంకా నా చెవుల్లో గింగురు మంటున్నవి. రిహార్సలులో ఏనటుడైనా వారు అనుకున్నట్లు సరిగా అభినయించక పోయినాడా, వారికి ఆగ్రహం వచ్చేది. తీవ్రంగా మందలించేవారు. చేయి చేసుకున్నసందర్భాలు కూడా లేకపోలేదు. నాకొక సంగతి బాగా జ్ఞాపకం. వారి తమ్ములు, మా పినతండ్రి వెంకటకృష్ణమాచార్యులుగారు నిండైన విగ్రహం; కమ్మగా పాడేవారుకూడా. కాని అభినయంలో మట్టుకు అంతంతే. వారు మితిమీరినసంగీతంతో అభినయం మాట మరిచి నాటకాన్ని పాడు చేస్తున్నారని మా తండ్రిగారు కొంచెం గట్టిగానే మందలించారు. మా పినతండ్రిగారికి కోపం వచ్చింది. మా తండ్రిగారు దిగివస్తారనే ధీమాతో రిహార్సలుకు రావడం మానివేశారు. కాని దీనికి మా తండ్రిగారు తగ్గకపోవడం అట్లుండగా, ఒక సరికొత్తనటునికి సంగీతం, అభినయం రెండిటినీ దివ్యంగా నేర్పారు. ఆ నటుడు అత్యద్భుతంగా నటించడంతో మా పినతండ్రిగారు సిగ్గుపడిపోయి మరల అన్నగారి దగ్గరికి రావలసివచ్చింది. మరొకసారి పాదుకాపట్టాభిషేకంలో 'మంథర' వేషం వేసిననాగేశశాస్త్రి అనేకుర్రవాడు తన వాచికంలో కొంతభాగం మరచిపోయి స్వంత కవిత్వం కట్టినాడు. ఆ రంగం ముగియగానే మా తండ్రిగారు మండిపోయారు. ఆ కుర్రవాణ్ని పిలిచి

---

1. ద్రుపద, మంత్రి సంభాషణము— పాంచాలీస్వయంవరము - చతుర్థాంకము, తృతీయరంగము-44,45,46 పుటలు.

2. సదాచారనాగరి[illegible]ల సంభాష[illegible] నాటకము, ద్వితీయా[illegible]ము, [illegible]రంగము, 1[illegible] [illegible]పుటలు.

నాందీప్రస్తావనలలో నాటకపితామహుని నూతనవిధానం

శ్రీ శ్రీనివాసచక్రవర్తిగారు.

భాసమహాకవినాటినించీ ప్రతిరూపకానికీ నాందీప్రస్తావనలు రచించడం సంస్కృత నాటకకర్తలకు సంప్రదాయమైంది. శాస్త్రకారులు దీనికి లక్షణం కల్పించారు కూడా. ఆనాటి ప్రదర్శకులు వీటిని విధిగా ప్రదర్శిస్తూండేవారని ఊహించవచ్చు. కాలక్రమేణా సంస్కృతంలో నాటకరచన సన్నగిల్లిపోయి తెలుగులో నాటకం తలెత్తిన నాటినించీ తెలుగు నాటకకర్తలు వీటిని రచించుతూనే వచ్చారు. తొలిరోజులలో తెలుగు ప్రదర్శకులు ప్రదర్శించుతూండేవారు. కాని కొంత కాలానికి వీటి ప్రధానోద్దేశం కరపత్రాలద్వారా నెరవేరుతూండడంవల్ల, చాలానాటకాలు ప్రేక్షకులకు చిరపరిచితమైనవే అయినందువల్లా, దీనికోసం అధికంగా రెండుమూడు పాత్రలు కావలసి ఉన్నందువా మన ప్రదర్శకులు వీటిని ప్రదర్శించడం మానివేశారు. వారలా మానుకున్నా మొన్న మొన్నటివరకూ కవులు నాందీప్రస్తావనలు వ్రాస్తూనే వచ్చారు. ఇప్పుడు సంస్కృత రూపక లక్షణాలను తూచా తప్పకుండా అనుసరించే ఏ బహుకొద్దిమందో తప్ప తక్కిన రచయితలెవరూ నాందీప్రస్తావనలు వ్రాయడం లేదు. కాని వీటి ప్రధానోద్దేశ్యం కరపత్రాలు, పత్రికాప్రకటనల ద్వారా, ప్రదర్శనానికి

(12 వ పుట తరువాయి)

చెంపలు వాయించినారు. తర్వాతి రంగంలోను ఇలాంటిది జరిగితే నాటకంనుంచి తరిమివేస్తానని బెదరించినారు. దెబ్బకు దయ్యం పారింది! దీనితో ఆ కుర్రవానికి తెలివి వచ్చింది. మా తండ్రిగారి క్రమశిక్షణపరాయణతను తెలిపే ఇలాటిసంఘటనలను ఎన్నైనా తెలుపవచ్చు.

మా తండ్రిగారి పవిత్రస్మృతిచిహ్నంగా బళ్ళారి మునిసిపాలిటీవారు ఒక వీధికి 'కృష్ణమాచారి రోడ్డు' అని పేరు పెట్టి గౌరవించినారు. ప్రభుత్వమువారు 'కృష్ణమాచారి కాలనీ పోస్టాఫీసు' అనేపేరుతో ఒక పోస్టాఫీసు పెట్టినారు.

రాఘవరీతిలో వ్యత్యాసం

మా తండ్రిగారికి శ్రీ టి. రాఘవకు గల సంబంధబాంధవ్యాలను ఇక్కడ పేర్కొనడం అప్రస్తుతం కాదు. శ్రీ రాఘవ మా తండ్రిగారి న్యాయవాదివృత్తిలో చాల సన్నిహితులు. మా తండ్రిగారికి మాపినతండ్రిగారు శ్రీ వెంకటమాచార్యులకంటే శ్రీ రాఘవ అంటేనే [illegible]వ నమ్మకం, ఆదరం ఉం[illegible] కాని [illegible]టక విషయం వచ్చేటప్పటి[illegible] మా తండ్రిగారికి పోటీగా శ్రీ కోలాచలం శ్రీనివాసరావుగారు స్థాపించిన "సుమనోరమ సభ"లో చేరినారు. సుమనోరమసభపై శ్రీ రాఘవకున్నమక్కువను మా తండ్రిగారు తరచు ఎత్తిపొడిచి ఎగతాళి చేసేవారే; కాని ఉభయులకూ స్నేహంమాత్రం చెడలేదు. పరస్పర దృక్పథాలను గౌరవించుకొని మైత్రిచే మెలిగేవారు. రసవత్తరమైనవాచికం, తదనుగుణమైన హావభావాలను ముఖంలో మూర్తీభవించేట్టు చేయడం ముఖ్యమని శ్రీ రాఘవమతం. మా తండ్రిగారు ఈ రెండిటినీ అంగీకరిస్తూ సంగీతం కూడ జోడించాలనేవారు. శ్రీ రాఘవకు సంగీతం రాదు. కాని మా నాయనగారు సంగీతకళానిధి. నాటకాలలో శ్రావ్యసంగీతానికి పీట వేసినారు. తమ సరసవినోదిని నాటక సభలో గాయకులను ఎక్కువగా ప్రోత్సహించినారు. మా తండ్రిగారు మరికొంతకాలం జీవించి ఉంటే వారిద్దరూ-శ్రీ రాఘవ, మా తండ్రిగారు-సంగీతాభినయాల మేలికలయికతో ఆరోజుల్లోనే-ఆంధ్రనాటకకళ శైశవావస్థలో వున్న [illegible]జుల్లోనే - అత్యున్నతనవ్యనాటకకళా [illegible] పొందించే[illegible]మో!

చెప్పే పరిచయవాక్యాలద్వారా నెరవేరుతూనే ఉంది.

నాందీప్రస్తావనలు నడిపేది సూత్రధారుడు. ఇతడు నాటకసమాజానికి నాయకుడు. ప్రయోక్త. సంస్కృతసాహిత్యంలో రూపకాలు ఒక నిర్దుష్టరూపాన్ని తాల్చక ముందు ఎక్కువగా ప్రబలిన మన వీధినాటకాలలాంటి సంగీతనాటకాలలో ఇతనికి ఎక్కువ ప్రాముఖ్యం ఉండేది. దైవప్రార్థన దగ్గరనించీ మంగళంవరకు ఇతడు నటులతోపాటు రంగస్థలంమీద నే ఉండి పాత్రప్రవేశాదులను సూచిస్తూ, కథాసంధి చెబుతూ, సంగీతానికీ నాట్యానికీ హంగు చేస్తూ, పాత్రలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ నాటకాన్నంతా నడిపేవాడు. క్రమంగా ఈ సంగీతనాటకాలలోంచి రూపకాలు ఆవిర్భవించేతరుణంలో కవులు, నటులు సంగీత నాటకాలలో ఎంతో ప్రాముఖ్యం వహిస్తున్న ఈ సూత్రధారుణ్ణి పూర్తిగా విస్మరించలేక పోయారు. ఈ నూత్న రూపకాలలో రంగస్థలంమీద సూత్రధారుడు ఉండి నాటకం నడపడం వాస్తవికతకు మరీ విరుద్ధంగా ఉంటుం దని నాటకప్రారంభానికి ముందే యితనికోసం ఒక చిన్నరంగం ప్రత్యేకించారు. సంగీతనాటకాలలోని సూత్రధారుడే ఈ రూపకాలలోకి దిగుమతి కావడం వల్లనే సూత్రధారుడు పాత్రలతో మాట్లాడడమనేసంప్రదాయం రూపకాలలో కూడా నిలచిపోయింది. వేణీసంహారం, రత్నావళి, ముద్రారాక్షసం, మృచ్ఛకటిక మొదలైన రూపకాలలో సూత్రధారుని మాటలనో, వాటిలోని అర్థాన్నో గ్రహించి సూత్రధారుణ్ణి సంబోధిస్తూ పాత్ర ప్రవేశించడం ఆచారమైంది. వేణీసంహారంలో "ఓరీ శైలూషాధమా!" అంటూ భీముడు, రత్నావళిలో "భళీ భరతపుత్రా!" అంటూ యౌగంధరాయణుడు ప్రవేశిస్తారు. మృచ్ఛకటికలో సూత్రధారుడు నాటకపాత్ర అయిన మైత్రేయుణ్ణి నిమంత్రణభోజనానికి పిలుస్తాడు. తెరలోనించి మైత్రేయుడు: "యింకొక బ్రాహ్మణుని బిల్చుకొమ్ము. నాకు బని యున్నది" అని సూత్రధారుడికి జవాబిస్తాడు. దానిమీద సూత్రధారుడు "[illegible]ర్యా! [illegible] షాన్నము పెట[illegible] పంక్తికి నిచ్ఛేదము" అంటాడు. మైత్రేయుడు తిరిగి నిరాకరిస్తాడు. నటీ సూత్రధారులు నిష్క్రమించినతర్వాత నిమంత్రణభోజనానికి పోవలసిన దురవస్థనుగూర్చి వాపోతూ మైత్రేయుడు ప్రవేశిస్తాడు. ఈ విధమైనపాత్రప్రవేశమే సంస్కృతరూపకాలలో ఎక్కువగా కాన్పిస్తుంది. వర్తమానకాలంలోని సూత్రధారునితో భూతకాలానికి చెందిన భీమ, యౌగంధరాయణాదులు మాట్లాడడం వాస్తవికతకు దూరంగా, అసంబద్ధంగా ఉండి కాలదోషానికి గురి అవుతోంది.

మరికొందరు ముద్రారాక్షసం, ప్రతిజ్ఞాయౌగంధరాయణం, స్వప్నవాసవదత్తలలో లాగా ముందుగా తెరలో పాత్రచేత మాట్లాడించి వానినిబట్టి పాత్రప్రవేశం సూచించారు. యౌగంధరాయణంలో: తెరలో "సాలకా! సిద్ధముగా నుంటివా" అని యౌగంధరాయణుని చేత అనిపించి తర్వాత సూత్రధారునిచే "అఖిల మెరిగినవాని హితాభిలాషి, నదిగో యౌగంధరాయణు డంపినట్లు" అని పాత్ర ప్రవేశం సూచించాడు. ఇక ముద్రారాక్షసంలో సూత్రధారుని మాటలు అందుకుని చాణక్యుడు తెరలో "ఎవడురా! నే నుండగనే చంద్రగుప్తనభిభవింప దలంచుచున్నాడు?" అంటాడు. సూత్ర: ఆర్యా! తెలిసినది కౌటిల్యు డతడు. నటి: (భయము నటించును). ఇలాంటి సందర్భాలలో యౌగంధరాయణుడు, కౌటిల్యుడు అంటే ఆయాపాత్రలని అర్థం చెప్పుకుని ఏదో విధంగా మనసును సమాధాన పర్చుకుందామనుకున్నా నాటకప్రారంభానికి ముందు అంటే సూత్రధారుడు నిష్క్రమించకముందే పాత్ర మాట్లాడడంవల్ల ఈ విధానంలో కృత్రిమత్వం పొడగడుతూనే ఉంది. కౌటిల్యుడు అనేపదం పాత్ర అనే అర్థంలో తీసుకుంటే నటి భయపడవలసినఅవసరం కన్పించదు.

ఇక కాళిదాసు శాకుంతలంలో "ఈ భూపాలుడు దుష్యంతు డొకడు వైశమ చనుదేడిచేత వలెనే లలనా" అని పాత్రప్రవేశం సూచింపజేసి ఈ అసందర్భాన్ని కృత్రిమతను తగ్గించ[illegible]డానికి యత్నించాడు. భవభూతి ఉత్తర[illegible] చరిత [illegible] [illegible]ాలదోషాన్ని పరిహరించడ[illegible]

[illegible]

పాత్రప్రవేశం సూచింపజేశాడు. శ్రీ హర్షుడు ప్రియదర్శికలో ఇంకో అడుగు ముందుకు వేసి సూత్రధారుడిచేత "అదిగో మా అన్న... కంచుకివేషం ధరించి వస్తున్నాడు. నేను తరు పరివేషం వేయడానికి వెడలెదను" అని సూటిగా డొంక తిరుగుడు లేకుండా పాత్ర ప్రవేశించి వాస్తవికతను చేరుకోడానికి యత్నించాడు. సంగీతనాటకాలలోలాగా సూత్రధారుని ఆదినించి అంతంవరకు నటులతోపాటు రంగస్థలం మీద ఉంచి హంగుదారుడుగా తయారు చేయకుండా సంస్కృతరూపకకర్తలు ముందడుగు వేసినా పాతసంప్రదాయాన్ని పూర్తిగా విసర్జించి ప్రస్తావనకు వాస్తవికరూపం ఇవ్వలేక పోయారు.

ఈ విషయంలో ఇంకో అడుగు ముందుకు వేసి ప్రస్తావనకు వాస్తవికరూపం ఇచ్చినవారు ధర్మవరం రామకృష్ణమాచార్యులుగారు. వీరు తెలుగులో నాటకాలు తలెత్తిన తొలిరోజుల లోని తొలికవులలోనివారు. ఆంధ్రనాటక పితామహ బిరుదాంకితులు. సంస్కృతాంధ్ర, కన్నడ, ఆంగ్ల నాటక సాహిత్యాన్ని ఆకళింపు చేసుకొన్నవారు. కవులు, నటులు, దర్శకులు. అటు ఆంగ్లనాటకాలను గాని, ఇటు సంస్కృత నాటకాలను గాని గుడ్డిగా అనుసరించక స్వతంత్రపంథా తొక్కినవారు. ఆ రోజుల్లో నటులు, నాటకకర్తలు అనేకసమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. నటులు పంక్తి బాహ్యులనీ, నటన ఏహ్యమనేభావాలు ప్రబలి నటులను నీచంగా చూస్తుండేవారు. పూర్వ కవులెవరూ తెలుగులో నాటకాలు రచించక పోవడంబట్టి ఆంధ్రభాష నాటకరచనకు అనువైంది కాదని పండితులు వాదించసాగారు. ఈ వాదాలన్నింటినీ వ్యాసరూపంలోకంటె రంగస్థలంమీద పాత్రలచేత ఖండింపజేస్తే ఎక్కువ ప్రయోజనకారిగా ఉంటుందని భావించి ఆచార్యులవారు తమ ప్రథమరచన చిత్రనళీయ నాటకంలో సరికొత్తరూపంలో నాందీప్రస్తావనలు రచించారు. ఇందులో నటీ సూత్రధారాది పాత్రలను పూర్తిగా విస్మ... రికి బదులు విజయుడు, జయంతుడు ...రు సామాన్యపౌరులను ... వేశ... విజయుడు నాందీప...

దానిమీద "జయంతుడు.: ఏ భాషయందు?

విజ: ఆంధ్రమునందు.

జయం: ఐన నింక వెనుకకుం దిరుగుదము.

విజ: అదేల?

జయం: ఆంధ్రభాషయందైన దాని సారస్యము తెలిసియే యున్నది గదా?

విజ: అయ్యో! ఇటు తగునా? చూచినపిదపం గదా గుణదోషము లెంచవలయు?

జయం: అటు కాదు. ఆంధ్రభాష నాటకమున కెత్తినభాషయే కాదనియే నా తాత్పర్యము. కావున్న నెందఱెందరో పూర్వకవిపుంగవు లుండినను, ఒక్కరైన నాటకము లేల నాంధ్రమున రచింపరైరి?"

అనే సంభాషణలో నాటిపండితుల వితండవాదనలను ప్రతిపాదించి వాటికి విజయునిచేత సమాధాన మిప్పిస్తారు. తర్వాత చిత్రనళీయ నాటకరచనాపద్ధతిని కొంత వివరించి, ఆ తర్వాత కవిపరచయం కల్గిస్తారు. దీంతో నాటకం శీఘ్రమే చూడాలనేఆసక్తి ప్రేక్షకులలో కలుగుతుంది. ఇక పాత్రసూచన సంస్కృతనాటకాలలోకంటె ఎంత స్వాభావికంగా ఉందో చూడండి: విజయుడు: అదె వినుము. గంట మ్రోయుచున్నది. మాటల సందడిని బ్రొద్దు మఱచితిమి. ఇంక నాటకము ప్రక్రమింపబడును. ఇంకింత తడసితిమా నలుని యాస్థానవైఖరి జూడజాలము. పోదము రమ్ము. (నిష్క్రమి). దీనితో ప్రస్తావనా ప్రయోజనం ఎంతో సహజంగా సిద్ధించింది. ఇలా ఆచార్యులవారు తమ కాలంనాటి సమస్యలను వాటి సమాధానాలను నటీసూత్రధారాది పాత్రల ముఖతా కాకుండా ఇద్దరు సామాన్యపౌర పాత్రలచేత పలికించడంవల్ల ఎంతో ఔచితి, సారస్యం ఒనగూడింది. ప్రస్తావనకు వాస్తవిక రూపం వచ్చింది.

ప్రస్తావనను ఇలా కొత్తరూపంలో చిత్రించినందుకు పండితులు ఆధిక్షేపించారో, మరే కారణాన్నో సారంగధర, సావిత్రి నాటకాలలో పాతపద్ధతినే ఆచార్యులవారు అనుసరించారు. బృహన్నలలో మాత్రం ప్రస్తావన పేరుతో ఒక పద్యం మాత్రం వ్రాసి ఊరుకున్నా... ఏమైనా చిత్రనళీయప్రస్తావన ... వాస్తవికం ...డి ఆంధ్రనా... మనీష...

ధర్మవరంవారి నాటకధర్మములు

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు.

ఆంధ్రనాటకపితామహ బిరుదాంచితులైన ధర్మవరం రామకృష్ణమాచార్యులుగారు తెలుగునందు స్వతంత్రనాటకరచనకు అరుణుని వంటివారు. కోలాచలము శ్రీనివాసరావుగారు రామకృష్ణమాచార్యులవారికి సంవత్సరమాత్రావరులైన సమకాలికులు. వీరును స్వతంత్రనాటకరచనకు గడంగిరి. శ్రీనివాసరావుగారు ప్రధానముగ చారిత్రకనాటకప్రియులు. ధర్మవరమువారు చారిత్రకనాటకములవైపు ఎక్కువ మొగ్గలేదు. పూర్వగాథలనుండి రసాత్మకములైనకథావస్తువులు స్వీకరించి, సర్వరసపోషకములైనరూపకములను వ్రాయుటచేతనే వీరి రచనలు నిఖిలజనామోదము నంది, వీరికి 'ఆంధ్రనాటకపితామహ' కీర్తి లభించెను.

నాటకవస్తు వెచ్చటనుండి గ్రహించినను దానిలో అలతియలతి మార్పులు గావించి సరిక్రొత్త కథాసంవిధానముగ భాసింపచేయ గల్గుటలో ధర్మవరమువారు సిద్ధహస్తులు. ఈ యంశమున వీరు ప్రపంచనాటకకర్తలలో స్థానము పొందదగినవారు. అట్లు గావించిన కథాకల్పనచే ప్రత్యేకరూపవంతమైనపాత్రసందోహమును సృష్టించుటయు వీరి విశిష్టప్రజ్ఞ. పటిష్ఠమై, ఉక్తిప్రత్యుక్తిరూపమైనవేగసంభాషణలు కూర్చుటయును నాటకపితామహుని కళావిశేషము. ఆంధ్రవాఙ్మయములో విరళవిరళముగా నుండినహాస్యరసమునకు తమనాటకములలో సముచితస్థాన మిచ్చుటయు వీరి వైలక్షణ్యము. నాటకాంతర్గతమైనహాసము వేఱు. పరిహాసముకొఱకే బయలుదేరిన వీరేశలింగము పంతులుగారి ప్రహసననాటకములను వేఱుగా గుర్తింపదగును. పూర్వనాటకములందు స్వగతము అనువిధాన ముండినను అది యల్పప్రచారకమై, అల్పప్రయోజనవంతమై యుండెను. ధర్మవరమువారు దీనిని విపులీకరించి ఆంగ్లనాటకములందువలె 'ఆత్మసంభాషణము' లను (Soliloques) తెలుగునాటకముల ప్రవేశపెట్టి, దాని కెన్నియో నాటకీయ ప్రయోజన కల్పించిరి. వీరి విశిష్ట

కాక నీతిబోధయు గావించి సంఘసంస్కరణమునకు బీజములు వైచుట వీరి ప్రగతిదృక్పథమునకు తార్కాణము. ధర్మవరమువారికి నొరవడి కాదగినసంస్కృతరూపకసాహిత్యమునం దెచ్చటను 'ఉత్తరరంగము' అనునాటకప్రక్రియ లేకున్నను వీరు దీనిని ఆంగ్లమండలి (Epilogue) భరతవాక్యపద్ధతి ననుసరించి, తెనుగున కవతరింపజేసి చక్కగా వాడుకొనిరి. ఆంగ్లనాటకములందువలె అంకములందు రంగవిభజన చేయుటకుగూడ వీరు మార్గము చూపిరి.

కృష్ణమాచార్యులవారు సంప్రదాయజ్ఞులైనను సంప్రదాయదాసులు కారు. సంస్కృతనాటకపద్ధతిప్రకారము నాందీప్రస్తావనాదులను పాటించుటయు వీరి కిష్టము. అలంకారికులయనుశాసనమునకు విరుద్ధముగ వధాదికమును రంగస్థలముపై ప్రదర్శించుటకు వీరు వెనుదీయలేదు. ఆంధ్రనాటకక్షేత్రమునం దపూర్వసాహసమునకు లోనయి ఆచార్యులవారు కష్టాంతనాటకవిధానమును గూడ మనకు చవిచూపించి ధన్యత నొందిరి. ఆంగ్లనాటకములలో పరిచితమైన 'నాటకీయ ప్రతిఘర్షణము' (Dramatic Irony) వంటి చమత్కృతులను వీరు చక్కగా గమనించి తమరచనలలో లెస్సగా ప్రయోగించిరి. ధీరోదాత్తులనే కాక ధీరోద్ధతులను, ధీరలలితులను నాయకులుగా సృష్టించి, నాయకకల్పనమునం దొక యపూర్వరీతికి వీరు ప్రవర్తకులైరి. అభిజ్ఞానమణిమంతనాటకమునందలి కుంభీనసుడును, పాంచాలీస్వయంవరమున శకునియు, స్త్రీపాత్రలలో చిత్రాంగి, మంథరలును ఈ శ్రేణికి చేరినవారు. అద్భుతరససన్నివేశములను సృష్టించుటలో ఆచార్యులవారికి శక్తియు రక్తియు మెండు. పాత్రలు మాఱువేషము ధరించి, సుదూరము కథ నడపుటను 'ముక్తావళి' యందు వీరు ప్రవేశపెట్టిరి. కృష్ణమాచార్యులుగార [illegible]క భాషావాది యని ప్రసిద్ధి. నీచపాత్రము [illegible] వాడుట వీరనుమతింప

కలవు. విషాదసారంగధర నాటకమునందు సారంగధరుని కరపాదఖండనము చేయు నప్పుడు తలారులును, చంద్రహాసనాటకము నందు చంద్రహాసుని సంహరింప వచ్చినహంత కులును తమతమకులభాషలలో సంభాషించుట గాంతుము.' తమ జన్మస్థానమునందలి యాటవిక జనుల యస్పష్టభాషను ప్రదర్శించుటకై నాటక కర్త ఈ సంవాదములను కల్పించి యుండ వచ్చును. ఈ భయంకరఘట్టములందు ప్రవేశ పెట్టబడిన వికృతహాస్యము ఆంగ్లనాటకముల సత్సంప్రదాయములకు ప్రతిబింబము. షేక్స్పి యరు కష్టాంతనాటకములలో మకుటాయ మాన మైనహామ్లెటు నాటకమునందు అఫీ లియా యనునాయికను ఖననము చేయునప్పుడు ఖానకుల వికటహాస్యవేదాంతసంభాషణ ములు ఆచార్యులవారి మనస్సునందుండి యుండును. సారంగధర చతుర్థాంకము ప్రథమ రంగము చూడుడు.

౧ వ తలవరి — ఈ సారంగదరసామి యెన్నటికైనా శేశిండీనారా ?

౨ తలవరి — సారంగదరుడు ? ఏహాడు పలి కుంట్వో నీకు ఓనమా లైన రాదు. రాసంగ దరు డని చెప్పశీ!

3 వ తలవరి — రాసంగదరుడు! తప్పు దిద్దితే ఇట్లుండాలె! ఊరికే రంగప్పసామి అన్నాడూ ?

గురజాడ అప్పారాయకవి చెప్పుకొన్న రీతిగా ధర్మవరమువారు చెప్పకయే 'క్రొత్త పాతల మేలుకలయిక'ను గొప్పగా చేసిరి.

ధర్మవరమువారి నాటకకళాపరిణామ మును నిర్దుష్టముగా అనుసంధించుటకు సామగ్రి చాలుట లేదు. వీరి నాటకముల పౌర్వాపర్యమును సందేహమునకు తావు లేకుండ స్థాపింప గల్గి నచో ఈ నాటకములు వారి మనఃకర్మాగార మునం దెట్లెట్లు రూపొందినవో అరసి ఆచా ర్యులవారి నాటకకళారీతులను పొందుపఱుప వచ్చును. 'ఆంధ్రరచయితలు' అనుగ్రంథము నందు (శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారిది) ధర్మవరమువారి ముద్రితాముద్రిత ముల పట్టిక ఈయబడియున్నది. ముద్రిత ముల పట్టికకు 'అ[illegible]శిమంత చే[illegible]

మును సూచించునో లేవో తెలియదు. కృష్ణమా చార్యులవారి నాటకరచనాక్రమము నరయు టలో కొన్ని సూత్రములను పాటింపవచ్చును. వీరు తమ తొలిటి నాటకములయందు గీర్వాణ రూపకసంప్రదాయముప్రకారము నాందీ ప్రస్తావనాది నియమములను పట్టుదలతో పాటిం చిన ట్లూహింపవచ్చును. రెండవదశ నాటకము లందు ప్రస్తావనాభాగము శోషిల్లి నాందీ పద్య మొక్కటి మాత్రమే నిల్చుట గాననగును. తమ చరమరచనములందు వీరు నాందీపద్య మును గూడ విడిచి కథారంభముతోనే నాటక మారంభించుట చూపట్టును. ఈ సూత్రము పరి గ్రహణయోగ్య మైనచో ఈ క్రింది రచనా క్రమమును గుర్తింపవచ్చును. ముద్రితములలో సుదీర్ఘప్రస్తావన గలనాటకములు — చిత్రనళీ యము, సావిత్రీచిత్రాశ్వము, సారంగధర, పాదుకాపట్టాభిషేకము. అల్పప్రస్తావన గల నాటకములు ప్రమీలార్జునీయము, బృహన్నల, ముక్తావళి నాటకములు. ప్రస్తావనారహిత ములు పాంచాలీస్వయంవరము, చిరకారి, ప్రహ్లాద, చంద్రహాస, మోహినీరుక్మాంగద నాటకములు. దీర్ఘప్రస్తావన గలనాటకములు ప్రథమదశకు చెందిన వనుభావనకు అపవాదము కూడ గలదు. కృష్ణమాచార్యులవారికి 'ఆంధ్ర నాటకపితామహ' బిరుదము క్రీ. శ. 1910 లో గద్వాలుభూవరు డిచ్చినట్లు 'ఆంధ్రరచయితల' కర్త పేర్కొనుచున్నాడు కాగా ఆంధ్రనాటక పితామహబిరుదము ప్రస్తావనలో నుదహరింపబడిన నాటకములు 1910 సంవత్సరమున కనంతరము రచింపబడి యుండె ననుట సంభావ్యము. ఆచార్యులవారు 1912 లో దివంగతు లైరి. ఈ బిరుదమును పేర్కొన్న నాటకము-పారిజాతాపహరణము — వీరి చరమరచనలలోనిదిగా నిరూపింప వచ్చును. కావున ధర్మవరమువారు తమ కడపటి దశయందు కూడ గీర్వాణరూపకమర్యాదలను పూర్తిగా నుజ్జగింప లే దని చెప్పనొప్పును.

వీరు తమ నాటకవస్తువులను తఱచు ప్రఖ్యాత మైనవానిని స్వీకరించుచుండిరి. అందును మహాభారతకథలు వీరి కత్యంతా పా[illegible]ములు. పాంచాలీస్వయంవరము, [illegible] నాటకములు [illegible]రతకథలు.

నీయము భారతమూలములు. చంద్రహాసకథ జైమినిభారతమునుండి గ్రహింపఁబడినది. రుక్మాంగద, ప్రహ్లాద నాటకములు భాగవత మూలములు. సారంగధర నాటకము అర్ధచారిత్రకము లేదా చరిత్రాభాసము. చిరకారి నాటకబీజము భారతమునుండి గ్రహింపబడినను కథాసంవిధాన మంతయు వీరి కల్పనయే. ముక్తావళియందు ఆంగ్ల నాటకప్రతిధ్వనులు బాగుగ కలవు. వైష్ణవాగ్రేసరు డైనరామకృష్ణ మనీషి రామాయణమూల మైన నాటకమును తన చరమకాలమువఱకును తలపెట్టకుండుట వింతగనే తోచును. పాదుకాపట్టాభిషేకము వీరి జీవితాంతమున వ్రాయబడినట్లు నిరూపింపనైనది. వాల్మీకియెడ వీరి కపారగౌరవము. ప్రాచేతసుడే మొట్టమొదటి కష్టాంతకథా రచయిత యని వీరు సంభావించిరి. రామాయణ కథనుగూర్చి వీరికి కొన్ని సందేహస్థానము లుండెను. వాని నన్నింటిని మథించి తత్సారభూతముగ నీ నాటకమును గ్రథించితి మని ప్రస్తావనయందు సెలవిచ్చి యుండిరి. ఇది నిక్కముగనే వీరి పరిణతప్రజ్ఞకు కేతనముగా నలరారుచున్నది. పద్యములు సులభశైలిలో గలవు. వచనమునకే ప్రాధాన్యము. ఆత్మపరీక్ష, చిత్తవిశ్లేషణము, ఉత్తమపాత్ర నిర్మాణ చాతురి మున్నగు ప్రశస్తనాటకధర్మము లిందు చక్కగా ప్రతిభాసించుచున్నవి.

ధర్మవరమువారి నాటకశిల్పరీతులు బహుముఖములై సంభావ్యములై యున్నవి. కథా సంవిధానచాతురి వీరి విశిష్టలక్షణములలో మిన్న యని నుడివియుంటిమి. వీరు పూర్వవృత్తములనే కథావస్తువులుగ తీసికొనియుండిరి గదా. ఇక కథాసంవిధానవైచిత్రి యెక్కడిది? అని శంక జనింపవచ్చును. వీరు పూర్వకథలనే కాయమానముగ అంగీకరించినను దాని మీద ప్రాకించిననూతనకల్పనాలతలచే నది యొక విలక్షణసృష్టి యై ఆకులు పూవులు పిందెలు కాయలతో నలరారుచు కన్నుల పండువై వెలుగొందును. సావిత్రీచిత్రాశ్వమును తిలకింతము. మూలకథయందు చిత్రాశ్వుని తండ్రి యైనద్యుమత్సేనుడు కన్నులు లేనిచీకు మాత్రమే మనకు గనుపించును. ఈ నాట
డాచార్యులవా ద్యుమత్సేను ర

సాళ్వపురి ముట్టడింపబడుసన్నివేశము కల్పించిరి. ఘటకేతు డనురాజు సాళ్వపురిపై దండెత్తి, స్వల్పసైన్యపరివృతు డై నద్యుమత్సేను నోడించి యాతని చెరవెట్టి క్రూరుడై కన్నులు తీయించెను. వృద్ధరాజు కుమారుడు చిత్రాశ్వుడు ప్రతాపశాలి. కాని యాత డీ యదనున తండ్రికడ లేక మేనమామలవద్దకు పోయి యుండెను. ఈ ప్రయాణముయొక్క ప్రయోజనమును నాటకకర్త చక్కగా వినియోగించుకొనెను. ద్యుమత్సేనుడు కుమారుని తీసికొని వచ్చుటకై పంపినసుమాలి యనువిదూషకుని వలన తండ్రిపాటు నెఱిగి చిత్రాశ్వుడు సాళ్వపురికి పరువెత్తును. మార్గమునం దశ్వపతి నగరముమీదుగ పోవలసి వచ్చుటయు, అచ్చట కాంతారత్న మైనసావిత్రిని యాదృచ్ఛికముగ చూచుటయు, నాయికానాయకు లన్యోన్య రాగరసనివిష్టు లగుటయు కవి చిత్రించెను. సావిత్రి సత్యవంతుని ప్రేమించె ననుమాటయు కాని అది యెట్లు ఎన్నడు సిద్ధించెనో భారతము నందు కాని యెక్కడ గాని లేదు. సావిత్రీసత్య వంతుల ప్రణయారంగమును కల్పింపనిచో వారి జీవితమునందలి ప్రగాఢస్నేహము నిరాలంబముగ నుండియుండును. ఈ యవకాశమును గైకొని కృష్ణమాచార్యులవారు రమణీయ మైన శృంగారరసఘట్టమును తీర్చిరి. మృదు వైన హాస్యమును ప్రవేశపెట్టిరి. సావిత్రియు, ఆమె చెలికత్తె యుత్పలయు మద్రపురిప్రాంతోద్యానముల విహరించుచుందురు. చిత్రాశ్వునిచ్చట చూడకముందు సావిత్రి యింటికి పోవుటకు తొందరపడుచుండును.

సావి—ఉత్పలా! మా తల్లిదండ్రు లున్నచోటు కదలి కడు దూరము వచ్చితిమి. సాయంకాల మగుచు వచ్చెఁ గదా?

ఉత్ప—అయిన నేమి? యిప్పుడే పోవుదము. ఈ వినోదము లెప్పుడు చూడవలెను.

చిత్రాశ్వుని సందర్శించినపిమ్మట.

ఉత్ప—సావిత్రీ! కడు దూరము వచ్చియున్నార మింక బోవుదము.

సావి— తాళవే, పోవుదము. త్వర యేమి?

ఉత్ప—ఇంతకు ముందు నీవే ననుఁ ద చుంటివే!

సా ఏ సాయంకాల మ

ఉత్ప — అప్పుడు సాయంకాలముగా నుండి
నీ పాలిటి కిప్పుడుదయమైనదా?

ఈ నాటకమునందు సుమాలి యనువిదూషకుని పాత్ర సృష్టించుటలో కృష్ణమాచార్యుడు గొప్ప భావజ్ఞతను ప్రదర్శించెను. వీరి నాటకములలో ఇంకెచ్చటను విదూషకపాత్ర యున్నట్లు కనబడదు. సుమాలి పరిహాసోక్తులాడుచున్నను విదూషకమాత్రుడు కాడు. కార్యజ్ఞుడు. సాహసికుడు. ఉక్తిచతురుడు. చదువరి. వీనివాక్యములం దొక గాంభీర్యము, కొంటెతనము, తత్త్వప్రియత్వము గాన్పించును. సుమాలి విదూషకుడా? వేదాంతియా? యని శంక జనించును. షేక్స్పియరు యొక్క 'లియరురాజు' అను నాటకమందలి విదూషక పాత్ర నీ సుమాలి పోలియున్నాడు. విషాదాంతవాతావరణమం దీతని వ్యంగ్యహాస్యము ఆ దొక సాంద్రఘనాఘనచ్ఛాయను ముసుగుకొనునట్లు చేయును.

ప్రమీలార్జునీయమునందు నాటకకర్త సున్నితమైనహాస్యకల్పన చేసెను. యుద్ధరంగమునందు స్త్రీపురుషులు ప్రతిపక్షమునందున్నచో నెట్టి రమ్యపరిణామము సిద్ధించునో దీనియందు కవి చమత్కారముగ కల్పించెను. సత్యరాజపూర్వదేశయాత్రలయందు వీరేశలింగముపంతులుగారు ఆడమళయాళము సృష్టించి కీర్తి గడించిరి. కృష్ణమాచార్యులవారి ప్రమీలార్జునీయమును ఇట్టిదే. ఈ కవిపుంగవులలో మున్ముం దీ హాస్యకల్పనము నెవరు చేసిరో కనుగొనవలెను. ఒక్క యంశము మాత్రము సత్యము. పంతులుగారి హాస్యమునందు కటుకషాయరుచి కలదు. స్త్రీరాజ్యమునందు పురుషుల దురవస్థను చిత్రించి, స్త్రీలను గౌరవింపవలెనని సమకాలికులకు బోధింపం జూచిరి. నాటకపితామహుడును నీతిబోధను ఉద్దేశించెను. కాని ఆమార్గము వేరు. దానియందు అపహాస్యవ్యథాబీజములు లేవు. చిత్తవికాసముకల్గించునే కాని వీరి హాస్యము చిత్తసంకోచము కలిగించదు. ప్రమీలసేనానులైనసుందరుల
ర్ణనము చేయగనే సాత్యకివంటి
కెలరును అస్త్రసన్యా చేసి

లని స్త్రీలోకము గర్వసంరంభము చెందకుండుటకు గాబోలు ఆచార్యులవారు ప్రమీలయె యర్జునునికొఱకు విరహవ్యథ పడుచున్నట్లు మనోహరముగ చిత్రించిరి. అర్జునుడు ధీరుడగుటచేతనో, అథవా షష్టిపూర్తి యెన్నడో జరిగిన యువశిఖామణి యగుటచేతనో నూవుగింజంతయైన చలింపక స్త్రీలోకముపై పగ తీర్చుకొనెను.

పాంచాలీస్వయంవరమునందు వస్త్వైక్యమును సాధించుటకై యాచార్యులవారొక క్రొత్తమార్గము త్రొక్కిరి. లాక్షాగృహదాహము, గంధర్వవిజయము, బకవధ, మత్స్యయంత్రభేదనము మొదలగుకథాభాగముల నొక్క నాటకసూత్రములో గ్రథించుటకు వీ రెంతయో కృషి చేసిరి. ఇవి యన్నియు పాండవసంబంధివృత్తములే కదా! వీనిని జోడించుటలో శ్రమ యేమి అని పైపై చూపులకు తోచును. కథానాయకు లొక్కరైనను కేంద్రభావన యొక్కటి యవసర మని నాటకకర్త భావించెను. పాండవులపక్షమునం దిది సాధింపరాక వారి ప్రతిపక్షులైనకౌరవులవంకకు మరలిరి. పాండవులకష్టము లన్నిటికి మూలసూత్ర మచ్చట నున్నట్లు వీరు కల్పింపదలచి శకుని పాత్రను భారతకథలోకన్న మున్ముందు ప్రవేశపెట్టిరి. వీరి చేతిలో శకుని యొక విశిష్టరూపమును దాల్చెను. వీని పన్నుగడ లద్భుతములు. లక్కయిల్లు కాల్చినదోషమును పురోచనునిపై పెట్టుటలో తృప్తిపడక లక్కయిల్లు కట్టించిన దోషము కౌరవులపై రాకుండ శకుని కల్పించినయుక్తి అద్భుతావహము. తన శిల్పనైపుణ్యమును ప్రదర్శించుటకై లక్కయిల్లు కట్టుదునని పురోచనుడే యనుజ్ఞ వేడినట్లొక కపటపుటుత్తరము నీతడు సృష్టించెను. ఏకచక్రపురమునందు పాండవుల కాశ్రయ మిచ్చినబ్రాహ్మణుని కుమారుడు పసివాడని భారతమునందు కలదు. ఈ నాటకమునం దీతడు సాముగరిడీలు నేర్చినయువకుడు. భీముని కాదని ఈ యువకుడే బకునకు అన్నపుబండి తోలుకొనిపోవును. కుంతీపుత్రులలో నొకనిని రాక్ష-
కాహా గా పంపుట కంగీకరించినక

కృష్ణమాచార్యులవారే తలపోసి ఉత్తరరంగ మునం దిట్లు పలికించిరి.

'అలర పాంచాలీస్వయంవర నామ
విలసితం బీకథ వింటిరి గాదె
తనరుసీచరిత కథానాయకుండు
అనిలజుండే యౌనో, యర్జునుం డగునో
మఱి యటు గాక సమ్మరిగుండఁ డగునో'

బృహన్నల నాటకమునందు అర్జునుని లోకోత్తరగుణవిభూషితునిగా చిత్రించుటకై ఆచార్యులవారు యత్నించి కృతకృత్యులైరి. పాండవులు విరాటుని కొలువు ప్రవేశించుటలో నీ నాటక మారంభింపవలసి యుండెను. కాని యర్జునుని జితేంద్రియత్వమును ప్రతిపాదించుటకై నాటకకర్త ఊర్వశీవృత్తాంతమును ప్రస్తుత కథకు దూరముగా నున్నను ఇందు సంఘటిత పఱచిరి. ద్రౌపదిని తనకు గూర్చ మని కీచకుడు బృహన్నలను కోరుట దీనిలో నొక క్రొత్త కల్పన. కీచకుని కామాంధతయు, బృహన్నల యవస్థాదౌర్గత్యమును సూచించుటయు ప్రయోజనములై యుండును. ఉత్తరాభిమన్యుల పెండ్లి యైనట్లు భారతములో కలదు. కాని వారి ప్రణయమునకు పూర్వరంగము లేకపోవుటచే అది యంత హృద్యముగా లేదు. నాటకకర్త యీ లోపమును పూరించుటకై మరిపె మగుప్రణయ సన్నివేశమును కల్పించెను.

ఇట్లు కథాసంవిధానఘటనయందు ధర్మవరమువా రెన్నియో మెలకువలను ప్రదర్శించిరి. స్త్రీపురుషుల చిత్తవృత్తిరీతులను విశ్లేషించి చూపుటకు వీరే తెలుగునాటకములందు మొట్టమొదటిమారు యత్నించి అనితరలభ్య మైన విజయము సాధించిరి. విషాదసారంగధర నాటకమే దీని కుజ్జ్వలనిదర్శనము. ప్రేమకును, విఫల మైనప్రేమ తామసప్రకృతులయందు పుట్టించుప్రతీకారపరత్వమునకును, జరుగు అంతరసంఘర్షణమును దీనియం దద్భుతముగ చిత్రింపబడినవి. షేక్స్పియరు నాటకము 'ఆథెల్లో' యందు ఇయాగో అనుపాత్రవలె నిర్హేతుకద్వేషము గలచిత్తవృత్తులును లోకము నందు గల్గ నని 'చంద్రహాస' నాటకమునందలి పాత్రమూలమున వీరు వెల్లడించిరి. ...డ ఏదో ప్రయోజన ముండక ...ం. ...బిలాస ...లీనకు

దీనియందు కొట్టవచ్చినట్లు చూపించిరి. చంద్రహాసుని పాములచే కరపింపబోయి కుంభీనసుడు విషోరగములను తన ప్రియపుత్రునిపై వీడుటయే దీనికి లక్ష్యము. పాదుకాపట్టాభిషేకమునందలి మంథరపాత్ర స్త్రీలోకములో కూడ పరమ దౌష్ట్యము కలదనుటకు తార్కాణ మగుచున్నది. ఈ కుటిలురాలు మానవద్వేషిచిత్తవృత్తికి ఆదర్శోదాహరణము కాగలదు. మంథరమనస్సునందు భరతునియెడ ద్రోహము గల్గుటొక విచిత్రసన్నివేశము. అమావాస్యచీకటిలో మిణుగురుపురుగు వెల్గురు.

విషాదాంతనాయకులను సృష్టించుటలో నీ కవికి ప్రజ్ఞ మెండు. మానవహృదయమునందు మంచిచెడ్డలు, ధర్మాధర్మములు కలిసిపోయి విచిత్రసమ్మేళనము నొందుట నీ నాటకకర్త బాగుగా గ్రహించెను. ఈ సత్యమునే వీరు ప్రహ్లాదనాటకమునందు హిరణ్యకశిపుపాత్రలో అత్యుదాత్తముగ చిత్రించిరి. లోకకంటకు డైన హిరణ్యకశిపువు భార్య యైనలీలావతియెడ శిరీషపేశలుడు. కడుపార గన్నకుమారు డైన ప్రహ్లాదునికడ వెన్నముద్దకన్నను మెత్తనివాడు. కాని దురతిక్రమణీయ మైన యహంభావ మాతని తల కెక్కి యుండెను. అది విష్ణుద్వేష రూపము నొంది యీ మహాపరాక్రమశాలి మరణమునకు కారణ మయ్యెను.

కృష్ణమాచార్యకవిరచనములందు అల్పదోషములు లేకపోలేదు. వీరికి శబ్దాలంకార ప్రీతి హెచ్చు. వినను ఈ గుణము మొదటి నాటకములందే యెక్కువ కాన్పించుచున్నది. కొన్ని స్థలములందు కల్పనాదౌర్బల్యము కలదు. చిరకారి నాటకమునందలి ప్రధానకథ యంతయు వీరి స్వీయకల్పనమే. ఈ చిరకారి వృత్తాంతము మాత్రము భారతప్రసిద్ధ మయినది. దీనియందు పౌరాతన్య మైనవాతావరణము సహజము. ఈ నాటకమునందు వేశ్యావృత్తిని ఖండించుఘట్టములు కూర్చుటయు, ఆంగ్లేయ పదములు పాత్రలముఖమున పల్కించుటయు ప్రధానశాంతవాతావరణమునకు భంజకములై కల్పనాస్ఖాలిత్యమునకు ఉదాహరణము చున్నవి. 'ఏకో హి దోషో గుణసన్నిపా... వీనినీ ...లేను.

రామకృష్ణమాచార్యుల

రచనారామణీయకం

శ్రీ విద్వాన్ విశ్వంగారు.

ఆనాటి నాటకరంగంలో పద్యాలకొక ప్రత్యేకస్థానం కనిపిస్తుంది. అంతకు ముందువిరివిగానున్న వీధినాటకాలలో పద్యాలకంటే దరువులూ, ద్విపదలూ ఎక్కువగా కనిపిస్తాయి. అవి నాట్యంకోసం ఉపయోగింపబడుతూ వచ్చినవి. మళ్ళీ కొత్తగా తిరిగీ సంస్కృత నాటకాలలోవలెనూ, కొన్ని పాత యింగ్లీషు నాటకాలలోవలెనూ పద్యాలకు ప్రముఖస్థానం కల్పించి శ్రీ ఆచార్యులవారు వానిలో కల పద్యరచనాపాటవాన్ని నిరూపించుకున్నారు.

మాంచి జిగీబిగీ ఉన్న ఆయనపద్యాలలో ప్రబంధకవిత్వంలోని మంచిపట్టు లెన్నో మనకు సాక్షాత్కరిస్తాయి. ఈ క్రింది పద్యం చూస్తే మనకు పై విషయం బోధపడుతుంది.

“సమవేతపరిఖాంబుసమితితో దుర్ఘట
ప్రాకారకుంభీరపంక్తితోడ,
రమణీయవిపణిభంగములతో నట్టాల
కమనోజ్ఞనీరజాతములతోడ,
ప్రకటనిష్కుటవిద్రుమకుడుంగములతోడఁ
గమనీయసౌధశైలములతోడ
విద్విడభేద్యవప్రద్వీపములతోడ
నారామజలనీలికాళితోడ
అంచితశతాంగనాకాచయంబుతోడ
సమదదంతావళతిమింగిలములతోడ
మహితసింధూద్భవవిహంగమములతోడఁ
దనరి యాపురవారాశి ఘనత మించె.”

(చిత్రనళీయం)

ఇంకొకటి

‘పోరాములు తగవేరా
వేరా వల దిటకు నేచ విధుసుకుమారా
మారా మము మననీరా
నీరాయిడి మాని కరుణ నెక్కొని పోరా.

ప్రబంధాలలోని చమత్కారాలెన్నో ఈయన పద్యాలలో గుప్పించాడు. మాటకు

“ముదమార నావిధుంతుదవేణి లేకున్న
నీచంద్రపరితాప మెట్టు లడఁగు
అకలంక నాగిరీశకుచఁ గానకయున్న
నీయనంగవిదాహ మెట్టు లడఁగు
దేవి నా భుజగరోమావళి గనకున్న
నీ పవనునిథాక యెట్టు లడఁగు
నకట నామృదులచంపకనాస రాకున్న
నియ్యళివిభ్రమం బెట్టు లడఁగు
బ్రావృడంబుదకచసాంకవప్రభూత
గంధి రామాంగి శరదిందుకాంతవదన
యెలమి నాదండ లేకున్న నీమరాళ
శుకపికమయూరములబాధ సుక్కఁ[...

మఱొకటి

“అనయము లోనివాఁడ వని
ప్రాణపదంబుగ నెంచి యుండుట్లక
బెనుపడ నేచ రాకు మని
వేడితి నిన్ను సమీర! నీ ప్రకం
పనగుణ మేల మానెదవు
పైపయి నేచన సాగి తక్కటా!
మునుకొని యింటిదీప మని
ముద్దిడ మీసలు గాలకుండ
_ సారి నగగాగ
పరవళ్లు

(20 వ పుట తరువాయి)

ముగించుటకు మున్ను ఆంధ్రప్రజానీకమునకును, ఆంధ్రప్రభుత్వమునకును, ఆంధ్రదేశమునందలి విశ్వవిద్యాలయములకును ఒక విన్నపము చేయదగి యున్నది. నాటకపితామహుని యమూల్య రచన లెన్నో ముద్రణభాగ్యము నందక పడి యున్నవి. ఇది యాంధ్రలోకమునకు తలవంపు తెచ్చువిషాదసన్నివేశము. కృష్ణమా వారి అముద్రితనాటకములను ముద్రించి కానజేయుట ... క

"నీరంధ్రద్రుమజాలభీకర
మృగోన్నిద్రారవప్రస్ఫుర
ద్ఘోరారణ్యమునంగలంగి తనసా
థుం గానలే కెంతయుం
గ్రూరాత్ముం డని దూఱెనో
సొలసెనో రోదించెనో స్రుక్కెనో

అల్లా
"భళిరే కంటిని గంటి సప్తజలధి
ప్రావేష్టితాఖండభూ
లలనాధీశకిరీటవారిరుహ
గోలంబాయమానప్రభో
జ్జ్వలితారిందమనూపురం తపద
సేవాప్రీతగోత్రాధవుం
నళభూమీధవు నాశ్రితాంధ్ర
కరుణానవ్యప్రభామాధవుం."

మరలా కమ్మని తెలుగు సెలయేటి యూటలా ఆయనపద్యం స్రవిస్తుంది.

"కేరడ మయ్యె గమ్మ పరికింపఁగ
జేసె కదా స్వయంవరం
బారయ ధారుణీశుఁ డొకఁ
డైనను రాఁడు, పురంబులోన శృం
గారము గల్గ, దింటను వి
కాసము లేదు ప్రయత్న మింక నే
దారియు నిద్ర గాంచిన వి
ధంబున నున్న ది దేమి చిత్రమో!"

పావురం గగనవీధిలో ఆడుతుండగా వర్ణించే పద్యం ఆరోజులలో వాడవాడలా వినిపించిం దంటే ఊరకే కాదు. ప్రబంధఫక్కీలో నే ఎంత చక్కని రూపచిత్రణ.

"గగనేందిరారామ కయిసేయురవలచేఁ
బోలుపారుపాపటబొట్టగంగ,
సమయశంకరుమౌళి నమరి ప్రఫుల్లమై
కొమరారుమల్లికాకుసుమ మనఁగఁ
బగలైనఁ దనకాంతిఁ బాయక వినువీథి
నక్కజంబుగఁ దోఁచుచుక్క యనఁగ
సెండ సైనఁ బ్రకాశ మెసఁగింప వర మొంది
పాడకట్టుమిణుఁగురుపురు వనంగ
ముద్దుల వహించి, ఱెక్కలమురువు డించి
చలగతిఁ గాంచి కలదు లే దనక మించి
తనదుయిల్లనుజోక దోఁప
లాడుచునా నీ పావురంబు
లేక చనపద

వెళ్ళేపద్యాలకూ కొదవ లేదు.

"పతి కెంత ప్రీతి నీపై నున్న నేమాయె
న్యాయంబుఁ బాలింప నరయాఁ డమ్మ
నిజము కల్లగఁ జేసి నీ వెంత బొంకినఁ
వడి నమ్మువా రుండ వల దటమ్మ
పిన్న నాఁటనుబోలె న న్నెఱింగినవారు
పండితు లీయూర నుండరమ్మ
యింత యాడుట నీకు హిత మంచుఁ గాని నీ
వెఱపింపుమాట కే వెఱవనమ్మ
పూని వచియింతు నామన సైనఁ గనుము
కోటిబాధలు వడిన నాకోటివెంటఁ
జెలఁగి నీకలుషమ్ము వచింపనమ్మ
ప్రతిన వట్టితి నిదియె నీపాదమాన."

(సారంగధర)

వివిధవృత్తాల వాడకం:

ఈయన ఒకప్పుడు రాగసరళిలో పాటగా పాడుకొనుటకు వీలైన అనేకరమణీయవృత్తాలను రచించినాడు. లయగ్రాహి ఈయన చేతిలో వెన్నముద్దలా యెటు త్రిప్పితే అటు తిరుగుతుంది.

"మందమతినై మదన
సుందరుని నాకొలపుఁ
జందురుని నంద మగు
నందనుని నిన్నుఁ
డెందమున నింతయును
గొందలము లేక వను
లందు ధరణీధరము
లందు వసియింపఁ
వందురగఁ బంచి వెఱఁగంది దిగులొంది బెడఁ
గొంది వడగంది మది గుందితిఁ గుమారా
సుందరతఁ జిందు నరవిందములఁ జందురుని
విందుగను నీముఖ మిఁ కెందు గనుగొందుఁ."

(పాదుకా)

స్రగ్ధర యెంత ముగ్ధలా కనిపిస్తుందో చూడండి:

"నా కేలా దక్కె నీ యున్నతగుణగణి
యానవ్యకందర్పుఁ డయ్యో
కీకారణ్యంబులం జిక్కితిని తనయ నీ
నిను

గైకొ నీకై కదా నా కలుషహరుని నా
  కాముని౦ గోలుపోతిన్."
(పాదుకా)

ఇంద్రవజ్ర ఎంత వజ్రంలా మెరుస్తుందో యీయనచేత?

"ఈతీరు ధైర్యాద్రికి నింద్రవజ్రం
బై తోఁచె శత్రుం డిటు లాక్రమించెన్
జేతోగతిన్ గుందుచు నిన్ గుమార
నాతాప మార్పంగను నమ్మినాఁడన్."
(సావిత్రి)

ద్రుతవిలంబితం ఎలా ద్రుతంగా వెడుతూ అక్కడక్కడా ఎలా విలంబనం చేస్తూ పోతున్నదో!

"వలదు వేడెద బాసలు గీసలున్
సెలఁత నీ దగునిశ్చయబుద్ధికిన్
గలిగె మోదము కావక పల్కితిన్
నలినలోచన నన్ను క్షమించవే." (సావిత్రి)

కన్నడంలో విరివిగా కన్పిస్తూ, తెలుగులో ముత్యాలసరాల పేర విరళంగా కన్పిస్తూ, వచ్చినప్పుడు లెన్నితరహాలలో ఈయన వినిపించినాడు!

భామినీ షట్పది-ఇదే మన ముత్యాలసరాలకు మేలిబంతి-ఝుంకారం వినండి.

"కన్నియరుఁ బదునాలుగేడులు
మొన్న నే కడచనె స్వయంవర
మన్న నొప్పక వలదు వల దని
యాడుచున్నదిగా
ఇన్ని నాళ్ళవివాహితగ సుత
యున్న లోకమువార లేమని
యెన్నుదురో యనుభీతి వొడమదె
యింత కను బాలా."

ఇదే మన మేలుకొలుపు పాటల్లో మావేపు (రాయలసీమలో) వీధిబడులలో తెల్లవారు జామున ఖంగు మని మ్రోగుతూ ఉండేది.

'తెల్లవారెను తూర్పుదిక్కున
తెలుపు తిమిరము దెసలఁ జొచ్చెను.
.....................'

ఆఖరున కృష్ణా మేలుకొనవే అని పల్లవిని వేసుకు నేవారు.

షట్పదినే కాక కుసుమషట్పదిలోని
పైన చల్లుకొనండి.
[illegible]

సభవారి కెల్లరకు సంతోషమే
ఇభహయభటాదు లగు
విభవంబులకు నెల్ల
నభయంబె ప్రజ కెల్ల నానందమే."

ఇంకా వార్ధకషట్పది మొదలైనవి గూడ యీయన ప్రవేశపెట్టాడు.

కొన్ని యపూర్వవృత్తాలను గూడ యీయన ప్రస్తరించి యేర్పఱచుకొని యేదో పేరు పెట్టి రచించినాడు.

త్రయోదశచ్ఛందంలో 1707 వ సమవృత్తం మహోత్సాహవృత్త మని యీయన వ్రాసినది వినండి.

"చాల బాధ లొందినాఁడ శంకర శూలీ
చాల నన్నుఁ గావు మింక శంకర శూలీ
యాలకించి దారిఁ జూపి యాదరబుద్ధిన్
జాలిఁ దీర్చువారు లేరె శంకర శూలీ.
............................"

నిజంగా ఎంత అపురూపమైననడక గల వృత్త మిది? ఇలాంటిదే రాజహంసవృత్త మొకటి యీయన ఉపయోగించినాడు. సురానందవృత్తం వినండి.

"మనో... థ యిటులైన మనఁజాల నీ
ఘనా యాస మడఁగించి కరుణించవే."

ఇక పంచచామరాలకూ, మత్తకోకిలలకూ, కవిరాజవిరాజితాలకూ కొదువ లేదు.

చంద్రానందవృత్తం మఱొకతీరు.

మేఘవిస్ఫూర్జితం వినండి:

"బలాత్కారం బంచున్ దలపకు
మ యయో పల్కు నీమాటలింకన్
విలాపం బిం కేలా కలిగె కటకటా
వెగ్గలం బౌచు మోమున్
గళాహీనం బాయెన్ గనలకుమ ననున్
గన్నులన్నీరు ముక్తా
వళిం బోలెన్ బాలెన్
దలపఁగ మహాపాయ విభ్రాంతి దోఁచెన్."
(ముక్తావళి)

అంబురుహవృత్తం కూడా అతిచోద్యంగా వుంటుంది.

ఇలాంటి వెన్ని చూచినా యీయన పద్య రచనలో, ప్రబంధపటిమలో, శయ్యా... ర్థ్య..., యమకాలలో గమకాల
[illegible]

ఇతిహాసం :

వెయ్యేండ్ల తెలుగునాటకము

శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు

[తెనుఁగులో నాటకములనుగూర్చియు, యక్షగానములనుగూర్చియు పరిశ్రమ జరుగుచున్న నేఁడు మన సాహిత్యమున నీ విషయము ననుగూర్చి పూర్వు లేమి వ్రాసిరో తెలిసికొనుట యావశ్యకమై యున్నది. తెనుగునందు సంస్కృతనాటకరచనను పోలిన నాటకరచన లేకపోవుటకు గలకారణములను వేఱొకచో తెలిపియున్నాను.1 అందు సంస్కృతనాటకలక్షణము ననుసరించిన నాటకలక్షణము క్రీ. శ. 1530 ప్రాంతమున చిత్రకవి పెద్దన తన లక్షణసారసంగ్రహములో తృతీయాశ్వాసమున తొలుత తెలిపియుండుటచేత మూర్తికవి నరసభూపాలీయములో మూలములోని నాటకప్రకరణము విడిచిపెట్టినా డని సూచించినాను. ఆంధ్ర నాటక భాషాంతరీకరణచరిత్రను కూడ నిచ్చితిని. చరిత్వచర్వణముగా వాని నిచ్చట చేర్చలేదు. నేడు నాటకములనుగూర్చి నాటకప్రదర్శనములను గూర్చి మఱికొన్ని విషయముల నిందు తెలుపుచున్నాను. ఆంధ్రనాటకపితామహు డగు కృష్ణమాచార్యులవారి సంస్మరణసంచికలో నిది ప్రకటిత మగుటచే యీ యల్పపరిశ్రమ సఫలమైన దని తలంచెదను.

వ్యాసకర్త.]

నన్నయ భారతభాగమున నవతారికలో "ఉదాత్తరసాన్విత కావ్యనాటకక్రమముల పెక్కు నూచితి" అని రాజరాజు తనతో చెప్పినట్లు వ్రాసియున్నాఁడు. 1-10 నాటకప్రస్తావన యిచ్చటనే కాక సౌపర్ణోపాఖ్యానమున కద్రూవినతాసంవాదఘట్టములో గలదు. అందు సముద్రవర్ణనలో (2-27) నాటకప్రయోగంబునుంబోలె ఘనరసపాత్రరంగరమ్యం బైనదాని" అని కలదు. మూలములో 'వీచీహస్తైః ప్రచలితైః నృత్యం తమివ సర్వతః...నృత్యమానమి వోర్మిభిః" అని కేవలనృత్యపరముగా నున్నవానికి నన్నయ పైవిధముగా నాటకప్రయోగము, రస, పాత్ర, రంగ విషయమును వివరించి యున్నాఁడు. కాగా మూలములోని భావమును నింత విపులముగ చెప్పుటచేత నన్నయకాలమున నాటకప్రదర్శనములు జరుగుచుండె నని యూహించుట కవకాశము గలదు.

నన్నయకాలమునకే భాస, కాళిదాస, శూద్రక, శ్రీహర్ష, భవభూత్యాది ప్రసిద్ధ నాటకకర్తల నాటకరచనలు వ్యాప్తిలో నున్నవి. ఇందు కాళిదాసమహాకవి శాకుంతలముతోడను, భవభూతి ఉత్తరరామ చరిత్రముతోడను నన్నయకు గలపరిచయ మాతని రచనలలో పొడగట్టుచునే యున్నది.3 శాకుంతలములోని "సతీమపి జ్ఞా

(23 వ పుట తరువాయి)

ఆయన మంగళమహాశ్రీ వృత్తంలోనే యీయన రచనాచమత్కృతికి నమస్కారం చెప్పి నా యీ నాలుగుమాటలనూ ముగిస్తాను.

"మంగళము కృష్ణునకు
 మంగళ ముపేంద్రునకు
మంగళము మంగళమహాశ్రీ
 సంగతున కాత్తభవ
సంగునకు దాపసవ
 శంగతనిజాశయునకున్ సా
రంగవరదాయికి వి
 హంగమతురంగునకు
నంగజుకు భాంగునకు సారా
 భంగకరుణాలసద
పాంగునకుఁ గాళియవి
 భంగునకు మంగళ మటందున్."

— * —

చూడు - శ్రీబులుసు వేంకటర[...] య్యగారి అ[...] [...]కము పీఠిక. 2. చూ
[...]త్య పరిష[...] కాకినాడ

సంశ్రయాం'' అనుశ్లోకపాదమునకు 'ఎట్టి సాధ్వులకును బుట్టినయిండ్లను, బెద్దకాల మునికి తద్ద తగదు' (ఆ౯. 4-65) అను పద్యభావము సమానమే గదా. దీనికిమూలము లేదని, నన్నయ శాకుంతలమునుండియే దీనిని గ్రహించినాడని తెలియదగును.

నన్నయకాలమున నాటకప్రదర్శనములు జరుగుచుండె ననుటను ముందు నేను చూపిన రాజరాజువాక్యములే స్పష్టము చేయుచున్నవి. ఆ పద్యము పూర్తిగ నుదాహరించిన పై విషయ మింకను విశద మగును.

''చ. విమలమతిన్ బురాణములు
వింటి ననేకము, లర్థధర్మశా
స్త్రములు తెఱం గెఱింగితి ను
దాత్తరసాన్వితకావ్యనాటక
క్రమములు పెక్కు సూచితి, జ
గత్పరిపూజ్యము లైనయీశ్వరా
గమములయందు నిల్పితి ప్ర
కాశముగా హృదయంబు భక్తితోన్.

ఆ కాలమున మతసాహిత్యవిషయములను గ్రహించుక్రమపద్ధతి నీ పద్యము తెలుపుచున్నది. పురాణములు వినుట, శాస్త్రముల నెఱుగుట, నాటకములను చూచుట, ఆగమములయందు మనస్సు నిల్పుట ఆ పద్ధతిలక్షణములు-ఇందు రాజరాజు నాటకములను కన్నులార చూచితి నని చెప్పుటయే నాటకప్రదర్శనము లుండెడి వనుటకు ప్రబలనిదర్శనము.

భారతావతారిక రచనాప్రణాళిక చూచినను నాటకములోని అంకావతారమును జ్ఞప్తికి తెచ్చుచున్నది.

1. నాటకమున నాందీశ్లోకము.	1. భారతమున - నాందీలక్షణము గల మంగళశ్లోకము.
2. నాటకప్రదర్శన మెవరి సమక్షమున జరుగునో వారి గుణగణవర్ణన.	2. రాజరాజు వర్ణన. (2-8)
3. సూత్రధారునిచే నాటకకర్తను గూర్చిన ప్రస్తావన.	3. నన్నయభట్టు, ప్రథమపురుషలో తన్ను గూర్చి చెప్పుకొనుట. ఇచట నన్నయయే సూత్రధారుడు కావున తన్ను గూర్చి యాత్మస్తుతి దోషము తగులకుండ ప్రథమ పురుషలో చెప్పుట.
4. ఋతువర్ణన.	4. వసంతనితాంతవిభూతి (1-5) అనుటలో ఋతువర్ణన ధ్వనితము.
5. నాటకరంగము. సంభాషణ రూపమున	5. రాజసభారంగము, సభావర్ణన.
6. నాటక కథాసూచన.	6. భారతకథాప్రస్తావన, దాని విశిష్టత. సూత శౌనకాదిమహామునుల సంభాషణ.

ఆర్యావర్త మగునుత్తరభారత దేశము దృశ్యకావ్యములకును, దక్షిణభారతదేశము చంపూపద్ధతి నుండు శ్రవ్య కావ్యములకును స్థానము. అవి ఆయా సాహిత్యశాఖలకు పరమావధులు. ఈ రెండింటిని సమన్వయించుచు భరతుఁడు నాట్యశాస్త్రమున కావ్యనాటకములను సమానముగానే పరిగణించియున్నాడు.
...త్యభాషలలో చంపూకావ్యమున
సమన్వితములు-శ్రవ... [illegible] ...గు నాటక
[illegible]

గద్య నాటకములయందు బ్రయోగింపబడు గద్యరచనకంటె విలక్షమైనది; విశిష్టమైనది. ముఖ్యముగా తెలుగున, కేవలభావప్రకటనకై వినియోగింపబడు వచనము అను నర్థమున గద్యము అను పదము, ప్రాచీనకాలములో వాడుకలో లేదు. ఆనాటి 'గద్య' పద మొక ప్రత్యేకసాంకేతికముగ వాడుకలో నుండెడిది.[1] అది చాలవఱకు పద్యగంధి - శా...
ప్రా...కవులు తెలుగు ...
...త నాటకగీ... ననుసరించి

కాలమునందలి నాటకవచనరచన దృష్టిలో నుంచుకొని ప్రాచీనగద్యరచనా సంప్రదాయమును విస్మరించి ఆ కాలమున కవులు నాటకములు వ్రాయ లేదనుట యసమంజసము.

అనువాదపద్ధతిని వీడి స్వతంత్రపథకము ద్రొక్కిన శివకవులును నీ నాటకరచన నవలంబింపక పోవుటకు కారణము లేకపోలేదు. నాటకములయందు వచనమే కాక పద్యమును, గేయమును సంగీతానుగుణ్యముగానుండి, సముచిత స్థానము నాక్రమించుచున్నవి. గేయ రచనకు, సంగీతమునకు తెనుగుభాష మిక్కిలి యనుకూల మగుటచేతను జనసామాన్యమున మత ప్రచారమునకు నిట్టి రచనయే ప్రధానసాధన మగుటచేతను వచనముతో కూడిన నాటకరచనను, చంపూపద్ధతిని విడిచి, కేవల పదపద్య విశిష్ట మగురచనలనే వారు చేపట్టిరి.

ఇంతియే కాక తెనుగున దేశీయ మగు నాటకరచన కల దని మొదట తెలిపినవారు శివకవులే. ఆ కాలమున ప్రచురప్రచారములో నుండి, ప్రజా సామాన్యము నాకర్షించిన, దేశి నాటకసంప్రదాయములను గుర్తించినవా రగుటచేతనే, సంస్కృత నాటక పద్ధతిని రచనచేయుటకు పూనుకొనలేరు. ఈ నాడు, తెలుగు సాహిత్యమున ప్రాచీననాటకసంప్రదాయములను నెఱుంగుటకు శివకవుల గ్రంథములే యాధారములు. వీనియందును తక్కిన సాహిత్యరీతులందువలె, మార్గదేశి సంప్రదాయములు గలవు.

మార్గనాటకము లనగా సంస్కృతనాటకములు. అవి రాజాస్థానములలో ప్రత్యేకముగ నిర్మితము లైననాటకశాలలో రంగస్థల యవనికాది సంపూర్ణ నాటక సామగ్రీసముల్లసితము లై ప్రదర్శింపబడుచుండెడివి. ఇక దేశినాటకము లనగా నా కాలమున ప్రజాసామాన్యము పరంపరాయాతముగా వచ్చుచున్న రూపకములు. ఈ సందర్భమున మనము జాగరూకతతో గమనింపవలసినవిషయ మింకొకటి గలదు. దేశి నాటకములను శివకవులే ప్రస్తావించుటకు ఒక కారణము గలదు. ప్రాయికముగా శైవమతమే

´ములను వ్యాప్తికిలోనికి దెచ్చినది.

కాయానుసారముగా నటక

బాహ్యులు వారికి సంఘగౌరవమర్యాదలు లేవు. కాని శైవమతమున ముఖ్యముగా జంగమ మతమున జాతిమతవిచక్షణ లేదు. బ్రాహ్మణాది సకలవర్ణములవారును సమానులే. అందుచేత నగ్రవర్ణములవారు గూడ వేషములు ధరించి రంగస్థలమున నాటకము లాడిరి. కాని జంగము లైనవారు శివసంబంధము లైనకథలనే తప్ప వేఱు కథావస్తువులను గ్రహింపనివారు. కాబట్టి శివసంబంధము లైన నాటకరచనలే ప్రాథమికము లని చెప్పవచ్చును. [1]ఈ క్రింద నుదాహరించిన పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రమునందలి పంక్తులు పైవాక్యములను సమర్థింపగలవు.

"వ్యక్తంబుగా నితరాకృతి నున్న
భర్తఁ డెఱుంగుఁ దద్భావ మెట్లనిన
బహురూపమాడుచోఁ బాటివెండీఁడు
సహజంబుఁ జూప కే జాడవచ్చినను
నరయ నేరంగ మధ్యంబున నున్న
తరుణి యెఱుంగదే తనమగఁడగుట."

(దీక్షాప్రకరణము, సామవేది కథ-పుట. 144)

అని చెప్పియున్నాడు.

"నటుఁడు తా నెట్టి మాఱువేషముతో వచ్చినను, రంగమధ్యమున నున్న నటుని భార్య యాతని తన మగఁడని యెట్లు గుర్తింపగలదో, అట్లే ఈశ్వరుడు వేఱువేఱు రూపములుగా సంచరించినను భక్తుడగువాఁడు అతనిని గుర్తింపగలడు" అని పైపంక్తుల తాత్పర్యము. దీనినిబట్టి నాటకప్రదర్శనము లా కాలమున విరివిగా జరుగుచుండె నని స్పష్ట మగుచున్నది.

పర్వతప్రకరణములో శ్రీశైలమున శివరాత్ర్యుత్సవములో నీ నాటకప్రదర్శనములు ప్రధానస్థాన మాక్రమించినవి. సోమనాథుఁ డిట్లు చెప్పియున్నాఁడు. (పుట 435-436)

"ప్రమథపురాతనపటుచరిత్రములు
క్రమ మొంద బహునాటకము లాడువారు

....

లలితాంగరసకళాలంకారరేఖ
లలవడ బహురూప మాడెడువారు

....

భారతాదిక ´లఁ జీరముఱుఁగుల
ల నాడిం~

ఆదట గంధర్వయక్షవిద్యాధ
రాదులై పాడెడు నాడెడువారు''

బసవపురాణములోను-

''అటుగాక భాషాంగక్రియాంగ పటునాట
కమ్ముల నటియించువారు.'' (పుట. 124)

సోమనాథుఁడు చెప్పినవానిలో నాలుగు రకముల రచనలు కన్పట్టుచున్నవి.

1. నాటకములు - అవి సాంగ భాషాంగ క్రియాంగములు గలవి.

2. బహురూపములు.

3. చీరమ ఱుఁగుల బొమ్మల నాడించుట.

4. యక్షగంధర్వవిద్యాధరాది పాత్రలనభిన యించుట.

1. నాటకములు

సాంగ భాషాంగ క్రియాంగము లని చెప్పుట చేత నందు రాగము ప్రధానమై యుండెడి దని గ్రహింపనగును. క్రియాంగ భాషాంగములు ఆరాగాంగములు. అవి నాలుగు విధములు.

1. రాగాంగము :
సంపూర్ణము లైన మేళకర్తృరాగములు

2. ఉపాంగము :
మేళకర్తలవలన ఔడవషాడవాది వక్రము చేయగా పుట్టినవి.

3. క్రియాంగము :
రాగస్వరములను వక్రము చేయగాఁ బుట్టినవి.

4. భాషాంగము లేక దేశాంగము :
అనగా రెండేసి రాగములను కలుపుటవలన పుట్టినవి.

సాంగ మనగా నాంది ప్రస్తావనాంగములతో కూడినది. అనగా నిచ్చట రాగప్రధానము లైన గేయములతో కూడినప్రదర్శన మని స్ఫురించుచున్నది. రాగము సంగీతప్రాధాన్యము గలది. ఈ ప్రదర్శనములలో తరువాతి యక్షగానముల లోని యంశము లన్నియు నున్నవి. కాని యక్ష గానము లని పేరాకాలమున నున్నట్లు కన్పట్టదు. తరువాత తంజావూరిలో వెలసినయక్షగానము లేమి, తదితర ప్రసిద్ధయక్షగానకవు లేమి తమ ... రచనములను నాటకము పేర్కొను ... ల్కురికి సోమన పేర్కొన్న నాటకము ...

నగుచున్నది. అప్పటికిని అవి దేశినాటకములే యనుటకు విప్రతిపత్తి లేదుగదా.

''యక్షగానములు సంస్కృతనాటకము లకు భిన్నమైనవై దక్షిణదేశమునం దంతటను జనుల కాదరపాత్రములై, ప్రీతికరములై, వ్యాప్తిలో నుండునట్టివి. కాన ఇవి నన్నయ కంటె పూర్వమునుండి వచ్చినదేశికవితా యుక్త మగుపాటలనాటకములై యుండెను'' అని కీర్తిశేషులు సురవరము ప్రతాపరెడ్డిగారు వ్రాసియున్నారు. [1]ఇది సమంజసము లని పై యంశములు ఋజువు చేయుచున్నవి.

2. బహురూపములు

క్రీ. శ. 1242 లో యథావాక్కుల అన్న మయ్య సర్వేశ్వరశతకమున నాటకప్రదర్శ నము నీ క్రిందిపద్యమున బహురూపములను జక్కఁగ సూచించి యున్నాడు.

''అమరంగ స్ఫుటభక్తి నాటకము, భా
షాంగక్రియాంగాభిర
మ్యముగాఁ జూపిన మెచ్చి వీరలు పురే
యన్నంతకున్ నోనిగే
హాములన్ రూపులు పన్నుకొంచును నటుం
డై వచ్చి సంసారరం
గములోనన్ బహురూప మాడు శిలయం
గా జీవి సర్వేశ్వరా!''

(20 వ పద్యము)

ఇందు భాషాంగక్రియాంగము లగు నాటక ములే గాక 'బహురూపమాడు' అను మఱియొక సాంకేతికము ప్రయుక్తమైనది. సోమనాథు డును దీనిని చెప్పియున్నాడు. [2]బహురూపము లనగా ఒకే వ్యక్తి వేఱువేఱు వేషములు ధరించుట. వారును నాటకములలో నటింతురు. ఇట్టి వారిని నేటి Mono actors అనవచ్చును.

3. చీరెమఱుఁగుల బొమ్మల నాడించుట

ఇవియే తోలుబొమ్మలాటలు. భారతాది కథలను చీరెమఱుఁగుల బొమ్మలాటమూలమునఁ బ్రదర్శించుటయు, కేవలశైవమతసంబంధము గల ప్రమథులపురాతనచరిత్రము నా... ... ప్రదర్శించుటయు నిక్క

ముఖ్యముగా గమనింపదగినది. వీరశైవమత ప్రచారముకొఱకు నుద్దేశింపబడినను ప్రజా సామాన్యములో కొందఱి యభిరుచులనుబట్టి, భారతాదికథలను సజీవకములుగా ప్రదర్శింపక, ప్రాచీనసంప్రదాయము ననుసరించి తోలుబొమ్మలాటమూలమున ప్రదర్శించుచుండి రనియు విశద మగుచున్నది.

4. యక్షగంధర్వవిద్యాధరాది పాత్రప్రదర్శనము

క్రీడాభిరామములో యక్షపురంధ్రివేష మిట్లు వర్ణిత మైనది.

సీ. "కోణాగ్రసంఘర్ష ఘుమఘుమధ్వనితార
కంఠస్వరంబుతో గారవింప
మసిబొట్టు బోనాన నసలు కొల్పినకన్ను
కొడుపుచేఁ దాటించు నెడపదడప
శ్రుతికి నుత్కర్షంబుఁ జూపంగవలయుచోఁ
జెవిత్రాడు బిగియించు జీవగఱ్ఱ
గిలుక్కుగిలుక్కన మ్రోయుకింకిణీగుచ్ఛంబు
తాళమానంబుతో మేళవింప
గీ. రాగమననుండి లంఘించు రాగమునకు
నురుమ యూరద్వయంబుపై నొత్తిగిల్లి
కామవల్లీమహాలక్ష్మి కైటభారి
వలపు వాడుచు వచ్చె జక్కులపురంధ్రి."
(ప. 136)

చైత్రికవిధానము - చిత్రపట ప్రదర్శనములు

ప్రాచీనులు కథాకథనమును చైత్రిక, గ్రాంథిక, సౌభికము లని మూడు తెఱఁగులుగ నిర్వచించియున్నారు. అందు చైత్రిక మనునది చిత్తరువుసహాయమున చెప్పఁబడినది. అభినవ గుప్తుఁడు తన నాట్యశాస్త్రవివృతియందు

"తత్రాపి నాట్యచ్ఛాయాత్మక తయైవ నాట్యస్యైవ హ్యామీ భాగనిష్పందా శ్చిత్రపుత్రికా పుస్తప్రభృతయో గ్రంథికాది పరికల్పిత సాక్షాత్కారకల్ప ప్రత్యయ సంపదా కథాపర్యంతమ్." అని వర్ణించినాడు.

(బరోడా ప్రతి 174 పుట.)

నే భోజుడు శృంగారప్రకాశమున

"ఆఖ్యానక సంజ్ఞాం త
ల్లభతే య దభియనయన్ పఠన్ గాయన్,
గ్రంథిక ఏకః కథయతి
......................"

క్రీడాభిరామములో నొక పద్దతి పల్నాటి వీరుల చరితంబును బాడుచుండె ననియు నట వారి చరిత మొక చిత్రఫలకంబున వ్రాయబడె ననియు నిట్లు వర్ణింపబడినది.

గీ. "కాలదాపునఁ ద్రిక్కటి గూడియున్న
గచ్చువేసిన చిత్రంపుగద్దపలక
వ్రాసినా రదె చూడరా వైశ్యరాజ!
శిలబ్రహ్మాది వీరనాసీరచరిత!"
(ప. 125)

చిత్రపటప్రదర్శనముతోఁ గథలు చెప్పుటయే చైత్రికవిధానము. ఈవిధానమున నిప్పటికిని బల్లెటూళ్లలో గొల్లలను యాచించు 'తెరచీరల'వా రనునొకజాతివారిచే నద్దకపు చీరలపైఁ గల బొమ్మలను జూపుచు గొల్లల పూర్వవృత్తాంతము చెప్పుట కలదు. వీనికే 'గొల్లసుద్దులు' అని పేరు.

సంస్కృతములోని దశరూపకపద్ధతి ననుసరించి తెనుగున వ్రాయబడినకృతులలో క్రీడాభిరామ మెన్నదగినది. [1]ఇది ప్రేమాభిరామమున కనువాదము. అయినను తత్కర్త యగుసంస్కృతకవియు తెలుగు కవియేగదా? కథావస్తువు అచ్చముగా తెలుగు దేశియమే. కావున నిది స్వతంత్రకృతిగానే భావింపదగును. పైని చెప్పినవి గాక నాటకప్రదర్శనములు గూడ జరుగుచున్నట్లుగా నిం దున్నది.

"వ. అదె విద్వేషిభువనజిగీషాసంరంభవిజృంభమాణ రఘుపధ్వజభుజపరాక్రమసముత్సాహ నాటకప్రస్తావనాప్రథమనాందీశ్లోకం బగు వేశవాటికావికటంబు." (177)

మాచల్దేవి ప్రస్తావనలో—

గీ. "లెస్సగాక కిరాట యీ లేమచరిత
మాడుదురు నాటకంబుగ నవనిలోన
దీనిఁ జూడంగఁ బోదమా యీసెపమున
నరసిచూతము మన కేమి యచట? ననుచు"

అముద్రితగ్రంథచింతామణి :
చిత్రనళీయనాటక విమర్శనము

—————

[చిత్రనళీయనాటకంపై తొలిసారిగా వెలువడినవిమర్శన మిది. అప్పటి సారస్వతవిమర్శన స్థాయిని స్థాలీపులాకన్యాయంగా నేటి పాఠకులకు తెలపడంకోసం నెల్లూరునుండి శ్రీ ఫ్రాండ్ల రామకృష్ణయ్య, శ్రీ సి. వేంకట రామానుజరావు నాయుడు (బి. ఏ.) గార్ల సంపాదకత్వాన రెండు తరాలక్రిందట వెలువడుతున్న 'అముద్రితగ్రంథచింతామణి'నుండి ఈ విమర్శనభాగాన్ని అందజేస్తున్నాము.

—సంపాదకులు.]

మహారాజశ్రీ ధర్మవరము రామకృష్ణమాచార్యవర్యవిరచితమగు చిత్రనళీయనాటకమును సాంతముగఁ జదివినారము. దీని శైలి రమణీయమై యున్నది. ఈ గ్రంథకర్త బళ్లారి జిల్లా కోర్టునందు న్యాయవాది. వీరికి నింగ్లీషు తెనుఁగు, కన్నడము, సంస్కృతము, అరవము లోనగు భాషలయందుఁ బాండిత్యము గలదు. నలచరిత్రమును దమ యిష్టానుసారముగఁ గొంత మార్చి, మఱికొంతఁ జేర్చి యిందు వ్రాసి యున్నారు. పీఠికలో వ్రాయఁబడిన విధముగ నేది యెట్లున్నను నలదమయంతులకుఁ బరస్పరానురాగము గలిగించినహంసప్రచారమిందు లేకుండుట కథకు లోపముగలిగించుచున్న దని మా యాశయము. సంస్కృతాంధ్ర నైషధగ్రంథములయందును హంసప్రస్తావ మున్నది గదా. ఇట్లెవరికి వారిష్టానుసారముగఁ గ్రొత్త క్రొత్త యుక్తులఁ గల్పించి వ్రాసినచోఁ గొంత కాలమునకు నలునిచరిత్రములో ననేకభేదములగపడి వాస్తవము మఱుఁగుపడుచున్నది. ఇంకను గొన్ని నూతనకల్పనలు వ్రాయఁబడియున్నవి. మూలానుసరణముగ వ్రాయవలయునని మా యిష్టము. అపుడెట్టి శంకయుం బుట్టదు గదా. ఇందుఁ బొందుపఱుపఁబడిన దరువులన్ని గూర్చి కృతికర్తయే వాని నన్నిటి నొక్కప్రక్క గ్రంథాంతమునందు ముద్రింపించి యున్నాఁడు. అదిహృదయంగమమని మాయభిప్రాయము. అదేవిధముగ గ్రంథమధ్యమం

(28 వ పుట తరువాయి)

1480-90 ప్రాంతముల ప్రోలుగంటి చెన్నశౌరి లక్ష్మీకల్యాణము జక్కులపాటగా రచియించుటయు చూడగా పై నాటకములన్నియు యక్షగానములే యనునూహ దృఢమగుచున్నది.

క్రీ. శ. 1270-80 ప్రాంతముననున్న మంచెన కవి రాజశేఖరుని విద్ధసాలభంజికా నాటికను చంపువుగా వెలయించుటకు కారణము దేశి నాటకరచనలును, తత్ప్రదర్శనములును ప్రచురముగా నుండుటచేతనని చెప్పవచ్చును. ఏలయనగా, నాటకపద్ధతినే రచించిన, అది దేశి నాటకపరిపాటి ననుసరించి కావ్యగౌరవమును బడయజాలదనునభిప్రాయమా కాలమున కవులకున్నట్లు కేయూరబాహుచరిత్రలో ని "...ము నీవాంధ్రకావ్యశిల్పము మెఱయన్" ...వ్యమువలన నూహింపవచ్చును.

తెలుగుదేశములో శైవమతము తరువాతనే వైష్ణవమతము వ్యాప్తి చెందినది. నాటకములో ఆటభాగవతము, వీధిభాగవతము అను ప్రత్యేక రచనలు వెలయుటకు కారణము వైష్ణవసంప్రదాయ ప్రాబల్యమే. అప్పటికి నటులు పంక్తిబాహ్యులనుభావము తొలగి అగ్రజాతివారు కూడ నాట్యము వృత్తిగా స్వీకరించుట సంఘటిల్లినది. శ్రీనాథుని "భాగోతుల బుచ్చిగానికిని" అనుప్రయోగమును, కూచిపూడి భాగవతులును దీనికి నిదర్శనము.

తత్సమతద్భవదేశ్యవిభాగములు తెలుగుభాషాపరిణామమును ఎట్లు నిరూపించుచున్నవో అట్లే తోలుబొమ్మలాటలును, బహురూపములును, పాటల నాటకము అగుయక్షగానములును మన నాటకపరిణామమును తెలుపునవియె యున్నవి.

దున్న "మొగంబులను రేవగల్ - అబ్బబ్బా ఇది యేమో రూపు" అను వీనిని గ్రంథాంతము నందు జేర్చినబాగుండునని తోఁచుచున్నది. గద్ద యైనను బాయయైనను గంపేకదా. ఇఁక నీ భేదము లట్లుండనిండు. ఇదివఱకున్న నాటకములలో నింత రసపూరితమైనట్టినాటక మొండు లేదు. కొన్ని యున్నను నన్యాది భాషాంతరీకరణములుగ నున్నవి. స్వకపోలకల్పితములు గావు. ఇది యట్టిది గాదు. స్వేచ్ఛతోఁ జెప్పఁబడి యున్నది. విశృంఖలవృత్తి నవలంబించి రసముం బూరించి చెప్పఁబడినపద్యములు విశేషముగఁ గనఁబడుచున్నవి. హరిగతిరగడలో 44 మొదలు 52 దవ పాదమువఱకు నాచ్ఛికముగాను 34 మొదలు 44 వఱకు సాంస్కృతికముగాను సమాసము లున్నవి. శ్రోతలకు విలక్షణముగ వినఁబడుపద్యములు వేనకువే లున్నవి. ఇక్కవి కల్పనాశక్తి నెంతని వ్రాయఁగలము. "సీ॥ వాడియు నిండుకల్వల రేనిఁ గొఱలాడు, నీమోము చెలువ మిం కెంత గలదో" యనుసీసపద్యమునుగుఱించి యెంత వ్రాసినను వ్రాయవచ్చును. ఇమ్ము చాలమిని విరమించినారము. "మ. సురసందేశహరా! యిదే సరసమా" యనుపద్యమున నున్న "కూపముల్గలుగవే యొక్కింత త్రా వుండదే। గరళంబుంగఱయయ్యెనే యలుక ఖడ్గంబైనఁ జేఁజిక్కదే" యనువాక్యములో భావమును గర్భస్థముగ నుంచినందుకై కవిని నెంతని పొగడఁగలము. ఇట్టి భావగర్భిత మైనపద్యము లిందు నెక్కుడుగ నున్నవి. మఱియొక పద్యముఁ గనుఁడు. తే. గీ. వలవ దింద్రాగ్నియమవరుణుల నుతింప। మానవేంద్రుండు పరమ తేజోనలుండు। వైరిసమవర్తి నాథు జీవనవిభుండు। గలఁ డొకఁ డతనిఁ గాక యన్యుల వరింప.

ఈ గ్రంథముం జదువఁ జదువ రస మొలుకుచున్నది. ఈ నాటకము సరసవినోదినిసభకై వ్రాయంబడినది. సరసవినోదిని సభవారు దీనిం జెన్నపురిలోఁ బ్రదర్శించినపుడు మేము గని యున్నారము. ఆ యానందమునకు మితియే లేదు. తెనుఁగుభాషలో నాటకము లాడినచో గౌరవము జనరంజనము లే దనువారికిఁ దలవంపులు గలుగున ట్లీ సభవారు గావించినందుకు మే మెంతయు సంతస మందుచున్నారము. ఈ గ్రంథము వెల ౧ భాషాభిమానులందఱు దీనిం దప్పక తెప్పించుకొని గ్రంథరచనం గని యానందింతు రని కోరుచున్నారము. ఈ గ్రంథమునందు——వబ-బభ - దధ - గక - గఘ, లోనగువానికిఁ బ్రాసము లేక సలక్షణముగఁ గన్పడుచున్నది. గ్రంథమును జదివి యానందింప వలయునుగాని దీనియం దందముగ నున్న యందమును నందఱకు హృదయానందముగఁ జెప్పం దరము గాదు.

పత్రికాధిపతి

(సంపుటము. 8. సంచిక 5. 57, 58 పుటలు. నెల్లూరు 1895, మేనెల.)

మద్దూరి దీక్షితులు

శ్రీవిష్ణు పదపద్మ సేవాధురీణుఁడై పరమ సుజ్ఞానసంపదలు గాంచె
చాల ధర్మపురాణ సత్కథా శ్రవణుఁడై బ్రాహ్మణ పూజానురక్తుఁ డయ్యె
నయముగా బంధుజనస్తోత్ర పాత్రుఁడై ఘనతర పౌరుషఖ్యాతిఁ దనరె
సత్యవాక్య ప్రతిష్ఠాపనా చార్యుఁడై సర్వజనానురంజనత నలరె
ననఁగ విలసిల్లి తౌర దిగంతరముల
నను దినంబును బంధు తా నౌ ననంగఁ
బుడమి మద్దూరి వంశాబ్ధి పూర్ణసోమ—

బళ్లారి రాఘవ

శ్రీ హాలహర్వి సీతారామరెడ్డిగారు.

[దూరపుకొండలు నునుపు-అన్నది సామెత. కళాప్రపూర్ణ రాఘవుడు మాత్రం ఈ సామెత కపవాదము. ఈ కళాప్రపూర్ణుని దగ్గరిల్లిన కొద్దీ కళాకాంతులే కాని కొండలు, గోతులు కానవచ్చేవి కావు. అట్టిది అతని వ్యక్తిత్వ సంపత్తి. రాఘవుని అంతరంగికులలో ఒక్కరై అతని శీలస్వభావాలను ఆకళించుకున్న శ్రీ సీతారామరెడ్డిగారు (మద్రాసు మాజీమంత్రి) ఆయనను రేఖామాత్రంగా చిత్రించిన ఈ వ్యాసాన్ని మా పాఠకులకు అందజేస్తున్నందుకు ఆనందిస్తున్నాము. —సంపాదకులు]

ఆంధ్రదేశములో బళ్లారి రాఘవుని ఎరుగని వారు అరుదు. సన్నుతి కెక్కిన నటుడు, ఆంధ్రనాటకరంగానికి వన్నెదిద్దిన కళారాధకుడు రాఘవాచారి. న్యాయవాది వృత్తిలో నేమి, సాంఘిక సేవలో నేమి, హరిజనోద్ధరణలో నేమి ఆయన ప్రతిభ లెస్స.

విశాలహృదయము ఆయన ప్రత్యేకత. కుల మతభేదాలు ఆయనకు దూరము. కొంతమంది బాహాటంగా, హరిజనోద్ధరణ, అస్పృశ్యతానివారణ అని ఉపన్యసిస్తూ ఆచరణలోమాత్రం శూన్యమైతే రాఘవుడు ధైర్యంగా, నిరాడంబరంగా వాటిని ఆచరించేవాడు.

దానకర్ణుడు మాస్వామి. డబ్బు కూడబెట్టడమన్నమాట ఆయనకు వెగటు. ఆయన జీవనము సంపూర్ణ జీవనం; సర్వసుఖములను చవి చూచిన రసికుడు.

రూపమా, చూడవలె గాని; ఆకర్షితులు గాని వ్యక్తులు అరుదు. చేరలతో కొలవదగిన కనులు, చిరునవ్వు, కళకు కొణాచి అయిన ఉంగరాల క్రాపు, జుల్ఫాలు, మెడలో సన్నని బంగారు గొ. తెల్లజుబ్బా మరువరానివి.

...పరుడు, సుఖజీవి కవి, కరుణా

హైస్కూలులో చదివేటప్పటినుంచి రాఘవాచారిపై నాకు చాలా భక్తి. నాల్గణాల గ్యాలరీలో కూర్చొని ఆయన నటన, వాక్చాతుర్యము చూచి ఆనందించేవాణ్ని. ఆయనతో కూడ రంగములో చుట్టావేషము వేసి పాల్గొన్న భాగ్యముకూడా నాకు దక్కింది. ఆయనతో మెప్పు నాట్యరంగములో మాత్రం నేను పొందలేదు. ఏదో మన రెడ్డిలే, వానికి ఒక వేషమిచ్చి సంతోషము పెట్టుదామని నన్ను రంగములోనికి రానిచ్చేవా డనుకుంటాను. ఇతరుల శ్రేయస్సు, అభివృద్ధి చూచి ఆనందించే స్వభావము ఆయనది.

కోర్టులో వాదించడానికి కేసు తయారు చేయడములోను ఆయన దొక కొత్త ఫక్కీ. క్లిప్పుతో కూడినచేతిపలకపైన, ఒక కట్ట తెల్ల కాగితములు చక్కగా నొక్కి పెట్టడము, పెన్సిళ్ళు రంగులవి, చక్కగా చెక్కినవి, పేనా, మడతచాకు, టేబిల్ పైన పెట్టి రికార్డు చదివినట్లంతా, డయాగనల్ గాను, వర్టికల్ గాను, హారిజంటల్ గాను, నోట్సు వ్రాసుకోవడం, తరువాత ఆ కాగితాలు చేత నుంచుకొని ఎట్టి పెద్ద కేసునైనా వాదించడము. ఆయన కేసును నడిపేతీరుని చూడడానికి కేసుకు సంబంధించనివారు కూడ పెక్కురు పెద్ద కేసులలో వచ్చేవారు. కోర్టులో కేసులు నడిపేటప్పుడు స్ట్రాంగ్ పెప్పరమెంట్లు సప్లై ధారాళంగా వుండక తప్పదు. (పూజలో మధ్యే మధ్యే పానీయం సమర్పయామివలె, స్ట్రాంగ్ పెప్పరమెంట్లు స్వయం సమర్పయామి అయ్యేవి.)

సాయంత్రం కోర్టునుండి వచ్చినతరువాత కోర్టుసమాచారం, కక్షిదార్ల రాపిడి అంతా బంద్. కళాబృందం చేరి కథలు, కవనము, పాటలు, నాటకాల రిహార్సలు, నవ్వులు, ఛలోక్తులు-రాఘవాచారిగారిని చూచినకొత్తవారు ఆయన వకీలా, —...

చూస్తే ఆయన సంపూర్ణ నాటకకళారాధకులు మాత్రమే కాని వేరు కాదని నిర్ణయిస్తారు.

ప్రతిపాత్రధారిని నూరిపోసి, చక్కగా తీర్చి పాత్రకు తగినట్లు దిద్దేవారు ఆయన.రిహార్సలులో. ఆచార్లవారితో సహకరించి నాటకప్రదర్శనము చేసినవా రందరికి మరువరానిది ఆయన ప్రతి విషయములోను చూపే పరిశీలన-నాటక వస్తువులు చేకూర్చడం, పూజగంట మొదలుకొని పిన్నులవరకు జాబితాలు తయారు చేయించడం. నాటకము నడుస్తూవుంటే అనుభవజ్ఞులు ఆనందిస్తూ వుంటే మహానందంతో, తన్మయత్వంతో నటించేవారు. అజ్ఞానులు అల్లరి చేస్తే భరించలేరు. మదనపల్లెలో నాటకము మా "ఆర్ట్‌లవర్స్‌లీగ్" వారు ప్రదర్శిస్తూ వున్నప్పుడు ఒక ఘటన. మంచి కలెక్షను. (రసికులు ఆనందిస్తూ కూర్చొన్నారు.) అన్ని క్లాసుల సీట్లు భర్తీ. నాటకం రక్తికట్టి జోరుగా సాగుతూ వుంది. గ్యాలరీలోనుంచి అల్లరి. ఆచార్లకు కోపం వచ్చింది. స్టేజిలో నటిస్తూ కనుసైగ చేసి పరదా అకాలంగా దిపించినారు. సైడులోనుంచి లోపల వెళ్ళేసరికి చూడవలె ఆచార్లస్థితి.

"Brutes, They have no appreciation of Art. We close our show. I refuse to act any further. Return the money. I do not care for the loss." ("పశువులు! కళను ఆనందించలేరు. ఆటను కట్టేస్తాం. ఇక నేను అభినయించలేను. డబ్బు వాపసు చేయండి. నష్టమైనా ఫరవా లేదు.")

"ఎందుకండీ యింత రభస?" అన్నాను నేను. నా స్నేహితు డింకొకడు "చూడు ఆ గ్యాలరీవాళ్ళ నడతా!" అని అరచారు. సరే వారికోసం మిగతా అందరు నాటకం చూడకుండా వుండవలెనా అనుకొని "సర్ది వస్తాము. కొంచెము వచ్చేవరకు సమాధానంగా వుండండి" అని ఆయనకు విన్నవించి వెళ్ళినాము.

గాలరీలో బిరుగా తాగి ఫ్రీ టికెట్టు అల్లరి చేసినవక...

వారి దుర్యోధనపాత్ర ఒక్కసారి చూచే భాగ్యము నాకు లభించింది. చాలాసార్లు మరల మీరు ఆ పాత్ర అభినయించవలసిన దని అడిగేవాణ్ణి. ఆ పాత్ర నిర్వహణ చాల కష్ట మనేవారు. "భారతము చదివి, కవులతో చదివించి అందరూ కూడ విమర్శించి, ఎంతో శ్రద్ధతో యోచించి ఆదుర్యోధనపాత్ర నిర్వహించినాను. మరల అంత భాగోత మైతేగాని నాకునచ్చేటట్లు ఆ పాత్ర నిర్వహించడము కష్టం" అనేవారు.

ఇతరనటులు కూడా తనమాదిరి వారిపాత్రలను శ్రద్ధతో, పాత్రయొక్క సర్వలక్షణాలు గ్రహించి నిర్వహించవలె నని వారి ఆదేశము.

ఆఖరురోజుల్లో రాఘవ "చాణక్య" పాత్రను అతివిశిష్టతతో నిర్వహించేవారు. మొదటరోజులలో కోలాచలంవారి విజయనగర సామ్రాజ్యనాటకములోని "పఠాను" పాత్రకు రాఘవాచార్లు ప్రత్యేకత తెచ్చినారు. రాఘవ యితరదేశాలలో నాటకాలు నడిపేపద్ధతి వారి నాటకకౌశలము గ్రహించి, ఇంగ్లండులో గొప్పనాటకకళాసేవకుల సన్మానం పొంది వచ్చినారు. గురుదేవుడు రవీంద్రుడు మదనపల్లి వచ్చినప్పుడు నేను వారి దర్శనానికి వెళ్ళి నమస్కరించి కూర్చొన్నాను. "ఏ ఊరు మీది?" అని కుశలప్రశ్న చేసినారు. "బళ్లారి" అన్నాను నేను. వెంటనే గురుదేవుడు "రాఘవాచారి క్షేమంగా వున్నారా" అని ప్రశ్నిస్తూ "He is the best actor that I have come across" అన్నారు.

ప్రసిద్ధనటుడు కైలాసం మాసాలకొద్ది వారియింటిలో బస చేసేవారు. ఇద్దరూ నాటకాలు వ్రాసిన వారు; నాటకరంగములో పైమెట్టువారు. కైలాసం రాఘవాచారిగారిని "రగ్గి" అనిపిలిచేవారు.

మనదేశములో ప్రజాప్రబోధానికి నాటక ప్రాముఖ్యం రాజ్యాధికారములో వుండేవారు గ్రహించలే దని రాఘవ పరితపించేవారు. మన దేశములో కనీసము జిల్లా కొక నాటకశాలైనా ఆధునికపరికరాలతో స్థాపించవలె నని ఆయన ఆదుర్దా!

నాటకకళాప్రపూర్ణ రాఘవ 1... ...ఘ ...లెనారు

నాటకపితామహా డనుసరించిన పాశ్చాత్యనాటకపద్ధతులు

శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు.

సంస్కృతవాఙ్మయవిభాగములలోఁ జొచ్చు కొలంది శిల్పసంపదలఁ జూఱ లోనంగు నమూల్యనిధులు నాటకములు. వీని నిర్మాణమును గూర్చియు, బరికరములను గూర్చియుఁ బరిశోధించి ప్రప్రథమమునఁ బ్రపంచమునకుఁ దెల్పినవాఁడు భరతాచార్యుఁడు. ఇతని నాట్యశాస్త్రమునందలి సూత్రముల ననుసరించియుఁ దద్భిన్నముగను దరువాతఁ బెక్కు గ్రంథములు వెలువడినవి. వానిలో ధనంజయుని దశరూపకము, సాహిత్యదర్పణము, ప్రతాపరుద్రీయము ముఖ్యములైనట్టివి. ఈ గ్రంథము లన్నియు నాటకమునకుఁ బ్రధానాంగములైన రసవస్తు నాయకాదులనుగూర్చి సూక్ష్మాతిసూక్ష్మ వివరములతోఁ గూడ వర్ణించి యున్నవి. భరతుని నాట్యశాస్త్రము తప్ప మిగిలిన వన్నియు సంస్కృతవాఙ్మయమున సుప్రసిద్ధములైన పెక్కు నాటకముల యుద్భవమున కనంతరమే వ్రాయఁబడి యున్నవి లక్ష్య లక్షణ సమన్వయముకొఱ కంతగాఁ బ్రయత్నించినవి కాకపోవుటచే నాట్యశాస్త్రమునందలి సూక్ష్మవిషయములను, అంతర్భాగములను అంతకంతకుఁ బెంపు చేసినవే కాని తగ్గించి యుండలేదు. ప్రధానాంశములలో వీనికిని నాటకములకును సామరస్యము కుదురును గాని యంతర్భాగముల విషయమున మాత్ర మట్లు కాదు. అసలవి యన్నియు నుండునట్లుగా నాటకమును నిర్మించుట యతి ప్రయత్న సాధ్యము. ఎవ్వఁడైన నట్లు చేయ సాహసించినను అది కృత్రిమముగానే యుండును గాని సహజమైన రససిద్ధిని దప్పక కలిగించి తీరునని చెప్పఁజాలము. వీని యభావము రససిద్ధి కా దనుటకుఁ గాళిదాసాదుల [illegible]ము. మొత్తముమీఁద నములుగాఁ బరిణమించుటచేతను ఈ సంస్కృత నాటక లక్షణము కొంత కృత్రిమముగాఁ గానిపించును. లక్షణవ్యతిక్రమమున కంగీకరింపని సంస్కృతమహాకవులు వ్రాసిన నాటకములలోనే యీ నియమముల నన్నింటిని గనుఁగొనుట దుర్లభము. ఒక్కయెడ నెచ్చటనైన నవి సంపూర్ణముగా నున్నచో నది ఘుణాక్షరన్యాయముచేతనే.

సంస్కృత నాటకముల మాట యే యిట్లుండఁ దెలుఁగువాని విషయము వేఱే చెప్పనక్కఱ లేదు. తెలుఁగున వెల్వడిన లక్షణగ్రంథములలోఁ జాలభాగము సంస్కృతలక్షణములకు భాషాంతరీకరణమే కాని లక్ష్యపరిశోధనచే నేర్పడీనస్వతంత్రరచన కాదు. అందును నాంధ్రనాటకముల యావిర్భావ మనేక కారణములచే నాలస్యముగ జరిగియున్న కతమున వాని లక్షణములకై యాంధ్రమును వెదకవలసిన యక్కఱ లేదు. తొలుఁదొల్త వెలువడిన యాంధ్రనాటకములు సంస్కృత నాటకముల పరివర్తనలే. తరువాతఁ బురాణకథలు గ్రహించి స్వతంత్రనాటకములు వ్రాసినవారు సంస్కృత లక్షణములనే యనుసరింప యత్నించిరి. వీరి నాటకములును సంస్కృతనాటకములవలెనే లక్షణవిషయమున సమగ్రములైనవి కావు. ఇవి యలఁతి యలఁతి మార్పులతోఁ గూడిన సంస్కృతనాటకానుకరణములు.

సంస్కృతనాటకము కాళిదాస భవభూతి ప్రముఖుల చేతిలోవలెనే యాంగ్లనాటకము షేక్స్పియరు, బ్యూమంటు, ఫ్లెచ్చరు మున్నగువారి రచనలలోఁ బరిపూర్ణత్వము ప్రాపించినది. సంస్కృతనాటక లక్షణమునకు భరతాచార్యుఁ డాదిపురుషుఁ డైనట్లే యాంగ్లనాటకమునకే కాక మొత్తము పాశ్చాత్య

పెక్కింటి కాయా కాలములందలి పరిస్థితులను బట్టియుఁ గవుల స్వాతంత్ర్యమును బట్టియు వ్యతిక్రమము సంభవించినట్లే అరిష్టాటిలు చెప్పిన నియమములకుఁ గూడఁ బాశ్చాత్య నాటకములలో రంగపరికరాదులవలనఁ గలిగిన యతిచారము కానవచ్చుచున్నది. ఏ వాఙ్మయమున నైనను గాలము గడచిన కొలందికవుల స్వాతంత్ర్యముచేతనో జనుల యభిరుచులచేతనో యట్టి మార్పులు కలుగుచుండుట సహజమే.

ప్రస్తుతము మనము కాంచుచున్న యాంధ్ర నాటకముల యారంభము 19 వ శతాబ్ది యుత్తరార్ధమున జరిగినది. ఆ నాటికే భారతదేశము నందెల్లెడలను ఆంగ్లభాషాభ్యసనము ప్రబలియుండెను. అందుచేఁ బ్రాచ్యభాషాపండితులు సంస్కృతనాటకముల నాంధ్రీకరించియు, సంస్కృత లక్షణము ననుసరించి స్వతంత్రనాటకములు సృజించియు నాంధ్ర నాటకవాఙ్మయము నభివృద్ధి చేయుచుండ నాంగ్లభాషాకోవిదులు కొందఱు షేక్స్పియరు మున్నగు నాంగ్లేయమహాకవులు రచించిన నాటకముల ననువదించుటకును వాని ననుసరించి నూతననాటకములు నిర్మించుటకును బ్రారంభించుచుండిరి. అట్టివారిలో శ్రీ ధర్మవరము రామకృష్ణమాచార్యులవా రగ్రగణ్యులు. వా రాంధ్రాంగ్లభాషలు రెంటియందు సమానాభిమానవైదుష్యములు కలవారే యయ్యు వారి నాటకములు పెక్కు పాశ్చాత్యపద్ధతి ననుసరించియే రచింపఁబడె ననుట కనేకదృష్టాంతములు కలవు. స్థూలదృష్టికి సైతము వారి నాటకములలో సంస్కృతలక్షణ వ్యతిక్రమమును నాంగ్లనాటకలక్షణానుసరణమును గోచరించును. ప్రస్తావనా భరతవాక్య విష్కంభాదుల యభావమును, గద్యబాహుళ్యమును, విషాదాంతకథానిర్మాణమును వారి సంస్కృత లక్షణాతిగత్వమును జెప్పక చెప్పుచున్నవి. వా రాంగ్లగీర్వాణనాటకములను దల్లక్షణములను సవిమర్శముగాఁ బరిశీలించిన పిమ్మటనే తమ నాటకములలో నా పద్ధతుల నవలంబించి యుండుటచే వారి మానసమున కాంగ్లేయ …ణమే యెక్కువ మెప్పు క[illegible]

వనాదులగు ప్రాచ్యపద్ధతులను సంపూర్ణముగా విసర్జించి యుండలేదు. వారు తొలుఁదొలుత రచించిన కొన్ని నాటకములలో యథావిధిగా నాంద్యంతమున నటీ సూత్రధారులఁ బ్రవేశపెట్టి ప్రస్తావనను సాగించిరి. మఱికొన్ని నాటకములలో నాందీ ప్రస్తావనా నామములతోడనే యొక్కొక్క నమస్క్రియా పూర్వకమైనపద్యమును వ్రాసి నాటకము నారంభించిరి. పెక్కు నాటకములలో దీర్ఘమైనది గాని యేకపద్యమాత్ర పరిమితమైనది గాని యగు ప్రస్తావనను వ్రాయకయే కథ నారంభించిరి. అస లాచార్యులు గారు నాందీ ప్రస్తావనల కట్టి భేదమును పాటించి యుండలేదు. సంస్కృతలాక్షణికుల యభిప్రాయము ప్రకారము నాంది పూర్వరంగమునకుఁ జేరినది. నాంద్యంతమున స్థాపకుఁ డనఁబడు రెండవ సూత్రధారుఁడు ప్రవేశించి వస్త్వాదుల సూచించి మారిష నటీ విదూషకాదులలో నొకరితోఁ గావించుసంభాషణము ప్రస్తావన యనఁబడును. ఆచార్యులుగారు బృహన్నల, ప్రమీలార్జునీయము అనురెండు నాటకములలో నాటకము మొదట నమస్క్రియాపూర్వకమైన యొక పద్యమును వ్రాసి దానికిఁ బ్రస్తావన యని పేరిడిరి. ఇట్లే ముక్తావళిలో నొక్క పద్యము నే వ్రాసి యుండినను దానిని నాంది యనిరి. కాని యీ రెంటికిని సుంత భేదము గోచరించుచున్నది. మొదటి రెండు నాటకములలో సమానముగా నున్న యా యారంభపద్యములో నందలి ప్రధానపాత్ర యగునర్జునునికి సంబంధించియున్న "పాండవేయ మహాదార్తిం బాపి బృహన్నలాదులకుఁ గష్టాజ్ఞాతసంవత్సరం బే విభ్రాంతియు లేకయుండఁ దగ మాయించెన్" అను పదములు కలవు. ముక్తావళిలోని పద్యములోఁ గథావస్తువుయొక్కగాని, పాత్రల యొక్కగాని సూచన యీషత్తైనను లేదు. పోనీ కథాసూచన యున్నచో ప్రస్తావన యనియు, లేనిచో మంగళ మనునర్థము గల నాంది యనియు వ్యవహరించి రనుకొంద మన్న సావిత్రీచిత్రాశ్వము, పాదుకాప
మొదలగు నాటకముల

వాత "నాంద్యంతమున సూత్రధారుఁడు" మొదలగు సూచన సైతము లేదు. ఇందు మొదటి దానిలో నేకగీతాంతరితమైన స్తుతిపద్యద్వయము కలదు. కాని దీనిలో నా నాటక కథకు సంబంధించినసూచన యేదియును లేదు. పాదుకా పట్టాభిషేకము మొదటఁ గల పద్యములో రామలక్ష్మణులప్రశంస కలదు. విషాద సారంగధరములో 'సారంగావనుఁ'డను సమాసములో సారంగధరుని నామము సూచింపఁబడుచున్నది. చిత్రనళీయములో ననుసరింపఁబడినపద్ధతియే వేఱు.

మొత్తముమీద నాచార్యులుగారు నాందీప్రస్తావనలతో నారంభించిన నాటకములకంటె వానిని బరిహరించి కేవలకథతో నారంభించిన నాటకముల సంఖ్యయే హెచ్చు. అవి వ్రాయఁబడిన యొకటి రెండు నాటకములలో సైతము సంస్కృతలాక్షణికులు నిర్దేశించిన క్రమము సమగ్రముగఁ గానరాదు. పైఁగా దానిని మనః పూర్వకముగా నుల్లంఘించి స్వతంత్రించిన చోట్లు గూడఁ బెక్కు గలవు. నాందీపద్యములలోను బ్రస్తావనలోను నాటకవస్తుసూచనాదులు లేకపోవుట యటుండ సంస్కృతలాక్షణికు లుండవలె నని చెప్పిన ఋతువర్ణనమును గూడ వీరు విడిచిపైచిరి. ఒక్క సావిత్రీచిత్రాశ్వములో ఋతువర్ణనము కలదు. కాని రసానుగుణముగా శరద్వసంతములలో నొకదాని వర్ణనయుండవలె నని లాక్షణికులు చెప్ప నిందు హేమంతఋతువు వర్ణింపఁబడినది. విషాద సారంగధరములో నటి పూర్వపరిచయమును బరిత్యజింపలేక "ఏ ఋతువును గూర్చి గానము చేయుదు" నని సూత్రధారు నడుగ నాతఁడు "ఏ ఋతువును గూర్చియు వలదు. మన కిప్పుడు ప్రస్తుతమై యున్న రాజనరేంద్రునిసభ నువర్ణింపు" మని చెప్పెను. ఇందు నాటకపాత్రప్రవేశసూచన మించుక యున్నను ఋతువర్ణనాదికమైన ప్రాచీనాచారోల్లంఘనము గూడ స్పష్టముగా గోచరించుచున్నది. కవిప్రశంసయుఁ
శంసయుఁ గొలఁదిగనో గొప్పగనో
లైన నీరి నాటకములం దన్నిటను

నయుఁ, బాత్రప్రవేశ సూచనయుఁ గావింపవలయు నని సంస్కృతనాటకలక్షణము చెప్పుచున్నది. ఆచార్యులుగారు తమ ప్రథమ నాటకమైన చిత్రనళీయములోఁ బ్రస్తావనను రచించినను లక్షణానుసారముగా సూత్రధారునిఁ గాని నటీవిదూషకాదులను గాని ప్రవేశపెట్టక జయవిజయు లనుపౌరుల సంభాషణతో దానిని గొనసాగించిరి. ఈ పౌరులసంభాషణమున నాంధ్రము గూడ నాటకరచనానుకూలమైన భాషయే యనియు, పూర్వాంధ్రకవులు దృశ్యకావ్యరచనకు గడంగక పోవుటకు భాషానర్హతయే కారణము గాదనియు, వేడుకకొఱకును నీతిబోధనముకొఱకును నాటకఖేలన మొనరించువారు సంఘబాహ్యులు కారనియు, ప్రజాభిరుచి ననుసరించి నాటకములలో వృత్తవాక్యములతోపాటు గీతములు గూడ వ్రాయవలసివచ్చె ననియు సూచించి తమ యాంధ్రనాటకరచనానటనోద్యమమునకు బలవంతమైనపునాది యేర్పరుచుకొనిరి. ఇందుఁ గవిప్రశంసయు ఘంటానినాదముతో నాటకారంభమును సూచింపఁబడినది. ఈ సంభాషణ సంస్కృతలక్షణమును ధిక్కరించి యేగినక్రొత్త పోకడయే యైనను సర్వథా నటీసూత్రధారుల సంభాషణమువలెనే యున్నది. ఇంక ఋతువర్ణనాకుల యభావము ఆచార్యులవారి నాటకములం దన్నిటను సమానమే.

సావిత్రీచిత్రాశ్వ మాచార్యులవారి నాటకములలో రెండవది. ఇందుమాత్రము నాందీప్రస్తావనలు కొలదిపాటి మార్పుతో సంస్కృతలక్షణము ననుసరించుచున్నవి. నమస్క్రియాపూర్వకములైనట్టి రెండు పద్యముల తరువాత నటీసూత్రధారులు ప్రవేశించి ప్రస్తావన నారంభింతురు. ఇందుఁ గవిప్రశంసయు నున్ముఖీకరణ మని చెప్పఁదగినరసాదిచర్చయుఁ గలదు. ఋతువర్ణనము కలదుగాని హేమంతము వర్ణింపఁబడినది. "ఇచ్చెహీ మునఁజేసె విదూషకుండనన్" అను ఋతువర్ణనాంతరమునందలి వాక్యముచే నాటకమున విదూషకుఁడైనసుమాలి ప్రవేశము సూచింపఁబడినది. ఆచార్యులు గారు తమ తొలు

నేమో యని యెంచి వానిని రచియించియుం దమ నాటకములు .సుప్రసిద్ధములైన తరువాత వానిని నిర్భయముగాఁ బరిహరించిరని చెప్ప వచ్చును. అదిగాక ప్రదర్శనాపేక్షయే ప్రధానో ద్దేశముగా గలనాటకములలో నీ నాందీ ప్రస్తా వనల యుపయోగము కూడ నంత లేదు. ఏలయన, తఱుచు నాటకప్రదర్శనసమయమునఁ గవి యెంత దీర్ఘమైన ప్రస్తావనను వ్రాసినను దానిని విడుచుటయే నటకుల యలవాటు.

ఆచార్యులుగారు తమ నాటకములు రెంటిలో పూర్వరంగ మను నొక ప్రక్రియను వాడిరి. కాని యీ పూర్వరంగమునకును సంస్కృత నాటక లక్షణమునందలి పూర్వరంగమునకును విశేష తారతమ్యము కలదు. అసలీ రెంటికిని నామైక్యము వినా యెట్టి సంబంధమును లేదు. సంస్కృతలక్షణమునందలి పూర్వరంగము నే పథ్యమున నిర్విఘ్నముగా నాట్యప్రదర్శనము జరుగుటకై రూపకాదియందు చేయఁదగిన కృత్యవిశేషము. దీనికి ప్రత్యాహారాదికములైన యంగములు పెక్కు గలవు. వీనిలోని తరముల మాట యెట్లున్నను నాంది యను నంగము విఘ్నోపశాంతికొఱకై యవశ్యకముగాఁ జేయఁ దగినది. [1]భరతుఁడు నాట్యశాస్త్రములో నీ పూర్వరంగమునుగూర్చి మిక్కిలి విస్తరించి వ్రాసెను. కాని తరువాత ధనంజయుఁడు గాని విశ్వనాథుఁడు గాని దీని వివరములు చెప్పుటకై ప్రయత్నించి యుండలేదు. పైగా విశ్వనాథుఁడు తన నాటికీ పూర్వరంగమును బ్రదర్శించు నాచారము లేదని స్పష్టముగాఁ జెప్పివైచెను. లభ్యములైన సంస్కృతనాటకములు పెక్కింటిలో నీ పూర్వరంగమునకు ముఖ్యాంగమైన నాంది తప్ప తదితరాంగము లేవియుఁ గానరావు. ఆశీరాది పూర్వకమైన యారంభశ్లోకము పూర్వరంగము లోనిదా లేక ప్రస్తావనలోనిదా యను విషయమున నభిప్రాయభేదములు కలవు. భాసుని నాటకములలో "నాద్యంతే సూత్రధారః ప్రవిశ్య" అను సూచన నాటకారంభమునందే యుండుటయు, దాని తరువాత నే యా మంగళ శ్లోకము వ్రాయఁబడి యుండుటయు నీ భేదాభి ప్రాయమునకు హేతువులు. కాని పెక్కు నాటకములలో నీ మంగళశ్లోకము తరువాత నే సూత్రధారుఁడు ప్రవేశించి ప్రస్తావనను సాగించుటచేతను, దశరూపకము, సాహిత్యదర్పణము మొదలగువానిలో నాంది పూర్వరంగాంగమే యని స్పష్టముగాఁ జెప్పఁబడి యుండుటచేతను నీ భేదమును మన మంతగా పాటింప నవసరము లేదు. ఎట్లైనను సంస్కృతలాక్షణికులు సూచించిన యీ పూర్వరంగము సూత్రధార కుశీలవ బృందము చేయు రంగ విఘ్నోపశాంతికై యొనర్పఁబడు నొక క్రియావిశేషము. అంతే కాని దీనికిని నాటకవృత్తమునకును నెట్టి సంబంధమును లేదు. కాఁగా నాచార్యులుగారు సారంగధర పాదుకాపట్టాభిషేక నాటకములలో వాడియున్న పూర్వరంగములకును దీనికిని నెట్టిపోలికయు లేదని చెప్పవచ్చును.

విషాదసారంగధర నాటకములోని పూర్వరంగ మొకటే ప్రకరణముగను, పాదుకాపట్టాభిషేకములోని పూర్వరంగము మూఁడు ప్రకరణములుగను విభజింపఁబడి సంవాదరూపమున నున్నవి. మొదటి నాటకములోని పూర్వరంగము ప్రస్తావనకు పూర్వమే వ్రాయఁబడి యున్నది. రెండవదానిలో నది ప్రస్తావనకుఁ దరువాత నున్నది. ఈ రెండు పూర్వరంగము లందలి కథయు నాయా నాటకములలోని ప్రధానస్త్రీపాత్రల శీలములలోఁ గవి గావించినమార్పుతో సంబంధించి యున్నవి. సారంగధరలో హిరణ్యవిభావసు లను నా యిరువురు బ్రాహ్మణులు దేశదేశములఁ ద్రిమ్మరి యొకఁడు చిత్రాంగిపటమును, రెండవయతఁడు చంద్రకలాదేవి పటమును దెచ్చిరి. అంతదనుక నున్న భార్యలతో నే తృప్తుఁడైనరాజరాజు చిత్రాంగి యపూర్వసౌందర్యము నీక్షించి యామెను దాను వివాహ మాడునట్లును, చంద్రకళను సారంగధరుఁడు వివాహ మాడునట్లును నిశ్చయించుకొని రమ్మని హిరణ్యునిఁ బంపెను. చిత్రాంగి సారంగధరుని సౌందర్యమును గూర్చియు, సుగుణములను గూర్చియు [illegible] విని యుండుటచే నాతని [illegible]

తన యూరు వచ్చినప్పుడు తనకు సారంగధరునిపైఁ గల ప్రేమోత్కర్ష నాతనికిఁ దెలిపి తన్ను వివాహ మాడునట్లుగాఁ జేయుమని ప్రార్థించియుండెను. విశ్వాసఘాతుకుఁడైన యా బ్రాహ్మణుఁ డట్లు చేయక పోవుటయే కాక రాజరాజు నాసతి ప్రకార మామె నతఁడే వివాహ మాడునట్లు నిశ్చయము చేయుటకై యరిగెను. చిత్రాంగి తండ్రి రాజరాజున కొంత రితుఁడును సామంతుఁడును నగుటచే నాతని యాజ్ఞ నుల్లంఘింపలేక యాతఁడు వృద్ధుఁడైనను తన కుమార్తె నాతని కిచ్చి వివాహము చేయుట కంగీకరించెను. తండ్రిమాట కెదురాడఁజాలని చిత్రాంగి నిజముగాఁ దన వలపంతయు సారంగధరునిపైనే యున్నను ముదుసలి యగు రాజరాజును పెండ్లి యాడవలసి వచ్చెను. ఆమె శరీరము మాత్రము బలవంతముగా రాజరాజు నధీన మయ్యెను గాని హృదయము సారంగధరునందే యనురక్తి గల్గియుండెను. ఇట్టి పరిస్థితులలో నామె సారంగధరునికి వరుసకుఁ దల్లియే యయ్యెను నాతఁడు తన యింటి కరుదెంచిన సమయమున నంగజకేళికై బలాత్కరించుటలో నామె దోష మేమియు లేదని చూపుటకై యాచార్యులుగారు ప్రయత్నించిరి. హిందూ ధర్మము ప్రకారము తల్లి యెట్టి పరిస్థితులలో నైనను కుమారుని వలచుట నీచాతినీచ మేయైనను తా వలచిన సారంగధరునిచేఁ గాక ముదుసలియైన రాజరాజుచే బలవంతముగాఁ జెట్టపట్టఁబడిన యువతి చిత్రాంగి సారంగధరునిపై మరులుకొనుట కీ పూర్వరంగము కొంచెము తా వోసంగుచున్నది. ఈ పూర్వరంగమే లేనిచోఁ జిత్రాంగిచర్యను సమర్థించుట దుస్సాధ్యము.

ఇట్లే పాదుకాపట్టాభిషేకములోని పూర్వరంగము కైకేయిని సమర్థించుచున్నది. రామాయణమున నామె రాముని నరణ్యమునకుఁ బంపుటకు రాజ్యలోభము తప్ప మతేకారణమును లేదు. మంథరవాక్యములు విని, యందామె పట్టు ద [illegible] గిర [illegible] క్రూర కార్య [illegible] మంథర

పొమ్ము. నేనుభరతునికి మాత్రముపట్టముగట్టుట కంగీకరించను'' అని చెప్పఁగానే యామెకు మంథర చెప్పినవాక్యములలోని సత్యము సర్వతోముఖమై గోచరించెను. అప్పుడు పూర్వము దశరథుఁడు తనకు వాగ్దానము చేసినవరముల రెంటి నడిగి యిమ్మని నిర్బంధించెను. తరువాత దశరథుఁడు పరితపించుచున్నప్పుడును, సవతులు విచారించుచున్నప్పుడును ఆమె మనస్సు ద్రవీభవించెను. కాని మంథర యామె వెనుక వెనుకనే యుండి యామె చిత్తమున కాఠిన్యము నూరిపోయుచుండెను. ఈవిధముగ నాటకమున కైకేయి యపరాధమున కొక హేతువు నిరూపింపఁబడినది.

కైకేయి సహజముగఁ గడు మృదుల హృదయ. అనుల్లంఘ్యమైన దైవప్రేరణమును, మంథరాదుర్బోధయును, అమాయికురాలైన యామె సాధనముగా నీపై చర్యయంతయును నడపఁగల్గినది. పూర్వరంగమున దశరథుఁ డన పత్యుఁడై యున్నతఱి వేఁట కరుగుటయు, వనగజ బృంహిత మనుభ్రాంతిచే ఋషికుమారు నేయుటయు, పుత్రవియోగాతురులైన యా ఋషిదంపతు లాతనికిఁ బుత్రశోకములోడి మరణము కలుగు నని శపించుటయు వర్ణింపఁబడి యున్నవి ఋషిదత్తమైన యా శాపమును దశరథుఁ డనుభవించి తీరవలెను. ఆ శాపమే మంథరాకృతినిఁ దాల్చి ముగ్ధయైన కైకచే నీ దుష్కృత్యము చేయించెను. భరతుఁడు కైకేయిని దూషించు సమయమున ''అయ్యో! ఆ కైక నేల యిట్లాడెదవు! చిన్ననాఁటినుండియు దాని నెఱుఁగనా? దశరథుని పాపము ఫలింపదానికి నేఁ డిట్టి బుద్ధి పుట్టెగాక. అదియును స్వబుద్ధి కాదు. మంథర బోధనమే యని తెలియదా'' అని కౌసల్య భరతుని వారించుట యిందుకుఁ బ్రబలనిదర్శనముగా నున్నది. శాపప్రభావముచే మంథర కైకను విధివోలెఁ బీడించెను. ఎంత బుద్ధి తిరిగినను మానక యుపదేశించెను. అప్పటి కదియే ప్రియమై, శివమెత్తిన చందమునఁ దానే మొనర్చుచుండెనో తెలియక నే కైక యా వరముల నడిగెను.

కావించినపాపము పశ్చాత్తాపపావకునియందు దగ్ధము కాఁగా నామె యగ్నిచే వినాకృత శ్యామిక మైన హేమమువలె బయటఁ బడెను.

ఒక్కొక్కప్పుడు విష్కంభప్రవేశకాదులలోని వృత్తముకూడ నిట్లే నాటకస్థములైన కొన్ని పాత్రల శీలములను సమర్థించుట కుపయుక్త మగుచుండును. శాకుంతలములో నాలుగవ యంకమునకు మొట్టమొదట నున్నవిష్కంభములో సూచిత మైనదుర్వాసశ్శాపము భారతములో నవద్యముగా నున్న దుష్యంతుని శీలమును నిరవద్యముగా నొనర్చుచున్నది. అట్లే యీ పూర్వరంగములలోని వృత్తమును గూడ నాటకము మొదటనే విష్కంభములద్వారా నేల తెలియఁజేయరాదు? దీనికి ముఖ్య మైన కారణ మొండు గలదు. విష్కంభాదులలోని వృత్తము సాధారణముగా నాటకకథ యావరించిన కాలమునందో లేక దానికి నవ్యవహితపూర్వ మైనకాలమందో జరిగియుండును. అట్లు కాక యది నాటకకాలమునకుఁ బూర్వము దవీయవముగానుండుచో నీ విష్కంభమునకును నాటకముయొక్క యంకమునకును నడుమ వ్యవధాన మేర్పడుటచే నాటకమునందలి సంవిధానములు విచ్ఛిన్నములై యతుకనియట్లు కానిపించును. విష్కంభములో చెప్పఁబడు కథ కాలమొకవేళ అంకారంభకాలమునకుఁ బూర్వమై యుండుట కవకాశ మున్నను అందలి పాత్రలా కాలమునకే చెందినవారుగా నుండవలెను. సంస్కృతనాటకములలోని విష్కంభాదులన్నియు నీ విషయమునకు దృష్టాంతములుగా నేయుండును. పాదుకాపట్టాభిషేకములోని పూర్వరంగములోని కాలము దశరథుఁ డనపత్యుఁడై యున్ననాఁటిది. అందలి కథకును నాటకస్థయైన కైకేయి శీలమునకును కొంత సంబంధ మున్నను అప్పటి కాలమునకును నాటకారంభకాలమునకును గొన్ని యేండ్ల వ్యవధానము గలదు. అట్లే సారంగధరనాటకములోని పూర్వరంగములోని యితివృత్తము చిత్రాంగివివాహమునకుఁ బూర్వము జరిగినది. —ఁటికిని, నాటకారంభమున రాజు వేఁటకుఁ

ఆంగ్లమున షేక్స్పియరు తన నాటకములు కొన్నింటిలో నంకారంభములందు ప్రొలోగ్ అను నొక చిన్నరంగమును కల్పించుచుండును. అట్లే యతఁడు నాటకాంతములఁ గొన్నియెడల ఎపిలోగ్ అను ప్రక్రియను వాడుచుండును. ఆచార్యులుగారు కూడఁ దమ నాటకములచివర ఎపిలోగ్‌నకు సరియైన ఉత్తరరంగమును వ్రాయుచుందురు. అందుచే వారి పూర్వోత్తరరంగములకును ఆంగ్లమునందలి ప్రొలోగ్, ఎపిలోగ్‌లకును ఏదైన సంబంధ మున్న దేమో పరిశీలింపవలెను. ప్రొలోగ్‌నకే కోరస్ అని కూడ మాఱుపేరు. దీనిని ప్రొలోగ్ అను నొక నటుఁడు ప్రయోగించును. ఆంగ్లమున నీ చిన్నరంగము మూఁడు ముఖ్యములైన ప్రయోజనములను సాధించును. ఇది యొక్కొక్కప్పుడు నాటకమునకు మొదట మాత్రమే యున్నను కొన్నిచోట్ల నవసరమును బట్టి అంకము లన్నిటి యారంభములందును నుండును. ఇది యంకమునకును నంకమునకును మధ్య జరిగిన కాలమును నందలి వృత్తమును గథనపూర్వకముగాఁ దెల్పును. కవి దీనిద్వారా సామాజికులకుఁ దన యసమర్థతను దెలిపి తమ బుద్ధిబలముచే నా లోపమును బూరించుకొనవలె నని ప్రార్థించును. నాటకము మొదట నున్న ప్రొలోగ్‌లో నందలి వస్తువుయొక్క సంక్షేపసూచనము గూడ నుండును. హెన్రీఫిఫ్త్ నాటకములోవలె నీ రంగము లొక్కొక్కతఱి నాటకము యొక్క యుదాత్తతను పెంపుచేయుటకై తోడ్పడును. ఈ లక్షణమును బట్టి చూడ నాంగ్లమునందలి యీ ప్రొలోగ్ సంస్కృతలక్షణములఁ జెప్పఁబడిన ప్రస్తావనా విష్కంభ ప్రవేశకాదులను బోలియున్నదని చెప్పవచ్చును. సంస్కృతమునందలి ప్రస్తావనలో వస్తుసూచనయు, సామాజికుల యున్ముఖీకరణమున కుపయోగించు ప్రరోచనయు నుండును. ఈ రెండు గుణములును ఆంగ్లమునందలి ప్రొలోగ్‌నందు సైతము కాననగును. సంస్కృత[illegible]కములలోఁ బ్రవే[illegible]ంభకాదులు

కాఁగా సంస్కృతలాక్షణికులు నిర్దేశించిన ప్రస్తావనా విష్కంభములు రెండును గూడి కావించుపని యాంగ్లమునందలి యీ ప్రొలోగ్ చే చేయఁబడుచున్న దని చెప్పవచ్చును. అందుచే దీనికిని ఆచార్యులుగా రుపయోగించిన పూర్వరంగములకును నెట్టి సంబంధము లేదని నిశ్చయింపనగును. ఆచార్యులుగారు నాటకారంభమునకుఁ బూర్వము జరిగిన కథ కొంత సామాజికులకుఁ దెలియుటకును, నాటక పాత్రల శీలమును గొంతవఱకు సమర్థించుట కును నీప్రక్రియను నూతనముగా సృష్టించిరి. ఇది కథనపూర్వకముగా నుండక సంవాదపూర్వకముగా నుండుట యింకొక విశేషము. ఇట్టి పూర్వరంగము లాంధ్రనాటకప్రపంచమున కపూర్వ మైనవి.

సంస్కృతనాటకములలో నంతమున భరత వాక్య మను సర్వలోకమంగళాశంసి యగు నొక శ్లోక ముండును. కావ్యములు మంగళాదులు గను మంగళాంతములుగను నుండవలె నను సూత్రము ననుసరించి సంస్కృతమువారీ పద్ధతి నవలంబించి యుందురు. ఇది సాధారణముగా నాటకమునందలి ప్రధానపాత్రచేఁ గాని, విద్య చేతనో, యధికారముచేతనో యధికమైన మఱి యే యితరపాత్రచేఁ గాని ప్రవర్తింపఁజేయఁ బడును. ప్రాచ్యలక్షణము ననుసరించి నాటకములు వ్రాసినయాంధ్రపండితులు సంస్కృత నాటకములలో నున్నట్లే దీనిని బాటించిరి. కాని తరువాతఁ గ్రమక్రమముగా నాంగ్లేయ భాషాసంపర్కము గలయాధునికులు వ్రాయు నాటకములలో నాంది ప్రస్తావనాదులవలె నీ భరతవాక్యముసైతము విసర్జింపఁబడినది.

షేక్స్పియరు తన నాటకములు గొన్నింటిలో నంతమున ఎపిలోగ్ అను ప్రక్రియను ప్రయోగించుట గలదు. దీనిని 'ప్రొలోగ్' లను ప్రయోగించునటుఁడే నాటకాంతమునఁ బ్రవేశించి పఠించుచుండును. దీనియందు నాటకమునఁ గవి బోధింప నెంచిననీతి సంక్షేపరూపమునఁ జెప్పఁబడుచుండును. ఒక్కొక్కప్పుడు వృత్తము

యరు కొన్ని సమయములందు నాటకములో తాఁ జెప్ప నుద్దేశించిన నీతిని ఎపిలోగ్ లేక పోయినను నాటకాంతమున నొక ప్రధాన పాత్రచే ననిపించుటయుఁ గలదు. రోమియో అండ్ జూలియట్ లోఁ జివర రాజు పల్కిన పల్కులు దీనికిఁ దార్కాణము.

ఆచార్యులు గారు తమ నాటకములు పెక్కింటిలో నీ యుత్తరరంగమును వాడియున్నారు. ఇది రూపమునందును ప్రయోజనమునందును మిక్కిలి వైవిధ్యమును దాల్చియున్నది. ప్రహ్లాద, ముక్తావళి, పాదుకాపట్టాభిషేకము, రోషనార యను నీ నాలుగు నాటకములందును వారీ యుత్తర రంగములను రచించియే యుండలేదు. ఉన్న యితర నాటకములలో నది నాలుగు విధములుగా నున్నది. చిత్రనళీయాది నాటకములలో నొక నటుఁడు ప్రవేశించి దీనిని బఠించును. ఇతఁడు షేక్స్పియరు నాటకములలోని కోరస్ ను బోలినవాఁడు. ప్రధానము లైనవిషాదాంత నాటకములు రెంటిలో నది నాయకులు కాక పోయినను వారియంత ప్రాధాన్యము గల యితర పాత్రలచేఁ గథాసందర్భము ననుసరించి పశ్చాత్తాప పూర్వకముగాఁ బఠింపఁబడినది. సావిత్రీ చిత్రాశ్వములో నొక 'నటుఁడు ప్రవేశించి' యనుసూచన లేకపోవుటచే నది కవిచేతనే చెప్పఁబడిన దని యనుకొనవలెను. వరూధిని నాటకములో దానిని నాటకస్థ పాత్రలలో నొకఁడగు సిద్ధుఁడు పఠించిన ట్లున్నది. ఇట్టి యుత్తరరంగ ప్రవర్తకులు పలు తెఱఁగులుగాఁ గానవచ్చుచున్నారు. ఇవి యెవరిచేఁ బఠింపఁ బడినను సాధారణముగా నాటక మంతయు ముగిసిన తరువాత నీతిప్రతిపాదనమున నుపయోగించునట్టియు, నాటకకథలో నంత సన్నిహిత సంబంధము లేనట్టియుఁ బ్రత్యేకరంగములుగాఁ గానవచ్చుచున్నవి. నాటకకార్య మంతయు వీనికిఁ బూర్వమే ముగియును. కాని చంద్రహాస నాటకమున మాత్ర మీ యుత్తర రంగమును బఠించిన పిమ్మటనే దుష్టబుద్ధి పాడుచుకొని మరణించె నని చెప్పఁబడినది.

పెక్కునాటకములలో నీ యుత్తరరంగము

నాటకములలో నివి తత్త్వములమున నచ్చట మూఁగియున్న జనసముదాయమున కుద్బోధింపఁబడియున్నవి. వరూధిని నాటకములో సిద్ధుఁడుత్తరరంగమునఁ దన్నాటకస్థము లైనవరూధిన్యాది పాత్రల నుద్దేశించి నీతి నుపదేశించిన ట్లున్నది. ఇట్లే యాకారవిషయమునఁ గూడ నీ యుత్తరరంగముల ద్వైవిధ్యము కానవచ్చుచున్నది. వరూధినీ ప్రమీలార్జునీయములలోఁ దప్ప నితర నాటకములలో నివి ద్విపదరూపమున నున్నవి. ఆ రెండింటిలో సీస చంపకమాలాది వృత్తముల రూపమున రచింపఁబడియున్నవి. రూపసంబంధి యైన యీ ద్వైవిధ్యములో నంత యెన్నఁదగిన విశేష మేదియుఁ గానవచ్చుట లేదు.

ఆచార్యులుగా రీయుత్తరరంగములను ప్రధానముగా నీతిబోధనమునకై యుపయోగించుచుందురు. నాటకశరీరమున నైతే మవకాశము గలచోట్ల నెల్లఁ గథాసందర్భమును బట్టి సాంఘిక రాజకీయాది తత్త్వముల దురాచారములను ఖండించుట యాచార్యులవారి యలవాటు. పైఁగా వీరు నాటకములద్వారా ప్రజాసామాన్యమునకు నీతిని బోధింపవలయునను నాశయము గలవారగుటచే సాధారణముగాఁ బాతివ్రత్యము, దైవభక్తి మున్నగు సద్గుణముల విస్తరించి వర్ణించుట కనువగు వస్తువులనే యెన్నుకొనుచుందురు. వీరు నాటకముల నచ్చటచ్చట వచ్చిన నీతులను, నాటక పాత్రల సత్ప్రవర్తనాదులను, దత్ఫలితములను నీయుత్తరరంగములలో నుద్ఘాటించుచు నా గుణముల ననుకరించుటచే నైహికాముష్మిక సౌఖ్యముల నందవచ్చు నని యుపదేశించుచుందురు. ఈ పద్ధతి వారు వ్రాసినయుత్తరరంగము లన్నిటి యందును స్పష్టముగా గోచరించుచు నే యుండును. కొన్నిచోట్ల నాటకములలోని దుష్టపాత్రలు తమ యపరాధముల నెఱింగి, వానిని క్రమముగా వివరించి చెప్పి, పశ్చాత్తాప పడి యట్టి యపరాధములనుండి తొలఁగ యత్నింపుఁడని ప్రజల కుపదేశపూర్వకముగా నుపన్యసింతురు. ఈ పద్ధతి నాటకములో ని యుత్తరరంగము లిట్టివే. ఒక్కొక్కయెడ నాటకపాత్ర లొనరించిన మంచిచెడ్డలకుఁ దగినట్లుగా వారికి సంభవించిన సుఖదుఃఖముల విస్పష్టము గావించి తద్ద్వారా నీతిని బోధించు క్రమము కూడ నీ యుత్తరరంగములలోఁ గాననగును. వరూధిని నాటకములో సిద్ధుడు వరూథినీ వీరసేనాదుల యాచరణములపై వ్యాఖ్యానము గావించి వారిని ప్రాయశ్చిత్తపూతులఁగా నొనరించుట యీ పద్ధతికిఁ జెందినదే. ఈ విధముగా నీ యుత్తరరంగములు రూపమునను ప్రయోజనమునను సూక్ష్మము లైనభేదములను ప్రదర్శించుచున్నవి. ప్రాచ్య నాటక వాఙ్మయమున నిట్టివికాని వీనిని బోలినవికాని యెచ్చటను గానరాకుండుటచే నాచార్యులుగారు వాని నాంగ్లమునుండియే యనుకరించి రని చెప్పవలయును. సంస్కృతనాటకకర్తలు నాటకముల నంకములుగా విభజించుటయే కాని యంకముల రంగములుగా విభజించుట యెచ్చటను గానరాదు. నాగానందముయొక్క యొక ముద్రణములో మాత్రము కొన్ని యంకములు ప్రఘట్టకములుగా విభజింపఁబడినవి. సాధారణముగా సంస్కృత నాటకకర్తలమతమున నంకమంతయు నొకటే రంగము. విష్కంభాదులు రంగము లని యిప్పటి పరిభాషనుబట్టి కొంద అనుచున్నారు. కాని యది సరి కాదు. ఆంగ్ల నాటకకర్తలట్లు కాక యంకములను పెక్కు రంగములుగా విభజింతురు. ఈ రంగముల చివర నందలిపాత్రలన్నియు నిష్క్రమించుటయుఁ, గ్రొత్తరంగము లారంభింపఁబడునప్పుడు తెలుచు స్థలము కూడ మాఱుచుండుటయు, రంగమునకు రంగమునకు నడుమఁ గొంత కాలవ్యవధానముండుటయు వారి నాటకములలో గానవచ్చుచున్నది. పూర్వరంగాంతమున నిష్క్రమించిన పాత్రలే క్రొత్తరంగమునఁ బ్రవేశింపవలె నను నియమము వారిలో లేదు. పరిశీలించి చూడ వారి రంగములు రూపమునఁ గొంచెము చిన్నవే యయ్యుఁ జాల విషయములలో సంస్కృత నాటకములలోని యంకములనే పోలియున్న వని చెప్పవలయు.

ప్పుడే కాని దానికిఁ బ్రత్యేకముగ నెట్టి స్థానము లేదు. అంకములను రంగములుగా విభజించుటలోఁ గొంత మేలు కూడ లేకపోలేదు. అంక మంతయు నొకేరంగముగా నున్నప్పు డేకదేశముగాఁ బ్రదర్శింపఁబడు కథయొక్క భిన్న భిన్నముఖములను రంగములద్వారా ప్రదర్శింపవచ్చును. అప్పుడు నాటకస్థపాత్రలకును గథకును గూడ నెక్కువ వికాసము చేకూరును.

సంస్కృతనాటకకర్తలు తమ నాటకములలో విష్కంభ ప్రవేశక చూళికాదు లగు సూచ్యవస్తు సూచకము లైన యర్థోపక్షేపకములఁ గొన్నింటి నుపయోగింతురు. వీనిలో నీచ మధ్యమ పాత్రలకు మాత్రమే ప్రవేశము కలదు. వీరు తమ సంభాషణ మైనంతనే నిష్క్రమించుటయుఁ దరువాత నాటకమునకు సంబంధించిన నాయకాదిపాత్రలు ప్రవేశించుటయుఁ జూడ నివి యాంగ్లమునందలి రంగముల వంటివే యని తలంచుట కవకాశ మున్నది. కాని వానికిని వీనికిని విశేషతారతమ్య మున్నది. విష్కంభాదులు సూచ్యవస్తు సూచనకును, కాలవ్యవధానగోపనమునకును నంకముల మొదటఁ జేర్పఁబడు సంధిసూత్రములవంటి చిన్న రంగములు. ఇవి తఱచు నాటకముయొక్క సారస్వతప్రయోజనసిద్ధికే తోడ్పడును గాని రంగప్రయోజనసిద్ధి కంతగాఁ దోడ్పడఁజాలవు. ప్రయోగసమయమున నివి పరిహృతము లగుటయే యిందుకుఁ గారణము. రంగము లిట్లు కాక నాటకవస్తు విస్తరణమునఁ బ్రధానస్థాన మాక్రమించి యుండును. విష్కంభాదు లొనర్చు సూచ్యవస్తుకథనాదులు సైతము కానవచ్చుచున్నను వానికంటె వీనికి నాటకమునఁ బ్రాధాన్యము హెచ్చు.

ఆచార్యులుగా రాంగ్లనాటకఫక్కి ననుసరించి తమ నాటకములలో నంకములను రంగములుగా విభజించిరి. తెలుఁగున స్వతంత్ర నాటకములు వ్రాయుటకుఁ గాని వానియం దిట్టి యాంగ్లేయపద్ధతులు ప్రవేశపెట్టుటకుఁ గాని యా[illegible] ప్రథమ[illegible] వారు నాటక

గంగమును

యొక్కటైనను గ్రొత్త రంగములో నుండితీరును. ఆచార్యులు గారు సూచ్యవస్తుసూచనమునకును గాలవ్యవధాన సూచనమునకును సంస్కృత లాక్షణికుల విష్కంభాదుల నుపయోగించుకొనకపోవుటచే నచ్చటచ్చట నంకాంతరంగముల నీ ప్రయోజనమునకై వినియోగించుచుందురు. చంద్రహాసలో నొకటి రెండంకముల నడుమఁ గలవ్యవధానమును రెండవ యంకమునందలి సదాచార నాగరకుల సంభాషణము చక్కఁగాఁ బూరించుచున్నది. ఈ రంగమున సంస్కృతలక్షణమునందలి విష్కంభము యొక్క పోలిక లెన్నో కలవు. ఆచార్యులు గారు మరణాద్యుద్వేగకారి సూచ్యవస్తువులను సైతము రంగములందే ప్రదర్శింతురు. అట్టి రంగములు వారి నాటకములలో నెన్నియో యున్నవి. (ముక్తావళి 2,2) వారు కొన్ని యట్టి రంగములను దొలుత విష్కంభపద్ధతి నారంభించి వానికి వెంటనే నాటకరంగ రూపము నొసంగినైతురు. అప్పు డా రంగారంభమునందలి క్రొత్త పాత్రల చిన్న సంభాషణ మా జరుగఁబోవుకథ కుపోద్ఘాతమువలె నుండును. బృహన్నలలోని యూర్వశీ విద్యాధరుల సంభాషణ మిట్టిది. ఒకొక్కప్పు డీయన యంకములను బహురంగములుగా విభజించుచుందురు. ఈ రంగముల సంఖ్య నాటకకథాక్లిష్టత ననుసరించియుండును. ముక్తావళిలోని బహురంగముల ప్రయోగము నాటకానురక్తి కించుక లాఘవము కలిగించుచున్నది.

ఆంగ్లేయులు తమ నాటకములలోఁ దఱుచ యిదంకములు వ్రాయుచుందురు. అసలు గ్రీకు నాటకములలోఁ గథలోని పంచకార్యావస్థలను బట్టి యీ పంచాంకనిర్ణయ మేర్పడినది. షేక్స్పియరు తన నాటకము లన్నింటియందు నైదంకములనే రచించెను. కాని యా యంకములం దొక్కొక్కటి కార్యావస్థలలో నొక్కొక్కదాని పరిణామమును దప్పక చూపునని యనుకొనరాదు. ముఖప్రతిముఖారంభ ప్రయత్నములు నాలుగవ యంకము దాఁకఁ బ్రాఁకుటయు గర్భసంధి మొదటి యంకములోనే

కాని అర్థప్రకృతులయొక్క కాని సంధులయొక్క కాని క్రమము ననుసరించి మాత్రము కాదు. ఒకవేళ అట్టి సంయోగ మెచ్చటనైన నున్నచో నది యాదృచ్ఛికమే.

పాశ్చాత్యులు తమ నాటకములలో వస్తుసంవిధానమున సమానాంతరము లైనసన్నివేశములనుగాని రంగములను గాని (Parallelisms) కొన్నిటిని గూర్చుచుందురు. ఇవి తఱుచు కథయందలి ప్రధానాంశముల యామ్రేడిత రూపములవలెఁ గానవచ్చును. షేక్స్పియ రిట్టి సమానాంతర సన్నివేశము లెన్నో రచించెను. 'కింగ్ లియర్' లోని గ్లష్టరు చరిత్రలో నిది మిక్కిలి స్పష్టముగా గోచరించుచున్నది. అతఁ డొక్కొక్కప్పుడు కథను విపులమును, క్లిష్టమును నొనరించు నుద్దేశముతోఁ గూడ నిట్టి సన్నివేశములను గూర్చుచుండును. 'కామెడీ ఆఫ్ ఎరర్స్' లో నతఁ డిట్టిరంగములను సృష్టించి మూలమున లేని క్లిష్టత చేకూర్చెను. 'మచ్ ఆల్ సో ఎబౌట్ నథింగ్' అను నాటకమునందువలె నాతఁడు సంకీర్ణము లైన వివిధసన్నివేశములకుఁ బరస్పర సంబంధము చేకూర్చి దాని సమష్టి సౌందర్యమును బెంపొందింపఁ జేయుటకుఁ గూడ నీ ప్రక్రియ నుపయోగించుచుండును. అతఁడీ సమానాంతరత్వమునువలెఁ బ్రతియోగమును (Contrast) గూడ నాటకములం దుపయోగించి యందలి వస్తువులకుఁ బుష్టి చేకూర్చుచుండును. ఇది తఱుచు కథాసన్నివేశములందును నాటకస్థపాత్రల శీలస్వభావములందును గోచరించుచుండును. ఆచార్యులుగారు తమ నాటకములలో నట్టి సమానాంతర ప్రతియోగ సన్నివేశములను బెక్కుచోట్లఁ గల్పించి నాటక కథారామణీయమునకు వన్నె దిద్దియుండిరి. ఇట్లే వారు తమ నాటకములలో నవలంబించిన పాశ్చాత్యపద్ధతు లింకను ననేకము లున్నవి. ఇవన్నియు వారికి షేక్స్పియరు మొదలగు నాంగ్లేయ నాటకకర్తల నాటకములతోఁ గల పరిచయమును సూచించుచున్నది.

సంస్కృతపద్ధతి నుజ్జగించి యాంగ్లేయపద్ధతి నవలంబించుటలో నాచార్యులుగారి నాటకముల కలవడిన హైన్యము కాని యసాధారణ మైన యాధిక్యము కాని లేదు. వారు నాటకముల వ్రాసిన దాంధ్రమున. అందు స్వతంత్రము లైన నాటకలక్షణగ్రంథములు లేకపోవుటచే వారెట్లైనను గొంచెముగనో గొప్పగనో పరభాషాపద్ధతిపై నాధారపడుట మిక్కిలి యవసరము. అట్టితఱి కేవలసంస్కృతపరిజ్ఞాతలు సంస్కృతలక్షణము నవలంబింపఁ బూనినట్లే, యాంగ్లభాషాసంప్రదాయములలో నారితేరిన యాచార్యులుగారు హృద్యములు, నవలంబనీయము లని తోచిన యా పద్ధతుల ననుసరించుటలో నాక్షేపణ మేమియును లేదు. ఇఁక 'నాంధ్రభాష పెక్కువిషయములలో సంస్కృతిచ్ఛాయయై యున్నది కదా! ఈ విషయమున మాత్ర మది భాషాంతరాధారములకై యత్నింప నేల' యను ప్రశ్న రావచ్చును. నాటకశిల్పవిషయమున సంస్కృతముతో సమానముగనో యంత కించుక యెక్కువగనో యభివృద్ధిని, బ్రసిద్ధిని బడసిన యాంగ్లవాఙ్మయము నావిషయమున నొజ్జబంతిగాఁ గైకొనుటలో దోషముకంటె గుణమే యెక్కువగా నున్న దని చెప్పవలెను. ఏలయన నది వాఙ్మయమున నభ్యుదయసూచనమే కాని న్యూనతాపాదకము కాదు. పైఁగా నితర వాఙ్మయభాగములలో నైత మాంగ్లము నాదరింపగాఁ గైకొనుట కాటంక పెట్టువా రెవరు? ఇప్పుడిప్పు డా భాషతోఁ బరిచయము గలవారు పెక్కు రుత్తమములని తోఁచిన కొన్ని పద్ధతుల నందుండి గ్రహించుచుండుట లేదా? అదిగాక నాటకస్వరూపసంజ్ఞాసంకేతముల విషయమున నీషద్భేద మున్నను వస్తుక్రియాప్రపంచన విషయమున సంస్కృతాంగ్ల నాటకపద్ధతుల కంత యెన్నఁదగినతారతమ్య మేదియు లేదు. అయినను ఆచార్యులుగారి నాటకములు విమర్శించుపట్లఁ బ్రాచ్యపద్ధతినే కాక పాశ్చాత్యపద్ధతినిగూడ దృష్టియం దుంచుకొనుట మిక్కిలి యావశ్యకము.

దేశినాటకాలు :

కొన్ని యక్షగానములు

శ్రీమతి బి. ఆదిలక్ష్మిగారు.

మార్గ దేశి అనే రెండు సాహిత్యపథకాలుగా విస్తరిల్లిన తెనుగు వాఙ్మయములో యక్షగాన మనేది దేశిశాఖకు చెందినది. ఇప్పటికిని మన సాహిత్యవిమర్శకులకు మార్గపద్ధతిని ఉండే మోజు దేశిసాహిత్యముపై లేదనవచ్చునేమో! ఉదాహరణవాఙ్మయ పీఠికలో యక్షగాన స్థానాన్ని భాషా పరిణామానుకూలంగా నిరూపిస్తూ ప్రశస్తమైన యీ దేశి కవితాశాఖకు పర్యాప్తమైన పరిశీలన లేదని గ్రంథకర్తలు హెచ్చరించియున్నారు. కీర్తిశేషులు శ్రీ ప్రభాకర శాస్త్రిగారు సుగ్రీవవిజయమునకు వ్రాసిన పీఠిక యీ శాఖా పరిశోధనకు నాందీప్రాయమైన దనవచ్చు. అంతకు ముందు కీర్తిశేషులు శ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు ఆంధ్రపత్రిక 10 వ సంవత్సరాది సంచికయందు "యక్షగానములు లేక జక్కులపాటలు" అను నొక వ్యాసమును వ్రాసియున్నారు. క్రీ. శ. 1933 లో తంజావూరు సరస్వతీ మహాలులోని తెలుగుపుస్తకముల పట్టిక ప్రకటింపబడినతర్వాత దీనిని గూర్చి పరిశ్రమ చేయుటకు జిజ్ఞాస పొడమినది. ఆ వెనుక "ప్రతిభ" ప్రథమసంపుటిలో శ్రీ చింతా దీక్షితులుగారు "యక్షగానములు" అను పేర నొక విపులవ్యాసమును వ్రాసిరి. ఇటీవల శ్రీ నేలటూరు వేంకటరమణయ్యగారు ఖర సంవత్సరాది సంచికయం దొక విశిష్టవిన్యాసము గల వ్యాసమును వ్రాసి, యీ శాఖాపరిశోధనకు ప్రోత్సాహకులైనారు. తరువాత "భారతి" పత్రికయందు నపూర్వములగు కంఠీరవరాజు యక్షగాన కృతులను లోకమున కెఱుకపఱచి శ్రీ నిడదవోలు వేంకటరావుగారీ పరిశోధనకు దోహదము కల్పించినారు. మొన్న అక్టోబరు ...గయ్య శర్మ

"జక్కుల పాట" అను తెలుగు పదమున కిది సంస్కృతీకరణము. ఈ పదమును మొదట శ్రీనాథుడు "కీర్తింతు రెవ్వాని కీర్తి గంధర్వులు, గాంధర్వ మనుయక్షగానసరణి" అని భీమఖండములో వాడియున్నాడు. అంతకు ముందు దేశిరచనలను తీర్చి దిద్దిన పాల్కురికి సోమనాథుడీ పదము నెచ్చటను ప్రయోగింపలేదు. కాని అతని కృతులలో నున్న వర్ణనాదులనుబట్టి దేశి నాటక ప్రదర్శనము లుండెడి వని తెలియుచున్నది. ఆనాటి ప్రదర్శనముల కాధారము లైనవి నాటకములే యని సోమనాథుడు స్పష్టముగా చెప్పియున్నాడు. ఈ తరువాత యక్షగానకవులు తమ కృతులకు యక్షగాన నాటకములు అని పేరిడుటచే సోమనాథుడు పేర్కొన్న నాటకములు యక్షగానములే యై యుండవచ్చు నని మన మూహించవచ్చును. సంస్కృత సాహితీ సంపర్కము లేకుండ క్రిందటి శతాబ్దమువరకు తెలుగు నాటకముల ప్రత్యేకతను నిలువబెట్టిన దీ యక్షగానమే.

యక్షగానమునందు గానమే ప్రధానముగా నున్నట్లు తోచినను, ఆట, పాట, మాట మూడును సమప్రాధాన్యముతో నున్నవి. కేవలము పదకవిత్వమునకు సంబంధించిన పాటకే కాక పద్యకవిత్వమునకు సంబంధించిన ఛందో రీతులును ఇందు గానవచ్చును. దీనిని బట్టి వీని పరిణామమును గ్రహించవచ్చును. మొదట నృత్తము, ఆ వెనుక నాట్యము (గానయుతము), ఆపైన నాటకము (మాటలు పాటలతో గూడి పాత్రాభినయము కలది) అను రీతిని యక్షగానము పరిణామము పొందినది. మొదట జక్కులనుజాతివారు దీనిని ప్రచారములోనికి తెచ్చుటచే దీని కీ పేరు కలిగినది.

నేడు మనకు తెలిసిన యక్షగానములలో ... ...గంటి చెన్న...

కవి సుగ్రీవవిజయ మను యక్షగానము. ప్రభాకర శాస్త్రిగారి పీఠికతో నున్న యీ గ్రంథ మందరికిని సుపరిచితమే. శ్రీ. శ. 1656 నాటికి అప్పకవి తన గ్రంథమున యక్షగాన లక్షణమును చెప్పుటచేత నా కాలమునాటికే యక్షగాన మొక సాహిత్యశాఖగా పరిణమించి ప్రసిద్ధి జెంది యుండిన దని నిర్ణయింపవచ్చును. అప్పకవియే తాను అంబికావాదము అను యక్షగానము రచించినట్లు తన గ్రంథమున చెప్పుకొని యున్నాడు. అప్పకవి వెనుకను ముందను కొన్ని యక్షగానములు పుట్టి యుండవచ్చును. కాని యవి తాత్కాలిక ప్రదర్శనము కొఱకై యుత్సవ సమయములందు వ్రాయబడుచుండుటచేతను, రచయిత లగు కవులు వాని విశిష్టతను గుర్తించినను ప్రదర్శించిన నటకులు కేవలవినోదమాత్రముగా పరిగణించి, వాని సాహిత్యవిశిష్టత గుర్తించకపోవుటచేతను, ఆ యక్షగాన నాటకములకు ప్రతులు లేకపోయినవి. ఈ కారణము చేతనే కొన్ని యక్షగానములు నామమాత్రావశిష్టములుగా నుండడము తటస్థించినది. అప్పకవి కాలమునకు తర్వాత బహుళప్రచారములో నున్నది గరుడాచల నాటకము. ఇది నందవరము ఓబయ్య కవిచే రచితమైనది. దీనియందు విష్ణుభక్తి ప్రతిపాదితమైనది.

శైవవాఙ్మయమునకు సంబంధించిన మఱి రెండు యక్షగానకృతులు ఈ కాలముననే వెలువడినవి. ఒకటి: అక్కమహాదేవి చరిత్ర. రెండు: నిజలింగచిక్కయ్యకథ. వీనిలో అక్కమహాదేవి చరిత్ర రచియించిన బాల పాపాంబ[1] నేటి కవయిత్రుల నరిత్ర కెక్కని యజ్ఞాత. యక్షగానముల కెల్ల నీ కృతి శిరోరత్న మని కవయిత్రి చెప్పియున్నది. ఇఁక నిజలింగ చిక్కయ్యకథ ప్రసిద్ధి నందిన పిడుపర్తి కవుల వంశీయుఁ డగు నిమ్మయ్య రచించినది.

యక్షగానశాఖ దక్షిణాంధ్రవాఙ్మయమున నొక విశిష్టస్థానాన్ని గడించుకొన్నది. తంజావూరి నాయకరాజులును మహారాష్ట్రరాజులును దీని కొక ప్రత్యేకత నాపాదించినారు. దేశీయ యక్షగానమున ... సాజాత్యమును కలిగించి, దాని నొక స్వతంత్ర శాఖగా దిద్ది తీర్చిన యశస్సు నాయకరాజులది, మహారాష్ట్రరాజులది యని చెప్పవచ్చును. ఇట్లు సుసంస్కృతము లైన యక్షగానములను రంగస్థలమున ప్రదర్శించి రక్తి కట్టించినది వీరే. ఒక శహాజిరాజే దాదాపు ఇరువది నాటకములను రచించినాఁ డన్నచో నారచన యెంత వ్యాప్తమై యుండెడిదో గ్రహించవచ్చును. నాయకరాజులలో ప్రథముఁడును ప్రసిద్ధుఁడును నగు రఘునాథనాయకుని వాల్మీకి చరిత్ర, రఘునాథ రామాయణము (చంపూ గ్రంథము)లు లభ్యమైనవి. నలచరిత్ర ద్విపదయు లభించినది. కాని అతని యక్షగానములు రుక్మిణీ కృష్ణ వివాహము, జానకీహరణము మొదలగునవి మనకు లభించలేదు. విజయరాఘవనాయకుని పెక్కు యక్షగాన కృతులలో నాలుగుమాత్రమే లభించినవి— పూతనాహరణము, ప్రహ్లాద చరిత్ర, విప్రనారాయణ చరిత్ర, కాళింగమర్దనము. వీనిలో విప్రనారాయణచరిత్ర మాత్రమే ముద్రితమైనది. విజయరాఘవుని కుమారుఁ డగు మన్నారుదాసు రచించిన హేమాబ్జ నాయికా స్వయంవరమును అముద్రితమే. ఇఁక రంగాజమ్మ వ్రాసిన మన్నారుదాసవిలాస యక్షగానము 1926 నుండి వాఙ్మయపరిశోధకులను, విమర్శకులను ఆకర్షించి విపులప్రచారములో నున్నది. పాత్రోచిత మగుభాష వాడుటయం దేమి, కవితాప్రౌఢిమయం దేమి, సన్నివేశకల్పనాచాతుర్యమునం దేమి, అన్నిటను రంగాజమ్మ యక్షగాననాటకరంగమున అసమానయై యలరారుచున్నది.

ఈ కాలముననే ఆంధ్రదేశమున కొన్ని ప్రసిద్ధయక్షగానములు వెలసినవి. ఆలూరి కుప్పనకవి భాగవత దశమస్కంధ యక్షగానము తెలుగు యక్షగానము లన్నిటికన్నను పెద్దది యని చెప్పవచ్చును. కంకంటి పాపరాజు విష్ణుమాయావిలాస యక్షగానము ... ఈ కాలమునా'

అముద్రితరచనలు :

కాంచనవల్లివిరహం - కొఱవంజి

కంఠీరవ నరసరాజు.

[యక్షగానవిభేదాలలో ఒకటైన ఈ కొఱవంజి కంఠీరవరాజు నాయకుడుగా రచితము. ఈ కంఠీరవరాజు మైసూరు పరిపాలకుల లోని రెండవ కంఠీరవనరసరాజు. ఇతడు క్రీస్తు శకం 1704 నుండి 1711 వఱకు మైసూరు రాజ్యమేలినట్లు చరిత్రకారులు నిశ్చయించినారు. ఇతడు చిక్కదేవరాయల కుమారుడు; పుట్టుకతోనే ఏడమూకు డట! కనుక నితనికి 'మూకరసు' అనే నామాంతరం కూడ కలిగినది. జనుమా మూకుడైన ఇతడు నాటకాలు రచించడం అసంభావ్యం కదా! మద్రాసు ప్రాచ్యలిఖిత భాండాగారములోని(డి.నం1128)కన్నడలిపిలో నున్న తాళపత్రప్రతిలో ఈ కొఱవంజి మొదటి పుటలో "అరసన మేలిః నాటకగళు" అని ఉన్నది. అంటే రాజుపై నాటకాలు అన్నమాట. దీనిచేత ఇది అన్యకర్తృక మని నిశ్చయింపవచ్చు.

శ్రీ నిడదవోలు వెంకటరావుగారు దయచేసిన దీని వ్రాతప్రతిని మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములోని లిఖిత ప్రతిలో తైఫాయు చేసి పాఠకులకు అందిస్తున్నాము. శ్రీ వేంకటరావుగారికిని, భాండాగారాధికారులకును మా ధన్యవాదాలు.—సంపాదకులు.]

శ్రీలలనాలలితలతా
వలయితమూర్తి స్సమగ్రఫలనమ్రః,
కంఠీరవభూమిపతిం
రక్షతు రంగేశపారిజాతో౽యం.

ద్విపద

శ్రీరంగపట్టణసింహాసనపతి
తారాపటీరమందారనీహార
డంగనాజనమనోహరమోహనాంగుఁ
డింగితజ్ఞుండు దేవేంద్రవిభవుఁడు
నవరసరసికుండు నయశాస్త్రవేది
విహితకళాభ్యాసవినయసంవాది
చికదేవరాజగర్భాబ్ధిచంద్రుండు
చెలువ కంఠీరవక్షితిపాలమౌళి
పొందుగా నవరత్నభూషణకాంతి
చందమై దిక్కుల సందడించఁగను
ఘనసారమృగనాభికాశ్మీరసహిత
ఘనచందనోదారగంధముల్ దిశల
ఘుమ్మని వాసింపఁగాను చెలంగి,
యొమ్మెతోడను వల్వ లింపొందఁ గట్టి,
అలర రత్నాందోళికారూఢుఁ డగుచుఁ
గలకల నగుమోము కాంతిఁ జెన్నొందఁ
గనుపట్టు యాచకగణము కోరికలు
ననువుగా నొనఁగూర్చ నాత్మఁ దలంచి
రంగేశుసన్నిధి రహి మీఱఁగాను
సంగతితో నేఁగి సమ్మదంబునను
నెగడు నిత్యానందనిధి దానమునను
వగ మీఱఁగా విప్రవర్యుల కిచ్చి,
పంతు మీఱినభావభరితుఁడై చెలఁగి
సంతసంబున మగుడి (?)చనుదేర నపుడు
పాంచాలదేశాధిపతి తనూజాత
కాంచనలత యనేకన్యాలలామ
సరగున నవరత్నసౌధమందుండి
వగసతోఁ గనుఁగొని వన్నె మీఱఁగను
వేమారు భావించి వేడ్కతోఁ జూచి
కాముని బారిచే గాసియై యపుడు
చెలులు లియగడలందుఁ జేరి యుండఁగను
కలికి తా నిద వచ్చె కాంచనవల్లి.

దరువు—రాగము : ఆహిరి

వచ్చెను గాంచనవల్లి వలపు మీఱఁగా నిందు
వచ్చెఁ జూడరే.

హెచ్చైన కంఠీరవేంద్రునికి వలచి
వచ్చెఁ జూడరే. 3.

వచనము:

ఈవిధంబున వచ్చిన కాంచనవల్లి నెమ్మది నెంచెక్రమం బెటులనెను:

రాగము: ఘంటారవము-ఆదితాళము

వలచి మోస మాయనమ్మ వనితలారా నేఁడు
సులభము కాని కార్యము దలచ నెట్టుగూడు. పల్లవి.
చాలుచాలు తెలివిగల సఖియ లెవరున్నారు
మేలు చెలిలేని మెలఁత మేలెల్ల యీతీరు
జాలము చేసేదే కాని చనవు గూర్చలేరు
ఈలాగైతే నా కోరిక యింక నెట్టు దీరు. ౧.
నెలఁతలకుఁ జూడఁ జూఁడ వలపే కానిదమ్మా
తెలియక నే వలచితిని తెలివి యొకరి సొమ్మా
కలకాలము మీ మాయలే ఘన మాయె నమ్మా
మలయజగంధులారా! మీమాటలింకనమ్మా!
అంతటికార్యమైనను ఆస సేయవచ్చు
ఇంత మేలైన కంఠీరవేంద్రుఁ డిచ్చ మెచ్చు
ఇంతటిమీఁద నా పుణ్య మెన్నికకు వచ్చు
ఇంతులారా ఇక నెవ్వఁతె యీ యాస [యీడేర్చు. 3.

(44 వ పేజీ తరువాయి)

20 శతాబ్దమున ప్రాయికముగా లుప్తమైన దని చెప్పవచ్చును. నేఁడు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగార పట్టికలనుండి తంజావూరి పుస్తక భాండాగార పట్టికనుండి యెన్నియో యక్షగానములు మనకు తెలియవచ్చినవి. గుజిలీ ప్రతులుగా నుండు ప్రాఁతముద్రణములలో నెన్నియో యక్షగానములు కలవు.

ప్రస్తుతము మన కర్తవ్య మేమనగా నొక యక్షగాన గ్రంథసూచికను (అనఁగా Bibliography of Yakshagana Literature అను దానిని) తయారుచేయుట. అట్టి పనికి దోహదముగా లభ్యము లైన ముద్రితాముద్రిత యక్షగానములను రాబోవు సంచికలలో ప్రకటింప నుద్దేశించి యున్నాను.[1]

1. ఈవ్యాసము కేవలము పరిశోధకు

ద్విపద

అట్టికాంచనవల్లి యారీతితోన
మట్టుమీఱిన యట్టి మమతతో నుండి
తనకార్య మెవ్వరు దరిఁ జేర్చువారు
ఎనసి వేఁడెదను నే నెవ్వరి ననుచు
భావాన నీరీతి పరిపరిగాను
భావించి చూడఁగా భారతీదేవి
యింతి మోహముఁ జూచి హృదయంబు [కరఁగి
చింతితార్థము లెల్లఁ జెప్పెద ననుచు
కొఱవంజివేషంబు కొమరొప్పఁ బూని
పురవీథులా వచ్చి పొలుపొందఁగాను

రాగము - మాళవి

వచ్చె నెఱుకత 'యెఱుక యెఱుక'ని
వాడవాడల వెంటనూ
హెచ్చుగా తార్కాణ లెల్లను
నిదిగో చెప్పెద ననుచును. పల్లవి.
తళుకుఁజెక్కుల పసిఁడికమ్మలు
తళతళక్కున మెఱయఁగా
కులుకుగుబ్బలపైని హారము
వెలసి వేడుక మీఱఁగా. ౧.
పొందుగా రత్నములు నించిన
బుట్టి భుజములు నుంచుకొ
చందముగఁ దనచిన్నిబుడుతని
సరవి వీపునఁ గట్టుకొ. ౨.
ఘల్లుఘల్లున జాలువాగిలు
కయి కరంబున మ్రోయఁగా
మెల్లమెల్లన హంసనడపులు
కల్లసొగసులు తోయఁగా. 3.

రాగము: నాదనామక్రియ

ఇదిగో వచ్చెఁ జూడరమ్మా తన
కెదురు బెదురు లేని యెఱుకలసాని. పల్లవి.
అందముతోఁ గాసె గట్టి-మఱి
సందిదండలు బహు సజ్జుగఁ జుట్టి
సందడిలోఁ గనుపట్టి-అర
విందాక్షు పాదము డెందముఁ బట్టి. ౧.

నానాదేశము తిరిగి-బహు
మానమునచ్చటి మహిమను పరఁగి
వీనుల విందుగా నెఱిఁగి- పర
మానందముతోన నందందుఁ బరఁగి. ౨.
'ఎఱుకో యెఱుక'నుకొంటూ - "నే
హరిదాసి యైనట్టి కొఱవంజి"నంటూ
పురరాజవీథుల వెంటా-స్థిర
తరవైభవములను తగఁ జూచుకొంటూ. 3.

వచనము :

ఈ విధంబున వచ్చిన కొఱవంజి పురవైభవంబులు చూచి వర్ణించెనట యెటువలెను.

రాగము : కాంబోధి - ఆటతాళము

శ్రీరంగపట్టణము జూడ నెంతో
శ్రింగారమై యున్నది
శ్రీరంగనాయకుఁ డేవేళ నిచ్చట
శేషశయానుఁడై యుండూ-జనులార. పల్ల.
ఛప్పన్న దేశములు తిరిగి నే
మెప్పునఁ జూచితిని
ఒప్పైనయిట్టి పట్టణముఁ జూడలేదు
తప్పుగా దిది వినరో-జనులార. ౧.
ఈ వీథుల యందము అందందు
శ్రీ వైష్ణవబృందము
ఏవేళ దివ్యోత్సవములచందము
భావింపఁగాఁ గల్గునో - జనులార. ౨.
విద్దెల కాపురము దీనికి సరి
కద్దల కాపురము
పెద్దలు రాజులు పెరుమాళును నిండి
ఒద్దికతో నుందురు-జనులార. 3.

ద్విపద :

ఈ విధంబున పుర మింపుసొంపులను
భావించి పలుమాఱు బాగుగాఁ జూచి
ఏదేశమునఁ జూడ నిందుకు సాటి
లేదు వర్ణింప నారీతికిఁ దగునె [ఆశ్చర్య
ఐన యా విధికినె యాశ్చర్య మగును
కాని యిందునఁ జూచి కాంచనవల్లి
-ను

రాగము : కాంబోధి - ఆటతాళము

కొఱవంజి నే వచ్చితి-అందరికి
గుఱు తైనదాన నేను
తరుణి కాంచనవల్లికిఁ
దెలుపరే సరగునఁ జానలార. పల్లవి.
తలచిన కార్య మెల్లా-ఇపుడే
తార్కాణ నెప్పనే
పలుకరే కాంచవల్లి-వాకిట నుండే
మెలఁతలార మీరు. ౧.
అలనాఁడు దమయంతికి - నెమ్మది
తలఁచిన కార్యముల
వెల నెప్పిన దాననమ్మా-కాంచనవల్లి
చెలులార వినరె మీరు. ౨.
ఇందుమతికిఁ జెప్పితి-నా రీతి
నింద్రాణికిఁ జెప్పితి;
ఎందు నేఁ జెప్పిన దింతైనఁ-దప్పదు
పొందుగా వినరె మీరు 3.

వచనము :

ఈ విధంబునఁ జెప్పిన కొఱవంజి పలుకు లారగించి యా చెలులు ఆరీతిని జింతతో నుండే కాంచనవల్లి చెంతఁ జేరి యేమనుచున్నా రనిన.

గీతపద్యము :

అమ్మ కాంచనవల్లి యందందు నెందుఁ
గన్న విన్నది గాదు నిక్కముగ నొకతె
యిదిగో కొఱవంజి కోర్కెఁ జెప్పెద నటంచు
వాకిటను వచ్చియున్నది వైపు మీఱ.

వచనము :

వెనుకఁ గాంచనవల్లి కొఱవంజిని బిలిపించి యేమనుచున్నది :

రాగము-ఘంటారవము - ఆదితాళము

కాంచనవల్లి :

ఎందుండుదువే నీవు ఎఱుకలసాని ?

కొఱవంజి :

ఇందుముఖిరో నే నెందెందు నుందు.

కాంచనవల్లి :

ఇక్కడ వచ్చిన దేమి కార్యము ?

కొఱవంజి :

అక్కరో నీ కోర్కె లన్ని చెప్పఁగను.

కాంచనవల్లి :

ఇరవుగా నీ మాట లెన్నిక లౌనె ?

కొలువంజి :

కొలువంజి నే శివుతరము గాదమ్మ.

వచనము.

అనగా నా కొలువంజిని యేమె ఎఱుకలసాని నీ వుండిన ఊరులు, తిరిగిన దేశములు, నదులు, పర్వతంబులు, అందందు గల్గు స్థలవిశేషంబులు తెలుపు మనిన:

దరువు : ఆటతాళము-సాంగత్యవర్ణము

సత్యవతి నే నుందు స్వర్గాన నే నుందు
నిత్యము ధరలోన నుందు
అత్యద్భుతం బైనఅమరాద్రియం దుందు
సత్యము సర్వత్ర నుందు. ౧.
ఇరవుగా దిక్పాలపురములఁ జూచి త
త్పురరాజులఁ బొడగంటి
దిరుగుచు సప్తద్వీపము కనుగొంటిని
గరిమతో శరధులఁ గంటి. ౨.
కులశైలములను ఘోరవనములను
కలిగిననదు లెల్లఁ గంటి
తెలియ నూ టెనిమిది తిరుపతులను పుణ్య
స్థలములఁ జూచితి నోచానా. ౩.
అంగత్రిగర్తకాకాంధ్రద్రావిడకురు
బంగాళ మగధ నేపాళ
వంగ కొంకణ కాళింగ మహారాష్ట్ర
కొంగ కేరళచేదికురురు. ౪.
లాట కుంతలకర్ణాట కోసలమద్ర
ఖోట కాశ్మీర కాంభోజకై
లాట పుళింద మరాట ఘూర్జర కర్ణ(చ్ఛ)
ఘోటదేశము కనుగొంటి.

వచనము :

ఎర్కాడు ఎర్కాడు ఎర్కాడువే యవ్వ! యెఱుక జెప్పేఁ గాని ముత్యాలు దెప్పించవే దుండి!

రాగము : గుమ్మకాంభోధి-జంపెతాళము

ముత్తేలు దెప్పించవమ్మా-నీ
చిత్తములతలఁపు చెప్పెదను కొమ్మా॥పల్లవి॥
ఆడినందుకు తప్ప రాదు-నిజము
చూడవె యిందులకుఁ జోద్యంబులేదు
తడవు సేయకు దేవరానా-మ్రొక్కి
యడుగవె కావలసినది యేమి యైన. ౨.
ఎన్నైన మది నెంచుకోవే-తార్కాణ
లన్ని యైతేను నీ హారంబు లీవే
మన్నించి చెప్పేను రావే-యీ
చిన్నిబిడ్డనితోడు సిగ్గు పడక లేవే. ౩.

రాగము : నాదనామక్రియ-జంపెతాళము

బంగారు మొరటిలోపల ముత్యములు నించి
రంగేశుచరణసారసములకు మ్రొక్కి
రంగుగా మహిశూరిరాజకంఠీరవేంద్రుని
సంగతిని గోరి సారంగాక్షి యడిగేవు.

వచనము :

శ్రీరంగనాయక ! తిరుపతి వేంకటేశ్వర! కరిగిరివరద ! మేలుకోట చెలపిళ్లరాయ ! అనంత పద్మనాభ ! ఒడ్డిజగన్నాథ ! అహోబల నారసింహ ! సింహాద్రినాథ ! శోభనగిరియయ్య ! శ్రీరంగనాంచారు ! అలమేలుమంగమ్మ ! పెరుందేవమ్మ ! ఇవి మొదలైన దేవతలు గొబ్బున వాకియ్యరే యమ్మ !

ఏలపదము

శ్రీరంగపుర నాయక శ్రీ వేంకటాద్రివల్లభా
వారణశైలనిలయ యాదవాచల నారాయణ
రఘునాయకా ! ౧.
ఉదయాద్రి రఘునాథ బదరి శ్రీ నారాయణ
మదనజనకగోపాలఅహోబలసదననరనారసింహ
లలితపశ్చిమరంగనిలయశుభాంతరంగ. ౨.
అలమేలుమంగ నాంచారు పెరుందేవమ్మ
వెలయఁగ వాకియ్యరమ్మ. ౩.

జాతివార్త

అమ్మమ్మ అత్తంటె అడుగు, మామంటె మనసు, పెనిమిటి యంటే పెదవి, తండ్రి యంటె తలపు, జనని యంటే చెవులు, తమ్ముఁ డంటే వీపు, అమ్మమ్మ నీవు ఒక్క దొడ్డకార్యము దలచినావే యవ్వ! ఆకార్య మేమంటె చెప్పే, ఒంటె, రెంటె, మూడె, మూ డంటె, మూడు నాళ్లలో నీకా... మెయిూనే ... ఆకార్య మేమంటే.

పరిసరసాహిత్యాలు !

హిందీ, బెంగాలీనాటకసంపద

శ్రీ ఆలూరి బైరాగిగారు,

'కావ్యేషు నాటకం రమ్యమ్' అనీ, 'నాటకాంతం హి సాహిత్యమ్' అనీ అన్నారు మన పెద్దలు. మిగిలిన సాహిత్యరీతులకు లేని సౌలభ్య మొకటి నాటకానికుంది. నాటకం దృశ్యకావ్యము. ఇది వీనులవిందే కాదు. కనుల పండువు కూడాను. చదువరి తన మనస్సులో ఊహాచిత్రాలు కల్పించుకోవలసినఅవసరం లేదు. ప్రత్యక్షంగా చూడవచ్చు. అందువల్ల కల్పనాశక్తి ఎక్కువగా లేనివారూ, లోపించినవారూ కూడా దీనిని ఆనందించవచ్చును. ఇతరసాహిత్య రీతులపట్ల ఇది వర్తించదు. ఇందువల్లనే నాటకాలు పూర్వంనుంచీ ఎక్కువ జనప్రియ మనటానికి తగిననిదర్శనా లున్నవి.

అయితే ఒక సమస్య ఉంది. నాటకంలో కూడ కొంతమేర ప్రేక్షకుని ఊహాశక్తికి వదిలివేయక తప్పటం లేదు. వాస్తవికత రంగంమీద సంపూర్ణంగా సృజనసాధ్యం కాదు. నాటక వాస్తవికత ప్రతీకాత్మకంగానే ఉంటుంది. అందువల్లనే నాటకానికి రూపకమనే పేరు కూడా ఉంది. నాటకాన్ని వీలైనంత వాస్తవికంగా కనుపట్టేటట్టు చేయాలని రంగాలంకరణను జటిలపరచినవారంతా ఎలిజబెథ్ యుగపు నిరలంకృత ప్రతీకాత్మతకు తిరిగిపోవక తప్పటం లేదు. నాటకం సంపూర్ణవాస్తవికత కాదు, వాస్తవికతాభాసమే. కాని తదితర సాహిత్య రీతులతో పోలిస్తే ఈ శక్తి ఎక్కువ ఉందని ఇప్పు డనక తప్పదు.

భారతీయ సాహిత్యాల కన్నింటికీ మూలస్రోతం సంస్కృతం. దేవభాష ప్రాదేశికభాషలన్నింటికీ తల్లివంటిది. మనదేశపు ఆయా సాహిత్యాల తీరులో ఉద్గమప్రభావం స్ఫుటంగా కనుపిస్తుంది. ప్రాదేశికభాషల నాటకసంపదకు ...క భాషల్లో బంగాలీ భాషలుకూడా ఈ నియమానికి అపవాదాలు కావు.

ప్రాదేశికభాషల్లో నాటకాలు లేనప్పుడూ, ఆయా ప్రదేశాల్లో నాటకాలు ఆడే రివాజు లేనప్పుడూ ఏదో ఒక రూపంలో నాటకరంగంలాంటిది ఒకటి ఉంటూ వచ్చింది. హిందీ ప్రాంతీయుల రాసలీలలూ, రామలీలలు, వంగీయుల 'యాత్రా,' 'ఝూమర్' ఇలాంటివే. రాసలీలలు కృష్ణభగవానుని లీలల ప్రదర్శనాలు. రాసలీలల ప్రారంభంలో మహాప్రభు వల్లభాచార్యులను, వారి పుత్రులను గురించినస్తుతి ఒకటి ఉంటుంది. కాబట్టి వీటి ప్రారంభం 1531 తరువాత నని చెప్పవచ్చును. మహాప్రభువులవారి నిర్యాణ కాలం 1531. రాసలీలలాంటిదే రామలీలకూడా. పాత్రధారులు శ్రీరాముని గాథలో ముఖ్యాంశాలు అభినయిస్తారు. రామలీల లంటే ఉత్తర హిందూదేశంలో నేటికికూడా వేలంవెర్రి. వంగదేశీయుల 'ఝూమర్' 'యాత్రా'కూడా ఇలాంటివే. వీటిలో నాట్యగీతాలు పాడుతూ అభినయించేవారు. రాసరామలీలలూ, మిగిలిన రెండు కూడా బహిరంగప్రదేశంలో అభినయించేవారు. చుట్టూ జనం గుమిగూడి చూచి ఆనందించేవారు. ఈ గ్రామీణగోష్ఠుల్నుంచే నేటి నాటకరంగం పరిణతి చెందిన వనటం సత్యదూరం కాదు.

హిందీలో నాటకారంభం నాటకపద్ధతిలో వ్రాసిన కావ్యాలతో జరిగింది. 'హనుమన్నాటకం' 'సమయసార' నాటకం మొదలైనవి ఇలాంటివే. హిందీలో మొట్టమొదటి నాటకమని చెప్పదగినది 'ప్రబోధ చంద్రోదయ' (1643) నాటకం: ఇది అదే పేరు కలిగిన సంస్కృతనాటకానికి అనువాదం. 'జోధపూర్ రాజైన మహారాజా జస్వంతసింహుడు 'వ్రజభాష'లో వ్రాసింది. చక్కని నాటకం.

మనే నాటక మొకటి ఉంది. రాజాలక్ష్మణసింహుడు 1861లో 'శాకుంతలం' అనువదించాడు. 'భారతేందు' తండ్రి గోపాలచంద్రుడు 1841 లో 'నహుష' అనే స్వతంత్రనాటకం రచించాడు.

బంగాలీ నాటకరచన హిందీకన్నా ఆలస్యంగా ప్రారంభ మైనట్లు తెలుస్తున్నది. నాటకరంగం, నాటకాలూ, రెంటి సృష్టి ఒకేసారి ప్రారంభ మైనట్లున్నది. అంతకుముందు సంస్కృతనాటకాల అనువాదాలైనా లేక పోవటానికి కారణం 'యాత్ర' ఐ ఉంటుంది. 'యాత్ర'ల యితివృత్తాలు సంస్కృత పురాణేతిహాసాలలోనివే కావటంవల్ల వాటికి పోటీకి నాటకరచన చేయటానికి జంకు కలిగి ఉంటుంది. బంగాలీలో ప్రథమంగా రచింపబడిన నాటకం షేక్స్పియర్ జూలియస్ సీజర్ అనువాదం. ఇది 1831 లో అభినయించబడింది. 1835 లో శ్యాంబాజార్ నాటకశాలలో 'విద్యాసుందర్' నాటకం ఆడబడినప్పటికినీ, కొన్ని సంవత్సరాలపాటు షేక్స్పియర్ నాటకాల అనువాదాలే ఆడబడుతూ వచ్చాయి. ఇవిగాక నందకుమార్ రాయ్ అనుకృతి అభిజ్ఞానశాకుంతలం, రామచంద్ర తర్కాలంకారుని 'కౌతుక సర్వస్వం.' నీలమణి పాలుని 'రత్నావళి' మొదలైనవి చెప్పదగిన అనువాదాలు. యోగేంద్రచంద్రుని 'కీర్తివిలాసం,' తారాచరణ్ శిక్దారుని 'భద్రార్జున' హరిచంద్ర ఘోషుని 'భానుమతీవిలాసం' ఈమూటినీ ప్రథమ స్వతంత్ర రచనలుగా పేర్కొనవచ్చును. కాని ఇవికూడా కేవల కల్పనాకథలు కావు. 'కీర్తివిలాసం' విషాదాంత నాటకం. అంకాలూ, సంస్కృత నాటకాల వలే ప్రస్తావన కలిగినది. 'భద్రార్జున' రచనా పద్ధతిలో సంస్కృతాంగ్ల పద్ధతుల సమ్మిశ్రణముంది. మూడవది 'మర్చెంట్ ఆఫ్ వెనిస్' అనువాదం. నాటకాల ఇతివృత్తాల్లో వైవిధ్యం తీసుకొని వచ్చినది రామనారాయణ తర్కరత్న అనే ఆయన. ఈయన అనువాదాలు, పౌరాణికనాటకాలే గాక సంఘసంస్కారాన్ని …శించి రెండు నాటకాలూ 'కులీనకు…

ఖ్యాతీ, సత్కారమూ తెచ్చాయి. వెంటనే అంతా సంఘసంస్కారనాటకాలు వ్రాయటం ప్రారంభించారు. విధవావివాహాన్ని గురించి డజన్ నాటకాలు వ్రాయబడ్డాయి. ఉమేశచంద్రమిత్రుని 'విధవావివాహం', ఉమాచరణ్ చటర్జి 'విధవోద్వాహం', రాధామాధవ మిత్రుని 'విధవామనోరంజనం' సేమ్యుఎల్ పీర్ బక్ష్ 'విధవావిరహం' మొదలైనవి. కాని ఈ నాటకాల్లో కౌశలం చాల తక్కువ. ఇవి కలాకృతులుగా చెప్పదగినవి కావు. వీటిని చూచి మాయికెల్ మధుసూదన్‌దత్తు చాలా దురపిల్లాడు. చివరకు ఆయనే నాటకరచన కుపక్రమించాడు. 'శర్మిష్ఠ' 'పద్మావతి' 'కృష్ణకుమారి' 'మాయాకానన్' అనే నాటకాలు వ్రాశాడు. వీటిలో 'కృష్ణకుమారి' ఉత్కృష్టరచన 'మధుసూదన్' 'ఏకేయికీ బలేసభ్యతా' 'బూడోశాలికేర్ ఘాడోరో' అనే ప్రహసనాలు కూడా వ్రాశాడు. వీరిని చూచి చాలమంది ప్రహసనాలు వ్రాశారు కాని అవి వీరి రచనల్లా చెప్పదగినవి కావు. అదేకాలానికి చెందిన దీనబంధుమిత్ర్ పేర్కొనదగియున్నాడు. ఈయన చాలా నాటకాలు వ్రాశాడు. 'నవీన తపస్వినీ' 'బయే పాగలా బుడో' 'సధవార్ ఏకాదశీ' 'నీలదర్పణ్' మొదలైనవి. 'నీలదర్పణ్' తప్ప మిగిలినవి ప్రహసనాలు. అవి నోట చెప్పదగినవి కావు. కాని 'నీలదర్పణ్' విప్లవనాటకం. ఇది ఆరోజుల్లో పెద్ద తుపాను లేవదీసింది. ఇందులో నీలిమందు పండించే తెల్లవాళ్లు కర్షకులను పెట్టినబాధలు చిత్రించబడ్డాయి.

హిందీలో అభినయయోగ్య మైననాటకాల్లో 'జానకీ మంగళం' మొదటి దని భారతేందు పేర్కొన్నాడు. కాని దురదృష్టవశాత్తు ఆ నాటకం నేడు లభ్యం కాదు. అభినయించబడిన నాటకాల్లో ప్రప్రథమ మైననాటకం 'ఇంద్రప్రభ'. ఇది గేయనాటకం. హిందీకన్న ఇందులో ఉర్దూపాలు ఎక్కువ. ఇది నవాబ్ వాజిద్ ఆలీ షాహ్ దర్బారులో ఆడబడినది. దీనికి ఒక సంవత్సరం త
గా…'

భారతదేశంలో బాగా స్థిరపడిపోయింది. రాజారామమోహన్ రాయ్ గారి వలన దేశంలో సాంస్కృతిక పునర్జాగృతి ప్రారంభమైనది. రామనారాయణ తర్కరత్న, మధుసూదన్ దత్తు, దీనబంధుమిత్ర మొదలగువారు భారతేందుకు సమకాలికులే ఈ పరిస్థితుల్లో భారతేందు సాహిత్యసృష్టికి పూనుకొన్నాడు. భారతేందు నాటకాలను మూడు భాగాలుగా విభజించవచ్చు (1) అనువాదాలు-రత్నావళి శ్రీ హర్షుని సంస్కృతనాటకానికి అనువాదం, పాఖండ విడంబనం-ప్రబోధచంద్రోదయ నాటకంలో మూడవ అంకానికి అనువాదం. ధనంజయ విజయం-కాంచన కవికృత సంస్కృత నాటకానికి అనువాదం. కర్పూరమంజరి - ప్రాకృత నాటకానికి అనువాదం. ముద్రారాక్షసం విశాఖదత్తుని సంస్కృతనాటకానికి అనువాదం. దుర్లభబంధు - మర్చెంట్ ఆఫ్ వెనిస్‌కు స్వతంత్రానువాదం. (2) రూపాంతరాలు (Adaptations) 'విద్యాసుందర్' యతీంద్రమోహనఠాకుర్ వ్రాసిన బంగాలీనాటకానికి రూపాంతరం. 'సత్యహరిశ్చంద్ర' - ఇది సంస్కృతపు 'చండకౌశిక' 'సత్యహరిశ్చంద్ర' నాటకాల ననుసరించి వ్రాయబడిందంటారు. 3. స్వీయరచనలు - ప్రేమయోగిని, చంద్రావళి, భారతజనని-(గీతినాటిక) భారతదుర్దశ-ఇది ప్రబోధచంద్రోదయంవంటి ప్రతీకాత్మక రూపకం. నీలదేవి-ఒక చిన్న విషాదాంత చారిత్రికనాటిక. సతీప్రతాప్ (సావిత్రీ సత్యవంతుల కథ) అపూర్ణం. ప్రహసనాలు - వైదికీహింసా హింసా న భవతి. విషస్య విష మౌషధమ్, అంధేరీనగరీ.

రచనాపద్ధతిలో కొంతవరకు సంస్కృత నాటకాలను అనుసరించినప్పటికీ భారతేందు అవసరమైనచోట్ల స్వతంత్రించాడు కూడా. ఈయన ఇతివృత్తాల్లో చాలా వైవిధ్య ముంది. నాటకా లన్నీ అభినయయోగ్యాలే. ఈయన చాలా నాటకసంస్థలను నెలకొల్పటమే గాక కూడా. తన ... సాహి-

కాలూ, ప్రహసనాలూ, అన్నిరకాల నాటకాలూ వ్రాయబడ్డాయి. ఈ నాటకాలలో కళాదృష్టితో పేర్కొనదగినవి చాలా కొద్దిగా మాత్రమే ఉన్నాయి. పౌరాణికాలలో అయోధ్యాసింహ ఉపాధ్యాయ్ వ్రాసిన ప్రద్యుమ్నవిజయం, రుక్మిణీపరిణయం చెప్పదగినవి. బాలకృష్ణ భట్ట్ గారు వ్రాసిన 'దమయంతీ స్వయంవరం' కూడా మంచి నాటకం. చారిత్రిక నాటకాలలో రాధాకృష్ణదాసుగారు వ్రాసిన పద్మావతి, మహారాష్ట్రప్రతాప్, కాశీనాథ్ ఖత్రీగారు వ్రాసిననాటకాలు కూడా చెప్పదగినవి. ఏకాంకికలలో రాధాచరణగోస్వామి వ్రాసిన 'అమరసింహ రాఠార్' మంచికృతి.

సామయికసమస్యానాటకాలలో బదరీనారాయణ ప్రేమఘన్ వ్రాసిన 'భారత సౌభాగ్య', ప్రతాపనారాయణమిశ్ర్ వ్రాసిన 'భారతదుర్దశ', రుద్రదత్తశర్మ వ్రాసిన 'అబలా విలాప్, ప్రతాపనారాయణమిశ్ర్ వ్రాసిన 'కలికౌతుకం', కామతా ప్రసాద్ వ్రాసిన కౌకన్య సంబోధిని' రామగరీబచే వ్రాసిన 'నాగరీ విలాపం' మొదలైనవి చెప్పదగినవి. వ్రాయబడిన నాటకాల సంఖ్య ఎక్కువే కాని నాటకాలుగా నిలువబడగలిగినవి అందులో ఎక్కువ లేవు. ఎక్కువభాగం వాదప్రతివాదాలతో నిండి ఉంటాయి. ఆదేయుగానికి చెందిన ప్రేమ విషయక నాటకాలలో విషాదాంతాలు 'రణధీర్' 'ప్రేమమోహిని,' 'లావణ్యవతీ సుదర్శన్'; ఇవి గాక మయంకమంజరి, చంద్రకళా భానుకుమార్ చక్కని నాటకాలు. ప్రహసనాలలో సాంఘిక దురాచార ఖండనం జరిగింది. ఆనాటి ప్రజల మన స్తత్వప్రగతినే యివి సూచించగలుగుతాయి. ఇందులో ప్రథమశ్రేణికి చెందినవి చాలతక్కువ. సంస్కృతంనుంచి, బంగాలీనుంచి అనువాదాలు కూడా ఎక్కువగా చేయబడ్డాయి. కొన్ని ఇంగ్లీషునుంచి కూడా చేయబడ్డాయి. నాటి నాటక రచయితలలో బాలకృష్ణభట్ట్ (దమయంతీ స్వయంవరం, పద్మావతి మొదలైన రచనలు), లా. శ్రీనివాస్‌దాస్ (రణధీర

(మయన్ మంజరి, నాట్యసంభవ్) చెప్పదగినవారు.

బంగాలీలో రెండవతరంలో ప్రఖ్యాతిచెందిన నాటకకర్తలు, మనమోహన బసు, హరలాల్ రాయ్, జ్యోతిరింద్రనాథ్ ఠాకుర్, గిరీశచంద్రఘోష్, క్షీరోదప్రసాద్, అమృతలాల్ వసు, ద్విజేంద్రలాల్ రాయ్. మనమోహనబసు రామాభిషేక్ హరిశ్చంద్ర మొదలైన పౌరాణిక నాటకాలు వ్రాశాడు. 1873 లో బంగాలులో నేషనల్ థియేటర్ అనే పేరుతో నాటకశాల ఒకటి స్థాపించబడింది. ఓరియంటల్ థియేటర్, బంగాల్ థియేటర్ అనే మఱిరెండు నాటకశాలలు కూడా స్థాపించబడ్డాయి. కాంగ్రెసు ఉద్యమంతోబాటు గొప్ప చైతన్యం వెల్లివిరిసింది. రవీంద్రనాథ్ ఠాకూర్ కుటుంబం నూతనాభిప్రాయాలకు దోహదమివ్వసాగింది. హరలాల్ అనే ఆయన 'శత్రుసంహార్, హేమలత' మొదలైన నాటకాలు వ్రాశాడు. జ్యోతిరింద్రనాథ్ ఠాకుర్ ఫ్రెంచి నుంచి అనువాదాలే గాక స్వతంత్రనాటకాలు, ప్రహసనాలూ రచించాడు. వీటిలో భారతీయుల దుర్దశపట్ల ఉక్రోషం కనుపిస్తుంది. ప్రేక్షకుల ఉత్సాహంతో పోలిస్తే నాటకాలు కొఱవడినట్లు కనుపించాయి. అందువల్ల మేఘనాదవధ్, వృత్రసంహార్‌లాంటి కావ్యాలు; దుర్గేశనందని, కపాలకుండలలాంటి నవలలూ, నాటకాలుగా రూపొందించబడ్డాయి. ఆనాటి నాటకకర్తల్లో త్రిమూర్తుల్లాంటివారు—గిరీశచంద్రఘోష్, అమృతలాలవసు, ద్విజేంద్రలాల్ రాయ్. మొదటి యిద్దరూ నాటకకర్తలే కాదు, నటులు కూడా. గిరీశచంద్రుడు 80 పైగా నాటకాలు వ్రాశాడు. వాటిలో చెప్పుకోదగినవి —పాండవాజ్ఞాతవాసం, చైతన్యలీల, బుద్ధచరితం, ప్రఫుల్ల మొదలైనవి. అమృతలాల్ దాస్ సాంఘికదౌర్బల్యం మీద క్లుప్తమూ హాస్యరసభరితమూ ఐన నాటకాలు వ్రాశాడు. వివాహవిభ్రాట్, బాబు, అవతార్ మొదలైనవి వీరి నాటకాలు.

ద్విజేంద్రలాల్ రాయ్ వీరందరిలోకి ప్రసిది అనేకదోషాలున్నప్పటికీ ఈ నాటకాల రచయిత చూపించిన కవితాప్రతిభవల్ల జనప్రియమైనాయి. వీరి పాటలు విడిగా పాడటం కూడా కద్దు. వీరి నాటకాలు : ప్రతాపసింగ్, దుర్గాదాస్, మేవాడ్ పతన్, చంద్రగుప్త, పాషాణి మొదలైనవి. క్షీరోద ప్రసాద్ పౌరాణిక నాటకాలు వ్రాసినా వాటిలో క్రొత్తదనం చూపించాడు. వీరి నాటకాలు 'రఘువీర్, నరనారాయణ, భీష్మ' మొదలైనవి.

హిందీలో అది సంధియుగం. గతం గతించింది కాని అనాగత మింకా ఆగమించలేదు. ఈ యుగంలో కూడా అనేక పౌరాణిక చారిత్రిక సమస్యాపరక నాటకాలు రచించబడ్డాయి. వాటిలో ఉల్లేఖయోగ్యమైనవి పౌరాణిక నాటకాలు - జయశంకర్ ప్రసాద్ వ్రాసిన 'కరుణాలయ్', బద్రీనాథ్‌భట్ వ్రాసిన 'కురువనదహన్'. మొదటిది హరిశ్చంద్రకథ. రెండవది వేణీసంహారానికి రూపాంతరం. చారిత్రిక నాటకాలు ఎక్కువ లేనప్పటికీ వాటిలో చారిత్రిక వాతావరణం సృష్టించే ప్రయత్నం కనబడుతుంది. సమస్యాపరక నాటకాల్లో 'నేత్రోన్మీలన్' ఒక్కటే చెప్పకోదగినది. మిశ్రబంధువులు వ్రాసిన ఈ నాటకంలో కోర్టులు, వ్యాజ్యాలు సజీవంగా చిత్రించబడ్డాయి. సంభాషణలు చాలా వాస్తవికంగా ఉన్నాయి. ప్రజలు ఈ కోర్టులవలన ఎలా నాశనమౌతున్నారో చక్కగా చూపబడింది. ఇతర నాటకాలలో చెప్పదగినదేమీ లేదు. అనువాదాలలో సత్యనారాయణ చేసిన ఉత్తరరామచరితానువాదం చాల బాగుంది. మిగిలినవి చెప్పుకోదగినవి కావు.

ఇదే సమయంలో బొంబాయిలో వ్యాపారదృష్టి కలిగిన నాటకసమాజాలు బయలుదేరాయి. వీటి యజమానులు పారసీలు. ఒరిజనల్ థియేట్రికల్ కంపెనీ, విక్టోరియా థియేట్రికల్ కంపెనీ, అల్ఫ్రెడ్ థియేట్రికల్ కంపెనీ మొదలైనవి చెప్పదగినవి. ఈ కంపెనీల నాటకాలకో [illegible]
వ్రాసి [illegible]

పండిత్ రాధేశ్యామ్. నారాయణ ప్రసాద్ బేతాబ్ మొదలైనవారు ప్రముఖులు.

ఈ కంపెనీలు కాక ఉత్సాహవంతులు వినోదార్థం ఏర్పాటు చేసుకొన్న నాటక సమాజాలు కూడా కాశిలో, ప్రయాగ్‌లో, కాన్పూరులో పనిచేశాయి. ఈ సమాజాలు భారతేందు, రాధాకృష్ణదాసు మొదలైనవారు వ్రాసిననాటకాలు ఆడాయి. పారసీకంపెనీల్లా కేవలం డబ్బు చేసుకోవటమే ప్రధానం గావించక ఈ సమాజాలు నాటక కళాభివృద్ధికి తోడ్పడ్డాయి. నాటకాలు చదువుకొనటానికే కాదు, ఆడటానికికూడా నటులకు రచయితలకు కలిగించాయి. ఈవిధంగా సాహిత్యమూ రంగస్థలనైపుణ్యమూ సమ్మిళితమై యున్న నాటకాలలో చెప్పుకోదగినవి మూడు— (1) మాఖనీలాల చతుర్వేదీ వ్రాసిన 'కృష్ణార్జునయుద్ధ', (2) దుర్గాప్రసాద్‌గుప్త వ్రాసిన 'శ్రీమతి మంజరి' (3) జమనాదాస్ మెహ్రా వ్రాసిన 'జవానీకీభూల్' ఇంకా చెప్పదగిన నాటక కర్తలు-మాధవ్‌శుక్ల ఆనంద్‌ప్రసాద్ ఖత్రీ, హరిదాస్ మాణిక్, శివరామదాస్‌గుప్త, బలదేవ్ ప్రసాద్‌ఖరే మొదలైనవారు.

ఇటు బంగాళీలో రవీంద్రయుగం ప్రారంభమైనది. రవీంద్రుడు సాహిత్యంలో ఇతరశాఖలను సంపన్నమొనర్చినట్లే నాటకాభివృద్ధికి కూడా దోహద మిచ్చాడు. రవీంద్రుని నాటకాలు జగత్ప్రసిద్ధాలు. అనేక భాషల్లోకి అనువదించబడ్డాయి. రక్తకరవీరం, బలిదానం, ముక్తధార, సన్యాసి, డాకఘర్ మొదలైనవి. రవీంద్రుడు గేయనాటికలు, వ్యంగ్యనాటికలు కూడా వ్రాశాడు. కొన్ని చండాలిక, చిత్రాంగద, నటీరపూజా, విసర్జన్ మొదలైనవి. రవీంద్రుని నాటకాలలో కొన్ని మేటరలిక్ నాటకాల్లా ప్రతీకాత్మకమైనవి. రక్తకరవీరం డాకఘర్‌లాంటివి. వాటి కథావృత్తిలో నున్న సౌలభ్యం దుష్కరమైనవి. ఇవన్నీ అభినయయోగ్యాలు. కాని సామాన్యజనంకు కొంచెం

రాయ్ మహేంద్రగుప్త, మానిక్‌లాల్ బెనర్జీ, జలదర్‌చటర్జీ, నిశకాంతబోస్ మొదలైనవారు. వీరిరచనలు-సిరాజుద్దౌలా, కంకావతీర్ ఘాట్, స్వయంసిద్ధ, పి. డబ్ల్యూ. డి. మంత్ర - శక్తి సత్యేరసంధానే, శికీర్‌సిందూర్, పదేప్ శేషే మొదలైనవి. శరచ్చంద్రుని నవలలు, తారాశంకర్ నవలలుకూడా నాటక రూపంలో ప్రదర్శించబడినాయి. వనరూపాదేవి వ్రాసిన 'మహానిశ' కూడా ప్రదర్శించబడింది. వీరుకాక ముఖ్యంగా పేర్కొనదగినవారు, వనఫూల్, రవీంద్రనాథ్ మైత్రా, విధాయక్ భట్టాచార్య. వనఫూల్ 'విద్యాసాగర్' 'మధుసూదనదత్' అనే రెండు జీవిత చరిత్ర నాటకాలు వ్రాశాడు. రవీంద్రనాథ్ మైత్రా వ్రాసిన 'మానమయి గర్ల్స్‌స్కూల్' చాలా ప్రసిద్ధమై ఫిల్ముకూడా తీయబడింది. విధాయక భట్టాచార్య వ్రాసిన 'బీస్‌వఛ్ఛర్ ఆహే' కూడా చాలా ప్రసిద్ధం.

హిందీలో ప్రసాద్ ఆగమనంతో ఒక యుగం ప్రారంభమైనది. ప్రసాద్ చాలా నాటకాలు వ్రాశాడు. 'విశాఖ' 'అజాతశత్రు' 'స్కంధగుప్త' 'కామన' 'ఏక్‌ఘూంట్' 'కరుణాలయ్' 'జనమేజయుకా నాగయజ్ఞ' 'ధ్రువస్వామిని' మొదలైనవి. ఎక్కువభాగం నాటకాలన్నీ పౌరాణికాలు, చారిత్రికాలు. ప్రసాద్ తన నాటకాల చారిత్రికాంశాలను జాగ్రతగా మననం చేసుకొన్నాడు. ఆయన గొప్ప చారిత్రకుడు కూడా. తన నాటకాల్లో ఆనాటి వాతావరణం చక్కగా సృష్టించేవాడు. పాత్రల చిత్రణ, నిర్వహణలో ఔచిత్యం అన్నీ అప్రతిమానాలు. ప్రసాద్ నాటకాల్లో ఉన్న లోప మల్లా ఒక్కటే. అవి అభినయానికి కష్టసాధ్యాలు. భాష, సంభాషణలు అసామాన్యాలు. వీరి నాటకాల్లో 'కామన' ప్రబోధచంద్రోదయంలాగే ప్రతీకాత్మకం. ప్రసాద్ తన నాటకాల్లో చక్కని గీతాలు వ్రాశాడు. సాహిత్యంగా అవి చాలా గొప్పవి. ప్రసాద్ యుగపు ఇతర నాటకాలు - పౌరాణికాలు అనేకం రచింపబడ్డాయి. కాని [illegible]

వ్రాసిన 'తిలోత్తమ' కూడా సాహిత్యదృష్టిలో చెప్పదగినవి. చారిత్రికనాటకాల్లో చెప్పదగినవి సుదర్శన్ వ్రాసిన 'దయానంద', కేచనశర్మ ఉగ్ర్ వ్రాసిన 'మహాత్మా ఈసా' జగన్నాథ్ ప్రసాద 'మిలింద్' వ్రాసిన 'ప్రతాప ప్రతిజ్ఞ' గోవిందదాస్ వ్రాసిన 'హర్ష'. సమస్యాపరక నాటకాల్లో - లక్ష్మీనారాయణ్ మిశ్ర్ వ్రాసిన 'సన్యాసి' 'రాక్షస్ కామందిర్' 'ముక్తికా రహస్య' నరేంద్ర వ్రాసిన 'నీచ్' చెప్పదగియున్నవి. ప్రహసనాలలో బద్రీనాథ్ భట్ట్ వ్రాసిన 'లబన్ ధోంధోం' 'వివాహ విజ్ఞాపన' మిస్ ఆమెంకన్ సుదర్శన వ్రాసిన 'ఆనరేరీ మేజిస్ట్రేటు' చెప్పదగియున్నవి. సంస్కృతం, బంగాలీ, ఆంగ్లభాషలనుంచి విరివిగా అనువాదాలు జరిగాయి. మోలియర్, టాల్‌స్టాయ్, గాల్సవర్దీ, మేటర్లింక్, శిల్లర్, డి. యల్. రాయ్, రవీంద్రనాథ్ ఠాకుర్ మొదలైనవారి నాటకాలకు అనువాదాలు జరిగాయి.

ప్రసాద్ తరువాత వచ్చిన పౌరాణికనాటకాలలో సేఠ్ గోవిందదాస్ వ్రాసిన 'కర్తవ్య' (రెండుభాగాలు) ఉదయశంకర్‌భట్ట్ వ్రాసిన అంబ, సగర్‌విజయ్, మత్స్యగంధ, విశ్వామిత్ర; చతురసేన్ శాస్త్రి వ్రాసిన 'మేఘనాద' మొదలైనవి చెప్పదగియున్నవి. ముఖ్యంగా పేర్కొనదగినవారు భట్ట్‌గారు. చారిత్రిక నాటకాల్లో చెప్పదగినవి - ఉదయశంకర్‌భట్ట్ వ్రాసిన 'సింధ్ పతన్'; చంద్రగుప్త విద్యాలంకార్ వ్రాసిన 'అశోక్', గోవిందవల్లభ్ పంత్ వ్రాసిన 'రాజముకుట్', ఉపేంద్రనాథ్ అశ్క్ వ్రాసిన 'జయ్-పరాజయ్' హరికృష్ణ ప్రేమీ వ్రాసిన 'రక్షాబంధన్, 'శివాసాధనా' 'ప్రతిశోధ్' 'ఆహుతి' 'మందిర్' లక్ష్మీనారాయణ మిశ్ర వ్రాసిన 'అశోక్' శేఠ్ గోవిందదాస్ వ్రాసిన 'కులీనత, శశిగుప్త' మొదలైనవి. పై రచయితల్లో ఎక్కువ వ్రాసినవారు, లోకప్రియులు హరికృష్ణ ప్రేమీగారు. ప్రతీకాత్మక నాటకాల్లో కమలకాంతవర్మ వ్రాసిన 'ప్రవాసి' సుమిత్రానందన్‌పంత్ వ్రాసిన 'జ్యోత్స్న' పేర్కొనదగి ఉన్నవి. సమస్యాత్మక నాటకాల్లో 'వికాస్', 'సేవాపద్' 'ప్రకాశ్' 'పృథ్వీనాథ్ శర్మగారి 'దువిధ' 'అపరాధి', అశ్క్ వ్రాసిన 'స్వర్గకీఝులక్' మొదలైనవి చెప్పదగినవి. ఈ యుగానికి చెందిన ముఖ్యనాటకకర్తలు లక్ష్మీనారాయణ్ మిశ్ర్, ఉపేంద్రనాథ్ అశ్క్, మొదలైనవారు. ఏకాంకికలు—ఏకాంకికలు వ్రాసినవారిలో భువనేశ్వర్ ప్రసాద్, గణేశ ప్రసాద్ ద్వివేదీ, రామకుమార్‌వర్మ, ఉదయశంకర్ భట్ట్, గోవిందదాస్, ఉపేంద్రనాథ్ అశ్క్ మొదలైనవారు ముఖ్యులు. భగవతీచరణ్ వర్మ, ఉదయశంకర్‌భట్ట్, హరికృష్ణప్రేమీ మొదలైనవారు గీతినాట్యాలు కూడా వ్రాశారు. 'జనమంచ్' (I P. T. A) బొంబాయిలో స్థాపించబడి నియాజ్ హైదర్, జాఫరీ మొదలైనవారు వ్రాసిన ఉర్దూనాటకాలు ఆడింది. కాని హిందీనాటకాలేమో ఆడలేదు. బంగాలీ జనమంచ్ (I. P. T. A.) 1943 లో స్థాపించబడి విజనభట్టాచార్య వ్రాసిన 'నవాన్న' ఆడింది. ఈ నాటకం జనానికి చాలా నచ్చింది.

ఆ సంస్థ పని చేయడం మానివేసిన తరువాత కూడా దానివల్ల ప్రభావితులైన తులసీలాహిడీ మొదలైనవారు వ్రాసిన 'ఛేనాతార్' 'దుఖేర్ ఈమాన్' మొదలైననాటకాలు చాలా జనప్రియమైనాయి. హిందీవారికి నాటకాలున్నాయి కాని స్థాయి కలిగిన నాటకరంగం లేదు. బంగాలీలకు మంచి నాటకరంగం కూడా ఉంది. ఇటీవల రెండు నాటకాలు 'నూతన యహూదీ' (శరణార్థులను గురించిన నాటకం) 'శామాలీ' (మధ్యవర్గ జీవితచిత్రం) చాలా రోజులు ఆడి జనామోదం పొందుతున్నాయి. చివరినాటకం వ్రాసింది 'నిరుపమాదేవి.'

నాటకరంగం వృద్ధి చెందనిదే నాటకరచన కూడా వృద్ధి చెందదనేవిషయం నిర్వివాదం. ఎలిజబెథ్ యుగంలో మంచి నాటకాలు విరివిగా వచ్చాయంటే కారణం ఆరోజుల్లో ఆంగ్లదేశంలో నాటకరంగం కూడా వృద్ధి చెందియుండటమే. ప్రజలు నాటకాలంటే శ్రద్ధ, ప్రేమ చూ[illegible] కూడా ఉంటే

తెలంగాణానాటకాలు

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు.

సాహిత్యజగత్తులో అనేకవిభాగము లున్నవి. వానిలో నాటకకళకు గలప్రాధాన్యము మఱియొకదాని కున్నట్లు కాన్పించదు. అది మానవుని మనోభావములను, జీవితవిధానమును స్పష్టపఱచుటకొక యమూల్యసాధనము. సామాజికుల నైసర్గికమనఃప్రవృత్తిని గడియలో త్రిప్పి వైచి యానందైకజగత్తులో సుఖానుభూతిని గలిగింపఁజేయును. ఈ శతాబ్దిలో నాటకములకు, సలక్షణ శ్రవ్యకావ్యములకు ప్రాధాన్యము తగ్గి సినిమాలకు, నవలలకు హెచ్చినది. ఎట్టి యర్థరహితములు గాని, వివేకరహితములు గాని వైనను, పై రెంటియందు చెల్లుబడిని పొంది వ్యాప్తిని గాంచుచున్నవి. జనులుగూడ వానినే కోరుచున్నారు. వ్యాప్తి నందిన నవల వెంటనే వెండితెరపై కెక్కి తీరును. నవలారచనమూనం దారితేరినవారు సినిమా నాటకములను స్వయముగానే రచియించి వానిని గూడ వ్యాప్తికిఁ దెచ్చుట గాంచుచున్నాము. దీని కొక ముఖ్యకారణము లేకపోలేదు. సామాన్యమానవుని నిత్యజీవితములోని ధర్మములను, ఆదర్శమును నాటకముద్వారా ప్రకటించినంత సుస్పష్టముగా శ్రవ్యకావ్యముద్వారా తెలుపుట సుకరము గాదు. కనుకనే సాహిత్యభాగములందు నాటకములకు ప్రాధాన్యము హెచ్చుగ నున్నది. నాటకము విషయములను కన్నులకు గట్టినట్లు సామాజికునకు గోచరింపజేసి యతనిని తన్మయునిగా నొనర్చి వైచును.

కళకు ముఖ్యఫలము శాశ్వతానంద మొసగూడుటయే. ఒకొక్కప్పుడు నాటకకళాప్రభావము ప్రేక్షకుని హృదయములో హత్తుకొని పోయి యతని జీవితపరిణామమునకే హేతు వగుట కద్దు. ఒకొక్కతఱి ప్రేక్షకుడు అనుకార్యుని తన్మయీభావమును చెంది రసానంద‒ ... క చూచు ... మగు

పనిపాటలచే నలసి సొలసిన మానవునికి క్షణకాలమైనను మనశ్శాంతి చేకూర్చునది నాటకకళ. "కవిః క్రాంతదర్శీ" అను నాభాణకము నాటకరచయితకే యొప్పును. అతడు సంఘమునకు మార్గదర్శి. నాటకరచన యెంత కష్టతరమో మహాకవి విశాఖదత్తుఁడు తన ముద్రారాక్షస నాటకమున నిరూపించి యున్నాడు:—

"కార్యోపక్షేప మాదౌ తను మపి రచయన్
　　తస్య విస్తార మిచ్ఛన్
బీజానాం గర్భితానాం ఫల మతిగహనం
　　గూఢ ముద్భేదయంశ్చ,
కుర్వన్ బుద్ధ్యా విమర్శం ప్రసృత మపి, పున
　　స్సంహరన్ కార్యజాతం
కర్తా వా నాటకానా మిమ మనుభవతి
　　క్లేశ మస్మద్విధో వా."

రాజ్యసంరక్షణ భారమును వహించిన మహామంత్రి సఫలీకృతుం డగుట కెట్టి క్లేశము ననుభవించునో నాటకకర్త గూడ నుదాత్త నాటకమును రచియించుట కంతటి క్లేశము ననుభవించునని సుసంగతముగా పై శ్లోకమున వివరింపబడినది.

అలౌకికవిషయములను సామాన్యమానవుని హృదయమునకు హత్తింపఁజేయుటకును, అతని మానసమున నౌన్నత్యమును గలుగఁజేయుటకును సాహిత్యప్రపంచమున నాటకమునకు మించినది మఱియొకటి కానరాదు. ఇట్టి నాటకముల రచన సంస్కృతములో నున్నంతవిరివిగా నితర ప్రపంచభాషలలో లేదనవచ్చును తెలుగు నాటకము లన్నియు దాదాపు లౌకిక విషయప్రధానములే యనవచ్చును. అవి తాత్కాలికానందమును మాత్రమే సినిమాదర్శనమునందువలె కలిగించును.

మానవుని జీవితమునకే యౌచిత్యము ప్రధానగుణ మైనపుడు జీవితప్రవృత్తిని ప్రకటించు కావ్యాదుల కది యుండుట యవసర మని

నకు గూడ నౌచిత్య మబ్బును. కనుక నన్ని యౌచిత్యములకును కేంద్ర మైనరసౌచిత్యము నకు భంగము వాటిల్ల జేయుటకన్న నాటకము నకు వేఱొండు దోషము లేదు. ఈవిషయము నే "అనౌచిత్యాదృతే నాన్య ద్రసభంగస్య కారణం" అని క్షేమేంద్రుడు చెప్పినాడు. అపూర్వభావనా కల్పనాగుణచేత కవి ప్రపంచ మునే యేలుచుండును. "కవితా యద్యస్తి రాజ్యేన కిం" అన్నా డొక మహాకవి.

ఉత్తమనాటకరచన యాంధ్రదేశమున నష్టశతాబ్దికి పూర్వము లేదు. నాటకపితామహు నితో నారంభమై క్రమముగ నభివృద్ధి నొందుచు గతశతాబ్దిలో నాటకములు కొల్లలుగ నవత రించినవి. వానిలో పైన వివరించిన స్థాయి నందుకో గల నాటకము లెన్ని యని విమర్శకులే నిర్ణయించుకొనవలెను.

తెలంగాణమునందు గత రెండు మూడు శతాబ్దులలో సంస్కృతకవులు కొందఱు నాటకకర్తలై వెలసినారు. అందు ముఖ్య ముగా పేర్కొనదగిన వారు వనపర్తి సంస్థాన ప్రభువులలో నొకరగు శ్రీ అష్టభాషా బహిరీ గోపాలరావుగారు. వీరు పదియేడవ శతాబ్ది మధ్యకాలమువారు. ఈ రాజకవి సంస్కృత కవిరాజై "రామచంద్రోదయము" అను నొక యమకకావ్యమును సంస్కృతమున ప్రౌఢ శైలిలో రచియించి యది సుబోధ మగుటకుగాను దాని వ్యాఖ్యను గూడ రచియించెను. శ్రవ్య కావ్యమేగాక "శృంగారమంజరీభాణము" అను నొక దృశ్యప్రబంధమును గూడ అయన రచియించినారు. ఈ రెండు గ్రంథములు ముద్రితములై సంస్థానపుస్తకాలయములో నున్నవి. ఎనిమిదిప్రాకృతభాషల నెరిగినవా డగుటచే నాతనికి "అష్టభాషా" అను బిరుదము వచ్చినది.

గత శతాబ్దిలోను, ఈ శతాబ్దిలోను, గద్వాల, వనపర్తి, సురపురము, ఆత్మకూరు, గోపాలపేట మున్నగుసంస్థానములందు శాస్త్ర విద్వాంసులు, కవులు వెలసినారు. తెలంగాణ వనపర్తిలో శ్రీ మాసదుర్గము కృష్ణమాచార్యులు మున్నగువారు అనర్గళ మైనసంస్కృతకవితాధా రచే తెలంగాణమున నే గాక భారతదేశమున పలుతావుల పండితుల నలరించినారు. ఇలాగే తెలుగు కవులు గూడ ప్రౌఢశైలిని బహుళ గ్రంథములు రచియించినవా రనేకు లీ సీమలో నున్నారు.

నాటకకర్తలనుగూర్చి చెప్పవలసి వచ్చి నపుడు తెలంగాణమునందు కొందఱు ఈ శతా బ్దిలో సంస్కృత నాటకములను తెనిగించిన వా రున్నారు. వారిలో కీర్తిశేషులు మాదిరాజు విశ్వనాథరావుగారు కాళిదాస శాకుంతలమును తెనిగించిరి. అది అముద్రితము. నేను, వారును కలిసి బిల్హణుని "కర్ణసుందరి" అను నాటికను తెనిగించితిమి. అది ముద్రితము.

ఈ శతాబ్దిలో తెలంగాణమున స్వతంత్ర నాటకములు అవతరించినవి కాని, ఇతర సాహిత్య విభాగముల కున్న రచనావ్యాప్తి నాటకవిభాగమునకు లేదు. ఉత్తమ నాటక స్థాయికి చెందినవి తెలంగాణమున చాల కొద్దిగ నున్నవి. వనపర్తి వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీ మాదిరాజు విశ్వనాథరావుగారి 'ఉచ్చల' నాటకము, కీర్తిశేషులు శ్రీ సురవరం ప్రతాప రెడ్డిగారి "తుకారాం" నాటకము ఉత్తమ శ్రేణికి చెందినవి. శ్రీ ప్రతాపరెడ్డిగారు నాటక రచనయందే కాక వివిధసాహిత్యప్రక్రియలను స్వీకరించి వానిని పరాకాష్ఠ నందించిన సహజ ప్రతిభాపాండితీవిలసితుడు. ఈయన త్రొక్కని సాహితీపథము లేదు.

సురవరంవారు, మాదిరాజు వారల తరువాత ఎన్నుకోదగిన నాటకకర్తలు కొందఱు గలరు. వారు రచించిన నాటకములలో శిష్టవ్యావహారిక భాష వాడబడినది. వానిలో కొన్ని తెలంగాణ మున నచ్చటచ్చట ప్రదర్శింపబడి రసికుల హృదయములను చూఱగొన్నవి. అట్టి నాటక రచయితలలో ఎన్నుకోదగిన వారు శ్రీ భాగి నారాయణమూ[illegible]గారు. వీరు [illegible]గమ మైనవా[illegible]

ప్రాతనాటకాలు :

ధర్మవరంనుంచి గురజాడవరకు

శ్రీ బి. రామరాజుగారు.

ఉభయభాషా సాహిత్యములందు కొంచెమైనను ప్రవేశముగల ఒక వ్యక్తిని సంస్కృతములో గొప్పకవి యెవరని యడిగిన నాతడు వెంబడే వాల్మీకివ్యాసాదుల నటు విడిచి కవికులగురువు కాళిదాసును స్మరించును. ఆతని గొప్ప రచన శాకుంతల మని చెప్పును. అటులనే ఆంగ్ల సాహిత్య పరిజ్ఞాన మున్నవాని నడిగిన నాతడు తడుముకొనక షేక్స్పియరు పేరు చెప్పి తన కభిమాన పాత్రములైన షేక్స్పియరు నాటకముల నుదాహరించును. ఇట్లే గొప్ప భాషలందన్నింట నాటకకర్తలెవరో ఆయా సాహిత్య గగనముల రవిచంద్రులవలె భాసింతురు. కనుకనే చదువునకు "నాటకాంతం హి సాహిత్య" మనియు రచనకుగూడ "నాటకాంతం హి కవిత్వ" మనియు పరాకాష్ఠ పరిమాణములు నిర్ణయమైనవి. అది యేమి విపరీతమో కాని పైమాటలు తెలుగున కేమాత్రము సరిపడవు. ఆంధ్రవాఙ్మయ పూర్వపరిస్థితులు చూచి "ప్రబంధాంతం హి సాహిత్య" మనియో, "ప్రబంధాంతం హి కవిత్వ" మనియో చెప్పుకొనవలెను. ప్రబంధములపై మక్కువ చూపలేనివారు ప్రబంధ మనుచోట పురాణమనుకొందురు. అంతే కాని తెలుగునాట నాటకముల దడవుటకవకాశమే లేదు. దీనినిబట్టి నాటకాంతంహి తెలుగు కవిత్వము రాలేదనియో లేక ఆ పరిస్థితి దాటి అంతకన్న మిన్నగా పెరిగిపోయినదనియో చెప్పవలెను. ఇంతకు చెప్పదలచినదేమన నాటకరచన తెలుగు సాహిత్యమునకు కొలతబద్ద కాలేకపోయిన దనుటయే.

నేను తెలుగున నాటకములే లేవుండె ననుట

రాజకళింగ గంగుకథ వేములవాడ

నాటకము

"కామవల్లీ మహాతల్లి కైటభారి, వలపువాడుచు వచ్చు జక్కుల పురంధ్రి"ని మనకు సాక్షాత్కరింప జేసినను, బాలసరస్వతివంటి యుద్దండ పండితుడు "కవిసమోహితరంగకాముదీనామ నాటకవిధాన ప్రతిష్ఠాఘనుండ"నని మీసముపై చేయి వైచినను, "ఘటియించినావు ద్రాక్షాపాకముగ బహునాటకముల సమున్నతి జెలంగి" యని కుంకుర్తివారు పొగడ్త లందికొన్నను, ఇటు సంస్కృతముగాని అటు ఇంగ్లీషుకాని చదువుకొన్న మనకు ఘనపూర్వుల మాట లీ విషయమున చక్కని నాటకముల సాక్షాత్కరింపజేయలేవు. మన కున్నవి యక్షగానములు, భాగోతములు, తోలుబొమ్మలు. వాని చరిత్రయే వేరు. ఏమైన నేమి? తెలుగువారి నాటకములవే యన్నచో నాటకాంతం హి యనుమాట మన కర్థములేని దగును.

ఆంధ్రవాఙ్మయ చరిత్రమును పరిశీలించిన మన తొలియుగ మంతయు ననువాద యుగమే కదా? నాటకముల మనవా రనువాదమైన చేయలేదెందుకో? అనువాదయుగము దాటి కావ్యయుగము ప్రబంధయుగమున కాలూనినను సంస్కృతమూలకముగు నితివృత్తముతో నాటకములను కల్పించుటయైన చేయలేదే! ఏమో వారి కాపద్ధతి నచ్చలేదేమో యనుకొని తృప్తిపడెద మన్న సంస్కృతమున నాటకములుగానున్న వానిని బలవంతముగా మనవారు ప్రబంధీకరించిరి. పిల్లలమర్రివారి శృంగార శాకుంతలము, నందిమల్లయ ఘంటసింగయల ప్రబోధ చంద్రోదయాదు లందు కుదాహరణములు. ఇంత ఎందులకు? ప్రతాపరుద్రీయమును తెనుగున నందించిన నరసభూపాలీయకారుడు మనకు నాటకములు లేవన్నట్లు తన గ్రంథమున నాటక ప్రకరణమును తడవినాడు కాడు. దేశ

రంజకములు, కాలేకపోయినవి. ఒకవేళ నవి ప్రజారంజకము లని యనుకొన్నను వాని వికాసము సంపూర్ణముగ జరుగలేదు. నిజమైన తెలుగు నాటకము పూర్వపు దేశీయరచనల క్రమపరిణామ రూపమున కనీసము ఆధునిక యుగమందైన నవతరించ లేకపోయినది. ఒకవేళ నట్లవతరించి యుండిన 'నాటకాంతం హి కవిత్వ'మను మాట తెలుగు విషయమునను సార్థక మయ్యెడిది. కాని తెలుగువారి కాయదృష్టములేదు. నాటక సాహిత్యము నభివృద్ధిపరుప వీలున్న నాటి మన పూర్వు లాపనికి పూనుకొన లేదు. ఆధునిక యుగమున కొందరు పూనుకొని సంస్కృతానువాదములందో ఆంగ్లానువాదములందో తమ శక్తిని ధారపోసిరి. ఎంత శ్రమపడిన నేమి? అది యెరవుదెచ్చుకొన్న సొమ్మాయెను. మరికొందరు స్వతంత్రనాటకములు కూడ రచించిరి. కాని వానియందు సంస్కృతాంగ్ల ప్రభావము లేక పోలేదు. వారి స్వాతంత్ర్యదీక్ష ఇటు సంస్కృతమునో అటు ఆంగ్లమునో చూచి తెచ్చిపెట్టుకొన్నట్లున్నది. అచ్చపు తెలుగుతన మొలుకునది ఒక్క నాటకమైనను లేదని చెప్ప సాహసించినందుకు నాకే సిగ్గగుచున్నది. ముందుకూడ అట్టివి యుద్భవింపకపోవచ్చును. కారణము నాటకవికాసమున కికముందు అవకాశము లేకపోవుటయే. నాటకమన సంపూర్ణనాటక మని నా భావము. ఏకాంకికవంటివి కావుసుమా! ఈ కాలజ్ఞానతత్వ మేమిటని మీ కాశ్చర్యము కలుగవచ్చును. సినిమా వచ్చినపిమ్మట పూర్వ యక్షగానము లటు విడిచి శిష్టులు రచించిన తెలుగు స్వతంత్రనాటకముల కెగతి పట్టినదో మీ రెరుగనిది కాదు. అవకాశముండగనె పరాకాష్ఠ నందుకొనజాలనివి ముందెప్పుడో (ఇంకను సినిమాకళ దినదిన మభివృద్ధిగాంచుచుండ) అట్టి గౌరవము నందుకొనవచ్చునని తలంచుట అత్యాశ గాక మరేమిటి? వేరవిధమున నౌన్నత్యమునకు వచ్చుట లెక్కకాదు. నాటకమన తెలుగువారి ప్రత్యేకత, వారి సంస్కృతి చాటగల పూర్వకాలపు దేశిరచనల క్రమపరిణామ రూపమైన రూపక మని నా భావము.

ఇక మిగిలినవి సంస్కృతాంగ్ల ప్రభావితములైనను స్వతంత్రములగు తెలుగునాటకములు. వాని పుట్టుపూర్వములు ముచ్చటించుకొనుటయే ప్రకృతాంశము. తెలుగు స్వతంత్ర నాటకములకు పూర్వరంగము అనువాద నాటకములు. ఈ రెంటికిని జన్మకారణము లుత్తరాదినుండి వచ్చిన ధార్వాడ కంపెనీవంటి తెరల నాటక సమాజములే. మహారాష్ట్ర హిందీనాటక కంపెనీలకు మక్కికిమక్కిగా తెలుగురంగము ఆవేశముతో సిద్ధమై సాంకర్యము వహించి జాతీయత లేనిదైనది. ఇంకొక విశేషము. మనవారికి నటనాభినివేశము తొలుత బుట్టి నాట్యరచనా కుతూహలము వెనుక నంకురించుట అందువలననే మన నాటకము సాహిత్యమున పరాంకోటి నందలేదేమో!

స్వతంత్రాంధ్ర నాటకములలో మొదటిది వావిలాల వాసుదేవశాస్త్రిగారు రచించిన 'నందకరాజ్యము.' దీని ప్రచురణము 1880 లో జరిగినది. "నేట గీతమంజ దీనిని వ్రాయంగ, మంచి దంచు తోచె మదిని నా" కని శాస్త్రిగారనిరి. గీతనాటకములకు నందకరాజ్య మంకురార్పణ మొనరించినది. పీఠికలో శ్రీ శాస్త్రిగారు తమ యుద్దేశ మిట్లు సెలవిచ్చిరి. "ఇది నేను వ్రాయుటకు కలిగిన ముఖ్యోద్దేశము మన వారిలో అంగలో బ్రాహ్మణులలో బహుతరముగా గాన్పించునట్టి యైకమత్యంబును సర్వవిధంబుల స్వీకరించి దానివల్ల మన మెల్ల మేలు వడయ గోరవలయునని యెఱింగించుటె కాని మఱియొకటి కాదని స్పష్టముగా జెప్పుచున్నాడను. ఈ సంగతినే పాడిమాటలలో తెలియజేయక కథ యొకటి కల్పించి యందులో పరస్పర వైరములు పెంచినవారు శిక్షింపబడినట్లు కూర్చుట మంచి దని యెంచి యిట్టినా యభిప్రాయంబునే మనవారెల్లను గైకొందురని తలంచి నాటకధోరణిని వ్రాసితిని." గీతనాటక మగుటచే గాబోలును శ్రీ ధర్మవరము కృష్ణమాచార్యులవా రొక కరపత్రములో "ఈ సభ (సరసవినో

తరువాతివారే. ఇంచుమించుగా వీరందరును సమకాలీనులు. వీరి తరువాత నొక దశాబ్దము నకు రంగమునకు వచ్చినది శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు, చిలకమర్తి లక్ష్మీనరసింహముగారలు. ఈ యైదుగురిలో చివరవారగు చిలకమర్తివారి నాటకములకు కలిగిన ప్రచారము మిన్న. ధర్మవరము, చిలకమర్తి, కోలాచలం, వేదంవారిని వరుసగా కవిత్వవేదిగారు కవిత్వ ప్రాధాన్యమున తెలుగునాటక సాహిత్యమందు షేక్స్పియర్, మార్లో, బెంజాన్సన్, వెబ్స్టర్‌లని చెప్పిరి. పాశ్చాత్యులతో పోలికలెట్లున్నను ఈ నలుగురు నాటకకర్తలు ప్రముఖులని చెప్పక తప్పదు ఈ నలుగురికి తోడుగా పానుగంటివారిని, శ్రీపాదవారిని, తిరుపతి వేంకటకవులను, బలిజేపల్లిని చేర్చినచో తెలుగు ప్రాచీననాటక సంపూర్ణస్వరూపము మన కన్నులయెదుట నుండును. వీరే కాక పలువురు నాటకరచయితలు వెలసిరి. సుమారు వేయి నాటకములు వచ్చినవి. వాని నన్నింటిని దడవనక్కర లేదు. అష్టదిగ్గజముల రచనలు ప్రబంధశాఖ కంతటికి ప్రాతినిధ్యము వహించినటుల పైనాటకకారుల నాటకములను మన పూర్వపు తెలుగు నాటకములకు తలమానికములుగా స్వీకరింపవచ్చును.

ప్రబంధములకు కవితాపితామహుడు అల్లసాని పెద్దన యెటులో నాటకములకు ఆంధ్ర నాటక కవితాపితామహుడు ధర్మవరము రామకృష్ణమాచార్యులవారటుల తెలుగులో తొలి స్వతంత్ర నాటకము ఆచార్యులవారి చిత్రనళీయమని ఇదివరకే తెలిసికొంటిమి. ఆ తరువాత విషాదసారంగధరము, పాదుకాపట్టాభిషేకము, ప్రహ్లాద, మోహినీ రుక్మాంగద, పాంచాలీ స్వయంవరము, రోషనారా శివాజీ, అజామిళ మున్నగు సుమారు ముప్పది నాటకములు రచించిరి. 1910 లో గద్వాలరాజుగారాచార్యుల వారికి రత్నస్థగితమగు పతకముతో "ఆంధ్ర నాటకకవితాపితామహ" బిరుదు నొసంగిరి.

గొప్ప నట
కుడు,

ర్యులవారి నాటకము లన్ని ఒకయెత్తు. విషాద సారంగధరము ఇంకొకయెత్తు మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని యను భారతీయ సంప్రదాయమునకు విరుద్ధముగ పాశ్చాత్య నాటక ప్రభావితులైన ఆచార్యులవారు సహజముగా సుఖాంతములగు సారంగధర నాటకమును విషాదాంత మొనర్చిరి. ఆ నాటకము తో నొక్కుమ్మడి పెద్ద దుమారము బయలుదేరినది. మోదాంత ఖేదాంత నాటక విమర్శలు తర్జనభర్జనలు మిన్నుముట్టినవి. ఖేదాంత నాటకములతోపాటు అంకమందలి కథ రంగములుగా విభజించెడు పాశ్చాత్య సంప్రదాయమును కూడ ఆచార్యులవారే ప్రవేశపెట్టిరి. పద్యములు పాటలు లేకుండ కేవల వచన నాటకము వ్రాసిన కీర్తికూడ ఆచార్యులవారికే దక్కినది. వారి "అజామిళము" వచన నాటకము. ఇదే కాలమున శ్రీ కోలాచలం శ్రీనివాసరావుగారు 'సుమనోరమ' నాటక సంఘమును స్థాపించి ఆచార్యులవారివలెనే సుమారు ముప్పది నాటకములు రచించిరి. పాదుకాపట్టాభిషేకము, లంకాదహనము, కీచకవధ, హరిశ్చంద్ర, రామరాజుచరిత్ర, మైసూరురాజ్యము, చాందుబీబీ, కుశలవ మున్నగు నాటకములు విద్యావంతులగు నటులచే నభినయింపబడి ఖ్యాతి కెక్కినవి. కృష్ణమాచార్యులవారి చిత్రనళీయమెంత పేరు సంపాదించినదో శ్రీనివాసరావు గారి రామరాజు చరిత్ర మంత కీర్తిగడించినది. శ్రీనివాసరావుగారుకూడ ఆచార్యులవారివలెనే సుప్రసిద్ధనటులు కూడ. పనికిరాని ప్రాంత సంప్రదాయములైన స్థాపనాదులు విడిచిపెట్టుటయందు అంక విభజనవంటి పాశ్చాత్య పద్ధతుల ప్రవేశపెట్టుటయందును, శ్రీనివాసరావుగారు ఆచార్యులవారికి తోడుపోయిరి. కాని నాటకములు విషాదాంతములు చేయుట పాత్రోచిత భాషావాదమున వ్యావహారికము నుపయోగించుట శ్రీనివాసరావుగారి కనభిమతములు. నాటక చరిత్రమున వీరిరువురొక్క ప్రక్క నుండదగినవారగుట గుణదోష విచారమున నిరువుర నొకకడ చేర్చవచ్చును.

పద్ధతుల సమ్మేళన మొనర్చు భావము కలవారగుటచేతను, తమ నాటకములను తామే యాడింపవలసిన భారమును పూనినవారగుటచేతను నిరువురికి పోలిక లెక్కువగా నున్నవి. ఇరువురు కవులపై ప్రబంధవాఙ్మయ ప్రభావ మెక్కువగా పడినట్లున్నది. నాటకములందు ప్రబంధశైలితో పద్యము లొకరిని మించి యొకరు వ్రాయబూనుకొనిరి. పద్యములతోపాటు డైలాగులు, పాటలు కూడ విపరీతముగా ప్రవేశపెట్టిరి. వారి సంగీతపాటవము చూపుటకు సీసపద్యములను రాగమాలికలుగా పాడునటుల ఆయారాగముల పేరులుకూడ మెలపరగా చేర్చిరి. వచన మెక్కువగా వాడబడిన పాద సారంగధర నాటకమున చంపకమాలాది వివిధపద్యములు భుజంగప్రయాతాది వివిధవృత్తములు, ద్విపదాది దేశిఛందములు, డైలాగులు, దరువులు మున్నగునవి శతాధికముగా నున్నవి. ఇక శైలికై యుదాహరణముగా నొక పద్యమును ఒక డైలాగును సూచింపను. చిత్రనళీయమున నొక పద్యము.

"బళి ఈ కంటిని గంటి సప్తజలధి
ప్రావేష్టితాఖండభూ
లలనాధీశ కిరీట వారిరుహగో
లంబాయమానప్రభో
జ్జ్వలితారిందమనూపురాత్తపదసే
వాప్రీతగోత్రాధవున్
నళభూమీధవు నాశ్రితౌఘ కరుణా
సవ్యప్రభామాధవున్."

సారంగధరలో నొక డైలాగు.

మోహనరాగము-ఆదితాళము.

రాజు:- శరధరోద్యగ రోజ-సరోజవిలోచనా కడుబిరాన వత్తునె సేసు-నా ॥పల్లవి॥

చిత్రాంగి:- వసుధాధవర రాజపరాజిత మన్మథా కనికరింపగ భారమాయె నే-వర ॥ప॥

కోలాచలంవారి పాదుకాపట్టాభిషేకమున పద్యముల సంఖ్య నూటికి వచ్చినది అనుబంధమున నున్నపాటల సంఖ్య వేరు. శైలీవిషయమున వీరు పైవారి కొంగును తీసిపోవరుగనుక ములు పాటలుకూడ లేకపోలేదు. వీరి నాటకములలో విస్తరదోషముకూడ కానవచ్చును. చెప్పవలసినదానికన్న హెచ్చుగా కవిగాని, పాత్రలుగాని చెప్పుటయే విస్తరదోషము. ఆచార్యులవారి చిత్రనళీయమున భీమపుర వర్ణనము హరిణగతి రగడలో రెండు పుటల యుపన్యాసము. దమయంతి అరణ్యరోదనము రెండు పుటలు. సారంగధరమున చిట్టచివరన మూడు పుటల ద్విపదకావ్యము. ఆనాటి ప్రేక్షకులకు నటకులకు విసరిపోయినను నేడవి కొంత కష్టము కలిగించుననుటలో సందేహముండదు. ఏదియెట్లున్నను నాటకములను తెలుగులో వ్రాయుటకు పునాదులు వేసిన ఆ యిరువురు ర[..]గేసరులును మనకు మాన్యులు. తొలినాటక చరిత్రాకాశమున వారిరువురు సూర్యచంద్రులు.

తెలుగు నాటకములలో రెండవ పద్ధతి ఉద్దండ పండితులు అపరమల్లినాథులునగు శ్రీ వేదం వెంకటరాయశాస్త్రిగారితో మొదలైనది. వీరు సుమారు ముప్పది సంవత్సరములు సంస్కృతాంధ్రనాటకముల తమ శిష్యవర్గముతో ప్రదర్శింపజేసి నాటకరంగమున కొక వైశిష్ట్యము దెచ్చిన కళాహృదయులు. ఈ పుంభావసరస్వతి రచించినవి ప్రతాపరుద్రీయము, ఉషా, బొబ్బిలియుద్ధ నాటకములు. ఈ మూడును మూడురత్నము లైనను ప్రతాపరుద్రీయము వానియందనర్ఘరత్నము. పాత్రౌచిత్య పోషణమునకై సంస్కృతనాటకములందు ప్రాకృత ముపయోగించినటులే తెలుగు నాటకము లందును ఆయాపాత్రముల ననుసరించి వ్యావహారికము నుపయోగింప వచ్చుననెడు సిద్ధాంతమును ప్రతిపాదించిన గౌరవము శాస్త్రిగారికి దక్కినది. వీరి క్రొత్తమార్గము కొందఱు కేవల గ్రాంథికవాదులకు కోపకారణమైనను ప్రతాపరుద్రీయ నాటకమునకు కావలసినంత ప్రఖ్యాతి గొనితెచ్చినది. అది "పండితమానుల గుండెదిగులు"గా నున్నది. కథావిస్తరణమున, రసవత్తర సన్నివేశ కల్పనమున, సంవాద నిర్వహణము[...] గారికి శా[...]

ప్రతిభాసంపద కిట్టి ఘట్టములే తార్కాణలు. ధీరశాంతుడగు యుగంధరు డెక్కడ? ఉన్మత్త వేషమున ఢిల్లీవీథులందు దిరుగుచు "ఢిల్లీసుల్తాన్ పట్టుకపోతాన్" అని కేకలువేయు టెక్కడ? రెండు విరుద్ధపాత్రముల గుణము లేకముఖమున సంఘటించి రసభంగమునకు జడులు రసపోషణము గావించిన వారి ప్రజ్ఞ అనితరసాధ్యము.[1] కథావిస్తరణమునకు, సాంద్రతకు ప్రతాపరుద్రీయమంతయు నుదాహరణమే. నాటకమంతయు ప్రదర్శింపదలంచిన రెండు దినములు కావలయును. ఒక్కనాడును ప్రదర్శింపవచ్చును, దానికై మొదటి రెండంకములును చివర రెండంకములును తీసివేయవలెను. ఐనను కథామాత్రము తెగిపోవదు. ప్రతాపరుద్రీయమున రసము ధర్మవీరము. బొబ్బిలి నాటకమున రసము యుద్ధవీరము శాస్త్రిగారికి మొదగా వీరరసాభినివేశ మెక్కుడుగా దోచును. ఉషానాటకము శృంగారవీరముల రెంటిని సంతరించుకొన్నది. రసప్రకర్షమున సామాజికనిష్ఠ కెంత ప్రాధాన్యమున్నదో విజ్ఞు లెరుగనిది కాదు. ఈ దృష్టిలో సామాజిక మనోరంజనమున కనువగు కల్పనములు సంఘటనలు వారి నాటకములందు పెక్కులున్నవి. ప్రతాపరుద్రీయమందలి పేరిగాని సారస్యగ్రహణ పరీక్షాఘట్టము, వాని రాజభోగానుభవ కథ, ఎల్లికి జోస్యము చెప్పెడు ఘట్టము, బొబ్బిలి యుద్ధమున పౌరులు బ్రాహ్మణులతో సంభాషించిన పట్టులు, ఉషాపరిణయమున కరేణుకావృత్తాంతము మున్నగునవి ట్టివే. పూర్వనాటకకారుల పాటలవలెగాక వేదమువా రుపయోగించిన జానపదగీతములు పాటలు రసానుగుణముగను, పాత్రానుగుణముగనున్నవి. సంస్కృతనాటక ప్రభావము బాగుగా పడి యందుననేమో శాస్త్రిగారు నాందీ ప్రస్తావనల విడువలేరి. పద్యములు కూడ సగరశేముగా లేవు. వారి పద్యములకన్న పాటలే ప్రశస్తముగా నున్నవి. శ్రీ దివాకర్లవారన్నట్లు వారి శైలిలో "గాంభీర్యమున్నంత మార్దవము లేదు; ప్రౌఢిమయున్నంత ప్రసన్నత లేదు." దీనికి ఉషా నాట

అనిరుద్ధుడు

"మృషావలగ్న జిల్గుపైట
మించు సన్నమంచగున్
ధృషాత్తిదట్టమన్న సంజ
జాజులోని రేకకున్
తృషాకృదోష్ఠి భూషణాళి
గెక్కులున్ మెఱుంగు నా
నుషావతార మంచు గాంత
నూహ సేయుదున్ సఖా."

ఆముక్తమాల్యద వ్యాఖ్యాత కీశైలి పట్టువడుట అసహజము కాదు. ఏది యెట్లున్నను తెలుగు నాటకములందు పాత్రోచిత భాషను ప్రవేశింపజేసి వాని వికాసమునకు శ్రమపడిన వారు శాస్త్రిగారు. వారొనర్చిన దోహదమున తెలుగునాటక నవమల్లిక చివురించినది. ఇక మొగ్గదొడిగి వికసించి సౌరభముల వెదజల్లు కాలము తరువాత.

ఇప్పటికి తెలుగు నాటకముల కబ్బిన విలక్షణగుణములు మూడు. మొదటిది పురాతన సంప్రదాయములగు నాందీ ప్రస్తావనల విడుచుటయేగాక పాశ్చాత్య సంప్రదాయములగు అంకవిభజనము, ఖేదాంత నాటక రచనకు చేయి చేసికొనుట. రెండవది వచననాటకావతారోపణము. మూడవది పాత్రోచితభాష; నాటక వికాసమున సారళ్యము కలుగుట ఇంకొక ముందడుగు. చిలకమర్తివారు, తిరుపతి వేంకటకవులు చేసిన దీ ఘనకార్యమే. ఇంతవరకు రచియింపబడిన నాటకములందలి పద్యము గద్యము రెండును ప్రబంధధోరణికి దగ్గరగా నున్నటుల మనవిచేసితిని. "నాటకములోపాడే పద్యాలకు (పురాణాలలోవలె) ఎవరూ అర్థము చెప్పరు. కావున నాటకాలలో సంభాషణ పాఠం అప్పగించినట్లుగాక మాట వెనినప్పుడల్లా వెంటనే దాని అర్థము అందరి మనస్సులలోను స్ఫురించునట్లుండవలెను. లేకున్న నాటకముల వల్ల లాభమేలే"దన్న గిడుగు రామమూర్తి పంతులుగారి మాట వేదవాక్యముగంటిది. సామాన్య జనమును దృశ్యమాత్రమున జేయుశక్తి మన నాటకముల కలవడినద

ప్రసన్నతను గొనివచ్చినది తొలుత చిలకమర్తి వారు. కీచకవధ వారి మొదటి నాటకము. ఆతరువాత ద్రౌపదీపరిణయము, శ్రీ రామజననము, గయోపాఖ్యానము, పారిజాతాపహరణము, ప్రసన్నయాదవము, ప్రచండయాదవము మొదలుగా గలనాటకములు రచించిరి. చిలకమర్తివారి నాటకములు యావదాంధ్రదేశమున ప్రాకిపోయినవి. గయోపాఖ్యాన మాడబడని గ్రామము లేదన్న నతిశయోక్తి కాదు. బందరు రామమోహన థియేట్రికల్ కంపెనివారికి ప్రతినరక చతుర్దశి నాడు నరకాసురవధ నాడుట యాచారమై పోయినదట. చిలకమర్తివారుకూడ కందుకూరి వీరేశలింగం పంతులుగారివలెనే సంఘసంస్కార శ్రేయోభిలాషులగుట నాటకముల నా యుద్దేశముతో రచించిరి. కనుకనే సామాన్య జనావబోధ మగుటకు ప్రసాదగుణముగల శైలిని వాడియుండురు. గయోపాఖ్యానము లక్షన్నర ప్రతు లమ్ముడు బోయినవట. ఈ నాటక మింత బహుజనామోదము బడయుటకు ప్రథమ కారణము శైలీసారళ్యము. రెండవది చమత్కారమైన కథావస్తువు. గయోపాఖ్యానకథ కల్పితము. కృష్ణార్జున యుద్ధము భారతమున లేదు. చరిగొండ ధర్మన వ్రాసిన చిత్రభారతమున నీ కథాచ్ఛాయయున్నది. ఆదియాతగా నాదిండ్ల గోపమంత్రి శ్రీ కృష్ణార్జున సంవాద మనుద్విపద కావ్యము వ్రాసెను. తరువాత వెంకటరామ ప్రధాని, కస్తూరి రంగకవి, రామయామాత్యుడు మున్నగువారు పద్యకావ్యములుగా వ్రాసిరి. చిలకమర్తివారి గయోపాఖ్యానములోని ప్రసిద్ధ పద్యము లన్నియు రామయామాత్య కృతినుండి సంగ్రహింపబడినవే. ధేనువుకొండ తిమ్మయ యనునాత డీ కథను జంగంకథగా పాటక జనమునందు వ్యాప్తము చేసెను. పురాణ కథల కన్న నీ కల్పనాకథ ప్రజాసామాన్యము నెక్కువగా నాకర్షించినది. ఇటుల నీ రెండు గుణములు కలిసిపోయినవి. ద్రాక్షాపాకములో నుప్రసన్న శైలితో నాటకపద్యముల నడిపించుటలో లక్ష్మీనరసింహముగా రద్భుతశక్తి ప్రదర్శించిరి. అక్రూరు డర్జునునకు శ్రీకృష్ణసందేశము

పడుచుదనపు బింకమ్ములు విడువు మనియె
తలకుమీరిన పనిచేయ దగని దనియె."

ఇంత ప్రసన్నశైలి నాటకరంగమున నితఃపూర్వము కానరాదుగదా! అక్రూరునితో ధర్మరాజు

సీ. 'నళినగర్భునిగన్న నారాయణుడు తాను
బాంధవుం డగుట మాభాగ్య మనుము''

అను పద్యము, రోషావిష్టుడైన శ్రీ కృష్ణుడు సుభద్రతో

సీ. ''నీనాథునకు నేను మేనమఱందినై
యుదయంబు నొందుట యొక్క తప్పు''

అనుపద్యము, శ్రీకృష్ణుని నర్జును డధిక్షేపించుచు

సీ. ''అల్లుడా రమ్మని యాదరంబున బిల్వ
బంపుమామను బట్టి చంపగలమె.''

అను పద్యముల నూరూర కూనిరాగము లాలపించు వారిని స్వయముగా నేను చూచితిని. కృష్ణార్జునుల సంవాదము కొంత పొడుగైనను సున్నితహాస్య ముండుటచేతను, ప్రసన్నశైలి చేతను రక్తికట్టినది. చిలకమర్తివారి తరువాత ప్రసన్న శైలిలో నాటకపద్యముల నడిపించిన వారు బాస కొక మీసము చొప్పున పెంచిన తిరుపతి వేంకటకవులు. ఈ సమయమున శ్రీ కురుగంటివారి వాక్యములు గమనించ దగినవి. "పాండవవిజయం ఇతివృత్తంమాత్రం భారతంలోనిదే! కాని నాటకానికి కావలసిన స్వల్పమైన మార్పులను చేసి తిక్కన భారతరచనలో ఎంత ప్రతిభా కళాకౌశలము చూపించినాడో అంత ప్రతిభా చమత్కారాల నుపయోగించి రచించారు ఈకవు లీ నాటకం. పాండవ విజయ నాటకం ఆంధ్రభాషకు ఒక అమూల్యాలంకారం......దీనిలో రసవంతము కాని ఘట్టం లేదు. ఎట్టిమార్పు చెయ్యకుండా ఏమాత్రము వదలకుండా రంగంమీద నాట్య మాడడాని కనువైనది''—వారి పాండవ నాటకములందే కాదు. వారి సాహిత్య[illegible] నీ ప్రసన్నత[illegible]

లందును లేవేమో! ఉదాహరణమునకుగా పాండవవిజయము తీసిచూడుడు. ఆ నాటకమున మొత్తము 386 పద్యము లున్నవి. ఇన్ని పద్యములు చదువుటకు రాక్షసశక్తిగల నటకులు గావలెను. పూర్వ మట్టు లుండెడివారు. ఇప్పుడది యమానుషము. ఎటులైననేమి ఇప్పటికి నాటకమునందు సారళ్యము వచ్చినది. సహజత ఇంకను రాలేదు.

నాటకములందు సహజత ప్రవేశించినది హాస్యచతురానన పానుగంటి లక్ష్మీనరసింహము గారితో. పానుగంటివారి కృషితో నాటకమునకు కించిల్లోపముగా సర్వాంగసౌందర్య మబ్బినట్లు చెప్పుకొనవచ్చును. పానుగంటివారు పదిపండ్రెండు నాటకములు వ్రాసిరి. కల్యాణ రాఘవము, పట్టభంగ రాఘవము, వనవాస రాఘవము, విజయ రాఘవము, రాధాకృష్ణ, సారంగధర, సరోజిని, నర్మదా పురుకుత్సీయము, విప్రనారాయణవంటి పౌరాణిక నాటకములు; ప్రచండచాణక్యము, చూడామణి వంటి చారిత్రక నాటకములు; కోకిల, సరస్వతి, వృద్ధవివాహము, మాలతీమాల, రాతి స్తంభము, కంఠాభరణమువంటి సాంఘిక నాటకములు వెలయించిరి. రాధాకృష్ణ వీరి నాటకములలో గొప్పదని కొందర భిప్రాయపడిరి. పౌరాణికములం దటులనే కావచ్చును. కాని వీరి 'కంఠాభరణము' నాటక సరస్వతికే కంఠాభరణము. నాటకమున పద్యము లుండవలెనా లేదా? ఉన్నను పద్యము లెట్లుండవలె నను మీమాంస చేసినవారు తొలుదొలుత పానుగంటివారే. పద్యములగురించియే ఇంత తీవ్రాభిప్రాయములు గల వీరి యెదుట నాటకమందలి పాటలప్రసక్తి యెత్తితిమా సాక్షిసంఘమున జంఘాల శాస్త్రి గారిచే మనము నోరెత్తకుండ నొక యుపన్యాసము వడ్డింతురు. సాక్షి ప్రథమ సంపుటమున నాటకముల గురించి రెండుపన్యాసముల భద్రపరచినారు. అవి చదివినచో నాటకముల గురించి వారి కెట్టి యభిప్రాయ ముండెడిదో

రచించుట

సహజోపమలు పొదివి ఎక్కడనోగాని అవసరమున్నచోటనే పద్యములను వాడిరి. అందులకే వీరి పద్యములు పండితపామర రంజకములైనవి. సంభాషణములు, సంఘటనములు, కథా సంవిధానము సహజముగా నుండును. హాస్యరసము నొప్పించుటలో వారికి పెట్టినది పేరు. సాక్షి వ్యాసములందీ రసము కొంచెము మితిమీరినదని విమర్శకులు తలంతురు. రసవిదులు సాక్షి వ్యాసములకన్న నెక్కుడుగా వారి నాటకములకే కేలెత్తుదురు. పానుగంటివారితో నాటక రచనాపద్ధతియందే మార్పు వచ్చుట మొత్తము మీద గమనింపదగిన విషయము.

నాటకమునకు సర్వాంగసౌందర్య మబ్బినది బలిజేపల్లివారివలన. ఒక్కసారి బలిజేపల్లి వారిని దలచుట యెట్లని మీ కనుమానము కలుగవచ్చును. ఈ మధ్యన కవిసార్వభౌమ శ్రీపాదవారి 'బొబ్బిలియుద్ధము' వంటి గొప్ప నాటకములు వచ్చినవి. వానిని నేను కాదనను. ఇంతవరకే వచ్చిన తరగతులందొక దానిలో నది చేరిపోవును. నాటక వికాసమున వచ్చిన వైలక్షణ్యముగదా మన కిట ప్రసక్తి. కనుకనే బలిజేపల్లివారివరకు నేను పెద్ద గంతువేయవలసి వచ్చినది. అటులైనచో బలిజేపల్లివారి ప్రత్యేకత యేమందురా? సర్వాంగసౌందర్యమే వారి ప్రత్యేకత. సర్వాంగసౌందర్యము గలిగిన స్త్రీ మూర్తిని చూచి ఈమె ప్రత్యేకత ఏమిటని ప్రశ్నించిన నేనేమి చెప్పను? పెద్దకన్ను లనగలను. తీర్చిదిద్దిన కనుబొమ లనగలను. కోటెపెట్టిన ముక్కందును. చక్కనిపలువరుస యందును. అందము గల మెడ యందును. తగిన శరీర సౌష్ఠవమందును. విలాసయానమందును. చివరకు సర్వాంగసౌందర్య మందును. ఇంతకన్న నేమన గలను? బలిజేపల్లివారి మొదటి నాటకము 'బుద్ధిమతీవిలాసము'. అది యంతగా చెప్పుకొనవలసినది కాదుగాని 1911 లో వెలువడిన వీరి రెండవ నాటకము "హరిశ్చంద్ర" అత్యంత ప్రశస్తి నార్జించినది. గయోపాఖ్యానము తరువాత ప్రజాబాహుళ్యమున నత్యధిక ప్రచారము

హృదయముగల ప్రతి మనుజుడు కంటనీరు విడుచును. బహుశః కవియే 'సిరా'కు బదులు కన్నీటిధారతో వ్రాసియుండును. నక్షత్రక పాత్రను స్వయముగా వారే యభినయించగా చూచినవారు నాతో చెప్పిరి. నక్షత్రకుడు హరిశ్చంద్రుడు విశ్వామిత్రుడు మున్నగువారి పాత్రములు సంభాషణములు అత్యద్భుతములు. ఇంతటితో తెలుగునాటకముల చరిత్రమున నొక యుగము సమాప్తమగును. ప్రబంధ యుగమున కాది పురుషుడు అల్లసాని పెద్దన, అంత్యపురుషుడు చేమకూర వేంకటరాజు. అటులనే పూర్వ నాటకశాఖకు ఆంధ్రనాటక కవితాపితామహ బళ్ళారి రామకృష్ణమాచార్యులవా రాదిపురుషులు. బలిజేపల్లివా రంత్యపురుషులు. ఈ విధముగా పోల్చిన బళ్ళారి పెద్దన, కోలాచలం రామరాజభూషణుడు, వేదము కృష్ణరాయలు, చిలకమర్తి తిమ్మన, పానుగంటి సూరన, ఇతరు లితరులు. బలిజేపల్లి తరువాత నా యుగపద్ధతి ప్రకారము నాటకములు పెక్కులు వచ్చినవి. మల్లాది అచ్యుతరామశాస్త్రి, శ్రీరాముల సచ్చిదానంద శాస్త్రి, కాశీనాధుని వీరమల్లయ్య, సోమరాజు రామానుజరావు, సురవరం ప్రతాపరెడ్డి, కాళ్ళకూరి నారాయణరావు, కాళ్ళకూరి సాంబశివరావు, ద్రోణంరాజు సీతారామరావు, జేతపూడి భగవంతరావు మున్నగువారందరును నాటక రచనమున గట్టివారే. వీరిలో కాళ్ళకూరివారి 'వరవిక్రయము' 'చింతామణి' నాటకములు బలిజేపల్లివారి హరిశ్చంద్రతో తులతూగినవి. బలిజేపల్లివారు కాళ్ళకూరివారు సమానులు. నాటకచరిత్రమున నిరువుర నొకే పీఠముపై కూర్చుండ పెట్టవచ్చును.

నాటకచరిత్రమున మరియొక యుగారంభము గురజాడ వాల్మీకితో నగును. ఈ నవ యుగము పూర్తిగా భిన్నదృక్పథము గలది. బలిజేపల్లికి గురజాడకు మధ్యన నాటకములున్నను వాని నన్నింటిని మను, వసు, విజయవిలాసముల ముందున్న పిల్ల ప్రబంధములతో సరిపోల్చవచ్చును.*

బృహదంబ

క. వకుళవననిత్యవాసిని
సకలాభీష్టముల నిచ్చుచక్కనితల్లీ!
ప్రకటితము సేయు మీకృతి
నృకలుషగిరిభేదశంబ శ్రీ బృహదంబా!

సంస్కృతనాటకకాలములోని ప్రాకృతం

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు.

భగవంతుఁడైన పతంజలి మహాభాష్యమునందు 'సుశబ్ద' విచారమును గావించుచు 'అపభ్రంశ' శబ్దమును ప్రయోగించియున్నాఁడు[1]. ఆసందర్భముననే 'అపశబ్ద' అనెడు మాటయు వాడఁబడియున్నది. ఈ రెండు పదములను బోల్చి చూచినప్పుడు భగవానుఁడు వాడిన 'యపభ్రంశ' పదము-కేవలము - అసంస్కృతమైన మాట నుద్దేశించి వాడబడినట్లే తోచుట సహజము. కాని కొంత నిదానముగ నిలచి చూచినచో వారు వాడిన శబ్దము సాంకేతికము. 'గో' శబ్దమునకు భగవానుఁ డొసఁగిన రూపాంతరము లన్నియు ప్రయోగములందుఁ గనపడును.[2] అనఁగా 'మహాభాష్య' కాలము నాటికే 'ప్రాకృతభాషలు' బాగుగా-యెదిగి రెమ్మలు దించినవి.

'ప్రాకృతము'లను మాటలో ప్రాచీనులు వేని వేనిని వింగడించికొనిరో చెప్పుట చాల కష్టము. అట్లే 'అపభ్రంశ' శబ్దమునకుగూడ వారొసఁగినవ్యాఖ్యలు ఒకతీరుగా లేవు. కావ్యాదర్శమునందు దండి "కావ్యవిషయము నందు ఆభీరాదిభాషలు అపభ్రంశము లగు" నన్నాడు. శాస్త్రమునకు వచ్చువేళకు సంస్కృతభిన్నములైన భాష లన్నియు 'అపభ్రంశము' [3] లేనట! ఈతఁ డెన్నుకొన్న 'ఆభీరాది' భాష లేవో! ఇంతకంటెను రెండాకు లెక్కువ చదివిన యాతఁడు నిమిసాధువు. 'అపభ్రంశము' లనఁగా ప్రాకృతమేనని ఉన్నవి లేనివి కలిపి యాతఁడు ఒక పదముతో తేల్చివేసి తన పని సులువు చేసికొనెను[4]. నిమిసాధువు అభిప్రాయము ననుసరించి, 'శౌరసేన్యా'ది భాషల కన్నిటికిని-'ప్రాకృత' మనునది 'సామాన్య' నామము. ఆతఁడు వాని భిన్నమైన యస్తిత్వమునే యంగీకరింపడు! ప్రాకృతమే 'కించిద్విశేషలక్షణముతో 'మాగధి' యగునట. అదియే 'కించిద్విశేషము'తో 'పైశాచి', ఆప్రాకృతమే 'కించిద్విశేషము'తో 'శౌరసేని'యు, 'అపభ్రంశము'గూడ నగును. [5]ఆతని పాలిటికి 'కించిద్విశేష' పదము కల్పవృక్షము. దీనిలో ప్రపంచమున దేనికైనను సులభముగ లక్షణము దేల్చివేయవచ్చును. ఈ 'నిమిసాధువు' వచించిన లక్షణ మెంత యన్యాయముగ గనపడుచున్నను ఆతని పంథ ననుసరించిన యాలంకారికులను

---

1. భయాంసో అపశబ్దాః, అల్పీయాం స శ్శబ్దాః, ఏకైకస్యహిశబ్దస్య బహవోఽపభ్రంశాః తద్యథా, గౌరిత్యస్య శబ్దస్య 'గావీ' 'గోణీ' 'గోతా' 'గోపోతలికా ఇత్యేవ మాదయో అపభ్రంశాః. (మహాభాష్యము)

2. 'ఖరీణియా ఓగాలీవో' 'గోణంకియాలం' (ఆచారాంగే)

'గాలీయే పుణదిణ్ణంతణంపి ఖరిత్తణమువేయి' (ఆవశ్యకచూర్ణ)

'గోణీణం సంగెల్లం' (వ్యవహారసూత్ర)

'వచ్ఛగగోణీఖుజ్జా' 'గోణీ చందనకంధా' (ఆవశ్యక చూర్ణ)

'ఏత్థం గోణీ యోకిత్థంతో'

అప్పణహు ఆవుగోణీ, గోణీసరిచ్ఛోయుగురూ. (దశవైకాలికవృత్తి)

[illegible] ష్వపభ్రంశ ఇతి స్మృతాః, శాస్త్రేతు సంస్కృతాదన్యదపభ్రంశ దండి) 4. "ప్రాకతమేవాఽపభ్రంశః" (రుద్రటుని

తక్కువమంది లేరు. అందుకే ప్రాకృతము లనుట తోడనే 'మహారాష్ట్రి'కి మాత్రము కొంత విపులచర్చ చేసి, తక్కిన వన్నియు నింతే పొమ్మనుట వైయాకరణుల కొక యలవాటైనది. వీరికన్నను మరికొంత మెఱుఁగైనవారు కొందఱు. వా రపభ్రంశమునకు మాత్రము-ఒక ప్రత్యేకత నంగీకరించిరి. ఆ యుదారతయుఁ దొలుత 'దండి'దే యనిపించును. [1]విష్ణుధర్మోత్తర కారుఁడు మాత్రము సంస్కృతప్రాకృతములను రెండుగా వింగడించి, 'అపభ్రంశ' మనంత మని విశాలదృష్టి నగుపరచెను[2]. ఇంతకును 'ప్రాకృతము' లని పిల్వబడెడు భాష లెన్ని? వాని కేమైన మితి యున్నదా! లేక 'విష్ణుధర్మోత్తర' కారుఁ డన్నట్లు 'అనంతము' లేనా!

[3]ప్రాకృతలక్షణమునందు భాష లాఱన్నాడు. అవి సంస్కృత ప్రాకృతములు, అపభ్రంశ పైశాచీ శౌరసేన మాగధులు. మఱి యీతని దృష్టిలో 'అర్ధమాగధీ, వాహ్లికా' మొదలైన వేమి కావలెను? వానికి 'ప్రత్యేకయోగ్యత' నితఁ డంగీకరింపలేదా? ప్రాకృతలక్షణకారుఁడు వాడిన 'ప్రాకృత'మనెడు పద మేభాషలను సూచించును? ఏమో! చెప్పలేము. [4]నాట్యశాస్త్రమునందు - ప్రాకృతభాషలు ఏడని చెప్పఁబడినది. పై లక్షణమునందు-చోటు దొరకక-అలమరించిన 'అర్ధమాగధి' యిందులో 'నేనున్నా' నన్నది. [5]మఱికొందఱు ప్రాకృతభాషలు పదునెన్మిది యన్నారు. కువలయమాలా కథాకారుఁడు-ప్రాకృతములు పదునెన్మిదింటిని చూచాయగాఁ జూపుటకుఁ బ్రయత్నించెను. నాటి యాంధ్రదేశమునందును, కర్ణాటకమునందు గూడ 'దేశిభేదము' లుండెనట! ఆయాదేశ జనుల స్వభావాకారములను గూడ-చిత్రించుట కతఁడు ప్రయత్నించుట—చాల హర్షింపఁదగిన విషయము[6]. కాని యింత లెక్కపెట్టినను ఆ భాషలు ముగియ లేదు. అందుకే యింకను 'పారిసబర్బరాదు' లనేకములు గల వన్నాఁడు[7]. ఇంతకు నేమైనది! ఇతఁడును 'విష్ణుధర్మోత్తరకారు'ని వరుసకే వచ్చినాడు. వీరందరికంటె నీ సత్యమును చక్కగా గమనించి, మంచి సన్నివేశమున బొదిగినవాఁడు శూద్రకుఁడు. 'మృచ్ఛకటిక' లోని చందనకుఁ డీ మాట లనును. 'అహో! శో అప్పచ్ఛ ఓతుహా! వవుందక్షిణత్తా' అన్యంత భాసిణో, ఖస, ఖత్తి, ఖడ, ఖఋగ్గే, విలయ కణ్ణాట, కణ్ణప్పా వరణయ, దవిడ, చోళ, చీణ, బర్బర, ఖేర భావముఖ మధుఘాత ప్రభృతీనాం మ్లేచ్ఛ జాతీనాం, అనేక దేశభాషాఽభిజ్ఞా, యథేష్టం మంత్రయామో, దిట్ఠో, దిట్ఠావా, అజ్జో, అజ్జియావా, కింశబ్ద విచారఃఽ స్త్రీ పుం నపుంసక వ్యాఖ్యాన మప్రస్తుతం" ముద్రారాక్షసములోని విశాఖదత్తుఁడుగూడ 'ప్రయుక్తాశ్చ స్వపక్ష పరపక్షయోః అనురక్తాఽపరక్త జనజిజ్ఞాసయా, బహువిధ దేశవేష భాషాచార సంచారవేదినో నానావ్యంజనాః ప్రణిధయః'—

---

1. శబ్దార్థసహితౌ కావ్యం గద్యం పద్యంచ తద్ద్విధా। సంస్కృతం ప్రాకృతం చాన్య దపభ్రంశ మితి త్రిధా. (కావ్యాదర్శము)

2. సంస్కృతం ప్రాకృతంచైవ గీతం ద్వివిధ ముచ్యతే, అపభ్రంశంతృతీయంచ తదనంతం నరాధిప! (విష్ణుధర్మోత్తరే)

3. సంస్కృతం ప్రాకృతంచైవాఽపభ్రంశః పిశాచికీ మాగధీ సౌరసేనీచ షడ్భాషాశ్చ ప్రకీర్తితాః (ప్రాకృతలక్షణే)

4. మాగధ్యవంతిజా ప్రాచ్యా శూరసే న్యర్ధమాగధీ వాహ్లీకా దాక్షిణాత్యాశ్చ సప్త భాషాః ప్రకీర్తితాః (నాట్యశాస్త్రము)

5. అష్టారసదేశీ భాసావిశారయా, సింగారాకార చారువేసా, గీయరయీ, గంధ వ్వణట్ఠకుసలా. (అనుయోగద్వారసూత్ర)

6. ఉక్కటదప్పే, పియమోహణే, పయణ్డే,
'అదిపో...

అని వచించెను. కనుక ప్రాకృతభాషా సముద్ర మొక మహోయమృత సముద్రము. దానిలోc జేరున వెన్నియో పీయూషప్రవంతికలు.

సంస్కృతాభిమానులు ప్రాకృతముల ప్రాచీనతను గూడ విశంకించిరి. వారి కున్న దొకటే దృష్టి-ఏవిధముగనైనను గీర్వాణమునకు మరి యాద నిలుపవలెను. ఈ పట్టుదలలో వారు 'సంస్కృతమే' ప్రకృతి యనియు, దానినుండి చెడి చెటాకులైనది ప్రాకృత [1]మనియు చెప్పి ముగించివేసినారు. ఆసంస్కృత భవమైన ప్రాకృతము, సిద్ధసాధ్య భేదములతో [2]ద్వివిధ మట! తా నెంత ప్రయత్నించినను ప్రాకృతము సంస్కృతమును బోలదట! కారణ మేమనగా- గీర్వాణము దేవతలు మాటాడు భాష యని యెన్నడో తేలిపోయిది[3]. ఈ యభినివేశము పెరిగి పెరిగి యెంతవరకు వచ్చిన దనcగా 'గాథాసప్తశతి'కి నకళ్లు సంస్కృతమున దయారైనవి. గోవర్ధనాచార్యుని కలము చాల సరసమైనది. అతcడు మరి దేనినైనను వ్రాసి యుండినచో బాగుండెడిది. ఇపు డాతని వ్యక్తిత్వము ప్రాకృతకవులకు 'ఛాయామాత్రము'గనే నిలచి పోయినది.

ప్రాకృతాభిమానుల యభినివేశము గూడ 'సంస్కృతవాదు'ల కేమాత్రమును దీసిపోవునది గాదు. వారు రెండింతలుగ గీర్వాణము నాక్షేపించినారు. 'వజ్జలగ్గ'లో నీ చాటు వున్నది.

[4] "లలియే మహురక్ఖరయే
జువఈజణ వల్లహే స సింగారే
సంతేపాఇయకవ్వే
కోసక్కఇ సక్కయంపఢివుం"

లలితమై, మధురాక్షరమై, శృంగారమై, యువతీ జనవల్లభమైన ప్రాకృత ముండగా సంస్కృతము నెవ్వడు చదువు నని—యా కవి వేయు ప్రశ్న. "ప్రాకృత భాషావివేచనము లేనివానికి పువువిల్తు [5]శాస్త్రమర్మమును వివరించుటకు సిగ్గులేదా?" యని హేలc దడcగును.

సంస్కృతమునుండి ప్రాకృతము పుట్టిన దనుటయు వీ రంగీకరింపలేదు. పైగా సంస్కృతమే ప్రాకృతజన్య మని వీరి వాదము. ఈ ఘంట మ్రోగించినవారిలో ముఖ్యుcడు యాయాకరుc డైన రాజశేఖరుcడుగా గనపడును. [6]సంస్కృతము దేవతల భాష యనుటయు వీరికి సమ్మతము గాదు. అమరులు - అర్ధమాగధీభాషలో ప్రసంగింతురట! మహావీరుని శిష్యులలో నొకcడు "ధర్మబోధ కే భాష తగినది? దేవత లే వాఙ్మయమున బ్రసంగింతు"రని మహావీరు నడిగెనట. ఆ సంభాషణము చూడుడు—

"గోతముడు" దేవాణం భంతే!
కయరాయే భాసాయే భాసంతి? కయరావా
[7] భాసా భసిజ్జమాణీ విసిస్సఇ?'
"మహా" 'గోయమ! దేవాణం
అర్ధమాగహాయే భాసాయే భాసంతి,
సావియణం, అర్ధమాగహీభాసా,
భసిజ్జమాణీ విసిస్సయి.'

కేవలము దేవతల యూసెత్తుటతో మాత్ర మాతcడు తృప్తిపడలేదు. మరల గౌతముc డడిగినాcడు.

1. 'ప్రకృతేస్సంస్కృతాయాస్తు వికృతిః ప్రాకృతీ మతా' (రూపకపరిభాష)
2. తద్భవా సంస్కృతభవా సిద్ధసాధ్యేతి సా ద్విధా (షడ్భాషాచంద్రిక)
3. 'సంస్కృతం స్వర్గిణాం భాషా శబ్దశాస్త్రేషు నిశ్చితా' (కావ్యాలంకారము)
4. లలితే మధురాక్షరే యువతీజనవల్లభే స శృంగారే
సతి ప్రాకృతకావ్యే కశ్శక్నోతి సంస్కృతం పఠితుం!
5. అమియం పాఇయకవ్వం, పఢిఉం, సోఉం వజేణ జాణంతి
కామస్స తత్తతంతిం కుణంతి తేకహం ణలజ్జంతి! (గాథాసప్తశతి)
6. ...తస్య సుదృశాం జిహ్వాసుయన్మోదతే
...రాణాం రసః (బాలరామాయణనాటకం)

'సేకింతం భాసారియా ?'
"భాసారియా జేణం
అద్ధమాగహాయే భాసాయే భాసంతి,
జత్థవియబంభీలివీ పవత్తయి"

పై సంభాషణానుసారము అర్ధమాగధి రాని వానికి ఆర్యు డనిపించుకొనుటకే వీలులేదు. గీర్వాణ బహిష్కారముతోపాటు ఆ లిపికూడ మహావీరునికి పనికి రాలేదు. బ్రాహ్మీలిపియే ఆదరణీయ మన్నాఁడు. పై యభిప్రాయము నే నిమిసాధుగూడ బలపరచుచున్నాఁడు[2]. ఈ పట్టుదల యెంతవరకు వచ్చిన దనగా, మహావీరుని యనంతర మెవడో యొక యాచార్యుఁడు జైనధర్మమును సంస్కృతమున బోధించుటకు దొరకొనగా తక్కినశిష్యులాతని బలవంతముగ పట్టి ప్రాయశ్చిత్తము పెట్టినారు. కువలయమాలా కథాకారుఁడు - సంస్కృతము 'దుర్జన హృదయము' వంటి దన్నాడు.[3]

ఈరీతిగా సంస్కృతము దేవభాష యనెడు వాదమునకు ప్రాకృత కవులును, లక్షణకారులును దెబ్బ కొట్టిరి. కొందఱిమతము ననుసరించి "అర్ధమాగధి" దేవతలభాష, మరికొందఱు - అపభ్రంశ మన్నారు. 'శివానుచరులు' పైశాచి భాషింతు రని యొక భేదమును చీలదీసినారు. వేఱు కొందఱు 'మాగధీ' భాషయే నికరముగ దేవతలు భాషించున దని-తేల్చి చెప్పిరి. 'పాలీ' దేవభాష యన్నవారును లేకపోలేదు. ఇంతకు దేవత లేమి మాటాడుదురో - మాటాడుదురో లేదో - వారు వ్రాయునది దేవనాగరలిపియో, చూచివచ్చినవాఁ డెవ్వఁడును లేఁడు. కాని యీ పండితు లందఱు చేరి-స్వర్గలోకమున పెద్ద యల్లకల్లోలమును లేపినమాట మాత్రము వాస్తవము. అక్కడనే కాదు - భూలోకమునగూడ-అల జడినే లేపిరి. ఒక విషయమున నిన్ని వాదము లైనచో దేనిని నమ్ముట! దేనిని వదలుట!

ప్రాకృతమును ప్రేమించినవారిలో ననేకములు తెగ లున్నవి. కొందఱు పెద్దమనుష్యులు-వారి దృష్టి కేవలము రసైకాశ్రయము- "భాష యేదైన మా కేమి! కవిత్వ మనగా- ఉక్తివిశేష మేగదా! అది యెవనియందు గాఢముగ నున్నదో వానిని చదివి యానందింతు"మని వీరి వాదము[4]. సంస్కృతమును ఆదరించినవారిలో గూడ నిట్టి యుదార హృదయమును వెల్వరించినవారు గలరు. అట్టివారిలో 'దండి' యొక్కఁడు[5]. గీర్వాణముపై నాతని కెంత యభిమానమున్నను సేతుబంధములోని గాంభీర్య లాలిత్యముల గమనించినపుడు ఆ రసికుని హృదయము 'రింగు'మని మ్రోగినది. అత డాభాషకు 'సర్టిఫికెట్టు' నివ్వక తప్పినది గాదు. ఈ దేవభాషాభిమానులలో మరియొక చిత్రమైన తెగ యున్నది. వారి దృష్టిలో సంస్కృతమునకు ఆవంత యవమానము జరగుట యిష్టము లేదు. కాని 'ప్రాకృతము'నందు మాధుర్యము కల దని వారి హృదయములు పల్కుచున్నవి. వారి విమర్శనముల గమనింపక సామాన్య జనులు ప్రాకృతముల ప్రేమించుచున్నారు. దీనిని గమనించి వా రొక యెత్తు నెత్తిరి. సంస్కృత కావ్యములు మహా గంభీరములై సామాన్యుల కర్థముగావట! అందుచే పాండిత్య లబ్ధి లేని స్త్రీ బాలాదులు ఆనందించుటకు

1. 'కథం కేతే భాషార్యాః?'
భాషార్యాయే కిలార్ధమాగధ్యాం భాషాయాం భాషంతే,
యత్రాయపిచ బ్రాహ్మీలిపిః ప్రవర్తతే (ఆవశ్యక సూత్రే)

2. 'ఆరిసవయణేసిద్ధం దేవాణం అద్ధమాగహీ వాణీ' (రుద్రటునికి టిప్పణి)

3. అనేక పదసమాస నిపాతోపసర్గ విభక్తిలింగ
పరికల్పనాకవికల్ప సంగదుర్గమం దుర్జనహృదయం

4. అర్ధణివేసా తచ్చి ... [illegible]

ప్రాకృత కావ్యములు పనికి వచ్చునట[1]! ఈ వాదమున గొంత నిజమును నుండవచ్చును. కారణ మేమనగా - యెవరెటు లన్నను చాల ప్రాచీనకాలముననే ప్రాకృతములు వ్యావహారిక భాషలు. వ్యావహారికము లన్నప్పుడు వానికిఁ దగిన మార్పులు చేర్పులు నుండుట సహజము. వ్యాకర్తలను వానిపై నూటికి నూఱుపాళ్లధికార ముండదు. అందుచే దానియందు భావోద్ఘాట నము గొంత సుగమమై యుండును. ఈ విషయమును - మనస్సున నుంచికొనియే కాబోలు - కువలయమాలా కథయందు - ఈ సంవాద మారంభ మగుచున్నది. ఒకతె మగని నేదైన కథ జెప్పు మని యడిగినది.[2] "ఏ భాషయందు వచింపు మందువు? సంస్కృతమున జెప్పనా! ఆ భాష లక్షణయుక్తమై, శ్రవణపేయమై యుండునుగదా!" అని భర్త వేసిన యెదురు ప్రశ్న. ఆ బయకారి వెంటనే తల నడ్డమాడించినది. ఆమె యిట్లు బదులు పల్కెను. "మీ లక్షణ మే యేటఁ బోయిన మాకేమి! మేము స్త్రీలము. మా హృదయములు లలితపేశలములు. అందుచే బుద్ధిని క్లేశపెట్టక విన్న వెంటనే స్ఫుటముగ నర్థమగు భాష మాకు గావలెను[3]. కనుక మనోల్లాసకరమైన కథను-మహిలాజన మనోజ్ఞ మగు భాషలో-జెప్పుము" అన్నది.

సంస్కృతము నాదరించిన కవులు, లక్షణకారులు మొదలైన వారిలోను ప్రాకృతమున పక్షపాతమును చూపినవా రనేకులు. అది 'ప్రియావక్త్రేందు సుందర'మట! ఈ తెగవారిలో యాయావరుఁడైన రాజశేఖరుఁడు మహావీరుఁడుగా గనపడును. గీర్వాణకవిత్వము నందు అతని కలము సామాన్యమైనది గాదు. లోకము మహాకవులుగా నాదరించుచున్న యెన్ని రచనల కంటెనో రాజశేఖరుని వాక్కు గంభీరమైనది. సుందరమైనది. అతఁడు అవసరము వచ్చినపు డంతయు - ప్రాకృతములను బొగడును. సంస్కృత ప్రాకృతములకు స్త్రీ పురుషుల కున్నంత భేదము[4] గలదట. పురుషుని మనః ప్రవృత్తివలెనే సంస్కృత బంధము పరుషమైనది. సంస్కృతమున శోభను గల్పింపవలె నన్నచో కవి చాల శ్రమపడి గ్రంథమున సౌభాగ్యమును సమకూర్పవలెను. ప్రాకృతమున నీ కష్టము లేదు. దాని యందము స్వభావసిద్ధమైనది[5]. ప్రాకృతరచనము చెవిని బడినదా! ఇక సంస్కృతరచనలకు ఆ చెవియందు స్థానము దొరకదట[6]! ఇది యతని వరుస. రాజశేఖరుడు రాజుల కొక విద్యాసభ నేర్పాటు చేసినాఁడు. అందునను ప్రాకృతములకే యతఁడు పెద్దపీకమును గట్టెను. సభయందు రాజు మధ్యలోఁ గూర్చొనవలెనట! అతని కుత్తరమున సంస్కృత విద్వాంసులు, కుడివైపు ప్రాకృత భాషాకవులు, దక్షిణమున భూతభాషాకవులు, పశ్చిమమున నపభ్రంశ భాషా

1. బాలస్త్రీవృద్ధ జడప్రాయ భవ్యజంతు హితేచ్ఛయా
ప్రాకృతాఽఽఽగమకర్తృభ్యోగణకృద్భిర్వ్యనమోనమః (ప్రాకృతద్వ్యాశ్రయవృత్తి)
సక్కయకవ్వస్సత్థం, జేణ నయాణంతి మందబుద్ధియా
సవ్వాణవిసుహబోహం, తేణిమం పాయి యంగ ముయం
గూఢత్థదేశిరహియం, సులలితవణ్ణేహి, విరయిమం, రమ్మం
పాయియకవ్వంలోయే - కస్సనహియయం సుహావేమి! (పంచమీ మాహాత్మ్యం)
2. 'తాకింసి పయోసవిణోయమేత్తసుహయం, మణహరుల్లావం
సాహేహ అవువ్వకహం, మహిలాయణమనోజ్జం'
'ఉవలబ్భయి జేణ ఫుడం అత్థో, అకయత్థియేణహియయేణ
3. సోచేయపరోసదో, ఇత్థో, కిం లచ్ఛణేణమ్హ'
4. పాయిఉబంధోవిహాోయిసుయయుమాగో

రాజశేఖర)

రచయితలు అధివసింపవలెను[1]. ఈ వింగడింపున కాతని కాధార మేమో! పూర్వదిక్కు ప్రాకృత భాషకు నియమించుటలో, ఆ వాక్కుపై నాతనికి గల 'యరుశే' ప్రధాన కారణ మని భావింతును. ఇంతకును 'అవంతిసుందరి' అదృష్టవంతురాలు. ప్రాకృతము స్త్రీల భాషకదా! ఆమె ప్రేమ సంపూర్ణముగ రాజశేఖరుని చిత్తవృత్తినే మార్చివేసినది. యాయావరుడును అదృష్టవంతుడే. ధరలలితుడైన వానికి ఇహలోకమునందు ప్రణయిని విధేయుడై యుండుటకంటెను వేఱు భాగ్యమేమి కావలెను? రాజశేఖరుని వంటివాడే కామసూత్రకారుడు గూడ. అతడు దంపతుల కొక చక్కని యుపదేశ మిచ్చినాడు. తా మెంత సంస్కృత విద్వాంసులైనను ప్రియాప్రసంగములందు మాత్రము గీర్వాణమును వాడరాదు అరసికుడట[2]!

ఇక ప్రాకృతకవులు గీర్వాణమును చేసిన గేలి అంతింత యనరాదు. సంస్కృతము దగ్ధహృదయములందు మాత్రమే యుండు నని కొందఱు, ఈ తెగవారిలో 'వజ్జలగ్గ'లోని కవులు మహాచతురులు. 'వజ్జలగ్గ' 'గాథాసప్తశతి' వలెనే యొక సంకలిత గ్రంథము. కాని మన దురదృష్టవశమున ఆ కవులలో నొకరి పేరును మనకు తెలియదు. వారు కేవల కీర్తికాయులు-మన కోవెలలు కట్టిన శిల్పులవలె. అందులో ఒక రచయిత యన్నాడుగదా! ప్రాకృతమున ప్రసంగించినపుడు సంస్కృతమున బదు లొసగువాడు మూర్ఖుడు[3]. వాడు కుసుమ ప్రస్తరమును ప్రస్తరముతో భేదించువాడు. వేఱొకకవి 'ప్రాకృత కావ్యమాత్రమునకు నమస్కరించునట[4]! ఇక నా భాషా రచయితలనుగుఱించి వేరు చెప్ప నేమున్నది? అంతే కాదు — ప్రాకృత కవిత్వమును చదువు వారికి కూడ -- ఆ కవి నమస్కారమును సమర్పించుచున్నాడు. మఱియొక యావేశ సంస్కృత కావ్యములను తాను బహిష్కరించి యది చాలక వానిని వెలివేయుడని యితరులను గూడ గోరుచు నఱచుచున్నాడు[5]. వాని దృష్టిలో సంస్కృతకవికి కూడు గూడ పెట్టరాదు. గీర్వాణము మాట్లాడినపుడు వెదురుకు నిప్పంటు కొన్నట్లు తడతడ మని శబ్దము వచ్చునట! ప్రాకృత కవిత్వముతో మఱియొకనికి మనస్సు తనియ లేదు. వాడు మెల్లగా నిట్లనును. 'సుగంధి శీతలమైన యుదకముచేతవలె నెంత సేవించినను దేశికవిత్వముచే మనస్సు తనియదు[6]. వేఱొక డున్నాడు. వీడు దండితికంటెను లలితుడు పాపము! వాడు లలితతమముగా తన భాషాభిమానము నిట్లు చాటుచున్నాడు. కాల మెన్నో వర్షములు గడచినది. కాని యిప్పటికిని ప్రాకృతకావ్యములు సుందరముగా చదువుటకును, మల్లెపూలను దండ కూర్చుటకును, గోపము గొన్న ప్రియురాలిని ఓదార్చుటకును చక్కగ నెఱిగినవారు కొందఱే[7]!" ఆతని దృష్టిలో 'ప్రాకృతభాషాపఠన' మొక కళ. ఈ కవి యెంత రసికుడో-వాడు జేసుకొన్న పదార్థ

1. 'తస్యాం రాజాసనం, తస్యచోత్తరతః సంస్కృతా కవయో నివిశేరన్
పూర్వేణ ప్రాకృతాః కవయః, పశ్చిమేనాపభ్రంశినః కవయః,
దక్షిణతో భూతభాషా కవయః తతః పరం భుజంగ గణికాః (కావ్యమీమాంస)
2. 'సురతే కర్ణమూలేషు యచ్చ దేశీయభాషయా,
దంపతోర్యజ్జల్పితం మందం మన్మనం తద్విదుర్బుధాః (కామసూత్రే)
3. పాయియకవ్వుల్లావే పడివయణం ఫక్కియేణ జో దేయి
సో కుసుమసత్థరం, పత్థరేణ అబుహో పిణాసేయి— (వజ్జలగ్గ, జయవల్లభ)
4. పాయియ కవ్వస్స ణమో, పాయియకవ్వం చ ణిమ్మియం జేణ
తాహం చియ పణమామో, పడి ఊణయ జే వి జాణంతి (వజ్జలగ్గ)
5. ఉజ్ఝ వుసక్కయకవ్వం, సక్కయకవ్వం చ ణిమ్మియం
వంశహారంవ పలి తాం. తడతగ

ములే చెప్పుచున్నవి.

'గౌడవహ' మహాకావ్యకర్త 'వాక్పతి'ని గూడ నీయావేశము వదలనిది గమనించినపుడు నాకాశ్చర్య మగును. 'ముక్తక' కవులు సాధారణముగ లఘుహృదయులు. మహాకవి సముద్ర గంభీరుఁడు. అందునను 'గౌడవహము' ఆకాశమంత గొప్పది. అట్టి మహాకావ్య నిర్మాత వాక్పతియు, నీయావేశమునకు లోఁగినప్పుడు 'హా కయ్యో పాప' మనిపించును ఆ మహాకవి రెండు భాషలను సమముగ నాదరించి మన్నించిన వాఁడు[1]. కాని యంత వానికి గూడ "సకలాశ్చేమావాచః, ప్రాకృత మహార్ణవా న్నిర్యాంతి, తత్రైవ ప్రవిశంతి" అనక తప్పినది గాదు. ఆ భాషల లాలిత్య మట్టిది! వానికి జీవితమున గలసంబంధ మట్టిది.

ఈ దృష్టితో చూచినపుడు అందరికన్నను గొప్పవాడు సేతుబంధకారుఁడు ప్రవరసేనుఁడు. రెండుభాషలయందును ఆతని కవితకు తల వంపని మహాకవి లేడు. సంస్కృతముపై దురభిమానము గలవారుగూడ - 'సేతుబంధ' గాంభీర్యమునకు లోఁగి 'భేషు భేషు' అన్నారు. ఇంతటి సమర్థత ఆ భాషయం దున్నను-ఆదరమెంత యున్నను - ప్రాకృతమును గురించి, యొకమాటయు నాతఁడు పలుకలేదు. "[2]ఇచ్ఛచేత నేర్పడిన ధనబుద్ధివలె, యౌవనమున నాభిజాత్యము చెడక, సంపాదించిన ధనమువలె, బంధచ్ఛాయయందు అభినవార్థము దుష్కర''మని మాత్ర మన్నాడు. ఈ మాట ననుచునే 'అభినవార్థము'ను సాధించినాఁడు! పై యభిప్రాయము కవితాలక్షణము. అది రెండు భాషలకును సామాన్యమే. 'సేతుబంధ' కారునియం దున్న మఱియొక మహాగుణమే మనఁగా నింత కృతకృత్యముగఁ గావ్యమును నిర్వహించినవాఁడు తన్నుగురించి కాని, కావ్యమును గురించి కాని, యొకమాటయు పలుకక పోవుట! కావ్యాంతమునం దాతఁడు "రావణవధ యితి కావ్యం, అనురాగాంకం, సమస్త జన నిర్ద్వేషం'' అని చెప్పి నిమ్మళముగ ముగించివేసెను. ఈ తపస్సు జగము నించినప్పుడు ప్రవరసేనుని హృదయ మెంత గంభీరమో, ఉన్నతమో మన కర్థమే కాదు; ఒక యాశ్చర్యమే మిగులును.

ఈ ప్రాకృతములందును మరల పోటీ యారంభమైనది. ఇన్ని భాషలలో నేది యన్నిటికంటెను రమణీయము! కువలయమాలా కథాకారుడు 'పైశాచి' భాష మనోహర మన్నాడు. అపభ్రంశము "సంస్కృత ప్రాకృతోభయ శుద్ధాశుద్ధ పదసమ తరంగ రంగదవల్గువు" "నవప్రావృడ్జలద ప్రవాహ పరిప్లావిత గిరినదీ సదృశము" సమవిషమమై "ప్రణయకుపిత ప్రియాప్రణయినీ సముల్లాస సదృశము" అయినను, పైశాచి యంతకంటెను - మధురమైనదట! మరికొందఱు 'అర్ధమాగధి'కి పట్టము గట్టిరి. సర్వ ప్రాకృతములును, అర్ధమాగధి నుండియే జన్మించునట[3]! వీరి దృష్టిలో సర్వ సౌందర్యమును 'అర్ధమాగధీ' భాషదే. మరి కొందఱు 'మహారాష్ట్రి' సర్వమనోహర మనిరి[4]. ఇంతకును - నేభాష మనోహరము? ఎవడు దేని వలచునో వాని కది సుందరము.

ఈ ప్రాకృతభాషలను 'యిది యీ భాష' 'యిది యా భాష' యని యానాడు మనము నింగడించికొనుట చాలకష్టము. కారణమేమనగా వ్యాకరణసూత్రములబట్టియే విభాగించుకొనవలెను. ఆ సూత్రములు చాల పరిమితములు. అందుచే చాలమట్టుకు - ప్రాచీన లక్షణకారులు నిర్దేశించినట్లు - గ్రుడ్డిగా - 'యిది యది'యనుకొనుటయే తప్ప వేరు దిక్కు లేదు. కొన్ని [illegible]ల లక్షణములు మాత్రము చెప్పికొనవచ్చును. సంస్కృత నాటకములు చాల వానిలో మనకీ కష్టముగూడ లేదు. ఎందుకనగా - ప్రాకృతముల విషయమున - వారును మనతోపాటు గ్రుడ్డివారే. సంస్కృతనాటకములు బాగుగా ప్రచారమునకు వచ్చువేళకు

---

1. 'ఉమ్మిల్లయిలాయణ్ణం, పయయచ్ఛాయాయె సక్కయవయాణం
[illegible] సణేణ, పయయస్సవిసహోఙ్, (గౌడవహము)
[illegible] యాయియాయసిరీ
('సేతుబంధము)

ప్రాకృతములు వ్యవహారరంగమునుండి యస్తమించెను. మఱి యిక సంస్కృత నాటకకర్తలకేమి గతి? వారు తొలుత గద్యములను సంస్కృతమున వ్రాసి వ్యాకరణ సహాయమున వానిని ప్రాకృతీకరింతురు. అప్పు డది- ప్రాకృతమో, సంస్కృతమో - వారికే తెలియదు. అందుకే చాలమట్టుకు గీర్వాణనాటకములలోని ప్రాకృతము మన కాభాషపై విరక్తిని కలిగింగించుటకే పనికి వచ్చును గాని- రక్తిc బుట్టించుటకు గాదు. ఈ 'ప్రాకృత మన్న నింతే' యని యపోహపడి - అప్పుడప్పుడు - సభలలో వానిని వెక్కిరించుటయు జరుగుచుండును. వారి దురదృష్టమునకు నేద్వవలెనో, నవ్వవలెనో - నా కర్థము గాదు. 'వేణీసంహారము' నందు గొంత 'పైశాచి' యగపడును. గుణాఢ్యుcడు దీనియందే 'బృహత్కథ' వ్రాసినది. బౌద్ధులలో 'స్థవిర' లను ఒక తెగవారు కలరు. వారీ వాఙ్మయమును విరివిగా నుపయోగించిరి. 'హమ్మీర మదమర్దన' (1219-1229) మను నాటకమందును 'పైశాచి' దండిగా వాడcబడినది. దీని స్వరూపమును గమనించుటకు లక్షణకారు లొసcగినశ్లోకములు దప్ప వేరు దిక్కు లేదు.

సంస్కృత నాటకములందు ప్రాకృతములను ఆ భాషాస్వరూపమును చెఱుపక వాడినవారు నల్గురు మాత్రమే. వారు-అశ్వఘోష, భాస, కాళిదాస, శూద్రకులు. అశ్వఘోషుని వని కొన్ని 'నాటక విశకలిత' ఖండిక లున్నవి. వానియందు సంస్కృతము, ప్రాకృతమును గలదు అశ్వఘోష మహాకవి చక్కని ప్రాకృతము వ్రాయుటలో నాశ్చర్యము లేదు. అతcడు వాని మధ్య ప్రదికెను. తాను బౌద్ధుcడై వాని నభ్యసించెను. ఇట్టివాcడే రెండవవాడు మహాకవి కాళిదాసు. వీరిద్దరును తమ మితిని చక్కcగా గమనించి ప్రాకృతములలోని యవాంతర భేదములకు చేయి వేయక 'శౌరసేన, మహారాష్ట్రుల'తో మాత్రమే తృప్తిపడిరి. అసలు భరతుcడే-పక్షాంతరముగ-నీ నిర్ణయమును చేసినాcడు[1]. కాళిదాసుని విక్రమోర్వశీయములో విరహావిధురుcడైనపురూరవుడు కొన్ని 'అపభ్రంశ' గేయములను తన్ను తాను మఱచి పాడును. ఆ పాటలను నడుమ నెవరో చేర్చిరని యొక వాదము. కాళిదాసుని నాటకము లన్నియు 'నటి' పాత్రముతో నారంభ మగును గదా! అందులో గేయమును ఉండును. కాళిదాసుని స్త్రీ పాత్రలు పాడునది సాధారణముగ 'మహారాష్ట్రి'. దాని మరియొక భేదమే యైన 'మాగధి' దాని నంటిదేయైన "అర్ధమాగధి" వీనిలో నెక్కువ భేదము లేని 'శౌరసేని! వీనిలోని యల్పాల్ప భేదములను గనుగొనుట చాల కష్టము. ఎవడో లక్షణకారుc 'డిట్లు చెప్పె' నని-దాని 'నది' యనుకొనుటలో లాభము లేదు గదా! అసలు లక్షణకారులే వీని స్వరూప నిర్ణయమునందాక కొలికికి రాలేదు. అర్ధమాగధీ విషయమున వారి యభిప్రాయములు గమనింపుడు:—

'మహారాష్ట్రీ మిశ్రా'
అర్ధమాగధీ (సంక్షిప్తసార)
'శౌరసేన్యా అదూరత్వా
దియం మే వార్ధమాగధీ.'
(ప్రాకృతసర్వస్వ)

మాగధ భాషాలక్షణం కించిత్కించిచ్చ
ప్రాకృత భాషాలక్షణం
యస్యామస్తి సా 'అర్ధమాగధీ'
'ఇతివ్యుత్పత్యా అర్ధమాగధీ'
(భగవతీ సూత్రవృత్తి)

ఇక 'మాగధి' యనcగా నేమి! ప్రాకృత భాషాలక్షణమును, కొంత 'మగధదేశ' వ్యావహారిక స్వభావమును గలది 'మాగధి' యట! ఇట్లింతయు గొడవ గొడవ! కాని ఒకటి మాత్రము స్పష్టము. కాళిదాసునిలో 'విశేషము'గ గనపడునది 'మహారాష్ట్రి'. కొద్ది కొద్ది దాని భేదములు. 'కాళిదాసుని నాటకములు నటితో నారంభ మగుటయు దానియందు గేయములుండుటయు చూచి యొక విమర్శకుcడు— మూcడు ప్రయోజనములను సాధించెను. (1) స్త్రీ. దరు.

1. అ॰

(2) సంగీతము - పురుషులకంటెను - స్త్రీలకే యెక్కువ ప్రియమైనది. (3) గానమునకు పనికి వచ్చునది ప్రాకృతమే గాని గీర్వాణము కాదు-అని చెప్పలేము. ప్రాకృత కథావాఙ్మయములో నెందఱో పురుషులు ప్రాకృతభేదములను భాషించిరి. జైనబౌద్ధ ధర్మగ్రంథములు చాలమట్టుకు ప్రాకృతభాషలయందే యున్నవి. మరి వారంద రేమి కావలెను?

'కళాప్రేమ' చిత్తవృత్తికి సంబంధించినది. అందులో జాతిభేద మేమి సేయును? సంగీత మనఁగా సేవగించుకొను స్త్రీ లెందఱో యున్నారు. పురుషులకు సంగీతమం దెంత ప్రేమయో స్త్రీలనే యడుగవలెను.

గానమునకు పనికి వచ్చునది 'ప్రాకృతమే' యనుటయందును నాకు విశ్వాసము లేదు. ప్రతి భాషకు దాని దాని ప్రత్యేకమైన యోగ్యత యున్నది. పై సిద్ధాంతములవంటివి యొక తీవ్రమైన అభినివేశముతో తేల్చికొనెడు నూహలు. వానికి శాశ్వతమైన వెల యుండదు.

[1] 'భరతుఁడు'. నాటకములలో 'చేటులు' రాజపుత్రులు, శ్రేష్ఠి, మొదలైనవారికి 'అర్ధమాగధి' వాడవలెనని కట్టడ చేసెను. దీని విషయమై పెద్ద పెద్ద వివాదము లున్నవి. 'భద్రబాహువు' ఈ భాష నెక్కువ ప్రచారమునకు దెచ్చెను.

కాళిదాసు సాధారణముగ 'పాటలకు' 'మహారాష్ట్రి'ని వాడును. గద్యమునకు శౌరసేని నుపయోగించును. అపుడపుడు వచనమునకు 'మాగధి' వాడుటయు గలదు. కాని అతని 'మాగధి'—అంత శుద్ధమైనది గాదు. దానికి కాలమే కారణము.

కాళిదాసుని గేయములు 'చర్చరి' మొదలైనవాని పేరులనుబట్టి పాట లనుకొనుటయే గాని, వానినిగూడ మనము శ్లోకములవలెనే చదివికొందుము. మహాకవి గేయములను ఒక విమర్శకులు కాళిదాసుని ప్రాకృత రచనలన్నియు పాటలే గనుక, 'హాలుని' సప్తశతిలోని '[illegible]' [illegible] గేయములే యనునొక [illegible] కాళిదాసుని

ము'లు—ఆ ఛందస్సు వానియం దున్నదిగాదా! లేక—'ఆర్యావృత్తము'లకే నాడు 'గేయము' లని మారుపేరా! విమర్శకులు తేల్చిచెప్పవలెను. మరి ప్రాచీనములైన చాటువులవంటి 'గాథలు?' అవియు పాటలేనా? వారినే యడుగవలెను.

ప్రాకృతములను సంస్కృత నాటకమున నెక్కువగ, మేలుగ వాడినవాడు శూద్రకుఁడు. ఇతని కాలమునను ప్రాకృతములు కొంత కొంత వ్యవహారమం దుండినవి. 'మృచ్ఛకటిక'లోని శకార, స్థావరక, కుంభీలక, వర్ధమానక, రోహసేన, చండాలురు 'మాగధి'ని వాడిరి. 'శాకుంతలము'లోను బెస్తవారు, సర్వదమనుఁడు మొదలగువారు పలికినవి 'మాగధి.' మృచ్ఛకటికలోని 'మాగధి' 'శకారి' 'చాండాలి' అనెడు అనేక భేదములను బొందినదట! వైయాకరణులు 'శౌరసేని' యందే రెండు భేదములను చీలురు. ఒకటి 'అవంతి' రెండవది 'దాక్షిణాత్యము'! ఈరెండును గొంత 'మహారాష్ట్రి'ని చేర్చికొనును. మృచ్ఛకటికలోని విదూషకుడు వాడినది 'ప్రాచ్య' యని 'పృథ్వీధరు'ని యభిప్రాయము. అట్లే వీరకుఁడు 'అవంతి'ని, చందనకుఁడు 'దాక్షిణాత్యము'ను వాడుదురు. పై యభిప్రాయము - జర్మన్ పండితుడు 'పిషెల్' మహాశయుఁ డొసఁగినది. శకారుడు 'శకారీ' యనెడు మాగధీ భేదమును వాడును. ఇది 'యపభ్రంశ' భేదమే యని పృథ్వీధరుఁ డనును. మృచ్ఛకటియం దింకను అవాంతరములైన ప్రాకృతవిభేదము లెన్నియో చూపింపఁబడినట్లు విమర్శకుల యనేకుల యభిప్రాయము. ఈ నాటకమును ఈ దృష్టిలో ఇంకను అధ్యయనము చేయవలసిన యవసరము మావంటి జిజ్ఞాసువులపై నున్నది.

యాయావర రాజశేఖరుడు ఒక మహాసాహసమైనపనికిఁ బూనుకొనెను. అది యాతని 'కర్పూరమంజరీ' రచనము. దానికి ప్రేరకురాలు అవంతిసుందరియే నట! కాని అతని పంథకు కాలము కలసి రాలేదు. యథాప్రకారము వ్యాకరణముల తోడ్పాటే రాజశేఖరునకును గావలసి వచ్చినది.

[illegible]ంతయో పరిశ్రమ
లెనవారు

వెణుతుర్ల వడ్డికవి - తర్వాతి ఆలంకారికులు

శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు.

౧

శృంగారరససామగ్రిని వివరించుగ్రంథములలో శృంగారరసాలవాల మొకటి. దీనిని రచించినయాతఁడు వెణుతుర్ల వడ్డికవి. [1]వడ్డికవి కౌండిన్యగోత్రుఁడు; తండ్రి మంగళగిరి; తాత వెంగనార్యుఁడు.[2] వడ్డికవి శ్రీరామభక్తుఁడు, శుక్లయజుర్వేది, దేశికాచార్యుల శిష్యుఁడు.

వడ్డికవికాలము, నివాసము నిర్ణయింపఁదగిన యాధారములు లేవు. ఇతఁడు తన గ్రంథమును పూర్వకవుల గ్రంథముల ననుసరించియే వ్రాసినట్లు చెప్పికొని యున్నాఁడు.[3] ఆ గ్రంథములు సంస్కృతగ్రంథము లయినను కావచ్చును. ఆంధ్రగ్రంథము లయినను కావచ్చును.

వడ్డికవి యెన్ని గ్రంథములను రచించెనో స్పష్టముగఁ దెలియదు. కాని శృంగారరసాలవాలము, బాలగోపాల విలాసము అను నితని కృతులు కన్పించుచున్నవి. బాలగోపాల విలాసము శ్రీ కృష్ణుని విలాసములను ప్రతిపాదించు ప్రబంధము.

౨

నామమునుబట్టియే 'శృంగారరసాలవాలము' శృంగారరసప్రతిపాదక గ్రంథముగఁ గన్పించుచున్నది. కాని యిది రసమంజరివలెఁ గేవల శృంగారరస సామగ్రీప్రతిపాదకము కాదు; ఇందుఁ దొలుతఁ గావ్యస్వరూప చర్చ కొంత కలదు. పిదపఁ గరుణాదు లగురసాంతరములు నుల్లేఖింపఁబడినవి. దీనికి మూలము రసమంజరిని బోలు రసవిషయ ప్రతిపాదకము లగు కొన్ని గ్రంథములు, కావ్యాలంకార సంగ్రహము మొదలగు గ్రంథములు ఆధారము గావచ్చును.

శృంగారరసాలవాలము మూఁడాశ్వాసముల గ్రంథము. ప్రథమాశ్వాసమునఁ గావ్య లక్షణము, రత్యాదిస్థాయి భావోదాహృతులు, ఆలంబనోద్దీపన విభావములు, అనుభావ, సాత్త్విక, సంచారిభావములు, శృంగారచేష్టలు, చక్షుఃప్రీత్యాది శృంగారావస్థలు, స్వప్న-చిత్ర-సాక్షాద్దర్శనములు కలవు. ద్వితీయోల్లాసమున స్వీయ-ముగ్ధ - మధ్య - ప్రౌఢ ధీరాదినాయికలు, పరకీయ, వృత్తాది సురతగోపన, వాగ్విదగ్ధ, ప్రియవిదగ్ధ, లక్షిత, కులట, ప్రథమాద్యనుశయాన, ముదిత మొదలగు నాయికాభేదములు వివరింపఁబడినవి. తృతీయాశ్వాసమునఁ బ్రోషితభర్తృకాద్యష్టవిధ నాయికల స్వరూపము, ముగ్ధాదులం దీ యష్టభేద నిరూపణము, జ్యోత్స్నాభిసారికా ప్రవత్స్యత్పతికల లక్షణము, నాయికల ఉత్తమ మధ్యమాధమ భేద వివృతి, మండనాది స్వరూపము, నాయకభేద

1. 'ఇది శ్రీరామభద్ర కరుణాకటాక్షలబ్ధ కవితాచమత్కార వెణుతుర్ల కులాలంకార, కౌండిన్యసగోత్ర పవిత్ర, వేంగనాచార్య పౌత్ర, సాధుచారిత్ర, మంగళగిరిపుత్ర, వినయగుణధుర్య వడ్డికవి ప్రణీతం బైన......'

2. ఉ. శ్రీరఘువీరభక్తిరససింధువిహారుఁడ శుక్లయాజుషా
చారుఁడ దేశికాగ్రిమపదాచారుఁడ నే వెణు...
స్థారుఁ...

ములు, నాయక సహాయు లగు పీఠమర్ద-విట-విదూషక స్వరూపము సోదాహరణముగ వివరింపఁబడినవి.

శృంగారరసాలవాలమును చెన్నపురిలోని 'ఢుండిగణపతి బుక్కుడిపో' వారు ప్రకటించి గ్రంథమును ప్రచారములోనికిఁ దెచ్చిరి. 'గ్రంథ పరిచయ' మొనరించిన శ్రీ మంచళ్ల వేంకట పున్నయ్యశర్మ (బి. ఏ.) గారు గ్రంథమును గూర్చియు, గ్రంథకర్తను గూర్చియు సంగ్రహముగఁ బరిచయ మొనర్చిరి.

రసములలో శృంగార ముత్తమ మగుట, యం దనేకభేదములు వెలయుట నెఱిఁగి తత్ప్రతిపాదక మగు కావ్యమును వ్రాయ వడ్డికవి తలఁచినట్లు గ్రంథమునఁ గలదు. శ్రీ పున్నయ్య శర్మ గారును ఇందుఁ బ్రాచీనప్రబంధములందువలెఁ గృత్యాది వర్ణనాదికములు, షష్ఠ్యంతములు, స్వప్నసాక్షాత్కారములు మున్నగునవి లేవని యిది యొక ప్రబంధ మను నంశమునే వివరించిరి. ఇయ్యది కావ్య, ప్రబంధములకు లక్షణము చెప్పునది; కావ్యము కాని, ప్రబంధము కాని కాఁజాలదు.

సామాన్యముగ నాంధ్రాలంకారికులు నిరూపించు లక్షణములు సంస్కృతానుసారులు. అయినను ఇందు చాల స్వతంత్రత కనపడుచున్నది. లక్షణములు కొన్ని విలక్షణములుగ నున్నవి.

౧. 'ఆజి బలవంతుచేతఁ జీకాకు నొంది కోయుట' జుగుప్స యని యిందలి లక్షణము. (౪. పుట.) పయి లక్షణమున కనుగుణముగనే యుదాహృతియు 'శ్రీకృష్ణుని రథము నడ్డగించి పరాభూతుఁ డగురుక్మి వృత్తాంతము' కలదు. మాంస, మస్తిష్క, వసాది దర్శనమున మనసు నకుఁ బట్టరాని యేవగింపు కల్గుట జుగుప్స. కావున నిందలి లక్ష్యలక్షణములు సంస్కృతానుసారులు కాకున్నవి.

౨. 'విరహవ్యథ శోక' మని యిందుఁ గలదు. (3 పుట.) 'విరహవ్యథచే బాధపడు నొక గోప[illegible] దర్శన మొసఁగుట' [illegible]

గల్గు మనోవికారము. 'కృష్ణుఁడు జలక్రీడలఁ దేలుస్త్రీల వలువల దొంగిలి, వారిని జేతు లెత్తి మ్రొక్కుమనఁగా, వారు అకలంక మనోహరాంగ శృంగారము లెల్ల దోఁపఁ గరకాండము లఁ ముకుళించి మ్రొక్కఁ, దా, వనరుహాక్షుఁడు, ఆరసి హాస్య విలాస దక్షుఁడై నవ్వె' నని పయి హాసమున కుదాహృతి. కేవల హాసము హాస్యస్థాయి కాఁజాలదు; లక్ష్యము సరి గాదు.

౪ శమలక్షణ మిందు 'నెమ్మదిలోన నొర్పునెలఁగ నిశ్చలపరిణతస్థితియ శమ'మని చెప్పఁబడినది.

దీని యుదాహరణము 'బోటు లనేక లోండ్రాకరి పొట్ట సహింపక నైకరీతులఁ మాటలు ముందె మేళములు, మానము లూనము లెంచి,... నిజమానస శాంతముఁ బూన...శౌరి యప్పాటలగంధు లంద ఱొక పాటుగఁ దేర్చెఁ గ్రమక్రమంబుగఁ' అని కలదు. ఇచట మొదటఁ బోట్లాడుకొనిన స్త్రీలు శాంతము వహించినట్లు వర్ణింపఁబడుటచే నిది శమోదాహరణ మని వివరింపఁబడినది. ఈ లక్ష్యము మీఁది లక్షణము కూడ సరి కావు.

శృంగార రసాలవాలము రచన చాల సరళము. లక్ష్యములు కొన్ని లక్షణములకు సరిపోకున్నను, సరసముగ నున్న వనుటకు సందేహము లేదు. ఇందు ముద్రణస్ఖాలిత్యములు మిక్కిలిగ దొరలినవి. తక్కిన యచ్చు తప్పులతోఁబాటు ఆకారాంత స్త్రీలింగశబ్దములు - స్వీయా, పరకీయా, సామాన్యా - మొదలగు శిష్ట[illegible] పదములు - ఇందు అకారాంతములుగనే విడువఁబడినవి.

కటికినేని రామయకవి

౧

ఆంధ్రమునఁ గల యర్థాలంకార గ్రంథములలో సంస్కృత కువలయానందము నాంధ్రీకరణ మగుకువలయానందప్రకాశ మొకటి. దీనిని రచించిన యాతఁడు కటికినేని రామయ కవి. ఇతనిది పద్మనాయకకులము; చెలుకు ముత్తాత గోపరాజ [illegible]; తండ్రి

రామయకవి వైష్ణవమతావలంబి; కుల గురువు శ్రీ ప్రతివాది భయంకర వేదాంతాచార్యుఁడు. ఆదిగురువు తర్క వ్యాకరణ విద్వాంసుఁ డగుకనకాద్రి. ఇతఁడే కవికి విద్యాగురువు కావచ్చును. రామయ 'అతివిచిత్ర రసగుణాలంకార బంధురాతి ప్రబంధ నిర్మాణ చాతురీధురీణుఁడు.' తనకుఁ బరమాప్తు లగు పానుగంటి వేంకయ, కాశి వేంకటనరసయ మొదలగువారు ప్రేరింప నీ 'కువలయానంద ప్రకాశ ప్రబంధంబును' లోకోపకారార్థంబుగా రచియించెను. రంగార్యవర్యుని సాహాయ్యమున నేతత్కృతి రచింపఁబడినది.

రామయకవి కాలము కాని నివాసస్థానము కాని స్పష్టముగాఁ దెలియవు. తెలిసికొనుటకుఁ దగిన యాధారములును లేవు. కువలయానంద ప్రకాశము క్రీ. శ. ౧౮౮౩ వ సంవత్సరమున 'శ్రీ కాశీవిశ్వనాథ' ముద్రాక్షరశాలయందు వెంకటగిరిలో ముద్రింపఁబడినది. దీనిని శ్రీ వెలుగోటి ముద్దుకృష్ణ యాచేంద్ర బహదరువారు ముద్రింపించి ప్రకటించినారు. ఇతఁడు వెంకటగిరి ప్రభువుల బంధుకోటిలోనివాఁడు కావచ్చును.

రామయకవి యెన్ని గ్రంథములను రచించెనో తెలియదు. శ్రీ కృష్ణవిలాస మనుగ్రంథాంతరము నీతఁడు రచించినట్లు తెలియుచున్నది. [1] అది యొక శృంగారప్రబంధమయి యుండవచ్చును.

౨

కువలయానంద ప్రకాశము సంస్కృతమున అప్పయదీక్షితులు రచించిన 'కువలయానందము' లోని తొలి నూఱలంకారములకును యథామూల మగు తెలుఁగు సేఁత. కొలఁది చోటుల మాత్రము మూలమున లేని యుదాహరణములు కొన్ని కలవు.

మూల మెచటను విడువఁ బడినట్లు తోఁచదు. ఆంధ్రముతో నంతగా సంబంధింపనివి, సంస్కృతసంబంధములు నగుచర్చలు కూడ నిందు భాషాంతరీకరింపఁ బడినవి.

ఇది మూఁడాశ్వాసముల గ్రంథము. ఇందలి యాశ్వాసములకు ఘట్టము లని పేరు. ప్రథమాశ్వాసమున నుపమా...
దీపకాలం...
ప్రతివస...

లంకారాంతమువఱకును, తృతీయాశ్వాసమున సమాలంకారము మొదలుకొని హేత్వలంకారాంతము లక్ష్యలక్షణాదికము కలదు. మిగిలిన భాగము విడువఁ బడినది.

కువలయానందమున కిది తెలుగుసేఁత యైనను, 'తు, చ' లు తప్పకుండనియాంధ్రీకరణ మగుటచేతను, చాలవఱకు మూలమునందలి వాక్యముల కారికగనే తత్సమీకరించిన యనుకరణ మగుటచేతను, నిందలి విషయము కొంత దుర్గ్రాహ్యముగనే యున్నది. శాస్త్రీయచర్చలపట్టుల ననువాదము మూలమునే పోలుచున్నది. ఉదాహరణ శ్లోకములు స్వేచ్ఛాంధ్రీకరణము కాక యథామూలములు.

వచనానువాదమున కుదాహరణము :

౧. ప్రసిద్ధోప మానోపమేయ భావప్రాతిలోమ్యంబువలనఁ బ్రతీపం బనం బరఁగె. దీనికి మూలము 'ప్రసిద్ధోపమానోపమేయ భావప్రాతిలోమ్యాత్ప్రతీపమ్'

౨. వర్ణనీయం బైనవస్తువునందుఁ దత్సదృశధర్మారోపఫలకం బైన తదీయ ధర్మనిహ్నవంబును, మఱియుఁ గవిమతి వికాసోత్ప్రేక్షిత ధర్మాంతర నిహ్నవంబును శుద్ధాపహ్నవం బనం బరఁగు.

దీనికి మూలము—'వర్ణనీయే వస్తుని తత్సదృశ ధర్మారోపఫలక స్తదీయధర్మనిహ్నవః శుద్ధాపహ్నుతిః' అని యున్నది.

౩. ఈ యుదాహరణంబునందుఁ బ్రస్తుతాప్రస్తుతంబులకు యుగపద్ధర్మాన్వయంబు ప్రతిభాసింపుచున్నయది......మను లక్ష్యంబునందు నప్రస్తుతంబునకే ముందుగా ధర్మాన్వయంబు ప్రతిభాసింపుచున్నయది. వినను బ్రస్తుతోద్దేశంబుచేతఁ బ్రస్తుతం బైనవర్ణనంబునకే యప్రస్తుతంబు సంబైన నన్వయంబు సంభవించుం గావునఁ బ్రాసంగికత్వంబు పరిత్యక్తంబు గాదు. రథ్యాప్రాసాదంబులకు యుగపదుపకారకత్వంబు గలుగుటచే దీపంబులకును, నతిథుల కొఱకుఁ బ్రథ... ...చేయుటచేత జామా... ...నకును

దిందు సర్వోద్దేశంబుచేత నే ధర్మోక్తి గలుగుటం జేసి పరస్పరవిశేషంబు నిర్దేశింపంబడియె, నీ యలంకారద్వయంబునం దుపమాలంకారంబు నకు గమ్యత్వావిశేషంబు గలిగినను నీ దీపకాలంకారంబునం దప్రస్తుతం బుపమానంబనియుఁ, బ్రస్తుత ముపమేయం బనియు, నుపమానోపమేయ భావంబు వ్యవస్థితంబై యున్నయది. యత్తుల్య యోగితాలంకారంబునందుఁ దద్భావంబునకు విశేషగ్రహణంబు లేకుండుటవలన నైచ్ఛికంబై యుండుటంజేసి నీ యలంకారంబులకు రెంటికి నిది మఱియొకవిశేషం బయ్యె.

దీని మూలము '......ఇత్యత్ర ప్రస్తుతానామప్రస్తుతానాం యుగపద్ధర్మాన్వయ స్తథాపి ప్రాసంగికత్వం నహీయతే, వస్తుగత్యా ప్రస్తుతోద్దేశేన ప్రస్తుతస్యైవ వర్ణనస్యాప్రస్తుతేఽన్వయాత్, నహిదీపస్య రథ్యాప్రాసాదయోర్యుగపదుపకారకత్వేన జామాత్రర్థం శ్రపితస్య సూపస్యాతిథిభ్యః ప్రథమ పరివేషణేన చ ప్రాసంగికత్వం హీయతే. తుల్యయోగితాయాం త్వేకం ప్రస్తుత మన్య దప్రస్తుత మితి విశేషాగ్రహణాత్సర్వోద్దేశేనైవ ధర్మాన్వయ ఇతి విశేషః, అయం చానయో రపరో విశేషః, ఉభయోరనయో రుపమాలంకారస్య గమ్యత్వావిశేషేఽపి అత్రాప్రస్తుత ముపమానం, ప్రస్తుత ముపమేయ మితి వ్యవస్థిత ఉపమానోపమేయ భావః, తత్రతు విశేషాగ్రహణా దైచ్ఛిక స్స ఇతి'. విషయవివరణ మంతయు నీరీతిగనే యున్నది. మూలమందలి ఉపమోత్ప్రేక్షాసమాసోక్తికావ్యలింగార్థాంతరన్యాస లలితాదుల విషయవిమర్శన మింతకంటెను కఠినతర శైలిలో నున్నది.

భాషాంతరీకరణపద్ధతికి :

౧. గీ. రాజసేవ మనుష్యుల కీ జగతిని
ఖడ్గధారావలేహంబు కదిసి చూడఁ
బంచవక్త్రపరీరంభ మంచితముగ
నాగకన్యావదనచుంబనంబు దెలియ.
(పుట. ౭౫.)

దీని మూ

ముగ, తెలియ' అను పదములు తెచ్చి పెట్టుకొనినవి. మూలములోని 'వ్యాళికి' 'నాగకన్య' అని యాంధ్రీకృతి. 'నాగకన్యా వదనచుంబనము' పంచానన పరిష్వంగమువంటిది కాకపో వచ్చునుగదా!

౨. గీ. మఱియుఁ గపికాపిశాయనమత్త మంత
వృశ్చికముచేత దష్టమై వెగడుపడియెఁ,
గడిమి మఱియుఁ బిశాచికాగ్రస్తమయ్యె
నహహా! దానివికార మేమనఁగ వచ్చు?
(పుట. ౨౪౦)

దీనికి మూలము—

కపిరపి చ కాపిశాయన
మదమత్తో వృశ్చికేన సందష్టః,
అపిచ పిశాచగ్రస్తః కిం బ్రూమో
వైకృతం తస్య?

మూలములోని 'కపిః, అపిచ' పదము లనువాదమున 'మఱియుఁ గపి' అని తారుమాఱయినవి. 'కడిమి' పద్యము కుదురుబాటునకు వచ్చినది.

ఇందచ్చటచ్చట వివరణసందర్భమున గవితాననువదించినపద్యముల సంగతి నేమఱచి మూలము నే వివరింప దొరకొనెను.

౩. సహోక్తిని వివరించుచోట మూలము ననుసరించి 'అనేన సార్థం విహారాంబురాశే' రిత్యాది స్థలంబులయందు సహోక్త్యలంకారముగా నుండుటకై జనరంజనం బనువిశేషంబు సహభావంబునకు దత్తం బయ్యె నని యిందు వ్రాయఁబడినది. పయి సంస్కృత శ్లోకపాదానువాదము విడువఁబడినది. (పుట. ౬౩)

౪. అర్థాంతరన్యాస వివరణ సందర్భమున మూలమునఁగల 'యోయోఘుమవాన్ ససోఽగ్ని మాః......యథామహానసః' అను సంస్కృత మనువాదమునందును తెలిఁగింపఁబడక యట్లే యుంచఁబడినది (౨౦౫.)

౫. 'పుష్కలకారణంబు గలిగి కార్య సముత్పత్తి గాక యున్న...' విశేషోక్తి యని తాను లక్షణము నాంధ్రీకరించినను రామయకవి అతద్గుణాలంకార వివరణ సందర్భమున స్వరూపమును

క్తిః సతిపుష్కల

ట్టంకించెను.

౬. వికృతోక్తి వివరణమున మూలమున నున్నట్లే 'చేతోనలం కామయతే మదీయం నాన్యత్ర కుత్రాపి చ సాభిలాష' మిత్యాకారక దమయంతీ వాక్యాదికంబు ఉదాహరింపఁబడినది.

౭. కొన్నిచోట్ల మూలమునందలి లక్ష్యము లనువాదమునందును మార్పు చెందక యట్లే నిలిచియున్నవి.

౧౭౩ వ పుటలో సమాలంకారవివరణమున

గీ. 'న ఖలు శస్త్రం ప్రకుర్వీత నందన'యని
తండ్రి చెప్పినవచనము తనయుఁడు విని
యదియె శస్త్రంబు గావించె నాత్మజనకు
నాజ్ఞ నుల్లంఘనము సేయఁడయ్యె నపుడు.

దీనిమూలము.

శ్లో. శస్త్రం న ఖలు కర్తవ్య
మితి పిత్రానియోజితః
తదేవ శస్త్రం కృతవాన్
పితురాజ్ఞా న లంఘితా.

తండ్రి కుమారునితో 'శస్త్రము చేయవలదు' అని చెప్పఁగా నతఁడు 'నఖలు శస్త్రము' (గోరుగుండు) నే చేసిన ట్లిచట శ్లేషంబట్టి సమాలంకారము సమర్థింపఁబడినది. ఇచట లక్ష్యముకూడ తెలుఁగుననుండుటయే యుక్తము.

మూలమునఁ గొన్నిచోటుల లక్ష్య శ్లోకము లందలి ప్రయోగములంగూర్చి చర్చలు పెరిగినవి. అనువాదమున నట్టి చర్చల కవకాశము లేదు. అట్లయినను ఆ యనువాదము క్రిందఁ దిరిగి మూలమును వ్రాసి దానిపయి చర్చలు సాగింపఁబడినవి. ఉత్ప్రేక్షోదాహరణమున [పుట. ౨౮.] 'అపి కారస్థితిరీతి...... కామినీ, నవలీలార్ద్రి నఖక్షత ప్రతతులో నా సెంతయున్ భాసిలెన్.' అనుచోటఁగల 'నాన్' ఉత్ప్రేక్షా వాచకమే కాని యుపమావాచకము కాదు. అయినను మూలమందలి చర్చనుగూడ వ్రాయఁదలఁచి కవి పై పద్యమునకు మూల మగు 'బాలేందువక్రాణి......నఖక్షతా నీవ వనస్థలీ నామ్ అను చోటఁ గల 'ఇవ' శబ్దము సాదృశ్య వాచకమా? ఉత్ప్రేక్షావాచకమా? యని చర్చించి గ్రంథమును పెంచెను.

వివరణమునఁ
శ్లోకముతే
సోక్తి

వాని కనువాదము గాని వివరణము గాని లేదు. ఇది యథామూలానువాద మగుటచే లక్ష్య పద్యములకు మూలమున నున్నచో నిందును వివరణ ముండుటయు, అవి క్లిష్టములయ్యును మూలమున లేకుండుటచే నిందును వివరణము లేకుండుటయుఁ జాలచోట్లఁ గలదు. దృష్టాంత, ప్రతివస్తూపమా సంభవ విభావనా విశేషోక్త్యాదులం దీరీతి కన్పించును.

పయి విషయములంబట్టి చూడఁగా మూల గ్రంథమును బాగుగఁ జదివినవారే యనువాదమును నిస్సందేహముగ నెఱుఁగఁగల రని తెలియుచున్నది.

ఇట్లు ఆంధ్రీకరణము యథామూలముగా నున్నను, గొన్ని యెడలఁ గవి స్వాతంత్ర్యము నవలంబింపకపోలేదు - కొన్నిచోట్ల మూలకారికలలోని లక్ష్యభాగములు విడువఁబడినవి. ఉ. అధికతాద్రూప్యరూపకము. కొన్ని యెడల మూలమున లేని 'అలంకార సంకరోదాహరణములు' కవినిబద్ధములు కలవు. ఉ. నిదర్శన, ఉత్ప్రేక్ష.

ఈ కువలయానంద ప్రకాశమునఁ గొన్ని యెడల ననువాదమునఁ గొన్ని దోసఁగులు కన్పించుచున్నవి. మచ్చునకు - ముద్రాలంకారము లక్ష్యలక్షణములు మూలమున,

'శ్లో. సూచ్యార్థసూచనం ముద్రా
ప్రకృతార్థపరైః పదైః
నితంబగుర్వీ తరుణీ
దృగ్యుగ్మవిపులా చ సా'

అని యున్నవి. ప్రకృతార్థమును దెలియఁజేయు పదములచే సూచ్యార్థము సూచింపఁబడిన ముద్ర యగు నని యర్థము. ఇచట 'దృగ్యుగ్మవిపులా' లోని యుగ్మవిపులాపదము అనుష్టుప్ ఛందో విశేష మగు యుగ్మవిపుల యను భేదమును (మీఁది శ్లోకచ్ఛందమును) సూచించుచున్నది. అనువాదమునఁ గూడ-

గీ. 'ధరణిఁ బ్రకృతార్థపరపదోత్కరముచేత
నొనయు సూచ్యార్థసూచన ముద్ర యగును;
దరుణి ?

సూచన లేనందునఁ బయి యలంకారమున కిది యుదాహరణము కాఁజాలకున్నది. ఇందు 'దృగ్యుగ్మ విపుల'కు బదులు 'తేఁటగీతి' యని యుండిన - అది ప్రకృతార్థమున సమన్వయించిన ఉదాహరణము కాఁగలదు.

[పుట. ౨౬౪.]

మూలములోఁ బరికరాలంకార వివరణ సందర్భమున - శ్లేష, యమకాది స్థలములలో నపుష్టార్థ దోషము పాటింపఁబడనందున నొక్క విశేషణ మభిప్రాయ గర్భిత మయినను పరికరాలంకార మగు నని చెప్పఁబడినది. అందు యమకమునకు-

'అతియజేత నిజాం యది దేవతా
ముభయ తశ్చ్యవతే జుషతేఽప్యఘమ్.
క్షితిభృతైవ సదైవతకా వయం
వనవతానవతా కి మహీద్రుహా.'

అని యుదాహరణ మీయఁబడినది. ఇచట 'వనవతానవతా' యని యమకము.

చ. తెలియక నెవ్వఁడేని
నిజదేవతఁ గొల్వక నన్యదైవతం
బులను యజించు నాతఁ
డఘమున్ వెసఁ జెందు నిహోర్ధ్వలోకసు
స్థలనముఁ జెందుఁ గాన వన
సంపద గల్గిన యిన్నగేంద్రమున్
గొలిచెదువార మింద్రు మఱిఁ
గొల్వఁగ నేల యరక్షణక్షమున్.'

అనునది మీఁదిశ్లోకమున కనువాదము. ఇందు మూలమునందువలె యమకము లేదు; అభిప్రాయ గర్భిత మగువిశేషణము యమకము నందుండవలెను. వివరణములో 'వనసంపద గల్గిన' యనునది సాభిప్రాయ విశేషణముగఁ జెప్పఁబడినది. [పుటలు ౧౦౬, ౧౦౭.]

ఉత్తరాలంకారపు మొదటిభేద మిందు 'గూఢోత్తర'మను ప్రత్యేకాలంకారముగఁ బేర్కొనఁబడినది. మూలము—'కించిదాకూత సహితం స్యాద్గూఢో[...]కం.' లక్షణానువాదము. [...]చు

పయి ఉత్తరాలంకారపు రెండవభేదము యొక్క లక్షణోదాహరణములు క్రింది రీతి నున్నవి—

'ప్రశ్నోత్తరాంతరాభిన్న
ముత్తరం చిత్ర ముచ్యతే
కేదారపోషణరతాః
కే ఖేటాః కిం చలం వయః.'

'ప్రశ్నోత్తరములకు భేదము లేకుండుట, రెండు ప్రశ్నముల కొక్కటే యుత్తర మగుట చిత్ర మగుఉత్తరాలంకారభేదము' అని పయి లక్షణము నర్థము. పయి శ్లోకమున కనువాదము-

గీ. బెరసి ప్రశ్నోత్తరాంతరాభిన్న మైన
నుత్తరం బది చిత్రమై యొగి నెసంగు;
జగతిఁ 'గేదారపోషణశాలినః స్యు
కిం చలం హి వయః ఖగాః కేచ' యనఁగ

ఇందలి లక్ష్యము మూలమే; అదియుఁ దాఱుమాఱుగ నున్నది. మఱియు నీ భేదము 'చిత్రము' అను ప్రత్యేకాలంకారముగఁ బేర్కొనఁబడినది. (పుట. ౨౪౭)

ఛేకోక్త్యుదాహరణము మూలమున

'మలయమరుతాం వ్రాతా యాతాః
వికాసితమల్లికా
పరిమలభరో భగ్నో గ్రీష్మ
స్త్వముత్సహసే యది
ఘన ఘటయ తం త్వం
నిఃస్నేహం య ఏవ నివర్తనే
ప్రభవతి గవాం కిం నశ్ఛిన్నం
స ఏవ ధనంజయః.'

అని యున్నది; దీని యనువాదము—

గీ. మలయమరుదంకురస్ఫురన్మహిమ యణఁగె
మల్లికామోదభృద్గ్రీష్మ మెల్లసమసె
ఘన! ఘటింపుము ప్రియుఁ గూర్మి కలిగెనేని
యావుల మరల్చువాఁడె పో యర్జునుండు.

లోకోక్తి కర్థాంతరకల్పనము చేయఁబడిన ఛేకోక్తి యగు నని లక్షణము. మూలమందలి 'గవాం నివర్తనే యః ప్రభవతి స ఏవ ధనంజయః' అనునది 'ఆవులను మరల్చినవాఁడే అర్జునుఁడు' అను లోకోక్తిని తెలియఁజేయుచు [...]న 'సౌందర్యవతి

చినవాఁడే యట్టి పశుప్రాయు నింటికి మళ్లింపఁ గలవాఁ డని యర్థాంతరము వచ్చుచున్నది. అను వాదములోని అవు, అర్జునుఁడు, అనునది అర్థాంతరావగమనమున కనుకూలములు కావు.

[పుట. ౨౬౦]

వక్రోక్త్యుదాహరణముగ

'అహో! కేనేదృశీబుద్ధి
ర్దారుణా తవ నిర్మితా
త్రిగుణా శ్రూయతే బుద్ధి
ర్నతు దారుమయీ క్వచిత్.'

అనుశ్లోకము కలదు; దాని తెనిఁగింపు —

గీ. రమణి! దుష్కర మురుదారురచిత మయ్యె;
నెవనిచేతను నీమది యవనియందు,
బుద్ధి త్రిగుణాత్మకం బని పొలుపు మిగులు
దారుమయ మంచు నెచ్చటఁ దనర వినము.

మూలమందలి 'దారుణా' అను దానికి సబబగునర్థము దారుణమైనది (కఠినమైనది) అని; అది తృతీయైక వచనముగా - వక్ర బుద్ధితో గ్రహించి 'బుద్ధి యెచ్చటను కఱ్ఱతోఁ జేయఁబడ' దని జవాబీయఁబడినది. అనువాదమున 'ఉరు దారురచితము' అని కలదు. దీనికి రెండర్థములు లేవు; కఱ్ఱచేఁ జేయఁబడిన దనునర్థ మొక్కటియే వచ్చును. ఇచట నర్థాంతరప్రతీతి కలుగదు; ఇది వక్రోక్తి కుదాహరణము కాఁజాలదు.

ఈ గ్రంథము చాల జాగ్రతగ అచ్చొత్తింపఁబడినది. అయినను అచ్చటచ్చట తప్పులు పడినవి. అందుఁ గొన్ని విపరీతార్థస్ఫోరకములు కలవు. ప్రాగుద్ధాహృత గ్రంథభాగములందును, మఱి చాలచోట్లను కళలు ద్రుతప్రకృతికములుగ నున్నవి. అవి ముద్రణస్ఖాలిత్యములు కావచ్చును.

నవీనవాఙ్మయము

తక్కిన వాఙ్మయవిభాగములతోఁబాటలంకార వాఙ్మయమును ఆంధ్రమున క్రమముగ నభివృద్ధిఁ బొందుచున్నది. పెక్కురు పండితు లీ వాఙ్మయము నాదరించుచున్నారు. నవీనులును తొలుతఁ జాలవఱకు కేవలము అర్థాలంకారములను వివరించు గ్రంథములనే వ్రాయఁ దొడఁగినను క్రమముగ సమగ్రాలంకార శాస్త్ర గ్రంథముల రచిం...
వంతుల ముప...
భాషాంతరీ'
వఱకు
నాంధ్రలాక్షణికులు నవీన సంస్కృతాలంకార గ్రంథముల ననుసరించిరి; నవీనులలోఁ గొందఱు ప్రాచీనాలంకార గ్రంథము లను కూడఁ దగిన రీతిని తెనిఁగించుచున్నారు. అట్టి గ్రంథములు, వానియందలి విషయపరిశీలనము అలంకార తత్త్వమును దెలిసికొనుట కెంతయు ననుగుణములు. ఇటు లీ వాఙ్మయము అభివృద్ధి పొందుచుండుట ముదావహము.

ఈ ప్రకరణమున అకారాదిక్రమముగ నీయఁబడిన గ్రంథములలోఁ దెలిసినంతవఱకు ముద్రితములు, అముద్రితములు నగు నవీనాలంకార గ్రంథములు చేర్చఁబడినవి. వానిలోని విషయములేవియో సంగ్రహముగఁ జెప్పఁబడినవి. ఆ గ్రంథముల విషయ విమర్శనము, గ్రంథము మంచి చెడుగులు నిందుఁ జేర్పఁబడలేదు.

అచ్చతెనుఁగు రసమంజరి

అముద్రితము.

కర్త: చింతలపిల్లి రామకృష్ణమూర్తిశాస్త్రి గారు; భానుదత్త మిశ్రుఁడు సంస్కృతమున రచించిన 'రసమంజరి' కిది యచ్చాంధ్రానువాదము; శృంగారరసానుగుణము లగు నాయికలయు, నాయకులయు లక్షణోదాహరణములిందుఁ గలవు.

అలంకార చంద్రిక

(ముద్రితము)

కర్త: నేలనూతుల శివరామ కృష్ణయ్య, నవీన గ్రంథములలో నిది ప్రాచీనము. ఇం దర్థాలంకారములు లక్షణోదాహరణములతో వివరింపఁబడినవి. దీనికి దీక్షితులవారి 'కువలయానంద కారికలు' మూలము.

అలంకారచంద్రోదయము

ముద్రితము. కర్త: ఇమ్మనేని శరభలింగ నాయుఁడు, ఇందును అర్థాలంకారములే వివరింపఁబడియున్నవి.

అలంకారతత్త్వవిచారము

ముద్రితము. కర్త: కురుగంటి సీతారామయ్య, ఎం. ... తత్త్వ మిందు
వి—

సవిమర్శముగ వివరించు గ్రంథము. ఇందు కావ్యభేదములు, శబ్దభేదములు, వృత్తులు, వ్యంగ్యము, ధ్వనిభేదములు, రసస్వరూపము, గుణీభూత వ్యంగ్యములు, శబ్దాలంకారములు, గుణ, రీతులు, అర్థాలంకారములును వివరింపఁబడినవి. చివఱ ననుబంధమున శబ్ద, రసములకు సంబంధించిన విశేషములు - గ్రంథమున విడువఁబడినవి - కలవు. దీనికి మమ్మటాచార్యుని కావ్యప్రకాశము స్థూలమూలము.

అలంకారసంగ్రహము

ముద్రితము. కర్త: తి. రంగాచార్యులు. కువలయానందకారికల ననుసరించి యర్థాలంకారములను వివరించుగ్రంథము.

అలంకారసంగ్రహము

ముద్రితము. కర్త: కందుకూరి వీరేశలింగము. ఇదియు పయిరీతి గ్రంథమే.

అలంకారసారసంగ్రహము

ముద్రితము. కర్త: వేదము వేంకటరాయశాస్త్రి. ఇదియుఁ బయిరీతిదే. ఇందు మూలమందువలె లక్ష్యలక్షణములు పద్యములలోనే యున్నవి. వివరణము వచనమున నున్నది.

ఆంధ్రకువలయానందము

అప్పయదీక్షితుల కృతి కాంధ్రానువాదము. శ్రీ కంభంపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి విరచితము. తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయ ప్రచురణము.

ఆంధ్రదశరూపకము.

ముద్రితము. కర్త: మల్లాది సూర్యనారాయణ శాస్త్రి. సంస్కృతమున ధనంజయుఁడు వ్రాసిన దశరూపకము (మూలము) నకును, ధనికుని 'దశరూపకావలోకము' (వివరణము) నకును (మొత్తముపయి) ఇది యనువాదము. నాటక లక్షణములను వివరించుగ్రంథము. సంస్కృత వివృతియందలి చర్చావిషయము లిందు సంగ్రహముగ నీయఁబడిన[illegible] ారిక లిందు వచనమున - [illegible]వి.

లోకమునకుఁ దెలుఁగు ఉదాహృతులు తెలుఁగు ప్రబంధములనుండి గ్రహింపఁబడినవి.

ఆంధ్రధ్వన్యాలోకము

ముద్రితము. బొడ్డపాటి కుటుంబరాయశర్మ. ఇదియు ఆనందవర్ధనుని మూలమున కనువాదము.

ఆంధ్రధ్వన్యాలోకము

ముద్రితము. విజయనగర సంస్కృతకళాశాలా పండితులగు శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి రచితము.

ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణము

ముద్రితము. చలమచర్ల రంగాచార్యులు గారు. విద్యానాథుని ప్రతాపరుద్ర యశోభూషణమున కిది యాంధ్రానువాదము.

ఆంధ్రప్రతాపరుద్రీయము

ముద్రితము. జమ్మలమడక మాధవరామ శర్మ గారు. ఇదియు ప్రతాపరుద్రీయమున కనువాదమే. శ్రీ చల్లపల్లి రాజావారి కంకితము.

ఆంధ్రదశరూపకవిమర్శనము

ముద్రితము. కర్త: వెల్లాల సదాశివశాస్త్రి. పయి దశరూపకమునందలి గుణదోషములను విమర్శించుగ్రంథ మిది.

ఆంధ్రసాహిత్యదర్పణము

ముద్రితము. కర్త: వేదము వేంకటరాయ శాస్త్రి. సంస్కృతమున విశ్వనాథకవిరాజు వ్రాసిన సాహిత్యదర్పణమున కిది యథామూలానువాదము. ఇందు మూలకారికలు వచనమున సూత్రరూపముగ తెలిఁగింపఁబడినవి. ఉదాహరణశ్లోకములకు వచనరూపముగ అనువాదము కలదు. ఉదారణ శ్లోకములు అధఃసూచిక (Foot note) యందు ఈయఁబడినవి.

ఆంధ్రధ్వని

ముద్రితము. కర్త: అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రి. సంస్కృతమున ఆనంద వర్ధనాచార్యులు రచించిన ధ్వన్యాలోకమునందలి మూలమునకు (ధ్వనినామము కలదానికి) ఇది పద్యానువాదము.

[illegible]ారచర్చ
[illegible]అనువాదకులు
[illegible] క్షేమం

ద్రుఁడు వ్రాసినగ్రంథము దీనికి మూలము. పిఠాపురమునందలి 'కవిత' పత్రికలో ప్రకటింపఁ బడినది.

కవికంఠాభరణము

ముద్రితము. కర్తలు: రామకృష్ణ కవులు. క్షేమేంద్రునికృతికిఁ దెలుఁగుసేఁత. ఇందు కవు లవలంబింపఁ దగినపద్ధతులు వివరింపఁబడినవి. ఇట్టివానిని 'కవిశిక్షా' గ్రంథము లందురు. వీని నలంకార వాఙ్మయమునందే యందఱును లెక్కింతురు.

కావ్యకల్పలతావివృతి

ముద్రితము. కర్త: కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారు. సంస్కృతమున దేవేశ్వరుఁడు వ్రాసినగ్రంథమునకు తెలుఁగు వివృతి యిది. పయి దానివలె నిదియు కవిశిక్షా గ్రంథము.

కావ్యకలాపము

ముద్రితము. కర్త: సాహిత్యం నారాయణ శర్మగారు. కావ్యసామగ్రీవివరణ మొనరించు గ్రంథము.

కావ్యభూషణనిరూపణము

ముద్రితము. కర్త: చదలువాడ సుందర రామశాస్త్రిగారు. అర్థాలంకారవివరణ మిందుఁ గలదు.

కావ్యమీమాంస

ముద్రితము. కర్త: పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి. ఇప్పటికి కావ్యమీమాంస యందలి ప్రథమాధ్యాయ మగు 'కవిరహస్య'మే ఉపలబ్ధము. దాని కిది యథామూలానువాదము. మూలమునందలి పద్యముల కిందు వచనమున భావానువాదమే కలదు.

కావ్యప్రకాశవివృతి

ముద్రితము. కర్త: కొండూరి నరసింహాచార్యులు. మమ్మటాచార్యులు సంస్కృతమున రచించిన కావ్యప్రకాశమున కిది యాంధ్ర వివృతి. కావ్యాంగముల చర్చ యిందలి విషయము.

కావ

ముద్రితము. కర

లింగము. ని—

స్వరూప సంగ్రహము, అలంకారములు కొన్ని యిందు వివృతములు.

కావ్యలక్షణము

ముద్రితము: కర్త: శృంగారకవి సర్వారాయుఁడు. ఇదియు పయి గ్రంథమువంటిదే.

కావ్యాలంకారసంగ్రహటీక

శ్రీ వి. కృష్ణమాచార్యులుగారును, శ్రీ బ. సీతారామాచార్యులుగారును కలిసి రచించినది. ముద్రితము.

కావ్యాలంకారసంగ్రహము

శ్రీ సన్నిధానము-సూర్యనారాయణ శాస్త్రిగారి విపులటీకతోఁ గూడినది వెల ౫ రూపాయిలు.

కావ్యాలంకారసంగ్రహటీక

ముద్రితము. కర్త: శ్రీ బులుసు వేంకటరమణయ్య. ఇందు - మీఁది టీకకూడ ఈయఁబడినది. వావిళ్లప్రచురణము - వెల రు 3 లు.

కావ్యాత్మ

ముద్రితము. కర్త: శేట్లూరి రాఘవయ్యంగారు; ఎం.,ఏ. ఇందు సంస్కృతాలంకార వాఙ్మయములోని విషయములు ప్రాచీన, నవీన మత నిరూపణ పురస్సరముగ వివరింపఁబడినవి. ఆయా యాలంకారికుల మతమున కావ్యమున కాత్మ యేదియో యిందు చర్చింపఁబడినది. ఆంగ్లమున డాక్టర్ సుశీలకుమారదేగారు (ఎం.,ఏ) వ్రాసిన సంస్కృతాలంకార వాఙ్మయచరిత్ర ద్వితీయభాగము (History of Sanskrit Poeties, Volume ii) దీనికి మూలము.

కావ్యాలంకారచూడామణివివృతి

అముద్రితము. కర్త: వేదము వేంకటరాయ శాస్త్రి. ఆంధ్రమున విన్నకోట పెద్దయకవి రచించిన 'కావ్యాలంకార చూడామణి' కిది టిప్పణీగ్రంథము. పయి మూలగ్రంథమును ప్రకటించినవారును శ్రీ శాస్త్రులుగారే.

లంకార సంగ్రహమునందలి రసప్రకరణమునకు (తృతీయాశ్వాసమునకు) ఇది తెలుఁగుసేత. రసమునకు సంబంధించి యుండుటచే ద్వితీయాశ్వాసమునందలి నాయికా స్వరూప, విశేషములు నిందు సమూలముగ వివరింపఁబడినవి. ఈ టీకయందు మూర్తికవి గ్రంథములోని తప్పులు, వానికి సవరణలును కలవు.

కావ్యాలంకారసూత్రవృత్తి

ముద్రితము. కర్త: శ్రీ వేదాల తిరువెంగళాచార్యులు. సంస్కృతమున వామనాచార్యుఁడు రచియించిన ప్రాచీనాలంకారగ్రంథ మగు కావ్యాలంకారసూత్రవృత్తి కిది యనువాదము. మూలమునందువలెనే యిందును సూత్రము, వివృతి వచనముఁ గలవు. ఉదాహరణములు వివిధము లగు ప్రాచీనాధునాత నాంధ్రగ్రంథములనుండి యొసఁగఁబడినవి.

కువలయానందసారము

ముద్రితము. కర్త: శ్రీ బులుసు వేంకటరమణయ్య. సంస్కృతమున అప్పయదీక్షితులు రచించిన కువలయానందమున కిది తెలుఁగుసేత. మూలమునందువలె నిందు లక్షణములు పద్యమునను, వివరణము గద్యమునను గలదు. ఉదాహరణములు చాలవఱకు ప్రాచీనాధునాతనాంధ్ర ప్రబంధములనుండి యీయఁబడినవి. కొన్ని చాటువులు, కొన్ని మూలమున కనువాదములు. ఇందు పయికువలయానందములోని నూఱలంకారములే వివరింపఁబడినవి. వానిలోని శాస్త్రచర్చలు-తెలుఁగునకు సంబంధించినంతవఱకు వివరింపఁబడినవి.

గంధవహము

అముద్రితము. మంచెళ్ల వాసుదేవకవి.

నవరసగంగాధరము

ముద్రితము. జమ్ములమడక మాధవరామశర్మగారు రచించినది. జగన్నాథ పండితరాజు రచించిన సంస్కృతగ్రంథమునకు రూపకొంత మగునను వాదము.

రూపము.) ఇందలి విషయ మర్థాలంకార వివేచనము.

తెలుఁగు కావ్యాదర్శము

ముద్రితము. కర్త: అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి. దండి సంస్కృతమున రచించిన కావ్యాదర్శమున కనువాదము. మూలమువలె నిదియు పద్యరూపము. మూలమునందలి విషయము లన్నియు ననువాదమునఁ గలవు.

నంజరాజయశోభూషణము

ప్రతాపరుద్రీయము

గణపవరపు వేంకటకవి.

రసమంజరి

గణపవరపు వెంకటకవి.

నాటకలక్షణము

ముద్రితము. కర్త: శృంగారకవి సర్వారాయుఁడు. నాటకలక్షణమును వివరించు గ్రంథము.

భరతరసప్రకరణము

ముద్రితము. కర్త: తిరువెంకటాచార్యులు. భరతగదిత మగురసవిషయము ఇందుఁ గలదు.

రసమంజరి

ముద్రితము. కర్త: తాడూరి లక్ష్మీనరసింహరావు. భానుదత్తుని కృతికి తెలిగింపు. ఇందు శృంగారరసమున కనుగుణ మగు నాయికానాయకుల స్వరూపము వివరింపఁబడినది.

రసమంజరి

అముద్రితము. కర్త: వేదము వేంకటరాయశాస్త్రి. ఇదియు పయిభానుదత్తకృతికి తెనిఁగింపే.

చంద్రాలోకవివృతి

ముద్రితము. కర్త: అక్కిరాజు ఉమాకాంతము. దీక్షితుల కువలయానంద (మూల) కారికల కాంధ్రానువాదము, వచనమున 'చంద్రాలోకము' తోను, అడిదము సూరకవి 'ఆంధ్ర చంద్రాలోకము' తోను కూడఁ జేర్చి ముద్రింపఁబడినది.

రసభా... సంప్రదాయములు

...శ్రీ పుల్లేపు నాగ...

...నాయిక ము.

...ల్యానందా...

...ంద (మూల) ... భూ...

తమిళనాటకాలు

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారు.

తమిళలాక్షణికులు తమ భాషను ఇయల్, ఇశై, నాటకం అని మూడుగుల విభజించి యున్నారు. ఇయల్ తమిళమును ఇయట్రమిళ్ అనియు, ఇశై త్తమిళ్ అనియు, నాటక తమిళ మును నాటక త్తమిళ్ అనియు వ్యవహరింతురు. గద్యపద్య (ఇయల్) కావ్యములందు వ్యవ హృత మగు భాషకే ఇయట్రమిళ్ అని పేరు. ఛందోలక్షణశాస్త్రములు, వ్యాఖ్యాన గ్రంథ ములు మున్నగునవి గద్యపద్యవర్గమున చేరును. రాగతాళలయాన్వితమై గానానుకూలమైన భాషను ఇశై (సంగీతము) త్తమిళ్ అని పేర్కొనిరి. ఈ భాష కేవలము పాటలలోను పదములలోను వాడబడును. తేవారము, రామా యణ కీర్తనలు, కందపురాణ కీర్తనలు మున్నగు నవి ఇశై త్తమిళములో పాడబడినవే. సంగ కాలమున సంతరింపబడిన సంగీతగ్రంథము లన్నియు-ఇశైనుణుక్కం, పెరునారై, పెరుం గురుగు, తాళవగై మొదలగునవి-కాలగర్భము నందు కలసిపోయె నని తమిళపండితులు నడువు దురు. ఇయల్, ఇశై తమిళములు రెండును సమ్మిశ్రితము లైనభాషకు నాటకత్తమిళ్ అని పేరు. నాటక గ్రంథములందే యీ తమిళము వ్యవహృత మగుచుండును.

సంగయుగమునందే నాటక త్తమిళములో గ్రంథము లనేకములు వెలసె ననియు, కాని యవి యన్నియు దురదృష్టవశమున రూపుమాసె ననియు తమిళపండితులు విశ్వసించుచున్నారు. బరతం, అగత్తియం, ముఱువల్, జయంతం, సెయిట్రియం, గుణనూల్, మదివాణర్ నాటక త్తమిళ్నూల్, కూత్తునూల్— మున్నగునవి ప్రాచీన తమిళనాటక గ్రంథములు. అనగా నాటకలక్షణములను తెలియజేయు గ్రంథములు. ఇవి యన్నియు నేడలభ్యములు. కాని ఆయా గ్రంథము లందలి కొన్ని సూత్రములు మాత్ర ముపలభ్యము లయినవి. ఈ విషయాదికమును సిలప్పదికారమునకు వ్యాఖ్యానగ్రంథము వెల

(83 వ పుట తరువాయి)

రసికజనానందము

ముద్రితము. కర్త: పో. నరసింహరావుగారు. రసవిషయ మిందు బ్రతిపాదితము.

సాహిత్యచింతామణి

ముద్రితము. కర్త: తి. ఈ. శ్రీనివాసా చార్యులు. వచనము. కువలయానంద (మూల) కారికలలోని విషయ మిందు గలదు.

సంస్కృతాలంకారచరిత్రము

ప్రథమభాగము. ముద్రితము. కర్త: మేడే పల్లి వేంకటరమణాచార్యులు. సంస్కృతము నందలి యాలంకారికుల యొక్కయు, అలం కారవాఙ్మయము యొక్కయు జరిత్ర మిందు గొంతవఱకు గలదు.

కేవలము అలంకా ... యే.

ఇవి కాక సాగ ... ందు

ర్థానుసారము కావ్యాంగములను వివరించు గ్రంథములు అనేకము లాంధ్రసారస్వతమున వెలసినవి. వాని యుత్పత్తికి పాశ్చాత్యభాషా వాఙ్మయ సంప్రదాయముల నాంధ్రభాషా వాఙ్మయముల సంప్రదాయములతో సరిపో ల్చుట, సరిపోల్చి మంచిచెడుగులను వివరించుట ముఖ్యము లగుకారణములు. అట్టి విమర్శగ్రంథ ములలో గొన్ని ప్రాచీన సంప్రదాయముల పైనే ఆధారపడినవి; కొన్ని ప్రాచీనసంప్ర దాయములను పూర్తిగ నిరసించునవి. కొన్ని దేశ, కాల, పాత్రానుగుణముగ ప్రాచీనపద్ధతు లను సంస్కరించి వాఙ్మయమునకు నవ్యత గూర్పజాలినవి.

పయి విమ ... ముఖములు.

వాని నన్నింట ... గమే

ప్రధానముగ

యాసకుతవ

యించిన అడియార్కునల్లార్[1] అను నతడు తన గ్రంథమునందు వెల్లడిచేసెను. కనుక తమిళ పండితుల యభిప్రాయము ప్రకారము తమిళ నాటక వాఙ్మయము క్రీ. పూ. 3 వ శతాబ్ది యందే పరాకాష్ఠ నందియుండె నని నుడువ వలసి యున్నది.[2]

తమిళ నాటక వాఙ్మయ పరిణామమును పరిశీలించుటకు మున్ముందు వాదోపవాదములకు గుఱియైన నాటక శబ్దమును గుఱించి ప్రస్తావించుట సమంజసముగ నుండును. నాటక మనునది సంస్కృతశబ్దము. ఆర్యుల ప్రాబల్యము దక్షిణాపథమున విస్తృతమగుకొలది, సంస్కృత భాషావాఙ్మయములతో తమిళులకు పరిచయము కలుగఁజొచ్చెను. కనుక ఆర్యసంపర్కమునకు పిమ్మటనే నాటకములు తమిళనాడులో ప్రచారమునకు రాఁదొడఁగె నను వాద మొకటి కలదు. ఈ వాదమున సామంజస్యము లేదని తమిళ భాషాభిమానులు నుడువుదురు. తమిళములో 'కూత్తు' అనుమాట కలదు. ఇదియే తొలు దొలుత నాటక మనునర్థమున ప్రయుక్త మగుచుండెను. ఇది రూపకమునకు సమానార్థక మైన తమిళశబ్దము. దశవిధరూపకములలో నాటక మొకటి అయినట్లుగా, పలువిధములైన కూత్తులలో నాటక మొకటి అని తమిళపండితుల యభిప్రాయము. నాటకవియల్[3] అను గ్రంథమున నాటకప్రకరణాదు లగుదశవిధరూపకములే వివిధము లగుకూత్తులుగా నుదాహరింపబడినవి. 'నాటక మనునది కథాశరీరము గల కూత్తు' అని శ్రీ వి. జి. సూర్యనారాయణ శాస్త్రిగారు పేర్కొనిరి.[4]

నాటక మనునది తమిళశబ్దమో కాదో యితమిత్థ మని తేల్చి చెప్పుట కొంత కష్టమే. కాని యొక్క విషయమును మాత్రము నిస్సంశయముగ పేర్కొనదగును. తమిళకవులలో నాలుగు రకములవా రున్నట్లుగా ప్రాచీన తమిళకావ్యములందు సూచింపబడినది. పాణర్, కూత్తార్, పొరునర్, విరలియార్-అని నాలుగు తెఱఁగులుగ కవులు విభజింపబడిరి. తమిళరాజుల పరిపాలనాకాలములో తొలుత గాయకులుగ వ్యవహరింపబడుచుండిన పాణర్ విశేష గౌరవాభిమానములు పొందుచుండెడివారట. కాని తమిళరాజుల యేలుబడి యంతమైపోయి ఆర్యుల ప్రాబల్య మెక్కు వగుకొలఁది పాణర్ వర్గమునకు గౌరవము తగ్గఁజొచ్చెను. అంతే కాదు. పాణర్ వర్గము అంటరానిజాతిగా పరిగణింపబడసాగెను.[5] కావున వీరు గ్రామ పొలిమేరల యందు నివసింపఁజొచ్చిరి. నటకులైనవారికి కూత్తార్ అను వ్యవహారనామ మేర్పడెను. వీరుకూడ గాయకులే. కాని నాటకములు వేయుచుండెడివారు.[6] కనుకనే వీరికి కూత్తార్

1. ఇతడు క్రీ. శ. 12 వ శతాబ్ది యుత్తరార్ధమున జీవించినట్లు భావింపబడుచున్నది. ఇతని శిలప్పదిగారం వ్యాఖ్యానగ్రంథము చాల ప్రశస్తమైనది.

2. కీర్తిశేషులు శ్రీ వి. జి. సూర్యనారాయణ శాస్త్రిగారి 'నాటకవియల్' అను గ్రంథమునందలి యుపోద్ఘాతమును జూడుడు. శ్రీ శాస్త్రిగారు చెన్నపురి క్రైస్తవ కళాశాల యందు తమిళ పండితులుగ నుండిరి. వీరు గొప్ప పండితులు. కళావతి, మాన విజయం, తమిళ్మొళి వరలాఱు - మున్నగునవి వీరి గ్రంథములలో ముఖ్యములు.

3. ఇది నాటకలక్షణములను తెలియఁజేయు తమిళపద్య గ్రంథము. సంస్కృతదశరూపకము ననుసరించి యిది వ్రాయబడినది. అనువాద మన్నను సాహసము కాదు. ఈగ్రంథమును సంతరించినవారు శ్రీ. వి. జి. సూర్యనారాయణశాస్త్రిగారు. స. బలరామ అయ్యరుగారు ఈ గ్రంథమునకు వివరణము వెలయించిరి.

4. చూడుడు. 'తమిళ్మొళి వరలాఱు' పుట. 56.

5. చూడుడు. శ్రీ పి. టి. శ్రీనివాసఅయ్యంగారు గారి 'History of the Tamils' పుట. 16.

శ్రీ వి. కనకసభై Tamils : Eighteen

గ్రంథమును జూడు

అను పేరు కలిగెను. నేటి నాటకములవంటివి కాక వేషములు వేసికొని వివిధ విధమైన యాటల నాడెడివారట. ఈ విషయము తమిళ నాడులో ప్రాచీనకాలమున గూడ నాటకము ప్రచారములో నున్నట్లు తెలివిడి చేయుచున్నది.

ఇక తమిళ నాటక ప్రాదుర్భావమును గమనింతము. దేవోత్సవాదులందు సంస్కృత నాటకములు ప్రదర్శితము లగుచుండెడి వని మనకు సువ్యక్తమే. అటులనే, దేవోత్సవసమయము లందు జరపబడెడి యాటపాటలే తుదకు నాటకమునకు దారి తీసిన వని తమిళ పండితులును తలచుచున్నారు. ఈ ఆటపాటల కేయికయే నాటకమున కావశ్యక మైనది. తొలుదొలుత నిట్టి నాటకములందు కథతోడి సంభాషణములు లేకనియూ, అవి కాలక్రమముననే యేర్పడె ననియు వారు విశ్వసించుచున్నారు. ఆ సంభాషణలు కూడ తొలుత పద్యరూపముననే యుండెడివి. పిమ్మట నాటకతమిళమున వేత్తియల్, పొదువియల్ అని రెండు విభాగము లేర్పడెను. రాజులచే నాదరింపబడిన నాటకములు 'వేత్తియల్' అనియు, సామాన్యప్రజలచే నాదరింపబడిన నాటకములు 'పొదువియల్'అనియు వ్యవహృతములు కాదొడగెను.

ఇటుల సామాన్యులచే సైతము పోషింపబడుచుండిన తమిళ నాటక వాఙ్మయము జైన బౌద్ధుల సంపర్కముతో పతనావస్థను పొల్పడెను. నాటకములవలన కామోద్రేకము కలుగుననియూ, తత్ఫలితముగ ధర్మహాని సంభవించిననుసంభవింపవచ్చు ననియు తలచి జైనమతాచార్యులు నాటకప్రదర్శనములను నిరసింపజొచ్చిరి. అప్పటి తమిళ రాజులు జైనుల యాదేశమును శిరసావహించి నాటకములను ప్రోత్సహించుట మానివైచిరి. ఈ హేతువుచే తమిళ నాటక వాఙ్మయము కుంటుపడె ననియు, జైన బౌద్ధుల ప్రాబల్యమునకు పిమ్మట సంతరింపబడిన కావ్యములు (సిలప్పదిగారం మణిమేకలై మున్నగునవి) తమిళ నాడులో బహుళప్రచారము గడించిన వనియు శ్రీ సూర్యనారాయణ శాస్త్రిగారు పేర్కొనిరి.[1]

ఆర్యుల (జైనులు) సంపర్కమునకు పిమ్మట గూడ తమిళనాడులో నాటకము గౌరవాభిమానములు చూఱగొనుచు ప్రచారములో నున్నట్లు చెప్పుట సత్యసంపూర్ణము గాకున్నను, అది నిజమునకు దగ్గఱగానే యుండును. ఏలయన, జైనబౌద్ధాచార్యుల కాలమున వెలసిన గ్రంథములలో పేర్కొనదగినదియు, తమిళ పంచకావ్యములలో నొకటియు నైన సిలప్పదిగారమునకు [2]'ఇయల్, ఇశై, నాటక పొరుళ్ తొడర్నిలై సెయ్యుళ్' అనియు 'నాటక కాప్పియం' అనియు నామాంతరములు కలవు. కనకనే యీ కావ్యము నాటకముగా సంతరింపబడిన పద్యగ్రంథ మని ప్రసిద్ధి కెక్కినది. నాటకకథనమే అనగా సరససంభాషణ శైలియే సిప్పదికారమునకు వన్నెలు చిన్నెలు సమకూర్చి యేతత్కావ్యశోభకు సాయపడినది. ఇట్టి యుద్గ్రంథమును తొలుదొలుత వెలుగులోనికి తెచ్చిన మహనీయులు పండిత ప్రభాకరులైన మహామహోపాధ్యాయ డాక్టర్ శ్రీ ఉ. వే. స్వామినాథ అయ్యరు గారు. సిలప్పదికారమున పుహార్ (కావేరీ పూంపట్టణము) ఖండములో 'అరంగేట్రుగాదై' అనునధ్యాయ మొకటి కలదు. ఇది యానాటి నాటకరంగస్థలమును కన్నులకు కట్టునట్లుగా నభివర్ణించుచున్నది. మాధవి యను వేశ్యాంగన చోళమహీపతి యాస్థానమునందలి సభామండపమునందు నిర్మితమైన వేదికపై నృత్యము సలుపును. తదవసరమున సిలప్పదిగారకర్త యైన ఇళంగో అడిగళ్ రంగస్థలమును వర్ణించుచున్నాడు. కవి, సంగీత నాట్యాచార్యులు, వైణికుడు—మున్నగువారిని గూడ ప్రశంసించియున్నాడు. ఆయా కథా సన్నివేశములందు సందర్భోచితమైన భాషనుగూడ వాడియున్నాడు. అనగా వివిధము లగుఛందస్సుల నుపయోగించి శైలీవైవిధ్యమును కవి

1. మాడుడు 'తమిళ్ హిస్ట్రియిన్ వరలాఱు. పుటలు. 50-53.

2. సిలంబు+అదికారము = సిలప్పదికారం.

సిలంబు అనగ ... సంబంధించిన గాథ కావున ... [illegible]

గెను. ఈ గ్రంథము ... రాజకవిచే వ్రాయబ...

కొరుపా ... జాడఁగొరెదను.

ప్రదర్శించినాడు. కావుననే యీ గ్రంథము నాటకకావ్య మని పేర్కొనబడుట. నాడు నాటికిగూడ దీనికి బహుళప్రచారము గలదు. కనుక జైనబౌద్ధుల కాలములోగూడ నాటకము కొంతవఱకు ప్రచారములో నున్నట్లు తెలియుచున్నది.

నాటకధోరణిలో వ్రాయబడిన యీ సిలప్పదిగారమును మినహాయించినచో తమిళములో 18 వ శతాబ్దము పూర్వార్ధమువఱకు నాటక గ్రంథములు లేవనియే నుడువుట లెస్సగ నుండును. చాలవఱకు గానప్రధానములును, కొంతవఱకు నభినయయోగ్యములు నైన యక్షగాన రచన లీ యుగమునుండి వ్యాప్తిలోనికి రాదొడగినవి. ఈ గాన ప్రధాన రచనలు నాటకములు కావు. కాని వీనిని నాటకమాతృక లనదగును. ఈ యక్షగాన రచనములలో పేర్కొనదగినవి సీర్కాళి అరుణాచలకవిరాయని[1] రామనాటకం, కుమరగురు పరస్వామి వారి మీనాక్షియమ్మైకురం, రాజప్ప కవిరాయని[2] కుట్రాలకుఱవంజి - మున్నగునవి: కుఱవంజి, పళ్లు (ముక్కూడల్ పళ్లు) అనునవి పరభాషా సంపర్కము రవ్వంతయు లేని తమిళ నాటక భేదములు. అనగా నివి నిక్కమైన దేశిరచనలు కుఱవంజి యనునది వీథీనాటకము. దీనిని ప్రదర్శించుటకు ప్రత్యేకరంగస్థల మనవసరము. ఇందలి గాథ ప్రణయమునకు సంబంధించినదిగానే సాధారణముగ నుండును. జీవుడు పరమాత్మను కనుగొనువిధమును, ప్రియుడు తన ప్రేయసిని కనుగొనువిధమును నిందు మనోజ్ఞముగ చిత్రింపబడును. ఈ వీథీనాటకము నందలి శిల్పసామర్థ్య మంతయు కురత్తి పాత్రప్రవేశములోనే యుండును. ఈమె (సింగి) ప్రియుని (సింగుడు) వెదకికొనును. వీరి మాటలలో పవిత్రప్రేమ ద్యోతకమగుటయే గాక తాత్త్వికరహస్యములు కూడ దొరలుచుండును.[3]

ఇక 'పళ్లు'ను గూడ గమనింతము. ఇందు సవతుల కయ్యము చిలువలు పలువలుగా చెప్పబడును ఇందలి కథ సర్వసాధారణముగ నీ క్రింది విధముగ నుండును ఒక పురుషుని (పళ్లన్)కిరువురు భార్యలుందురు. అందొకామె శైవమతస్థురాలు. మఱియొకతె వైష్ణవాంగన. వారిరువురి మధ్య పచ్చిగడ్డి వేసిన భగ్గున మండును. ఇద్దఱికి పొత్తు కుదురదు. భర్త చిన్నభార్య వలలో చిక్కియున్నాడని నిశ్చయించి పెద్దభార్య తన మగనిపై నేరములు మోపును. అందుల కతడు శిక్షింపబడును. అతడు శిక్షితు డగుటను జూచి సహింపజాలక పెద్దభార్య న్యాయనిర్ణేతను సమీపించి తన తప్పిదమును తెలియజేసి భర్తను విడిచిపెట్టుడని కోరును. పిమ్మట న్యాయనిర్ణేత యభిమతము ననుసరించి సవతు లిరువురు తాము కలహము లాడక తమ భర్తతో సఖ్యముగ కాపురము చేయుదు మని నుడువుదురు. అటుల వారు రాజీపడిన పిదప పళ్లన్ విడుదల చేయబడును. అటుపిమ్మట భార్యలతో నతడు జీవితాంతము సౌఖ్యముగ నుండును. ఈ పళ్లు రచనములలో ముక్కూడల్ పళ్లు, శివశైలపళ్లు మున్నగునవి పేర్కొనదగినవి

దేశినాటకము లనదగిన యీ కుఱవంజి, పళ్లు కూత్తులు నేటికిని తమిళనాడులో ప్రచారమున నున్నవి. ఇవి మన వీథీనాటకముల వంటివి. కాగా, ఆధునిక ద్రావిడ నాటక ప్రాదుర్భావమునకు కారణము సంస్కృతాంగ్ల భాషా వాఙ్మయములతోడి పరిచయమే యని నిస్సంశయముగ నుడువవచ్చును. షేక్స్పియర్ మహానాటకకర్తకు 'ప్లూటార్క్స్ లైవ్స్' (Plutarch's Lives) ఎట్లు తోడ్పడెనో, అటులనే నాడునాటికి గూడ మన భారతీయ నాటకకర్తలకు రామాయణ మహాభారతములు తోడ్పడినవి; తోడ్పడుచున్నవి. కనుకనే మన పెద్దలు సంస్కృతనాటకములను రామాయణనాటకము లనియు, భారతనాటకము లనియు విభజించిరి. ఈ విభజన మెంతయు సమంజస

1. ఇతడు ప్రసిద్ధతమిళకవులలో నొకడు. సంస్కృతాంధ్ర తమిళములలోగూడ నితడు ప్రసిద్ధు డనియే తమిళపండితులు విశ్వసించుచున్నారు. అశోముఖి నాటకం, సీకాళి పురాణం, సీకాళికోవై - అనునవి యీతని మఱికొన్ని రచనములు.

2. ఇతడు [illegible] నివాసస్థుడు. ఇతని కుట్రాల కుఱవంజికి బహుళజనాదరణము గలదు. కుట్రాలతలపురా[illegible] కుట్రాలఉలా — మున్నగునవి యితని [illegible]

3. వివరములకు [illegible] శ్రీ యం. యస్. పూర్ణలింగం పిళ్లెగారి తమిళవాఙ్మయచరిత్ర.

ముగ నున్నది. ఇటులనే తమిళమున తొలినాళ్లలో వెలసిన నాటకములను గూడ రెండు భాగములుగ విభజింపనగును. స్వామినాథపిళ్లె గారి రామనాటకం, కందయ్యాపిళ్లె గారి రామవిలాసం, భవానందంపిళ్లె గారి సీతాకళ్యాణం-మున్నగునవి యన్నియు రామాయణ నాటకములు. గణపతి అయ్యరుగారి అభిమన్యనాటకం, నాగేశ అయ్యరుగారి అర్జుననాటకం, రామస్వామి అయ్యరుగారి అల్లినాటకం-మున్నగునవి భారతనాటకములు.

ఇటుల రామాయణభారతములనుండి పలు కథలను గ్రహించి పౌరాణిక నాటకములు పెక్కులు వ్రాయబడినవి. కాని నేడివి యన్నియు నామమాత్రములుగానే యున్నవి. అరుణాచల కవిరాయని రామనాటకము మాత్రము నేటికిఁ గూడ విశేషప్రచారములో నున్న దనియే చెప్పవలయును.

ఈ సందర్భమున నవాబ్ రాజమాణిక్యం పిళ్లె గారిని గుఱించి నుడువుట సమంజసముగ నుండును. ఏల యన నేడును తమిళనాడులో పౌరాణికగాథలతోడి నాటకములు ప్రజాదరణము పొందుచున్న వని నుడివినచో నందులకు కారణభూతులు శ్రీ పిళ్లె గారు. వీరి నాటకములు చలనచిత్రములను దలపించుచుండును. వీరు రంగాలంకరణమునకై సలుపుకృషి ప్రశంసనీయము. రంగస్థలముపై ప్రపంచమునే కన్నులకు కట్టునట్లుగా సృష్టింపగల సమర్థులు వీరు. వీరి నాటకములలో నన్నాకర్షించినది రామదాసు నాటకము. ఇందు వీరు నవాబువేషము ధరింతురు. కావుననే వీరికి నవాబను వ్యవహారనామ మేర్పడెను.

తెనుగులోవలె తమిళమునందును కొన్ని సంస్కృతానువాద నాటకములు కలవు. వానిలో పేర్కొనదగినది 'మణ్ణియల్ సిరుతేర్' అనునది. ఇది మృచ్ఛకటికమునకు తమిళమున జేయబడిన యనువాద నాటకము. దీనిని పండితమణి శ్రీ కదిరేశన్ సెట్టిగారు సంతరించిరి. షేక్స్పియర్ నాటకములు కూడ కొన్ని తమిళము చేయబడినవి. శ్రీ యస్. వి. కళ్లప్పిరాన్ పిళ్లె గారు Merchant of Venice ను తమిళము చేసి తరువాతివారికి మార్గదర్శకులయిరి. సింబలిన్ కూడ తమిళము చేయబడినది. ఇట్టి యనువాదనాటకములు వెలసి 'పిమ్మటనే తమిళములో స్వతంత్రనాటకములు బయలుదేరినవి. కనుక తమిళనాటక వాఙ్మయమున నూతనాధ్యాయము ప్రారంభ మగుటకు నీ సంస్కృతాంగ్లనాటకములు చాల వఱకు సహాయపడిన వని చెప్పనగును.

ఆంగ్ల నాటకముల ననుసరించి రచియింపబడిన నాటకములలో మనోన్మణీయము చాల ముఖ్య మయినది. దీనిని వ్రాసినవారు రావుబహదూరు శ్రీ పి. సుందరంపిళ్లె గారు M. A. వీరు లార్డ్ లిట్టన్ కృతి యగు 'Lost Tales of Miletus' నుండి కథను గ్రహించి నాటకము సంతరించిరి. షేక్స్పియర్ అడుగుజాడలలో నడచిన శ్రీ పిళ్లె గారు పద్యరూపముననే తమ నాటకమును వ్రాసిరి. ఈ నాటక మెక్కడే సాహిత్యదృక్పథముతో జూచినను మహోత్కృష్ట మని తమిళపండితులు నమ్ముచున్నారు. ఇది పెక్కు ముద్రణల నొందియున్నది. విశ్వవిద్యాలయ పరీక్షలకు గూడ నీ నాటకము నుండి కొన్ని భాగములు పాఠ్యములుగ నిర్ణయింపబడుచున్నవి. నేటివఱకు నాటకము లెన్నియో తమిళములో వెలసినవిగదా! అయినను మనోన్మణీయ మొక్కటియే సాహిత్యపు విలువ గలనాటక మని పండితుల విశ్వాసము.

శ్రీ పి. జి. సూర్యనారాయణ శాస్త్రిగారు కూడ పేరు గడించిననాటకకర్త. రూపావతి, కళావతి, మానవిజయం-అను నాటకములు వీరు రచియించిరి. విస్మృతసామ్రాజ్య మైన విజయనగరమునకు సంబంధించిన నాటకము నొకటి శ్రీ వరదరాజ అయ్యంగారు రచియించిరి. దీని పేరు 'మఱైన్దమానగరం.' చరిత్రాత్మక నాటకములం దిది పేర్కొనదగినది. కాని యీ నాటకము లన్నియు నేడు ప్రదర్శింపబడుట లేదు.

ఈ సందర్భమున రావుబహదూరు శ్రీ పి. సంబంధ ముదలియారుగారిని గుఱించి ప్రశంస నెఱపకున్నచో ఈ వ్యాస మసమగ్రముగనే యుండును. వీరు శ్రీ బళ్లారి రాఘవాచార్యులు గారి సమకాలికులు. శ్రీ ముదలియారుగారు స్వయముగ నటకులును నాటక గ్రంథకర్తలును. వీరు చాల నాటకములు రచియించిరి. అందు కొన్ని పౌరాణికములు. మఱికొన్ని సాంఘికములు. [illegible] దలి బాగోగులను సునిశితముగ [illegible] చుచు వీరు నాటకములు సంతరించిరి. [illegible] ాటకములందు సభాపతి

పేర్కొనదగినది. ఈ నాటకము పలుమార్లు ప్రదర్శింపబడినది. ఇందు తమిళ పండితుల ఛాందసత్వము చక్కగ నిరూపింపబడినది. హాస్యరసపూరితము లైన యిట్టి నాటకములు వ్యావహారిక తమిళమున రచియించి వీరు తమిళ నాటకమునకు క్రొత్త పుటలు చేర్చిరి. ఆధునిక నాటకకర్తలలో శ్రీ ముదలియారు గారే పేర్కొనదగినవారు.

వీరికి పిమ్మట నుడువదగినవారు శ్రీ కె. ఎ.పి. విశ్వనాథన్ గారు. వీరి నాటకములు కూడ సాహిత్యదృష్ట్యా చూచినను మహోత్కృష్టము లని తమిళపండితులు నుడువుదురు. వీరి రేడియో నాటికలు కూడ ప్రశంసాపాత్రములే. శ్రీ శివ కుప్పుస్వామి పిళ్లై అనువారు కూడ పేరెన్నిక గన్న నాటకకర్తలలో నొకరు. వీ రెల్లరు కొంతవఱకు ప్రాచీనసంస్కృతియందు గౌరవాభిమానములు కలవారు. వీరి రచనములందు భాషాసౌష్ఠవము గూడ గలదు. కాని తమిళ పండితులు మాత్రము 'మనోన్మణీయ' మొక్కటియే సాహిత్యప్రధాన మైననాటక మని (ఇలక్కియ నాటగం) భావించుచున్నారు.

ఇక అతినవ్యులు లేక విప్లవవాదు లనబడు శ్రీ అణ్ణాదురై ప్రభృతుల నాటకములను గూడ పరిశీలింతము. శ్రీ సి. యన్. అణ్ణాదురై రాజకీయవాది యగుటచే తన నాటకములను రాజకీయ ప్రయోజనములను సాధించుటకు వినియోగించుకొనుచున్నాడు. కళ యొక యాయుధ మనువాదమునందు ప్రగాఢవిశ్వాస మున్నవాడీయన. కావున నీతని నాటకములందు పూర్వాచారఖండన, నాస్తికతాభావములు మున్నగునవి ప్రస్ఫుటముగ కనబడుచుండును. అయినను శ్రీ అణ్ణాదురై ప్రభృతు లుపయోగించు భాష మాత్రము విలక్షణ మైనది. శబ్దాలంకారముల తోడను, అనుప్రాసలతోడను వీరి నాటకము లందు సంభాషణలు సాగిపోవుచుండును. శబ్దప్రధాన మైన యీసంభాషణరచనావిధానమే కొంతవఱకు నీ నాటకముల బహుళప్రచారమునకు హేతుభూత మైనది.

ఉపసంహారమున తమిళనాటక వాఙ్మయమునుగుఱించి రెండుమాటలు నుడువవలసి యున్నది. నాటకవాఙ్మయము బహుప్రాచీన కాలముననే · తమిళనాడులో ప్రచారమున నుండెను. కాని యప్పటి గ్రంథము లన్నియు నేడుపలభ్యములు కాకపోవుటచే మన కప్పటి నాటకములనుగుఱించి తెలిసికొనుటకు వీలు కలుగుట లేదు. మన దురదృష్టవశమున భాషాపోషకు లైన మన రాజులుకూడ నాటకములకు తగినంతప్రోత్సాహ మొసగలేదు. జైనబౌద్ధాచార్యుల కాలమున నాటకములకు ప్రోత్సాహము లేకుండుటకు గలకారణమును మన మూహింపవచ్చును గాని తరువాతి కాలమున గూడ నాటకమునకు రాజాశ్రయము లభింపక పోవుట మిక్కిలి శోచనీయము కనుకనే నాటకము ప్రజల నాశ్రయించినది. ఆటవికులు, జానపదులు దేశినాటకములను నేటివఱకు సంరక్షించి రనియే నుడువదగును. వారి యాదరణము గూడ లేకపోయినచో మనకు యక్షగానములు (కురవంజులు) వీథీనాటకములు (కూత్తులు) లభించియుండెడివి కావు.

ఇక ఆంగ్లభాషావాఙ్మయముల పరిచయ భాగ్యము లభించిన పిమ్మటనే తమిళవాఙ్మయమున నిజమైన నాటకములు బయల్వెడలినవి. తెనుగులో కూడ యక్షగానాదులను మినహాయించినచో ప్రాచీనకాలమున నాటకములు లేవనియే చెప్పవలయును. మనకు సంస్కృత వాఙ్మయ మున్నది కావున, అనువాద నాటకము లైనను గలవు. అవియైనను ప్రాచీనులచే తెలుగు చేయబడలేదుగదా! కాని నేటి తెనుగు నాటక వాఙ్మయమును, తమిళ నాటకవాఙ్మయముతో పోల్చి చూచినచో, మన నాటకవాఙ్మయమందలి వైశిష్ట్యము తప్పక గోచరింపగలదు. ఇపుడిపుడు తమిళమున పేర్కొనదగిన నాటకములు ప్రచారమునకు వచ్చుచున్నవి. మొత్తముమీద తమిళులును, తెనుగువార మైన మనమును నాటక వాఙ్మయమున నింకను వెనుక పడియున్నామనియే నా విశ్వాసము.

భరతవాక్యము

శ్రీ పోణంగి శ్రీరామఅప్పారావుగారు.

సంస్కృతనాటకపరిచయము కలవారందఱికిని 'భరతవాక్యము' అనునది పరిచితమైనదే. పెక్కు నాటకములందు నాయకుడే[1] ఈ భరతవాక్యమును (నాటకము చివర నుండెడి మంగళశ్లోకము)[2] పఠించుచున్నాడు.[3] కొన్నింటియందు మఱియొక ఉత్తమపాత్ర[4] పఠించుచుండును. మఱికొన్నింటియందు భరతవాక్యమే కన్పట్టుట లేదు.[5] భరతవాక్యము గల నాటకములందు (ముద్రితగ్రంథములు) 'భరతవాక్యము' అనుపదము నాటకాంతమున గల మంగళశ్లోకమునకు వెనుక నుండెడి 'తథాపీదమస్తు' అను వాక్యముతో కలసిపోయి కాని, ఆ వాక్యమునకు క్రింది శ్లోకమునకు మధ్యవిడిగా గాని, కుండలీకరణమందు గాని కనబడుచుండును. భరతవాక్యమే లేని నాటకముల సంఖ్య అత్యల్పము. ఈ మంగళశ్లోకము అంతమందున్నను కొన్ని నాటకములందు 'భరతవాక్యము' అనుపదము ఉండుట లేదు.[6] ఇంకతక్కిన వానియందు అధస్సూచికలలో (కొన్ని వ్రాతప్రతులయందు మాత్రమే కనిపించుచు, తక్కిన వానియందు లేకపోవుటచేత[7] ప్రక్షిప్తమను నభిప్రాయముతో) పాఠాంతరముగా మాత్రమే ఈయబడుచున్నది. ఇట్లు నాటకములందు 'భరతవాక్య' స్వభావము, ప్రయోజనము అనిర్దిష్టముగా నున్నవి.

శాస్త్రగ్రంథములు కూడ దీని స్వరూపము వివరించుట లేదు. 6000 శ్లోకప్రమాణము గలదై, సమస్తనాటకవిషయములను సవిస్తరముగా నిర్దేశించుచు, క్రీస్తుశకారంభమున వెలసిన ప్రథమప్రామాణికగ్రంథమగు నాట్యశాస్త్రమునందు 'భరతవాక్యము' అనుపదమే లేదు. 11 వ శతాబ్ది ప్రారంభమున శ్రీమదభినవగుప్తపాదాచార్య విరచితమగు నాట్యశాస్త్ర వ్యాఖ్యానమగు 'అభినవభారతి' యందు కూడ ఈ పదము లేదు. అంతియే కాక నాట్యవిషయములపై ప్రామాణిక గ్రంథములైన-దశరూపము (క్రీ. శ. 10 వ శతాబ్ది చివరిభాగము); భావప్రకాశము (12 వ శతాబ్ది); ప్రతాపరుద్రీయము (14 వ శతాబ్ది ప్రారంభము) సాహిత్యదర్పణము (14 వ శతాబ్ది మధ్యభాగము) మొదలగువానియందు కూడ 'భరతవాక్యము'

---

1. భరతవాక్యమును నాయకుడు పఠించుట ప్రచురమగుటచేతనే 'భరతవాక్యమును పలికినవాడే నాయకుడు' అనులోకోక్తి వ్యాప్తిలోనికి వచ్చినది.

2. ఈ మంగళశ్లోకమునకు 'ప్రశస్తి' యని పేరు. దీని స్వరూపమును ముందు వివరింతును.

3. 'భరతవాక్యమును పఠించుట' యనగా చివర నుండెడుమంగళ శ్లోకమును (ప్రశస్తిని) పఠించుట యని అర్థము-ఈ విషయమును - దీనిని నిజముగా ఎవ్వరు పఠింపవలయును అనెడివిషయమును-నిరూపించుటయే ఈ వ్యాసముయొక్క ఆశయము.

4. అశ్వఘోషుని 'శారిపుత్ర' ప్రకరణమందు నాయకుడు కానిబుద్ధుడు పఠించుచున్నాడు.

5. బౌద్ధాయనవిరచితమగు 'భగవదజ్జుక' ప్రహసనమునందును, రామచంద్రవిరచితమగు 'సత్యహరిశ్చంద్ర' యందును భరతవాక్యములు లేవు. సత్యహరిశ్చంద్రలో భరతవాక్యమును చదువుటకు నాయకుడు నిరాకరించుట యింకొక విశేషము.

6. ఇందులకు భాసుని నాటకములు కొన్ని ఉదాహరణములు (స్వప్నవాసవదత్తము॥).

7. ఇప్పుడు 'భరతవాక్యము'తో ముద్రింపబడిన నాటకములయొక్క కొన్ని ప్రాచీన ప్రతులయందుకూడ ఈ పదము కన్పించుట లేదు. క్రీ. శ. 1494 నాటి 'శాకుంతల' వ్రాతప్రతిలో (బెంగాలు దేశమునందలిది) ఈ పదము లేదని శ్రీ చింతాహరన్ చక్రవర్తి తెలుపుచున్నాడు. Indian Historical Quarterly Vol. V. P. 549.

అనుపదము కానరాక పోవుట ఆశ్చర్యమును కలిగింపక పోదు.

పైవిధముగా లక్షణగ్రంథములు భరతవాక్య విషయమున మౌనము వహించుటచేతను, [1]ఇంక లక్ష్యములు (నాటకములందు) భిన్నవిధములుగా నుండుటచేతను దీని నాజస్వరూపము ఇదమిత్థమని స్పష్టపడుట లేదు. ఇప్పుడీ వ్యాసములో దీని స్వరూప, స్వభావ, ప్రయోజనములను వివరించుటకు ప్రయత్నించుచున్నాను. ఈ వివరణమందు దీ క్రింది విషయములు చర్చనీయాంశములగును. (1) భరతవాక్యము నాటకమునకు సంబంధించినభాగమేనా? (2) ఈ పదము ఎట్లు, ఎప్పుడు ప్రచారములోనికి వచ్చినది? (3) దీని ప్రయోజన మేమి? (4) దీనిని ఎవ్వరు పఠింతురు? (5) ప్రశస్తితో దీనికి గలసంబంధ మెట్టిది?

ప్రతినాటకమును మంగళశ్లోకముతో ప్రారంభ మగునట్లే మంగళశ్లోకముతో అంత మగుటయు [2]సమీచీన మైనసంప్రదాయము. ప్రారంభమందలి శ్లోకమునకు 'నాంది' [3]యనియు, అంతమందలి శ్లోకమునకు 'ప్రశస్తి' యనియు పేరులు. నాందిని భరతుడీ క్రింది విధముగా నిర్వచించియున్నాడు.—

''ఆశీర్వచనసంయుక్తా
నిత్యం యస్మాత్ప్రయుజ్యతే
దేవద్విజనృపాదీనాం తస్మా
న్నాందీతి సంజ్ఞితా''

నిత్యమును దేవ, ద్విజ, నృపాద్యాశీర్వచన సంయుక్తముగా ప్రయుక్త మగును గాన దీనికి నాంది యనుపేరు వచ్చినది. ఏవంగుణవిశిష్ట మైన నాంది తెరలో జరిగిపోవును. దీనిని సూత్రధారుడు పఠించుచుండును. నాట్యశాస్త్రమును బట్టి పూర్వరంగవిధిలోని భాగ మగు ఈ నాంది నాటకమునకు చెందినభాగము కాదు. దీనిని నాటకకర్త రచింపడు. ఆయాసందర్భముల ననుసరించి, తన నాటకసంఘమును దృష్టిలో పెట్టుకొని, సూత్రధారుడు స్వయముగా కల్పించుకొనుచుండును. [4]ప్రదర్శనప్రారంభమున నిర్విఘ్నపరిసమాప్తికై సూత్రధారుడు నాందిని పఠించునట్లే, నాటకకర్త కూడ గ్రంథ నిర్విఘ్న పరిసమాప్తికై, తన నాటకమును మంగళవాక్యములతో ప్రారంభించును. అట్లు నాటకకర్తచేత రచింపబడినవే ఇప్పుడు ముద్రిత నాటకములందు ఆరంభమున కనిపించెడి మంగళ శ్లోకములు. [5]'నాద్యంతే తతః ప్రవిశతి సూత్రధారః' అని ఉండెడి నాటకములందు సూత్రధారుడు నాందిని తెరలో పఠించిన

---

1. రాఘవభట్టు శాకుంతల వ్యాఖ్యానములో ప్రతి వివరణమునకును ప్రమాణమును పేర్కొనుచుండును. (ఆదిభరతుని, భరతుని పెక్కుసార్లు పేర్కొనియున్నాడు.) భరతవాక్యమును గూర్చి కూడ ఏదేని ప్రమాణము ఉండి యున్నచో తప్పక పేర్కొనియుండెడివాడే. అట్లు ప్రమాణ మేదియును లేదు. కావుననే తాను స్వయముగా వివరింపవలసి వచ్చినది. పెక్కురు వ్యాఖ్యాతలిట్లే చేసియున్నారు.

2. సాధారణముగా అశుభాంతము లైననాటకముల చివర ఇట్టి మంగళశ్లోకమునకు తా వుండదు. కాని సమీచీన మైనసంప్రదాయము ననుసరించి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు తమ 'నర్తనశాల' యందు అది అశుభాంత మైనను, సముద్రుని ప్రవేశపెట్టి, ఆతడు 'భరతవాక్యము'ను (చివరి శుభాశంసనపద్యము) పఠించునట్లు కల్పించుట గమనార్హము.

3. ''నాంద్యంతే తతః ప్రవిశతి సూత్రధారః'' అనునప్పుడు కూడ అనగా నాందీపఠనము తెరలోనే జరిగిపోయినప్పటికిని, నాటకప్రారంభమందు ఏదో ఒక మంగళశ్లోకము (నాందివంటిదే) విధిగా ఉండును. అట్లే భరతవాక్యము అను పదము చివర లేకపోయినను మంగళశ్లోకము విధిగా ఉండును. మంగళశ్లోకములు లేనినాటకముల సంఖ్య అత్యల్ప మగుటచేత ఇది 'విధి' యనియే చెప్పవచ్చును.

4. ఇట్లు ప్రతినాటకసంఘమునకును ప్రత్యేకముగా నాందీశ్లోకము లుండును.

5. ఇవి కావ్యార్థసంసూచనాత్మకములుగా కూడ నుండుట మరియొక విశేషము. సూత్రధారుడే నాందిని పఠించినతరువాత ఈ శ్లోకములను గూడ పఠించును. ఈ మంగళశ్లోకములు 'నాంది' కాదు. కావుననే వానియందు నాందీలక్షణము లన్నియును కనిపించుచుండవు.

పిమ్మట రంగస్థలముపైకి వచ్చి ఈ శ్లోకములను పఠించును. ఇంక 'నాంది' అను శీర్షికతో ప్రారంభ మయ్యెడి నాటకములందు సూత్రధారుడు తెరలోపల ప్రత్యేకముగా నాందిని పఠింప నక్కఱలేదు. [1]నాటకకర్త విరచితములైన మంగళశ్లోకములనే పఠించి ఆతడు ప్రస్తావన ప్రారంభించును. ఇట్లు తాను స్వయముగా కూర్చుకొనెడి నాందిని విడిచివేసి నాటకకర్త రచించిన శ్లోకములను మాత్రమే పఠించుటకు కారణము రెండును ఏకప్రయోజనము-శుభాశంసనము-కలవి యగుటయే.

ఇంక ప్రశస్తి—నాటకము పంచసంధియుతము (ముఖ, ప్రతిముఖ, గర్భ, అవమర్శ, నిర్వహణములు.) ఒక్కొక్క సంధియందు మరల కొన్ని అంగము లుండును. చివరి దగు నిర్వహణసంధ్యంగములలో కడపటి అంగమునకు 'ప్రశస్తి' అని పేరు. ఇదియే నాటకాంతమున గల మంగళశ్లోకము. భరతుడు దీనిని ఈ క్రిందివిధముగా నిర్వచించియున్నాడు.—

"నృపదేశ [2]ప్రశాంతిశ్చ
ప్రశస్తి రభిధీయతే."

నృపునకు, దేశమునకు ప్రశాంతి నాశంసించుట ప్రశస్తి యని చెప్పబడును. నాందిని సూత్రధారుడు పఠించు ననియు, అది నాటకాంతర్భాగము కాదనియు వివరించియున్నాను. అయినచో ప్రశస్తి నెవ్వరు పఠింతురు? అది నాటకాంతర్భాగ మగునా కాదా? అను ప్రశ్నలకు సమాధానము వెదకినచో భరతవాక్యస్వరూపముగూడ స్పష్టము కాగలదు. ఈప్రయత్నమునకు ముందు సంస్కృతనాటకములు అంత మగువిధమును పరిశీలింపవలసియున్నది. శాకుంతలమునుండి ఉదాహరించుచున్నాను.

భార్యాపుత్రులు లభించుటచేత దుష్యంతుని యీప్సితార్థ మీడేరినది. అప్పుడు మరీచమహర్షి "ఇంద్రుడు నీ ప్రజలకు సమృద్ధిగా వర్షము లిచ్చుగాక! నీవు నిత్యమును దేవతలను యజ్ఞములతో తనుపుచుండుము. ఇట్లు దేవతలును, నీవును సఖ్యముతో నుండి స్వర్గమర్త్యములకు సంతోషమును గూర్పుడు." అని దుష్యంతుని ఆశీర్వదించినాడు; ఆదేశించినాడు. అంతట

దుష్యంతుడు:—దేవా! శ్రేయమును గూర్చుటకు యథాశక్తిని యత్నింతును.

మహర్షి:—వత్సా! నీ కింకను ఏమి అధికప్రియము చేయుదును?

దుష్యంతుడు:—ఇంతకంటెను అధికప్రియమున్నదా? అయినను, తాము ప్రసన్నులైతిరి గాన, ఇది జరుగును గాక!

(భరతవాక్యము)[3]

రాజులు ప్రకృతి (ప్రజల) హితమునకై పాటుపడుచుందురుగాక! నిగమార్థకోవిదుల వాక్కు పూజ్యతను గాంచునుగాక! శక్తిసహితుడగు శివుడు నాకు మోక్షము నొసంగుగాక!

(అందఱును నిష్క్రమింతురు.)

ఇచ్చట దుష్యంతునకు భార్యాపుత్రులు లభించినారు. మరీచమహర్షి అనుగ్రహమున వాని కంతకంటె అధికప్రియ మింకేమున్నది? కాని దయాసముద్రుడైన మహర్షి ప్రసన్నుడైనాడు. సరే 'ఇది జరుగుగాక' అని తరువాతి శ్లోకములో తన అభిలాషను ప్రధానముగా

1. నాందిని తెరలోపల పఠించినను తప్పు లేదు. 'అధికస్య అధికం ఫలం' అగును.

2. "నృపదేశ" అనునది బరోడా ముద్రణపాఠము. కాశీ, బొంబాయి ముద్రణములందు "నృప, దేవ" అని యున్నది. వీనిలో "దేశ" అనునదియే యుక్తము. నాందీ, ప్రశస్తులు రెండును మంగళశ్లోకములే, శుభాశంసనములే. అయినను రెండింటికిని కొంచెము భేద మున్నది. నాంది దేవ ద్విజ నృపాదులకు సంబంధించినది కాగా ప్రశస్తి నృపదేశములకు సంబంధించి యుండును. రెండును సారాంశములో నొకటియే యున్నను నాందిలో దేశమును గూర్చి ఉండదు. ప్రశస్తిలో దేశమునుగూర్చినదే ప్రధానము - దేశ మనగా ప్రజ లని యర్థము.

3. ఈ మాటలకు సంస్కృతమూల మీ క్రిందివిధముగా నున్నది—

మరీచః—వత్స! కిం తే భూయః ప్రియ ముపకరోమి?

రాజా—అతః పర మపి ప్రియ మస్తి? యది భగవాన్ ప్రసన్నః కర్తు మిచ్ఛతి తథా పీద మస్తు—(భరతవాక్యమ్)

(ప్రకృతిహితము) తెలుపుకొనినాడు. ఇది పై సంభాషణల సారాంశము. దీనినిబట్టి ప్రశస్తి నాటకకథకు చెందినదికాదని చెప్పుట కవకాశ మున్నది. [1]'నీకు ఇంకను ఏమి అధికప్రియము కావింపవలెను' అని అడిగిన ప్రశ్ననుబట్టి నాయకునకు అభిలషితార్థ మిదివఱకే సిద్ధించిన దని అర్థము. ఆ ఫలాగమ ప్రాప్తితో కథ ముగిసినది. ఇదే 'కావ్యసంహార' మనబడును. ఇది నిర్వహణసంధిలో ప్రశస్తికి పూర్వాంగము. కావ్యసంహార మైనపిమ్మట వచ్చెడి భాగము ప్రశస్తి కాన ఇది నాటకమునకు చెందినసహజ భాగము కాజాలదు. ఇందులకు బలముగా ఈ క్రింది విషయములను పేర్కొనవచ్చును.

(1) పెక్కు భాసనాటకములందు (ప్రతిమ, స్వప్నవాసవదత్త, దూతవాక్యము మొ.) ప్రశస్తిని నాటకముతో కలిపెడి వాక్యములు (వత్సా! నీ కింకను ఏమి అధిక......ఇంత కంటెను అధిక......ఇది అగుగాక) కూడ లేక పోవుట అది నాటకభాగము కా దనువిషయ మును ఋజువు చేయుచున్నది. అంతే కాక వాని అర్థము నాటకకథ కేమాత్రమును సంబంధించి లేదు.

(2) బోధాయనవిరచిత మగు 'భగవదజ్జుక' మనెడిప్రహసమునందు (ఇది నాట్యశాస్త్రమునకు పూర్వమే రచింపబడె నను వాదము కలదు.) ప్రశస్తి లేనే లేదు. సూర్యాస్తమయ వర్ణనముతో నాటకము అంత మగుచున్నది. [2](ప్రశస్తి నాటకకథకు సంబంధించినది కాకపోవుట చేతనే నాటకకర్త దానిని రచింపలేదు.)

(3) ఇంతకును ఏ రెండుమూడు [3]నాటకములందో తప్ప, ప్రశస్తి శ్లోకములందలి అర్థము, తక్కినవానియం దెచ్చటను నాటక కథతో సంబంధించి యుండలేదు.

ఇట్లీపై విషయము లన్నియు 'ప్రశస్తి' నాటకాంతర్భాగము కా దనుటకు బలము నొసంగు చున్నవి. అయినచో దీనిని రచించువా రెవ్వరు? పఠించువా రెవ్వరు? ఆదికాలములో నాందీ శ్లోకములను సూత్రధారుడు స్వయముగా కూర్చుకొనినట్లే ప్రశస్తి శ్లోకములనుగూడ సూత్రధారుడే (లేదా నటుడే) కూర్చుకొనుచుండె నని యూహించుటకు పైన పేర్కొన్న 'భగవదజ్జుకము' సహాయపడుచున్నది. తరువాత నాటకకర్తలే వీనిని వ్రాయుటకు మొదలు పెట్టియుందురు. ఇట్లూహించుటకు ప్రబల మైన ఆధారము ఇంచుమించుగా భాస నాటక ప్రశస్తు లన్నియు (రాజసింహ) ప్రశంసతో కూడుకొని యుండుటయే. ఈ ప్రశస్తులు ఆయా సూత్రధారులు కూర్చుకొన్న వైనచో అన్నింటను ఒకేరాజు ప్రశంస యుండుట సంభవింపదు. ఆరాజున కాశ్రితు డైన ఒక్క కవిచేతిమీదు గానే నాటకములతోబాటు ఇవికూడ రచింప బడి యుండు నని యూహించుట సమంజసము. (కావుననే శాకుంతలమందు నాటకకర్త కభిమానపాత్ర మైన నాయకుని గూర్చిన విషయముకూడ ప్రశస్తియందు చేరిన దనవచ్చును.)

ఇట్టిప్రశస్తి కవి కర్తృక మైనను పఠించు నాడు సూత్రధారుడు మాత్రమే. ఇట్లు పేర్కొనుటకు కారణములను క్రింద వివరించు చున్నాను.

నాట్యశాస్త్రమందు ప్రశస్తి ఒకపాదములో

---

1. దుష్యంతుడు తనకు 'మోక్షము'ను గోరుటనుబట్టి ప్రశస్తికి నాటకభాగముతో సంబంధ మున్నట్లే గోచరించుచున్నది. కాని ఈ విషయమును, రెండింటికిని సంబంధ మున్న దనుట కంటె ప్రశస్తికూడ [illegible] రచించినదే యనుట కెక్కువ యుపయోగపడును.

2. D. R. Man[illegible] Indian Historical Quarterly Vol. VII. [illegible] 87. 'భగవదజ్జుకము' నాట్యశాస్త్రము[illegible] పూర్వరచన యనువాదమునకు చెందినవాడితడు.

3. శాకుంతల, ముద్రారాక్షసములందలి ప్రశస్తులు కథకు సంబంధించి యున్నవి. ఇచ్చట 'సంబంధ' మనగా నాటక కథాంశముల, పాత్రముల సంస్మరణ ముండుటయే. ఆరంభ శ్లోకములు కథాసంసూచనాత్మకములుకూడ నైనట్లే, అంతమునందలి శ్లోకములు నృపదేశ ప్రశస్తులతోబాటు కథాసంస్మరణాత్మకములు కావచ్చు ననుట కెట్టి విప్రతిపత్తియును లేదు. ఇంక వేణీసంహారమందు యుధిష్ఠిరుడు 'ప్రశస్తిని' పఠించిన తరువాత, 'ఏవమస్తు' (అది సిద్ధించుగాక) అని కృష్ణుడు చెప్పినాడు. దీనిలో నాటక మంత మగును. ప్రశస్తి నాటకాంతర్భాగము కా దనుటకీ ఘట్టము ప్రబలప్రతిబంధకముగా నున్నది. కాని నాకు తెలిసినంతవరకు ఇంక ఏ నాటకాంతమునందును ఇట్టి పఠము లేదు.

నిర్వచింపబడుట తప్ప తత్ప్రయోగాది వివరము లింకేమియు నందు లేవు. కాని భరతమతానుసారియే యైనసింగభూపాలుడు (14వ శతాబ్ది) మాత్రము తత్ప్రయోగములను గూర్చిన వివరణము చేసియున్నాడు.—

“భరతైః చరాచరాణామ్
ఆశీరాశంసనం ప్రశస్తిః స్యాత్”

భరతులు చరాచరములకు ఆశీస్సు నాశంసించుట ప్రశస్తి యగును. భరతుడనగా నటుడు.

నాటకాంతమున భరతులు (నటులు) అందఱును కలిసి ప్రశస్తిని పఠింతురని సింగభూపాలుని వివరణమున కర్థము. ఇట్టి ప్రశస్తిని నటులందరును కలిసి పఠింపవలయు నను రంగనిర్వహణసూచనయే భరతవాక్య మనెడిపదము. భరతవాక్య మనగా భరతుల (నటుల) వాక్య మని సారాంశము. భరతవాక్యము కేవల రంగనిర్వహణసూచక మగుటచేతనే శాస్త్రకారులు దాని పేర్కొనలేదు.

భరతవాక్య మనగా నటులవాక్య మనెడి అర్థమును శాకుంతల వ్యాఖ్యానమునందు రాఘవభట్టుకూడ నిరూపించియున్నాడు. వాని వాక్యము లివి —“నాటకాభినయసమాప్తౌ సామాజికేభ్యో నటే నాశీర్దీయతే...ప్రస్తావనానంతరం నటవాక్యాభావాత్ అత్ర భరతవాక్య మిత్యుక్తమ్...అనేన ప్రశస్తి నామకమంగ ముపక్షిప్తమ్.—“నాటకాభినయము సమాప్తము కాగా నటుడు [2]సామాజికుల కాశీస్సు పలుకును. ప్రస్తావనానంతరము నాటకమందు నటవాక్య మనునది ఉండదు. కాన దీనికి ‘భరతవాక్యము’[3] అను పేరు వచ్చినది...దీనివలన ప్రశస్తి యనునంగము నిర్వహింపబడినది.[4]” ఈ నటుడు (లేదా నటులు) ఎట్లు, ఎప్పుడు భరతవాక్యమును పఠించు ననెడివిషయమును మృచ్ఛకటిక వ్యాఖ్యాత యైనపృథ్వీధరుడు బాగుగా వివరించియున్నాడు.—“నాటకాభినయసమాప్తౌ గృహీతాం భూమికాం విహాయ, భరతతాం ప్రతిపన్నేన నటేన యా ఆశీర్దీయతే సా భరతవాక్య మిత్యుచ్యతే.” — నాటకాభినయము సమాప్తము కాగా, ధరించిన వేషమును విడిచివేసి భరతత్వమును పొందిన (తిరిగి నటునిగా అయిన) నటునిచేత ఏ ఆశీస్సు ఈయబడుచున్నదో ఆఆశీస్సు భరతవాక్య మని చెప్పబడుచున్నది.”

ఇట్టి ప్రశస్తి భరతవాక్యము కాగా (భరతులు పఠింపవలసినది కాగా) ముద్రిత నాటకములందు నాయకుడు మాత్రమే పఠించుచుండటకును, అంతేకాక ఈ ప్రశస్తిని నాటకములోని భాగముగా చేర్చివేయుటకును గల కారణములు ఇంక ఆలోచింపవలయును.

ఇప్పటి మన సభలను, సినీమాదులను ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకొనవలసియున్నది - సినీమా చివర ‘జనగణమన’ రికార్డు వేసినప్పుడు లేచి, నిలిచి, జాతీయగీతమునెడ గౌరవము చూపుటకు బదులుగా ప్రజలు కోలాహలముగా లేచిపోవుచుందురు. ఇంక సభలయందు అధ్యక్షుని ‘అంత్యోపన్యాసము’ అయిన వెంటనే కార్యదర్శి వచ్చి వందనసమర్పణము (వాస్తవమునకిది ఉపన్యాసములలోని భాగము కాదు- నాటకములందలి భరతవాక్యమువంటిది.) చేయుచుండును. కాని ఆ‘వందనములు’ పూర్తిగా స్వీకరింపకుండగనే సభ్యులు గందరగోళముగా లేచిపోవుచుందురు. మానవప్రవృత్తి ఎల్లప్పుడును ఒక్క విధముగానే ఉండును గాన, ఆనాడును భరతులు పఠించెడి ప్రశస్తికి ఇట్టి గతియే పట్టెడి దనియు ఊహింపవచ్చును. అందున పృథ్వీధరుడు వివరించినట్లు, నటులు నేపథ్య గృహములోనికి బోయి, తమ వేషములు మార్చుకొని భరతవాక్యము పలుకుటకై తిరిగి

---

1. ఈ ‘భరత’ పదమునకు నాట్యశాస్త్ర ప్రణేతగా ప్రసిద్ధుడైన ‘భరతముని’ అర్థము కాదు, భరతు లనగా నటులు—“భరతుడు - నాట్యశాస్త్రము” అను నా వ్యాసమును జూడవలయును; “సంస్కృతి”, ఆగష్టు, 1954.

2. ఏకవచనమునకు కారణము ముందు వివరింతును.

3. సంస్కృతనాట్యశాస్త్ర పితామహుడైన ‘భరతముని’ సంస్మరణార్థముగా కూడ ఈ పేరు ప్రచారములోనికి వచ్చియుండును—

4. “దీనివలన ప్రశస్తి యనునంగము నిర్వహింపబడినది” - ఈ వాక్యము ప్రశస్తి, భరతవాక్యములు రెండును ఒకటియే యనుటకు పరమప్రమాణముగా నున్నది.

రంగస్థలముమీదికి వచ్చునప్పటికి రంగమండల మంతయు నిర్మానుష్యమై కుర్చీలు, బెంచీలు మాత్రమే మిగిలెడివి కాబోలు. ఇంక ప్రశాంతి నాశించుట ఎవరికొలకు?... ఈ పద్ధతి బాగుండ దని అనుభవముమీద తెలిసికొన్నవారై, వేషములు మార్చుకుండగనే ప్రశస్తిని పఠించుట కారంభించి యుందురు.[1] అది రెండవదశ. కాని నాటకమునకు సంబంధింపని భాగమును పాత్ర లందఱును కలసి పఠించుట మాత్ర మేమి సమంజసముగా నుండును? ఇదియును నసంతృప్తి కర మగుటచేత ఈ పద్ధతికిని స్వస్తి చెప్పి, పిమ్మట ప్రశస్తిని నాటకభాగము చేయుటకు ప్రయత్నించి యుందురు. ఇట్లిది నాటకాంతర్భాగ మగుటయే మూడవదశ. అప్పటినుండియే నాయకపాత్రను ధరించిన సూత్రధారు డొక్కడు మాత్రమే[2] దీనిని పఠించుచున్న ట్లున్నను, ఆ వేషములో నున్న సూత్రధారుడే దీనిని పఠించుచున్నా డని గ్రహింపవలెను.

భాసనాటకములు, భగవదజ్జుకము మొదలగు ప్రాచీననాటకములందు నాటకాంతర్భాగము కాని ప్రశస్తి, పైన పేర్కొన్నవిధముగా, తరువాతి కాలములో నాటకాంతర్భాగముగా కూర్పబడియుండును. కాని నాటకమందలి ప్రతి వాక్యమును సాకాంక్షము కావలసి యున్నది. ఊరకే శ్లోకమును అందులో కలిపి వేసి నాయకుడు పఠించునట్లు చేసినంతమాత్రమున ఆకాంక్ష పూర్తియై, అది నాటకమందలి సహజభాగము కాజాలదు. అందువలన ఆకాంక్షాపూర్తికై సంభాషణ పూర్వకముగా కొన్ని వాక్యములనుగూడ కూర్చుకొనవలసి యున్నది. అట్లు ఏర్పడినవే "వత్స, కిం తే భూయః ప్రియ ముపకరోమి?...... తథా పీద మస్తు" అనెడి వాక్యములు. ఈ వాక్యములను ఆదికాలములో భరతులే కూర్చుకొనెడివారేమో? కాని తరువాత క్రమముగా కవులే వానినికూడ వ్రాయుటకు మొదలుపెట్టి యుందురు.[3]

ఇంతవరకును చేసినవివరణమునుబట్టి 'తథా పీద మస్తు' అనినతరువాత శ్లోకమును మాత్రమే పఠింపవలసియున్నది. కావున 'తథా పీద మస్తు భరతవాక్యమ్' అని రంగనిర్వహణ సూచనను కూడ కలిపివేసి ఏకవాక్యముగా కూర్చి చదువుటయు[4], ముద్రించుటయు[5]ను పైకి చదివినచో ఎంత బాగుండునో, 'భరతవాక్య' మను సూచనను గూడ పైకి చదువుట అంతియే. అందువలన స్వగతాదులను కుండలీకరణమునం దుంచునట్లే భరతవాక్యమునుగూడ కుండలీకరణమం దుంపవలెను. దానిని పైకి చదువ నక్కఱ లేదు. అది ప్రశస్తిపఠనమునకు సూచన మాత్రమే.

ప్రశస్తి, భరతవాక్యములు రెండును అభిన్నము లని పై వివరణసారాంశము. ఇట్లివి యర్వాచీనకాలములో అభిన్నము లైనను ఆది కాలములో నాందీ మంగళశ్లోకములవలెనే ఈరెండును గూడ భిన్నముగా నుండి యుండు

(97 వ పుట చూడుడు.)

1. ఈ పద్ధతిని ఇప్పటికిని వీథిభాగవతాదులందు మనము చూచుచున్నాము.

2. 'భరతస్య నటాధ్యక్షస్య, వాక్యం వచనం భరతవాక్యం' అని శాకుంతలమున కింకొక వ్యాఖ్యాత యైనశ్రీనివాసాచార్యుడు వివరించి యున్నాడు.

3. కవులే వ్రాయుటకు మొదలుపెట్టినను ఇందు వారు చూపింపవలసిన ప్రత్యేకత యేమియును లేదు. అన్ని నాటకములందును ఈ వాక్యము లొక్కవిధముగానే యున్నవి.

4. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు తమ శాకుంతలాంధ్రీకరణమందు "ఈ భరతవాక్యము సిద్ధించునుగాక!" అని అనువదించి యున్నారు. ఇట్లు చేయుట సరి కాదు. శాకుంతలము నాంధ్రీకరించిన తక్కినవా రందఱును భరతవాక్యమును విడిగా, రంగనిర్వహణ సూచనగానే చూపించి యున్నారు.

5. లెఫ్టినెంట్ కలనల్ ఎ. బి. గజేంద్రగడ్కర్ తన శాకుంతల ఆంగ్ల వ్యాఖ్యానములో "It is wrong to print it (భరతవాక్యమ్) as a part of the king's speech." అని పేర్కొని యున్నాడు.

(56 వ పుట తరువాయి)

చక్కని ఖండకృతులు గూడ గూర్చినారు. శ్రీ చిల్లర భావనారాయణరావుగారు "కళాభిమాని, దేశద్రోహం, ఉప్పెన, కౌముందు, పరిణామం, కొత్తమనిషి" అను నాటకములను, ఇతరఖండకావ్యములను వ్రాసినారు. వీరును రచనలో భాగికి ఈడగువారు. శ్రీ ఎ. ఆర్. కృష్ణగారు "అరగంటలో అదృష్టం, ఎక్కడికి, కల్లోలం, దేశంకోసం, చేసిన నేరం" మున్నగు నాటకములను వ్యావహారికాంధ్రమున రచియించినారు. వీరు చక్కని కథానికా రచయితలు గూడా. వీరి శైలి మృదుమధురమై సర్వజనానురంజకము గా నుండును. ఆ తరువాత పేర్కొనదగిన యువకవి శేఖరుడు శ్రీ సి. నారాయణరెడ్డి. ఈయనకు ఉగ్గుపాలతోనే కవిత్వ మబ్బినదా యనునంత కవితాప్రతిభ రచనలో వెల్లివిరియుచుండును. రసికు లైనవిద్వత్కవులు మెచ్చుసలక్షణకవితాధార, భావనాశక్తి, రచనా పాటవము, నారాయణరెడ్డి కవితలో ప్రతిపదమునందును వెల్లివిరియుచుండును. ఈత డనేకపద్యగేయ ఖండకృతులే కాక "ఋతువులరాణి, నవ్వని పువ్వు, వలపురేడు, అజంతాసుందరి, సుగాత్రి" అను నాటికలు గూడ రచియించినాడు. ఇతడింకను నభివృద్ధి నంది తెలంగాణమునకు మణిపూస కాదగు కవితాబీజము లితనిలో గలవు. శ్రీ గిడుతూరి సూర్యం గేయకవిత్వ రచనలో నిపుణుడు. ఈయన "ఆహుతి, మానవుడు," అను నాటికలను రచియించి రసికుల మన్నన లందినాడు. ఇటీవల జరిగిన ఆల్ ఇండియా రేడియోనాటికల పోటీలో నీతని "కన్నబిడ్డలు" అను నాటికకు తృతీయబహుమతి లభించినది. శ్రీ పోతుకూచి సాంబశివరావుగారు "ఏడు సున్నలు, రెండు నాలుకలు, ఇదీతంతు, ప్రతిధ్వనులు" అనునాటికలను రచియించినారు. వీరు సుప్రసిద్ధ కథకులు. శ్రీ భట్టిప్రోలు జయరామారావు "త్యాగయ్య, అప్పాజీ, అవసానం, పన్నా, ఆంధ్రప్రతిభ," అను నాటకములను వ్రాసి చారిత్రకనాటకకర్తలలో పేరొందిన ప్రతిభావంతుడు. శ్రీ సురమాళి "కులంనిసా," శ్రీ కవిరాజమూర్తి "మార్పు," శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి "మేధావి," అను నాటకములను రచియించినారు. "చిరుగజ్జెలు" అను పుస్తకములో శ్రీమతి యశోద, శ్రీ వట్టికోట, శ్రీ సురమాళి, శ్రీ నారాయణరెడ్డి గారల కృతులు వెలసినవి. వట్టికోట కథానికా రచనమున గూడ అందె వేసినచేయి. ఆ తరువాత ముఖ్యముగా పేర్కొనదగిన యువరచయిత శ్రీ కె. ఎల్. నరసింహారావు. ఈయన వచనశైలి చాల హృదయంగమముగా నుండును. ఈయన "గాలు పునీదే, ఆదర్శలోకాలు, ఒకరోజు, కాలప్రవాహం" అను నాటికలను రచియించి చిఱుతవయసుననే చక్కని నైపుణ్యము సంపాదించియి డను యశము గడించినాడు.

౧. ఇండియన్ నేషనల్ థియేటర్, ౨ విజయ కళాసమితి, ౩. నవ్యకళాసమితి, ౪. సన్మిత్ర నాట్యమండలి, ౫. విస్తృత నాట్యమండలి, ౬. జయహింద్ నాట్యమండలి, ౭. కాకతీయ కళాసమితి, ౮. జనతాకళామండలి, ౯. ఆంధ్ర విజ్ఞాన సమితి, ౧౦. ఆర్. టి. డి. ఎంప్లాయీస్ యూనియన్, ౧౧. ఇన్‌కంటాక్స్ ఎంప్లాయీస్ యూనియన్, ౧౨. వివిధ కళాశాలల ఆంధ్రవిద్యార్థిసమాజము, ౧౩. దుర్గా ఎమెచ్యూర్స్, ౧౪. చిక్కడ్‌పల్లి ఎమెచ్యూర్స్, ౧౫. వెంకటేశ్వర కళాసమితి, ౧౬. ఆంధ్రాభ్యుదయ కళాసమితి మున్నగు నాటకసంఘములు తెలంగాణములో వివిధ నాటకములను ప్రదర్శించుచు నాట్యకళాపోషణమును చేయుచు రచయితల నుత్సాహపఱుచుచున్నవి.

ఇంకను ననేకులు రేడియో నాటకములను రచియించి ప్రసారము చేసినవారు, శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి మున్నగువారున్నారు. వీరే కాక ప్రతిభావంతు లైనరచయిత లెందఱో వెలుగులకు రానివారు తెలంగాణములో కలరు. రచయితలకు ప్రోత్సాహము గలిగించుచు "ఆంధ్రసారస్వతపరిషత్తు, సాధన సమితి తెలంగాణా రచయితల సంఘము" మున్నగు సారస్వతసంస్థలు కృతులను రచియింపజేసి తెలంగాణాసాహిత్యరంగమున నొక నూతన తేజమును గలిగించుచు సారస్వతసేవ సలుపుచున్నవి.

Edited and Published by T. Ramachandra, 2/583, Pycrofts Road, Madras 5,
Printed by G. Bhavanarayana at the Weldun Press, 146, T. H. Road, Madras-21.

నటులు - నాట్యకళ

శ్రీ గిడుగు వెంకటసీతాపతిగారు.

ప్రస్తుతకాలములో (సినీమా) చిత్రకళ దినదినప్రవర్ధమానముగా విజృంభిస్తున్నది. దీనివలన వెనుకబడిన దన్న నాటకకళ కూడా మరల వృద్ధిలోనికి వస్తూ ఉన్నది. మొదట నాటకములలో పేరు పొందిననటులు సినీమాలలో ప్రవేశించి, నాటకములనుండి విడిపోయిన వారు మరల నాటకములలో పాల్గొంటున్నారు. కొందరు రెండింట సుప్రసిద్ధి కెక్కియున్నారు. కొందరు ఏదో ఒకదానికే తమ కళాకౌశలమును అంకితము చేసికొంటున్నారు. ఇట్టి పరివర్తనములు ఎందుకు కలుగుతున్న వని ప్రశ్నించుకొని, ఆలోచించి చూడగా నాకు తోచిన అంశములు ఈ చిన్న వ్యాసములో తెలియజేస్తున్నాను. నా అనుభవముబట్టిన్ని, నా పరిశీలనమునుబట్టిన్ని నేను తెలిసికొన్న అంశములు సరియైనవి అవునో కాదో పాఠకుల నిర్ణయమునకే విడిచిపెడుతున్నాను.

లాభసాటి విషయములోను, నటనాచాతుర్యవిషయములోను, ప్రేక్షకులను రంజింపజేయుటకు కావలసినఅవకాశవిషయములోను సినీమా చిత్రములకును, నాటక ప్రదర్శనములకున్నూ చాలా వ్యత్యాస మున్నది. పెట్టుబడి, లాభము అనేవి చిత్రములవిషయములో లక్షల చొప్పున నడుస్తూ ఉంటే, నాటకముల విషయములో వందలచొప్పున నడుస్తూ ఉంటుంది. లాభనష్టాలు భరించేవారు కార్యకర్తలు. వారి లాభనష్టాలపై నటుల బాగోగులు ఆధారపడి ఉంటవి అనుమాట నిజమే కాని అవి ఎప్పటికప్పుడు రాబోవు కాలానికే కాని జరిగిన కాలానికి వర్తించవు. కార్యకర్తలు తాము నష్టపడినా నటులకు ఈయవలసినది ఇచ్చివేసి ఉంటారు; లేదా ఇచ్చి తీరాలి. వాయిదాలు వేస్తూ నటులప్రాణాలు విసిగించినవా రుండవచ్చును. అట్టి సంఘటనలు తరుచుగా జరిగేవి కావు. చిత్రకళ జీవనోపాధిగా పెట్టుకొన్నవారు ఎన్నిబాధలు పడియైనా దానిని అంటిపెట్టుకొని ఉండక తప్పదు. అంతే కాక, నాటకములలో ప్రవేశించి ఎక్కువగా ఆర్జించుకొగలఅవకాశము లేదు. చిత్రములో ప్రవేశించిననటులు సగటున నెలకు వంద మొదలు మూడు నాలుగువేలవరకున్నూ వారివారి సమర్థత కొద్దీ ఆర్జించుకోడానికి అవకాశ మున్నది. అట్టి అవకాశము నాటకములలో కలుగదు. అందుచేతనే సినీమాలు రాగానే నటులు అందరున్నూ సినీమాలలో ప్రవేశించుటకు మొదలుపెట్టినారు. అందులో వేలకొలదీ - లక్షలకొలదీ అని కూడా అనవచ్చునేమో - ఆర్జించుకొన్నవారుకూడా ఉన్నారు. అంతే కాక మరియొక కారణంవల్లకూడా సినీమాలో ఉన్నవారు నాటకాలలోనికి రావడము మానివేసినారు. చిత్రములు తీసేసారథులు కొందరు తమ అనుజ్ఞలేనిదే తమ చిత్రములలో నుండిననటులు నాటకములలో పాల్గొనకూడ దని శాసించినారు. అందుకు తగినకారణము లేకపోలేదు. చిత్రములకు కావలసిననటనకున్నూ నాటకములకు కావలసిననటనకున్నూ గల తారతమ్యము ఆ సారథులకు లెస్సగా తెలుసును. సహజమైన వ్యక్తిస్వరూపము - కన్నూ, ముక్కూ, పెదవులూ, పల్వరుసా మొదలయిన లక్షణములు అమరియున్నవారిని ఎంచుకొని చిత్రసారథి వారికి తగినశిక్షణ ఇస్తూ ఉంటాడు. వారు చిత్రములలో నటించగలవారే అయినా అందులో కొందరు నాటకములలో నటించడానికి పనికిరా రన్నవిషయము గ్రహించగలడు. అట్టివారు నాటకములలో వేషాలు వేసి చెడ్డపేరు పొందిన తర్వాత వారియెడల అనిష్టత లోకములో వ్యాపిస్తుంది. అట్టివారు చిత్రములో ఉన్నారంటే ఆ చిత్రము బాగుండ దన్నఅభిప్రాయము ముందుగానే ఏర్పడుతుంది. అందుచేత అట్టివారిని చిత్రములో వారు పనిచేస్తూ ఉన్నంతకాలము నాటకములలో పాల్గొననీయకుండా చేయవలసి వస్తుంది. ఎవరైతే నాటకాలలో ఆదివరకే పేరు పొందియున్నారో, లేదా పేరు పొందగల రని నమ్మకము కుదురుతుందో వారిని నాటకములలో పాల్గొననీయగలరు.

ఇంతకూ నటనవిషయములో ఈ వ్యత్యాసము ఎందుకు ఎట్లు కలుగుచున్నదో తెలిసికోవలెను. సహజవ్యక్తిస్వరూపము, ఆహార్యము,

వాచికము, అభినయము-ఈ నాలుగు ప్రధాన లక్షణాలు సినీమా నటులకూ కావలెన; నాటకములలోని నటులకూ కావలెను ఇందులో మొదటిది సహజసిద్ధమైనది కనుక ఉన్నదిపోదు; లేనిది కాస్త సవరింపవచ్చును. రెండవది కార్యకర్తలు చేకూర్చినపరికరములనుబట్టి ఉంటుంది. వాచికవిషయములోను అభినయవిషయములోను చాలా వ్యత్యాసమున్నది. సినీమాలోగల "మైక్" సౌకర్యము నాటకాలలో ఉండదు. చెవిలో ఊది చెప్పవలసిన రహస్యము లయినా సహజమైనఉచ్చారణతో సినిమాలో చెప్పవచ్చును. నాటకములలో ప్రక్కనున్న ఒక పాత్రధారునకు వినబడకుండా మరియొక పాత్రధారునితో చెప్పవలసినమాటలు ప్రేక్షకులకందరికీ వినబడేటట్టు అరచి చెప్పవలసి వస్తుంది. అందుచేతనే మైక్ముందు నిలబడి చెప్పడానికి అలవాటుపడ్డనటులు నాటకములలో బిగ్గరగా మాటలాడలేక పోతున్నారు. నాటకాలలో బిగ్గరగా మాటలాడడానికి అలవాటు పడ్డవారు సినీమాలలో సహజమైనగొంతుతో మాటలాడలేకుండా ఉన్నారు. అయితే, వీరి విషయములో అట్టే బాధ లేదు. సహజమైనఉచ్చారణతో పలికేవరకు సినీమాలో పలికిస్తూ ఉండవచ్చును. నాటకరంగముమీద ఒక్కసారి మాత్రమే పలుకుటకు అవకాశ ముంటుంది. అది తిన్నగా రాలే దని మరియొకసారి పలుకుటకు అవకాశ ముండదు. నటనవిషయములోను అంతే. అందుచేత సినీమాలో ఉద్దిష్టమైనఉచ్చారణ, నటన రావడానికి ఉండే అవకాశము నాటకరంగస్థలమందు కలుగదు. అందుచేతనే సమర్థత లేని నటుడు గాని నటి గాని నాటకరంగస్థలమున బయలుపడినా సినీమాలో బయలుపడుట జరుగదు. సరియైనఉచ్చారణ గాని నటన గాని తృప్తికరముగా లేకపోతే సినిమాలో మరియొకసారి షూటింగ్ జరుపుతారు. నాటకాలలో నటులు తమ అభినయము సహజలక్షణానికి మితిమీరి చేయవలసి ఉంటుంది. అవిధముగా చేయకపోతే ప్రేక్షకులలో చివర నున్నవారికి కనబడదు. కేమరా అతిసూక్ష్మమైనవస్తువులైనను చిత్రించగలదు గనుక సుకుమారమైన అభినయము చాలును. మితిమీరి చేసిన అభినయము చిత్రములో వికారముగా ఉంటుంది. కొందరు తమ ముఖముల యెదుట చేతులు ఎత్తి త్రిప్పే అభినయమునకు అలవాటు పడినవారు. నాటకాలలో ఈ అభినయమువల్ల కీడు లేదు కాని సినీమాలలో వీరి చేతులు సహజవిరుద్ధమైన లావుగా కనబడతవి. ఈ అంశములు చిత్రసారథులకు-వారు నటులు కాకపోయినా లెస్సగా తెలియగలవు. నాటకాలలో పెద్ద పేరు పొందిననటులకైనా కొంత అనుభవము కలిగిన తర్వాత గాని తెలియవు. అభినయములోను ఉచ్చారణలోను చిత్రసారథులు ఆదేశాలు ఇస్తూఉన్నప్పుడు నాటకాలలో పెద్ద పేరు పొందిననటులకు "మాకు వీరు అభినయమూ, ఉచ్చారణ బోధించడమేమి? అయ్యో! గ్రహచారమా?" అన్నట్లు తోస్తుంది. మరియొక ముఖ్యవిషయములో సినీమాలోని నటనకున్ను నాటకాలలోని నటనకున్ను చాలా వ్యత్యాస మున్నది. సినీమాలో ఒక్కొక్కవాక్యము సరిగా షూటింగ్ జరిగే లోపల నాలుగైదుసార్లు నటులచేత పలికించవలసి వస్తుంది. పరిచయముకోసము రెండుసార్లు సరియైనఉచ్చారణము రావడమే కాకుండా నిలవడంకోసము రెండుసార్లు, శబ్దగ్రాహియంత్రము నడిపేవానికోసము రెండుసార్లు చెప్పిస్తూ ఉంటారు ఆనందమో, దుఃఖమో, కోపమో ఏదో ఒకటి భావోద్రేకంతో చెప్పవలసినవాక్యము ఆయా సన్నివేశాలలో, సంభాషణలలో ఒక్కసారిగా సహజధర్మాన్ని అనుసరించి వస్తుంది. అంతే కాని ముందూ వెనుకా ఆధార మేమీ లేక చిత్రసారథి, శబ్దగ్రాహియంత కోరినన్నిసారులు రమ్మంటే ఎట్లు రాగలదు? చివరకు వారు కోరినట్లు వచ్చినా నిర్జీవంగా వస్తుంది. అంతకంటెను ఎక్కువ విపరీతమైనవిషయము మరియొకటి ఉన్నది. ఇరువురికి జరిగినసంభాషణము చిత్రములోనికి తీసినప్పుడు చిత్రనిర్మాణసౌకర్యముకోసము ఒకసారి ఒకరి కెగురుగా కేమరా పెట్టి వారు చెప్పవలసినభాగము లన్నీ రికార్డు చేసి మరియొకసారి రెండవవారికి ఎదురుగా కేమరా పెట్టి వారి వాక్యము లన్నీ రికార్డు చేసి ఫిల్ముతునకలు చేసి యథాక్రమంగా అతుకుతారు. చివరికి చిత్రం చూచినప్పుడు ఆ సంభాషణము సరిగా తృప్తికరముగా ఉండవచ్చును గాని నటుల సంభాషణము యంత్రమువలె నిర్జీవంగా నడిచినదే కాని సహజముగా నిండుజీవముతో నడిచినది కాదు

నాటకాలలో సంభాషణను జరుగుతూ ఉన్నప్పుడు నటులకు కలిగేసహజావేశము సినీమాలో కలుగదు. ఎవరిపాఠము వారు ప్రత్యేకించి అప్పజెప్పినట్లే అవుతుంది. నాటకాల అనుభవము లేనివారికీ, యంత్రములవలె వ్యవహరింపగల శక్తిసామర్థ్యములు గలవారికీ ఈ విధానము బాధింపదు కాని నాటకరంగమందు చాలాకాలము పని చేసి తాత్కాలికపు సహజావేశమును తెచ్చుకొనుటకు అలవాటు పడిన వారికి ఇది లోతగా నే ఉంటుంది. అందుచేతనే బళ్లారి రాఘవాచారి, డి. సుబ్బారావువంటి ప్రసిద్ధనటులు నాటకాలలో పేరు పొందినట్లు సినీమాలలో పేరు పొందలేక పోయినారు. అట్టివారికి నాటకాలలో కలిగే ఆనందము సినీమాలలోనటించినప్పుడు కలుగలేదు. అయితే, రెంటను గొప్ప నటు లనిపించుకొన్నవారు లేక పోలేదు. కాని వీరిలో చాలామంది సినీమా నటులుగా పేరు పొందినతర్వాతనే నాటకాలలో పేరు పొందినవారు. సినీమాచిత్రాలలో వీరి బొమ్మలను చూచిన ప్రేక్షకులకు వీరు రంగస్థలముమీదను కనబడగానే గొప్ప ఆనందము కలుగుతుంది ప్రేక్షకుల ఆనందమువలన ఆ నటులకు గొప్ప ఉత్సాహం కలుగుతుంది. వారికి సినీమాలలో గలిగిన నటనాచాతుర్యము సహజమైనరస్థాలో మరింత ఎక్కువగా వికసిస్తుంది. ప్రేక్షకుల సౌహార్దము వారి లోపములను కనబడనీయదు.

చిత్రములో చూచేది ఛాయాపటము - నటుల బొమ్మలు; నాటకములో చూచేది నటుల వ్యక్తిగత స్వరూపము. అందుచేత చిత్రము చూచినప్పుడు కలిగేఆనందముకంటే ఎక్కువ ఆనందము ప్రేక్షకులకు కలుగుతుంది. అయితే చిత్రములో చూచేదృశ్యములు నాటకములో కనబడవు. నటులకుకూడా నాటకములలో నటించినప్పుడు కలిగేఆనందము సినీమాలలో నటించినప్పుడు కలుగదు. అందుచేతనే, సినీమాలలో ఎక్కువ ఆర్జనకు అవకాశమున్నా కొందరు నటులు నాటకములలో పాల్గొనుటకు కుతూహలపడుతూ ఉంటారు. అందుచేతనే నాటకకళ ఇంకా నిలిచియున్నది. దానిని నిలబెట్టవలసినఅవశ్యకత కూడా కలదు.

సినీమాలు రాకముందు నాటకాలుమాత్రమే ఉండేను కనుక నటుల నటనాకౌశలము నాటకాలకే అంకితమై ఉండేది. 50 సంవత్సరాల క్రిందటి ముచ్చట్లు నాకు కన్నులకు కట్టినట్లు జ్ఞప్తికి వస్తూ ఉంటవి.

1904 లోనో 1905 లోనో ధర్మవరము కృష్ణమాచార్యులు గారు దశరథుని పాత్ర నటిస్తూ ఉండగా చూచినాను. అతని నటన ఎంత సహజముగాను, ఆకర్షణీయముగాను ఉండెనో ఒక ముచ్చటవలన గ్రహింపవచ్చును. ప్రేక్షకులలో వారి మిత్రుడొకడు కూర్చుండియుండెను. అది నాటకము అనిన్ని, అందు కృష్ణమాచార్యులు నటుడుగా దశరథునిమరణావస్థ నటిస్తున్నాడనిన్ని ఎరిగియుండినీ అతని నటనకల్ల ముగ్ధుడై "అయ్యో! కృష్ణమాచారీ!" అని బిగ్గరగా విలపించినాడు. వాస్తవముగా అతడు చనిపోతూ వున్నట్లుగానే భావించుకొన్నాడు.

ఆ కృష్ణమాచార్యుల శిక్షణములో తన నాట్యకళ నభివృద్ధి చేసికొన్న తాడిపత్రి రాఘవాచార్యులు గురువును మించినశిష్యుడై ప్రసిద్ధనటుడుగా మనదేశములోనే కాక ఇంగ్లండులో కూడా ప్రఖ్యాతి పొందెను. అతనితో కలిసి చంద్రగుప్త, రామదాసు, దుర్గాదాసు, తీరనికోరిక -- ఆతర్వాత అనే నాటకాలలో పాల్గొన్నభాగ్యము పొందినవాడను కనుక, అతని నటనాచాతుర్యము లెస్సగా తెలిసికొనగలిగాను. రంగస్థలమునకు వచ్చి నిలబడుటలోనే అతని ప్రత్యేకత గోచరమయ్యేది. నటునకుండవలసినలక్షణము లన్నీ అతనికి ఉండెనని చెప్పగలను. చిన్నచిన్న సవరణలతో నటనాచాతురిని పెంపొందించే రహస్యాలు అతడు చెప్తూ ఉండెను. అందుకు నిదర్శనముగా ఒకటి రెండు తెలియజేస్తాను. "లేదు" "కాదు" అనే విషయము చెప్పవలసినప్పుడు ముందుగా ఆ మాట చెప్పి తలత్రిప్పుతూ అభినయము చేయుట కంటె ముందుగానే ఆ అభినయం చేస్తూ ఆ మాట పలుకుటవల్లను మనభావము ప్రేక్షకులకు ఎక్కువ ఆకర్షణీయముగా ఉంటుందని ప్రదర్శించి బోధించేవాడు. అభినయము తాను మాటలాడుతూ ఉన్నప్పుడే కాక ఇతరులు ప్రసంగిస్తూ ఉన్నప్పుడు సైతము నటుడు కనబరచవలెనని చెప్తూఉండేవాడు. నాటకములో పాల్గొనునటీనటు లందరును తమ పాత్రపోషణమును చూచుకొనుటలో తృప్తి పొందక నాటక

ఇంగ్లీషుహరిశ్చంద్ర : చిత్రనళీయం

శ్రీ తాపీ ధర్మారావుగారు.

యాభై మూడేళ్ళనాటి ముచ్చట! నేను విజయనగరంలో రిపన్ హైస్కూలులో నాలుగోఫారమో అయిదోఫారమో చదువుకుంటున్నాను. మా ఉపాధ్యాయులలో మండపాక కొండలరావుగారూ, ఒంగోలు పటాభిరామమూర్తిగారూ, ఇద్దరు మహోత్సాహులూ, నాటకప్రియులూ ఉండేవారు. ఒకసారి వారు హరిశ్చంద్రనాటకం ఇంగ్లీషున ప్రదర్శించారు. నామట్టుకు నాకా నాటకమెంతో మనోహరంగా ఉంది.

ఆ నాటకంలో పట్టాభిరామమూర్తి మేష్టరుగారు "యీ, ది సిటిజెన్స్ ఆఫ్ వరాణసీ" అని హరిశ్చంద్రుడు సంబోధించినట్టు అన్నారు. వరాణసీ యేమిటి? వారణాసి కాదా అని మేము తరువాత వారిని దుయ్యబట్టాము. మేష్టరుగారు తాము స్వయముగా ధర్మవరం కృష్ణమాచారిగారు నటించిననాటకం చూచామనీ, దానిలో వారు వరాణసీ అనే ఉచ్చరించారనీ, అది రిథ్మ్‌కోసం అలా అని ఉండవచ్చుననీ తెలియజేశారు.

ఆ సందర్భంలోనే ఆచారిగారి ఇంగ్లీషు హరిశ్చంద్రనాటకంపుస్తకం మేష్టరుగారి నడిగి ఇంటికి తీసుకుపోయాను. ఆరంభించినది మొదలు నాటకం ముగిసినంతవరకు ఇతర ప్రపంచాన్ని మరచిపోయాను. ఆరోజులలో తెలిసీతెలియనిచదువుగా నేను చూస్తూ ఉండిన ఇంగ్లీషు శకుంతలకు ఈ హరిశ్చంద్ర ఏవిధంగానూ తీసిపోదని అనుకునేవాడను. అలాంటిదే ఏదయినా నాటకం వ్రాయాలని అనుకొనేవాడను.

తరువాత కొన్నిరోజులకే సురభికంపెనీ ఒకటి విజయనగరం వచ్చింది. వారి చిత్రనళీయనాటకం చూచాను. నాటకం చూస్తూ ప్రబంధం చదువుతూ ఉన్నట్టు, ఆ ప్రదర్శన ద్విగుణంగా సంతోషపరిచింది. మరునాడే ఊరంతా గాలించి కృష్ణమాచారిగారి చిత్రనళీయనాటకం సంపాదించాను; ఆత్రుతతో ఆమూలాగ్రం చదివాను. ఓహో! ఏమి ఆనందము! ఓహో! సమ్మేళనము! ఇంగ్లీషునాటకాల రంగవిభజన; సంస్కృత నాటకాల లాగ మధ్యమధ్య పద్యాలు; పాత్రోచితమయిన భాష; షేక్స్పియరు నాటకాలలాగ ఆ స్వగతాలు; ప్రబంధఫక్కీని కవనము; అంతా పంచభక్ష్యపరమాన్నాలతో భోజనం చేసినట్టు తృప్తి నిచ్చాయి. నన్నయభారతంలోని నలోపాఖ్యానమూ, శ్రీనాథుడి నైషధమూ, భట్టుమూర్తి హరిశ్చంద్రనలోపాఖ్యానమూ ఆంధ్రసాహిత్యములో ఉండడం వ్యర్థం కాలేదనిపించింది. ఇన్నిగుణాలు ఒక్కచోట కూడి ఉండడమే చిత్ర మనిపించింది. కాబట్టే గాబోలు చిత్రనళీయ మని పేరుపెట్టారు. ఈ పేరు పెట్టడంలో వీరికి చిత్రభారతం మార్గదర్శి అయి ఉంటే, వీరి గ్రంథం చిత్రహరిశ్చంద్రకూ విచిత్రబిల్హణీయానికీ దారిచూపించాయనాలి.

అంత చక్కని నాటకాన్ని మా చిన్న సమాజం ప్రదర్శించకపోతే ఎలాగ? ఆ రోజులలో మా యింట్లోనే ఒక చిన్న నాటక సమాజమూ, డిబేటింగ్ సొసైటీ ఉండేవి. మా అన్నదమ్ములమూ, బంధువులము కలిసి ఒక అరడజనుమంది విద్యార్థుల ముండేవారము. మా స్కూలులోని విద్యార్థులు ఒక అరడజనుమంది కూడా మాలో ఉండేవారు, "దేనికైనా సయ్" అంటూ. ఎలాగయితేనేమి; ప్రదర్శన జరిపించామని అనిపించుకున్నాము. చూచిన మావీధి అమ్మలక్కలుపదిమందీ బాగుందన్నారు. చిత్ర

(99 వ పుట తరువాయి)

కథావస్తువు లెస్సగా గ్రహించి నాటకములో తాము ధరించేపాత్రకు గలస్థానము చక్కగా గుర్తించి పరస్పర సహకారముతో నాటక ప్రదర్శనము పూర్తిగా ప్రేక్షకుల ఆమోదమును బడయునట్లు చేయవలె నన్న ఉపదేశము అతడు విశదపరచినట్లు మరి యెవ్వరున్ను చేయలేదని చెప్పగలను.

పేరు పొందిననటులు మన తెలుగువారిలో ఇంకా అనేకు లున్నారు. వారిని గూర్చిన్ని వారి నటనాచాతుర్యమును విశదీకరించుటకు ఇక్కడ అవకాశము లేదు. అది మరియొక వ్యాసములో తెలియజేస్తాను.

ఆచార్యులవారి అపూర్వసృష్టి :

విషాదసారంగధర

తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు.

"మంగళాదీని, మంగళమధ్యాని, మంగళాంతాని కావ్యాని ప్రథంతే" యని మన భారతీయులు మంగళాంతములుగనే కావ్యములను గాని, నాటకములను గాని రచియించుచుండుట సంప్రదాయము. విషాదాంతరచనలు భారతీయులకుఁ బరిచయ మైనవి కావు. పాశ్చాత్య నాటకములలో మోదాంతము లగునాటకముల కన్న విషాదాంతము లైననాటకములే ప్రేక్షకుల హృదయములను గదల్పఁజాలు ననువిషయమును పాశ్చాత్యవిద్యాసంపర్కముదలఁ జక్క నెఱిఁగిన శ్రీ ఆచార్యులుగారు తెలుఁగునఁ గూడ నట్టి విషాదాంతనాటకముల నేల రచింపరా దని యెంచి "విషాదసారంగధర" నాటకమును రచించిరి. అందుచేత నే కేవలము సారంగధరనాటక మని పేర్కొనక వారు దానికి "విషాదసారంగధర" నాటక మని పేరు పెట్టిరి. తమ సారంగధరనాటకము సారంగధరచరిత్రకావ్యమువలె మోదాంతము కా దని తెలుపుటకే వా రట్లు చేసియుందురు. వారి విషాదాంతనాటకములలో నెల్ల వారి "విషాదసారంగధర" పేర్కొనఁదగినది; తెలుఁగున విషాదాంతనాటకములో నిదియే మొదటిది.

శ్రీ ఆచార్యులవారు తమ విషాదసారంగధర నాటకమును దెలుఁగునాటఁ బ్రసిద్ధ మైన సారంగధరునికథనుబట్టియే రచియించి యుందురని తోఁచుచున్నది. నిజమునకు నిది తెనుఁగుదేశమునకును, దెనుఁగురాజగు రాజరాజనరేంద్రునికిని సంబంధించినకథ కాకపోయినను జిత్రముగ నిది తెలుఁగుదేశమునకు సంబంధించిన తెలుఁగుకథగా రూపొంది తెలుఁగువారి హృదయములను జూఱగొనినది. గౌరన నవనాథచరిత్రమున నీకథ మాళవదేశమున మాంధాతపురమున జరగినట్లును, నాపురమున కధిపతి రాజమహేంద్రుఁ డైనట్లును నున్నను చేమకూర వేంకటకవి తన సారంగధరచరిత్రమున మాళవదేశమును మాళవదేశముగా నేయుంచి మాంధాతపురమును రాజమహేంద్రముగను, రాజమహేంద్రుని రాజనరేంద్రునిగను మార్చినాడు. కాలక్రమమున మాళవదేశ మనుమాట మఱుఁగుపడిపోయి యాకథ యాంధ్రదేశమున రాజ

(100 వ పుట తరువాయి)

నళీయంలాంటినాటకాన్ని 'బాగా' ప్రదర్శించామనే సంతోషించాము.

తరువాత పరీక్షలు ప్యాసయి మా సమాజం వారము ఎవరికివార మయి చెదిరిపోయాము. నాటక ప్రదర్శన లాగిపోయాయి. చిత్రనళీయంమీద తెర పడిపోయింది. కాని ఆనాడు చదువుకున్న చిత్రనళీయంలోని పద్యాలూ, పాటలూ ఇప్పటికీ ముప్ఫయి నలభైవరకు నాకు కంఠగతంగా ఉన్నాయంటే, ఆ నాటకం ఆనాడు ఎంతగా మనసుకు నచ్చిందో తేటపడుతుంది. అది నాకు నాటకమూ ప్రబంధమూ అయింది.

మరి పదేళ్లు జరిగిననాటికి నేను బరంపురం కళ్లికోట కాలేజీలో ఉపాధ్యాయుడుగా ఉండేవాడను. అప్పుడక్కడ "ధర్మప్రదర్శనీ" (అనే గాబోలు?) ఒక నాటక సమాజముండేది. చిత్రనళీయం ప్రదర్శిస్తామని ప్రకటించారు. రెక్కలు కట్టుకొని హాలులో పడ్డాను. 'బూర్ల బ్రదర్స్' అని ఇద్ద రన్నదమ్ములు: సూర్యనారాయణగారూ నరసింహంగారూను. ఒకరు నలుడుగానూ, ఇంకొకరు బాహుకుడుగానూ నటిస్తారు. చక్కగ పాడ గలిగి అర్థయుక్తంగా నటించగలవారు.

ప్రదర్శన నామట్టుకు మహాద్భుతంగా కనిపించింది. కృష్ణమాచారిగారి పద్యాలకు వారి నటన వ్యాఖ్యానంలాగా నాకు తోచింది. "మీ పేరు లడుగదే మెలఁత తారకలార ఘన మధుమాసయామినులయందు" అన్నరంగంలో ఉన్న సుమారు 20 పద్యాలు, కేవలం ప్రబంధ ధోరణి, బూర్లవారు స్టేజిమీద చదువుతూంటే విసుగన్నది ఎవ్వరికీ తోచలే దంటే అతిశయోక్తి కాదు. వారిలాగా ఆపద్యా లన్నీ ఆ రంగంలో చదవడానికి సాహసించిననటకులు ఎక్కువమంది ఉండ రనే నా నమ్మకము.

మహేంద్రవరమున రాజరాజనరేంద్రుని యింట జరిగినట్లు సిద్ధాంతమయిపోయినది. క్రీ. శ. 1560 ప్రాంతమున బాలభాగవత మనుద్విపదకావ్యమును రచించిన దోనేరు కోనేరునాథకవి కూడ విమలాదిత్యుడను రాజు భానుమతియందు రాజరాజనరేంద్రునిం గనె ననియు, నాతడు రాజమహేంద్రవర మను పేరి రాజధానిని గట్టించి వేంగిదేశ మేలె ననియు, నాతని పెద్దకొడుకగు సారంగధరుడు తన పినతల్లి యైనచిత్రాంగి మూలమున శిక్షితుండై యెట్లో యా యాపదం గడచి చౌరంగి యనుసిద్ధుం డయ్యె ననియు వ్రాసియున్నాడు. దీనినిబట్టి వెంకటకవి కింకను పూర్వమే సారంగధరుని కథ రాజమహేంద్రవరమునకు సంబంధించినదిగం బ్రచారములో నున్నట్లు తెలియుచున్నది. తర్వాతివారైన బాణాలశంభుదాసుడను, కూచిమంచి తిమ్మకవియును నీ కథ రాజమహేంద్రవరములోనే జరిగినట్లు వ్రాసిరి. ఈ కథనుబట్టియే రాజమహేంద్రవరమున సారంగధరుని మెట్టయు, చిత్రాంగిమేడ రత్నాంగిమేడలును వెలసినవి. ఇంతటితో నిది యాగలేదు. గుంటూరుజిల్లా పలనాడు తాలూకాలో సారంగధరగుట్ట యను కొండ కల దనియును, నా కొండమీందనే సారంగధరుని కాళ్లుచేతులు ఖండింపం బడె ననియును నొక యైతిహ్యము కూడం జెప్పంబడుచున్నది. కన్నడదేశములోం గూడ హంపీసమీపమున కంపిలినగరప్రాంతమున రత్నాంగి మేడ, చిత్రాంగి మేడ కలస్థలములు కలవు. నేంటికంపిలియే నాంటి కాంపిల్యనగరము. ఇట్లు సారంగధరుని కథ కాలక్రమమున స్థలములు మాఱి తెలుంగుదేశమునకుసొంతమై పోయినది.[1]

ఇట్టి కథ ఒక తెలుంగుదేశమునందు మాత్రమే కాక భారతదేశమున నితరస్థలములం గూడ జరిగిన ట్లుండుట చిత్రము. పంజాబీభాషలో 'పూరణ్ భగత్' అను ప్రాచీన మయినజానపదగాథ యొకటి కలదు! అందలి కథ యంతయు మన సారంగధరుని కథను బోలి యుండునని తద్జ్ఞులు చెప్పుదురు.

సారంగధరుని కథను చెప్పుగ్రంథములలో గౌరన నవనాథచరిత్రము మొదటిది. గౌరన తా నాగ్రంథమును శ్రీగిరికవి కృత పద్యప్రబంధమునుబట్టి రచించినట్లుచెప్పుకొనినాడు. కాని యాగ్రంథము నేడు మనకు లభ్యమగుట లేదు. గౌరనకుం దర్వాత బాణాల శంభుదాసుడు, కూచిమంచి తిమ్మకవి, చేమకూర వేంకటకవి, పరశురామకవి యనువారు సారంగధరునికథను బద్యకావ్యములుగ రచించిరి. వీరితోంబాటు సిద్ధనగాడు అనుభింగధారి వ్రాసిన యక్షగానమును, స్త్రీలపాటలును సారంగధరకథాత్మకములు కలవు, కాని వానిలో నెల్ల చేమకూర సారంగధరయే పసిద్ధము.

శ్రీ ఆచార్యులవారు తమ విషాదసారంగధరకు చేమకూర సారంగధర చరిత్రమునే మూలముగాం గొనినట్లు స్థూలదృష్టికిం దోచును. కాని వారు చేమకూర సారంగధరను మాత్రమే కాక బాణాల శంభుదాసుని సారంగధర చరిత్రమును, నింకను దెలుంగునాంటం బ్రసిద్ధమై ప్రచారములో నున్న సారంగధరునికథను గూడ ననుసరించి యచ్చటచ్చట "అన్యథా|వా ప్రకల్పయేత్" అను న్యాయముచొప్పున స్వతంత్రముగం గల్పనములను గల్పించి తమ విషాదసారంగధరను రచించినారు. ఇట్లు మూలగా యిగా సారంగధరుని కథను పై గ్రంథముల నుండి స్వీకరించినను ఆచార్యులవారు దానిని స్వతంత్రనాటకముగానే తీర్చి దిద్దినారు.

గౌరన నవనాథచరిత్రములోను, చేమకూర సారంగధరలోను చిత్రాంగి రాజరాజనరేంద్రుని భోగస్త్రీగా చెప్పంబడియున్నది.

కం॥ "కల రాయిలరాయనికిం
గులసతి రత్నాంగి భోగకుటిలశిరోజా
తిలకము చిత్రాంగియు నన
నెలజవ్వను లిరువు రంబుజేందునిభాస్యల్॥"

అని చేమకూర చిత్రాంగిని 'భోగకుటిలశిరోజాతిలక' మని పేర్కొనినాడు. అతండే మఱొక చోట "వారకాంతల కెం దైన వావి గలదె" యనినాండు. బాణాలశంభుదాసుడు మాత్రము చిత్రాంగిని భోగస్త్రీగాం బేర్కొనక యొక చిత్రకథను గల్పించినాండు. సారంగధరుని కొఱకై తెచ్చినచిత్రాంగిపటము తన చేతికి రాంగా రాజరాజనరేంద్రుండు దానిని జూచి

1. గురువర్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఆంధ్రపత్రిక సారస్వతానుబంధము తొలిసంచికలలో వ్రాసినవ్యాసమును జూడుండు. తక్కిన వివరములకుం జూడుండు : సారంగధర చరిత్రము, సవ్యాఖ్యానము. దీపాల పిచ్చయ్యశాస్త్రి ప్రణీతము.

మోహించి యచటికిఁ దన కత్తిని బంపి వివాహకార్యము ముగించుకొని చిత్రాంగిని దనభార్యగఁ జేసికొనెనఁట. పిమ్మటఁ జిత్రాంగి తన చెలికత్తెలతో "పటములో వ్రాసినబాలుండు గాడు, ఎటువంటి దీ సుద్ది యెఱిగింపుఁ డనెనఁట!" అపు డా చెలికత్తెలు పటములో లిఖింపఁబడినవాఁడు పట్టపుదేవియగురత్నాంగి కొడుకనియు, నతని పేరు సారంగధరుఁ డనియు, నవమన్మథుఁ డనియుఁ దెలిపిరఁట! అంతఁ జిత్రాంగి తన దురదృష్టమునకుఁ జింతించి సారంగధరు నెట్లైనను జూడవలయు నని సమయముకొఱకు వేచియుండెనఁట! ఆ తర్వాతి కథ యంతయు చేమకూరకథవలెనే సాగినది. కూచిమంచి తిమ్మకవికూడఁ జిత్రాంగిని రాజకన్యగను, రాజు రెండవభార్యగను జిత్రించినాఁడు. ఇట్లు శంభుదాసుఁడు సారంగధరుని కథలో ఒక సవరణ చేయఁగా తిమ్మకవి దాని ననుసరించినాఁడు. ఆచార్యులవారును పై కల్పనమునకుఁ దమకల్పనము కొంత చేర్చి మెఱుఁగులు దిద్దినారు. వారి కల్పన మిట్లు కలదు. చిత్రాంగి భోజరాజపుత్రి. రాజరాజనరేంద్రుఁడు తన కుమారుఁడైన సారంగధరునికై కన్యల నన్వేషించుకొఱకు దేశదేశములకు బ్రాహ్మణుల నంపెను. వారిలో హిరణ్యుఁడు విదర్భరాజపుత్రిక యగు చంద్రకళాదేవి పటమును, విభావసుఁడు భోజరాజపుత్రిక యగుచిత్రాంగిదేవి పటమును దెచ్చిరి. విభావసుఁడు తీసికొనిపోయిన సారంగధరుని చిత్రపటమును జూచినదిమొదలు చిత్రాంగి సారంగధరునే వలచి యాతని రహస్యముగాఁ బిలిపించి తన మనవిని సారంగధరుని కెంతెంతో చెప్పుమన్నది. అతనిని గాక యింకొక్కరిని బతిగాఁ బడయ నని విన్నవింపు మన్నది. కాని చిత్రాంగిపటమును జూచి రాజరాజనరేంద్రుఁడామెను దానే వివాహము చేసికొనఁ దలఁచెను. తదనుగుణముగా రాజరాజు విభావసునకు మఱొక వేయివరహాల నిచ్చి యామెను దనకు నిశ్చయము చేసికొని రమ్మని చెప్పి పంపెను. ఆతఁడును జిత్రాంగిదేవి చెప్పి పంపినవిషయమును సారంగధరునితోఁ జెప్పినయెడల నేమి కొంప మునుఁగునో యని యాతనితో నా విషయము చెప్పనే లేదు. విభావసునిమూలమున రాజరాజుకోరిక నెఱిఁగినభోజరాజు తానాతని కొంతరితుఁడగుటచే నెటుచేయుటకును దోఁచక తనకిష్టము లేకున్నను—బలవంతముగాఁ జిత్రాంగిని రాజరాజున కిచ్చి వివాహము గావించెను. చిత్రాంగియు గత్యంతరము లేక రాజరాజును వివాహమాడెను. కాని యామె మనస్సంతయు సారంగధరునిమీఁదనే యున్నది. అందుచే నామె సారంగధరుని చిత్రపటము నెప్పుడును దన హృత్సీమలో దాఁచుకొని రాజరాజుతో 'నిష్టము లేనికాపురము' సేయుచుండెను.

ఈ కల్పనము నిష్ప్రతిబంధకముగా, నిరాబాధముగా నున్న దనుటలో సందేహము లేదు. బాణాల శంభుదాసుని కల్పనమును గూర్చి వ్రాయుచు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు "చిత్రాంగి రాజకన్యయు నిల్లాలును నైనచో అట్టి కనువేదురును, అంతటి గయ్యాళితనమును ఆమెయెడ కలుగఁజెప్పుట యొప్పదు సరిగదా, బుద్ధిమంతుఁడైనసుబుద్ధి యాయిల్లాలి శీలమును ముందుగ - అకారణముగ - అంతగా శంకించి 'అక్కడి కేఁగినచో కీడు తప్పక కలుగు నని చెప్పుటయు — సారంగధరుని యత్నమునకంతగా అడ్డగాళ్ళు వేయుటయు అనుచిత ప్రసంగ మనిపించుకొనును. కాబట్టి శంభుదాసుఁడు చేసినసవరణ సరసమైనది కాదు. తదనుసారి తిమ్మకవి రచన రుచిరమైనది కాదు.' అని వ్రాసిరి. కాని యాచార్యులవారి యీ కల్పనమువలన నా దోషము తొలఁగిపోవుచున్నది. విషాదసారంగధరలో సుబుద్ధి చిత్రాంగి శీలమును నకారణముగా శంకించినట్లు గాక సకారణముగనే శంకించినట్లు వారు కల్పించిరి. సారంగధరుఁడు పావురములాటకై యిల్లు వెడలిన కొంతసేపటికిఁ జిత్రాంగియింటి దాసి సారంగధరునింటికి వచ్చి యుండె నని సుబుద్ధి తొలుతనే వినియుండెను. అది గాక సారంగధరాదులు పావురము లాడించుకాలమున చిత్రాంగి మేడపై నుండె ననియు, సారంగధరుని పావురము చిత్రాంగిమేడపై వ్రాలినంతనే దాని నామె కావలయు ననియే దాఁచియుంచిన దనియు సుబుద్ధి యభిప్రాయము. అందుచేతనే యాతడు చిత్రాంగి యింటికిఁ బోవల దని సారంగధరుని గట్టిగా మందలించినాఁడు. తమ యీ కల్పనమువలన శ్రీ ఆచార్యులవారు శంభుదాసాదుల లోపమును సవరించినారు.

తమ సారంగధరనాటకమును విషాదాంతముగ రచింపఁదలఁచిన శ్రీ ఆచార్యులవారికి మహాలోకకల్పనము గూడ నం దావశ్యక మైనది. మూలకథలో సారంగధరుని నిర్దోషిత్వము రాజరాజునకుఁ దలవరుల మూలమునఁ దెలిసినట్లు రచింపఁబడినది. తలవరులకు నాకాశవాణి తెలిపినది. మత్స్యేంద్రనాథుని యనుగ్రహమునఁ దిరిగి కాళ్లుచేతులను బొంది సారంగధరుఁడు చౌరంగి యైనవృత్తాంతమును విషాదాంతముగ రచింపఁదలఁచిన శ్రీ ఆచార్యులవారు విడువవలసి వచ్చినది. భారతకథలో నున్న యాకాశవాణి వృత్తాంతమును బరిహరించి దుష్యంతుని ధీరోదాత్తతను స్థాపింపఁదలచిన కాళిదాసు తన శాకుంతలనాటకములో దూర్వాసశ్శాపవృత్తాంతమును, నభిజ్ఞానవృత్తాంతమును బ్రవేశపెట్టినట్లుగానే శ్రీ ఆచార్యులవారును మూలములోని యాకాశవాణివృత్తాంతమును బరిహరించి సారంగధరుని నిర్దోషిత్వమును స్థాపింపఁదలఁచినవారై చిత్రాంగి సారంగధరునికి వ్రాసినట్లుగ నొక యుత్తరమును, సుబుద్ధి యున్మాదమును సృష్టింపవలసినవా రయినారు. చిత్రాంగి యుత్తరమువిషయమును సుబుద్ధి మొదటనే తెలిపియుండినచో సారంగధరునికి శిక్ష తప్పియుండును. అందుచే కథావగతియే మారియుండెడిది. సుబుద్ధి యా యుత్తరమువిషయమును వెల్లడింపకుండుటకు దూర్వాసశ్శాపము వలె సారంగధరుఁడు సుబుద్ధికడఁ బ్రమాణము గైకొనుట యడ్డము వచ్చుచున్నది. తన్మూలమున పినతల్లిద్వేషమును వెల్లడిపఱుపఁదలఁపనిసారంగధరుని శీలమునకును, సారంగధరునికిఁ బ్రమాణము చేయుటచే నేమియుఁ జేయఁజాలనిస్థితిలో నున్మాదమునకుఁ బాల్పడినసుబుద్ధిశీలమునకును మఱింత వన్నె చేకూరుచున్నది. మూలమున నీ సౌభాగ్యము కానరాదు. కాని సుబుద్ధి మూలముననే సారంగధరుని నిర్దోషిత్వము స్థాపింపఁబడవలసి యున్నది కదా! అందులకున్మాదస్థితిలో నున్నసుబుద్ధి పలికినవెడపలుకులఁ బేర్కొనుచు నున్మాదవైద్యశాలలోని వైద్యుఁడు రాజరాజునకు వ్రాసి పంపిన లేఖ తోడ్పడుచున్నది. తుద కాయుత్తరము మూలముననే రాజరాజు చిత్రాంగిని బ్రశ్నించి నిజము తెలిసికొని పశ్చాత్తాపముఁ జెందెను. కాని సారంగధరునిశిక్ష నుపసంహరించుచు నాజ్ఞాపించి యాతఁడు రత్నాంగితోఁ గలిసి యరణ్యమునకుఁ బోఁదలఁచునప్పటికే తలవరులు రాజాజ్ఞను నిర్వర్తించి వైచిరి. ఇట్లు మూలకథలోని యాకాశవాణివృత్తాంతమూలమున నసహజముగా నున్నసారంగధరుని నిర్దోషిత్వస్థాపనవిషయమునకు నాచార్యులవారికల్పనల మూలమున సహజత్వము చేకూడినది.

సారంగధరనాటకరచనమున ఆచార్యులవారు చూపినమెలఁకువలు ప్రజ్ఞామహితములు, ప్రతిభావిలసితములును. మూలకథలో రాజరాజు వేఁటకు వెడలినపిదప సారంగధరుఁడు పావురము లాడఁబోయినట్లున్నది గాని యంతకు ముందు సారంగధరుని గుణవర్ణనఘట్టమున నాతనికిఁ బావురములయాటపై మక్కువ కలిగినట్లెచ్చటను జెప్పఁబడి యుండలేదు. ఆచార్యులవారీవిషయమును గమనించి రాజరాజు వేఁటకు వెడలుటకు మునుపే నయార్ణవుఁ డనుమంత్రిచే "ఇది యొక పిచ్చి. ఇతని కిది. సారంగధరునకుఁ బావురముల పిచ్చి" యనిపించును. దీనిచేఁ దర్వాతి సారంగధరుని ప్రవర్తనమునకు నొక విధముగా సమర్థన మేర్పడినది. అట్లు లేకున్న "సారంగధరుఁడు పావురముల యాటయే యేల యాడఁబోవలయును? వేఱేయాటనైన నేల యాడరాదు?" అనుప్రశ్న లుదయించును.

మూలకథలో సారంగధరుఁడు మంజువాణి యనుకన్యను వివాహ మాడినట్లు కలదు. గౌరనకథలో నామె మంగళాంగి యని పేర్కొనఁబడినది. కాని యా తరువాత మూలకథలో నెచ్చటఁ గాని యామె ప్రస్తావము గానరాదు. సారంగధరునికి శిక్షవిధింపఁబడినపుడు రత్నాంగి దుఃఖించినట్లుగ మూలకథలోఁ గలదు గాని- మంజువాణియో, మంగళాంగియో—సారంగధరుని భార్యవిషయమే కానరాదు. ఆమె రాజధానిలోనే యుండి భర్తపై నింద మోపఁబడినపుడును, దతలితముగ నాతనికి ఘోరశిక్ష విధింపఁబడినట్లు విన్నప్పుడును నెట్టి సంచలనమును లేకయూరకేయుండెనని భావింపవలెనా? ఈ యనౌచిత్యమును బరిహరించుటకై యాచార్యులవారు మిక్కిలి మెలఁకువతో మూలకథయందొక మార్పు చేసిరి. సారంగధరుని భార్యయైనచంద్రకళాదేవి యాసమయమున విదర్భదేశమునఁ బుట్టినింటఁ గొంతకాలముగ నుండినట్లును బదునైదు దినములకుఁ బూర్వము సారంగధరుఁడే

చంద్రకళయొద్దకు విదర్భకు బోయెదనని రాజరాజు నడిగినట్లును జిత్రించి యాచార్యులవారు మూలకథలోని యనౌచిత్యమును దొలఁగించిరి.

మఱియు మూలకథలో రాజరాజు సారంగధరుని దోషమును నిర్ధరించుటకై తన మంత్రులతోఁ గలిసి చిత్రాంగి యంతఃపురమునకుఁ బోఁగా నచటఁ జిత్రాంగి రాజునెదుట మంత్రులతో స్వయముగ సారంగధరుఁడు తనకుఁ గావించిన మానభంగవిషయమును జెప్పి వారికి నమ్మకము కలుగుటకై "ఊచక యాఁచక పయ్యెద గొబ్బున బటాన బయలుగఁ" జేసినది. "అపగిదిక్ష్ ద్రపారహిత యై కుచరేఖలు" చూపినది. అపు డందఱును 'హా పరమేశ్వరా' యనుచుఁ దలవంచిరి. ఎంత జంతయైనను దన మగనియెదుట — మంత్రులే కానిండు — పర పురుషులకుఁ గుచరేఖలు చూపుట యుచితము కాదుగదా. ఈయనౌచిత్యమును బరిహరించుటకై యాచార్యులవారు రాజరాజు తనతోఁ దనమంత్రులను జిత్రాంగి యంతఃపురమునకుఁ దీసికొనిపోయినను వారిని గొంతదూరమున స్థలాంతరమున నుంచి వారు వినునట్లుగా నామెతో సంభాషించును. ఆమె నూఱడించి పిదప వారియొద్దకు వచ్చి యామె యొసఁగిన సారంగధరుని యుత్తరీయమును వారికి నానవాలుగఁ జూపును. ఇట్లంతఃపురమర్యాదను, గొంతవఱకుఁ జిత్రాంగి శీలమును గూడ నాచార్యులవారు కాపాడినారు.

పావురముకొఱకై సారంగధరుఁడు చిత్రాంగి యంతఃపురమును బ్రవేశించినపు డంతఃపురములోని దాసీజన మంతయును నచటనే యుండినట్లు మూలకథలోఁ గలదు. వారు చిత్రాంగి వింతప్రవర్తనముఁ గాంచి "యెటు పో యెటు వచ్చునోగదా? మన కెందుల"కని యూరకుండినట్లందు వ్రాయఁబడినది. పావురమునకై పోయిన సారంగధరుఁడు పావురమును దీసికొని రమ్మని యే పరిచారికతో నైనఁ జెప్పి తెప్పించుకొనవచ్చును. యౌవరాజ్యపట్టాభిషిక్తుఁ డయిన యాతనిమాట కెదురాడువారును, గాదనువారును నచట నెవరును నుండరు గదా! ఇట్టిచో నాతఁడే యేల లోనికిఁ బోవలెను - అను ప్రశ్న యుదయింపక మానదు. ఈ యసందర్భమును దొలఁగించుటకై శ్రీ యాచార్యులవారు చిత్రాంగియే బుద్ధిపూర్వకముగఁ బరిచారికాగణము నెల్లను దలకొక పనిమీఁదఁ బంపినట్లును, కమలయనుదాసిని మాత్రము సారంగధరునికడకు త్తరమిచ్చి పంపినట్లును గల్పించి రచించినారు. దీనిమూలమున సారంగధరుఁ డంతిపురములోనికిఁ బోవుటకును జిత్రాంగి నిర్భయముగా నాతనితో నిచ్చవచ్చిన రీతిని నర్మగర్భముగా — శ్లేషాది చతురోక్తులతో - సంభాషించుటకును నవకాశము చేకూడుట మాత్రమే గాక తరువాత సారంగధరునిపక్షమున వాదించుసదయునికిఁ గొంత వాదబలము చేకూడినట్లు నయినది.

ఇఁకఁ దృతీయాంకములోని సారంగధరుని విచారణఘట్ట మంతయును శ్రీ యాచార్యులవారి యుపజ్ఞకును, గల్పనా సామర్థ్యమునకును నిదర్శన మని చెప్పవచ్చును. వృత్తిచే న్యాయవాదు లైన శ్రీ యాచార్యులవారీ విచారణ ఘట్టమును గడు సమర్థనతో నిర్వహించిరని ఘంటాపథముగాఁ జెప్పవచ్చును. తమకాలపు న్యాయవిచారణపద్ధతులను సారంగధరుని నాఁటికాలమున జరిగినట్లుగ రచించుట యెంతవఱకు సమంజస మగునో తెలియదు కాని యీ విచారణమంతయును దర్కసహము లైనయుక్తిప్రయుక్తులతో, వాదోపవాదములతోఁ గూడి యుండి మిక్కిలి మనోజ్ఞముగా నున్నది ఆ ఘట్టములోని యుద్దండుఁడు నేఁటి Public Prosecutor వలె నపరాధస్థాపకుఁడు. సదయుఁడు నిందితునిపక్షమున న్యాయవాది. సుకలుఁడు ఆస్థాన విలేఖకుఁడు. అతఁడు నేఁటి న్యాయస్థానమునందు వలెనే సాక్షులచేతను, నిందితులచేతను బ్రమాణములు చేయించును. నేఁటి కాలమునందువలె సదయునికి సాక్షులను బరీక్షించు (Cross Examination) నవకాశము కూడ నీయఁబడినది. నేఁడు పురప్రముఖుల (Gentlemen of the Jury) యభిప్రాయమును న్యాయాధీశుఁడు గైకొనునట్లే రాజరాజును దన మంత్రివరేణ్యుల యభిప్రాయమును గైకొనినట్లు విషాదసారంగధరలో రచింపఁబడినది. ఇట్టీ ఘట్ట మంతయు నేఁటి న్యాయవిచారణమునకుఁ బ్రతిబింబముగా నుండి యాచార్యులవారి యసాధారణ మేధాసంపదను జాటుచున్న దనుటలో సందేహము లేదు.

నాటకరచనమున నాచార్యులవారి యుద్దేశ మొక్క యానందసంధాయకత్వము మాత్రమే కాదు. నీత్యుపదేశము కూడ వారు నాటకరచ

బయలు నాటకాలు

శ్రీ గుత్తి రామకృష్ణగారు.

ఇప్పుడు ఆడుతున్న స్టేజి నాటకాలు వచ్చి సుమారు 70 సంవత్సరాలు అవుతుంది. 1885 లో జమ్‌ఖండి నాటకం కంపెనీ వచ్చి బళ్లారిలో ప్రదర్శనాలు జరిపింది. ఆంధ్ర నాటక పితామహుడు వారి నాటకాలను చూచి మొదట కన్నడములో ఉషా పరిణయ నాటకము (స్వప్నానిరుద్ధ నాటకం) వ్రాయడము, తర్వాత తెలుగులో చిత్రనళీయం వ్రాయడము జరిగింది. అదే నేటి తెలుగు నాటక రంగానికి పునాది.

కాని ఇప్పటికిన్ని పాతకాలపు నాటకాలను పల్లెప్రాంతాలలో ఆడుతూ ఉండడం చూడగలం. వీటి నేయక్షగానాలని, వీధి నాటకాలని, రాయలసీమలో 1బయలు నాటకాలని, బయలాటలనీ అంటారు. ఎంత కాలదోషం పట్టినా ఈ బయలు నాటకాలు పూర్వుల సంస్కృతీ వికాసాన్ని తెలుసుకొనుటకు ఉపకరిస్తాయి. వృద్ధులైన మన పెద్దలు వారి కాలము నాటి నాటకదృశ్యాలను వర్ణించగా విని, తప్పుడు తడకలగా అచ్చయిన యక్షగానాల పుస్తకాలను పరిశీలించి చూ... ... విషయం తెలుసుకోవచ్చు.

రాయలసీమలోని పల్లెప్రాంతాలలో ఈ బయలు నాటకాలు ఆడడమంటే ఒక పండుగ చేసుకొన్నట్లు. చుట్టుపట్ల పల్లెప్రజలు కూడా గుమి కూడుతారు. ఈ నాటకాలను ఆడుటకు ఒక తెగవారు – గూడెము దాసరివారు – వుండే వారు. (ఇప్పుడు ఇతరులు కూడా ఆడుతున్నారనుకోండి) రాయలసీమలో ఇప్పుడు ఆడుతున్న నాటకాలు కొన్ని పదులున్నవి. అంతరించినవి–అచ్చుకానివి మరికొన్ని పదులుండవచ్చు. వాటిలో ఇప్పటికి ఆడుతున్న కొన్ని ఇవి: సారంగధర నాటకం – రచయిత కుమ్మర బాలయ్య; హరిశ్చంద్ర నాటకం – బెడుదూరి రామాచార్లు; రంగాచార్లు; విరాటపర్వం— వేములపల్లి కృష్ణమాచార్లు; చుక్కలూరు రామ నాటకం—నరసింహారెడ్డి; గరుడాచల నాటకం (చెంచు నాటకం)–గూడవదాసు; ఇంకా అనేక నాటకాలు–లేపాక్షి రామాయణము, మైరావణ చరిత్ర – దొడ్డకవి; సుగ్రీవవిజయం–రుద్రకవి; మోక్షగుండ రామాయణము, నలమహారాజు చరిత్ర, ధర్మాంగద, రుక్మాంగద, శశిరేఖా పరిణయము

ఈ నాటకాలన్నీ పురాణాలలో కథావస్తులను తీసుకొనే రచించినారు. అయినా ప్రజలు వీటిని చూచి ఆనందించారంటే అందులో విశేష ముంది. ఆనాటి నాటకాలను ఆ నాటక కవులు సాంఘిక పరచి పామరజనానికిది అర్థమయ్యేటట్టు వ్రాశారు. కథావస్తువు పౌరాణికమైనా, పాత్ర పోషణ, సంభాషణ, భాష అనుదిన జీవితానికి సంబంధించినదే కాబట్టి ప్రజలు ఆప్యాయంగా చూచినారు. చిలకమర్తి లక్ష్మీనరసింహాకవి వ్రాసిన గయోపాఖ్యానం, పౌరాణిక నాటకం, పసుల కాపరుల నోటిలో కూడా మెదలుచున్న దంటే నిజానికి అది సాంఘిక నాటకమే!

నే ఈ బయలు నాటకాలు అనేకం

1. రంగస్థలం మాత్రము ఆచ్ఛాదితంగా ఉంటుంది. ప్రేక్షకులు మైదానములో కూర్చుంటారు. నేటి ఓపెన్ ఎయిర్ డ్రామా వంటిది.

(108 వ పుట తరువాయి)

నమున సాధింపఁదలఁచిన పరమప్రయోజనములలో నొకటి. 'సారంగధర' ను వారు సంఘసంస్కారోద్దేశముతోనే రచించిరి. నాఁడు తెలుఁగునాట విరివిగ సాగుచుండిన వృద్ధవివాహముల నరికట్టుటయే వారి పరమలక్ష్యము. దానికయియే వారు సారంగధర కథావస్తువును స్వీకరించిరి. ఉత్తరరంగమున రాజరాజు చిత్రాంగికలు ప్రవృత్తికి వృద్ధవివాహమే కారణమని యుద్ఘోషించును.

"ఈడుగానివివాహ మిది కారణంబు
జోడు చాలనిపెండ్లి శుద్ధాపరాధ" మని

యాచార్యులవారు తమ విషాదసారంగధర నాటకము మూలమున లోకమునకు నీత్యుపదేశము గావించినారు.

సాంఘిక నాటకాలనే చెప్పవచ్చు. ముఖ్యంగా భాష అప్పటి ప్రజాభాష. ఇప్పుడు ప్రయోగార్హములు కావనుకున్న యెన్నో పదాలు పాటల్లోనే కాకుండా పద్యాలలో కూడా ఆ కవులు ప్రయోగించినారు: గరుడాచల నాటకము (చెంచునాటకము) లో కొన్ని పద్యాలు ఉదాహరిస్తాను.

"ఏమి సింగి నీవు యెట్టెట్లో చేస్తావు
నిన్ను చూచి నాకు వెన్ను వెరపు
లావు లేస్తున్నవి రమ్మని పిలువవె
కోప మేల సింగి గొట్టలేను."

"చంచల నేత్రిరో వినవె
చెంచులఁ గూడుక వేటమార్గముఁ
మించి జయించి బాణముల
మేటిమృగంబుల ద్రుంచి వస్తినే
యెంచ వశంబు గానిపొద
రిండ్లఁ జరించుచు జంతువెంబడిఁ
మంచిగ వస్తినే చెలియ
మాపురి యిక్కడ కెంత దూరమో."

ఈ చెంచునాటకకర్త యాదవదాసు నాటకమంతా అతి రమ్యంగా నడిపినాడు. పామరహృదయంలో నాటుకొనేటట్లు సంభాషణలు, గేయాలు, పద్యాలు నడిపాడు. సామాన్యంగా రైతుబిడ్డలు ఈ సంభాషణ కీర్తనలు పాడుకుంటూ వుంటారు:

"బాణ మెయ్యగలవా మృగముల
బట్టి త్రుంచగలవా
నా కెమ్మతోడుత జారుడుబండల
మీదికెక్కగలవా
మృగములు బట్టెదనే నే నిక
నగములు తిరిగెదనే
పగతులు వచ్చితె రణమును జేసియు
పడవేయగగలనే
గట్లు యెక్కగలవా పెద్ద
చెట్లు బాకగలవా
చెట్లమీదను జుంటితేనెలు
చేర్చి యివ్వగలవా."

తలుపుతీసేపాటకూటా ఆడవాళ్ళందరి నాలుకలమీద వుంటుంది. "కలికి కవాటము బంధన చేసినకారణ మేమే లక్ష్మీ-నీకు కారణ మేమే లక్ష్మీ."

ఇంక నాటకం ఆడేపద్ధతి: ఊరులోని బయలుప్రదేశంలో బొంగులతో అట్టువ నిర్మిస్తారు. తెర లుండవు. పచ్చతోరణాలు కట్టుతారు. అట్టువమీద హంగుదార్లు—తాళాలు కొట్టేవాడు, సన్నమేలము వాయించేవాడు, మద్దెలవాడు, శ్రుతిబుర్ర (పాములబుర్రవంటిది) వాయించేవాడు వుంటారు. కిరసానాయిల్ దివిటీలు రాకముందు పంజు లుండేవి. గ్యాదరకట్టెలను వెలిగించి అట్టువకు రెండుప్రక్కల పట్టుకుంటారు. వేషధారణలో స్త్రీలవేషం కూడా పురుషులే వేస్తారు. భుజకీర్తులు, కిరీటాలకు రంగు రంగుల జీరంగిరెక్క లమర్చి సొగసుగా నిర్మిస్తారు. ముఖాలకు-ఆయా రసాలు ఉప్పతిల్లే స్వభావము గలవేషాలకు ఆకుపచ్చ, పసుపుపచ్చ, యెరుపురంగులను వేస్తారు. అట్టువమీదికి వేషము వచ్చేటప్పుడు తప్పెట్లుకొడుతూ ఆహ్వానిస్తారు. అట్టువమీదికిపాత్రప్రవేశ మైనతర్వాత సారథి "ఓహో ఈ సభామధ్యంబునకు వచ్చిన వా రెవరయ్యా హోఁ!" అని పలుకరిస్తాడు. అప్పుడు పాత్రధారి తన రూపనామక్రియలు వర్ణించుకుంటాడు. ప్రేక్షకులకు పాత్ర పరిచయం చేసినతర్వాతనే నాటకం సాగుతుంది. వచ్చినజనం అందరికి వినపడవలసి వుంటుంది కాబట్టి పాత్రధారివాచికం కంటే హంగుదార్ల అరుపులు యెక్కువగా ఉంటాయి. వచ్చినప్రతిపాత్రధారి తాండవమో, లాస్యమో పట్టినతర్వాత కరచాలనములతోను, హస్తవిన్యాసములతోను పాట కనుగుణ్యంగా భావప్రకటన చేస్తాడు. నాటకమంతా గేయములతోను, పద్యములతోను సాగిపోతుంది. వచనం అరుదుగా వుంటుంది.

ఇంచుమించుగా ఈ నాటకాలే రాయలసీమంతటా ఆడుతారు. కొన్నిచోట్ల పాత్రలను సారథిపరిచయం చేస్తే మరికొన్నిచోట్ల ద్వారపాలకుడు పరిచయం చేస్తాడు. సర్కారుజిల్లాలలో వున్నటువంటి కూచిపూడివీధిభాగవతాలు యిక్కడ లేవు.

ప్రతి నాటకదళానికి (గూడెము దాసరి దళాలకు) ఒక మంత్రగాడు వుంటాడు. ఆయా గ్రామాలలో ప్రదర్శనాలు జరిపినప్పుడు అక్కడి మంత్రగాళ్ళు తమ వాక్శుద్ధిని చెడగొట్టకుండాను, రసభంగం కాకుండాను ఈ మంత్రగాడు రక్షిస్తాడని వీరి నమ్మకం.

ఆంధ్రనాటకపితామహుడు తన తొలి స్టేజి నాటకం వ్రాయక ముందు యెక్కడ

చూచినా ఈ బయలునాటకాల ప్రదర్శనాలే జరిగేవి. ఈ సమయములో అంటే 70 సంవత్స రాల క్రిందట బళ్ళారి పట్టణానికి జమ్ఖండి నాటక కంపెనీ ఉత్తరాదినుంచీ వచ్చింది. వారు రంగురంగులపరదాలతో నూతనపక్కీని నాటకం ఆడినారు; ప్రజలను రంజింపజేసినారు. ధర్మ వరం కృష్ణమాచార్లుగారు కూడా అమాదిరిగా మనమూ పరదాలు కట్టి, అందుకు తగినట్లుగా నాటకం యెందుకు ఆడకూడదు అని ప్రశ్నించు కొని కన్నడములో ఉషాపరిణయ నాటకం రచించినారు. పరదాలుకట్టి కన్నడనాటక మాడినారు. కాని పరదాలు జమ్ఖండి నాటక కంపెనీవారి పరదాలవలె చుట్టుకుంటూ పైకి లేవక రసాభాస అయిపోయింది. తర్వాత చిత్ర నళీయం వ్రాసి పరదాలు చుట్టుకొంటూ వుండే టట్లు చేసి మొదటి సైజినాటక మాడినారు. ఆంధ్రలో చిత్రనళీయంతో నూతననాటకదశ ప్రారంభ మయింది.

రంగస్థలం లేనిదే రూపకంలే దన్న నార్లవారి వాక్కు ఇక్కడ జ్ఞాపకంవస్తూఉంది. జమ్ఖండి కంపెనీవారు ప్రదర్శించినపరదాలను అనుక రించి ఆంధ్ర నాటకరంగం మార్పు చెందింది. బయలునాటకాల అట్టువ మారిపోయింది. రంగు రంగుల పరదాలతో నూతనరంగస్థలం వచ్చింది. నూతననాటకాలు వచ్చినవి. నూతనయుగం ప్రారంభమైంది. ఆంధ్రనాటకపితామహుడు ఆంధ్ర నాటకయుగకర్త అయినాడు.

(95 వ పుట తరువాయి)

ననియు, ప్రశస్తితో నాటక మంత మైనపిమ్మట భరతులు (నటులు) తాము సామాజికులకు ప్రత్యేకముగా ధన్యవాదములు సమర్పించు కొనుటకు ఈ భరతవాక్యము ఏర్పడియుండు ననియు ఊహించుట కవకాశము లేకపోలేదు. అప్పుడు నాటకాంతమునందలి భాగములు మూడు అగుచున్నవి. (1) నాయ కునకు ఫలాగమప్రాప్తి యగుటతోడనే కథ ముగియుచున్నది. ఇదియే కావ్యసంహారము. ఇచ్చట కావ్యసంహార మనగా నాటకాంతము కాదు. కథాంతము మాత్రమే. (2) ఇంక తన నాటకమును ముగించుచు నాటకకర్త తన ప్రభువునకు, దేశమునకు శుభాకాంక్షలను తెలుపుకొనుట ప్రశస్తి యగును. ఇప్పుడును, అప్పుడును కూడ ఇది నాటకకర్త విరచితమే. దీనితో నాటక మంత మగుచున్నది. (3) పిమ్మట భరతులు తాము స్వయముగా కూర్చుకొన్న వాక్యములతో గాని, శ్లోకములతో గాని సామా జికులకు ధన్యవాదము లర్పించుకొనుట భరత వాక్య మగును.

ఇట్లివి ఆదికాలములో భిన్నములై యుండు నని యూహించుట కవకాశము లున్నను, కాల క్రమమున ప్రశస్తి, భరతవాక్యములు రెండును కలిసిపోయి, అభిన్నములైన వనుట నిస్సంశయము.

(48 వ పుట తరువాయి)

ఏరాజు ఘనకీర్తితారముక్తాళిప్ర
సాదితాశాంగనాసముదయుండు
ఏరాజు మంజులాకారప్రభావసం
తర్జితచంద్రకందర్పనలుఁడు
గీ. అతఁడు మహిశూరి నగరసింహాసనస్థుఁ
డఖిలజనపాలకులమౌళి యందగాఁడు
రాజకంఠీరవక్షమారమణుఁ డతనిఁ
గాంచి మోహించినావు నీ కార్య మగును.

రాగము: ఘంటారవము-ఆదితాళం

కోరినకార్య మెల్ల అవునే నీ
కోరినకార్య మెల్ల పల్ల.
ఇంతి నీనెమ్మదిని యిపుడె
యింత చింత లేల చేసేవే.
పంతగించి యొకమాట చెప్పేను
సంతోష మయ్యె గదవె
వింతగ నలుఁడు దమయంతి నేలినట్లు నిన్ను
కంతుకేళి నేలు రాజకంఠీరవేంద్రుఁడు.

రాగము: ఎరుకలకాంభోధి-అటతాళము

ఇంతిరో నిన్నిక నేలును ఇది
వింతమాటలు గాదు
వెలదిరో వినవె. పల్లవి.
కర్ణాటకదేశ రాయఁడు-వాఁడు
ఘనసౌజన్యవిధేయుఁడు
అర్ణవమహితగాంభీర్యుఁడు-దాన
కర్ణుఁడు కంఠీరవరాజవర్యుఁడు. ౧.
సులలితగానప్రవీణుఁడు-వాఁడు
లలనాజనపంచబాణుఁడు
తెలసిన విద్యలజాణఁడు-ఏమో
ఇల నేలు కంఠీరవేంద్రధురీణుఁడు. ౨.
ఘనతరశుభకీర్తిసాంద్రుఁడు-వైరి
జనపాలహస్తిమృగేంద్రుఁడు.
వినుతకలాపూర్ణచంద్రుఁడు-ఇప్పు
డెనయఁగ కంఠీరవేంద్రమహేంద్రుఁడు.

పరిశోధనకు తృణమో! పణమో!

శ్రీ వడ్లమూడి సత్యనారాయణగారు తన కుమార్తె చి. సౌ. విమల వివాహమహోత్సవంలో పరిశోధనకు అందజేసినవిరాళం.

(అర్ధనూట పదహార్లు) రు. 58-0-0

సంవత్సరం చందా : ఆరు రూపాయలు



ప్రాప్తిస్థానం :

కార్యదర్శి,

భాషా సేవక సమితి,

2/583, పైక్రాఫ్ట్స్ రోడ్,

తిరువల్లిక్కేణి, మద్రాసు-౫.